ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పన్నెండవ సమావేశము; ముప్పది ఆరవరోజు)

మంగళవారము, 12 సెప్టెంబర్, 1989

(సభ ఉదయం 8–30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

సభా కార్యక్రమము

(శ్రీ పి. వెంకటపతి (సత్తెనపల్లి):— నిత్యావసర ధరల పెరుగుదల విషయంలో నిన్నటి ఎజెండాలో వున్నటువంటిది ఈ రోజు ఎజెండాలో లేదు. దాని విషయంలో తమరు ఏమి చెలవిస్తారు.

మిస్టర్ స్పీకర్:— సంబంధిత మంత్రిగారు ఆసుపత్రిలో అడ్మిట్ అయి ఉన్నట్లుగా ఈ రోజు నాకు ఆయన వద్ద నుండి లెటర్ వచ్చినది. కావున దానిని రేపటికి పోస్ట్‌పోన్ చేస్తున్నాను.

ప్రశ్నలు వాయిదా సమాధానములు

పట్టణ భూపరిమితి చట్టాన్ని విధించిన కారణంగా గృహనిర్మాణ సంఘాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు

1—

*9877 – సర్వశ్రీ ఎ. నరేంద్ర (హిమాయత్‌నగర్), బద్దం బాల్ రెడ్డి (కార్వాన్), ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట), ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి (ఆలంపూర్), సిహెచ్. విద్యాసాగర్ రావు (మెట్‌పల్లి), వి. జయపాల్ (పరకాల):— గృహ నిర్మాణ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) హైదరాబాదు విజయవాడ, గుంటూరు మరియు విశాఖపట్నంలలో పట్టణ భూపరిమితి చట్టాన్ని విధించిన కారణంగా గృహ నిర్మాణ సంఘాలు తమ సభ్యులకు ఎలాంటి సహాయాన్ని అందించలేని పరిస్థితులలో ఉన్న విషయము వాస్తవమేనా ;

An asterisk before the name indicates confirmation by the Member.

(ఆ) అయినచో, తమ సభ్యుల గృహ నిర్మాణానికిగాను ఆర్థిక సహాయాన్ని పొందియున్న 900 గృహ నిర్మాణ సంఘాలకు సహాయపడుటకు ప్రభుత్వము తీసుకొనబోవు చర్యలేమి ?

ముఖ్యమంత్రి తరపున రెవిన్యూ శాఖ మంత్రి (శ్రీ డి. వీరయ్యచౌదరి):— (అ) అవునండి.

(ఆ) లేదండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— అధ్యక్షా, ఈ రాష్ట్రంలో 900 గృహ నిర్మాణ సంఘాలలో చాలామంది అధికారులు ఇళ్ళు కట్టుకోడానికి స్థలాలు లేకుంటే యిందులో సభ్యులుగా చేరారు. ఈ సంఘాల ద్వారా ఏదో ఇల్లు దొరుకుతుందనే ఆశతో వారు చాలా సఫర్ అవుతున్నారు. వేలాది మంది ఉద్యోగులు బాధపడుతున్న మాట వాస్తవమే అని ప్రభుత్వం ఒప్పుకొంటూ దానిని అధిగమించడానికి చర్యలు తీసుకొంటున్నారా ? అంటే లేదంటున్నారు. హైకోర్టు డివిషన్ కూడా క్లియర్‌గా వుంది. మొత్తం హైదరాబాద్, గుంటూరు, విజయవాడ, విశాఖపట్టణం మహానగరాలకు చెందిన పట్టణ భూమి యిది. దీని విషయంలో ఎన్నో రిట్ పిటీషన్‌లు వున్నాయి. రిట్ పిటీషన్ నెంబరు 2892 నుంచి 8400 వరకు వున్నాయి. అవన్నీ ఆ సొసైటీలకు ఫేవర్ అయినాయి. దాని తరువాత ప్రభుత్వం 186, 964, 450 నంబర్లు గల జి.ఓ.లు ఇష్యూ చేసింది. అవి కాంట్రాడిక్టరీ జి.ఓ.లు హైకోర్టు వారికి పర్మిషన్ యివ్వలేదు. మొత్తం సొసైటీల పరంగా హైకోర్టు జడ్జిమెంట్ వుంటే ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడమేగాకుండా శాసన సభలో ఈ ప్రశ్న వచ్చిన తరువాత సరైన సమాధానం చెప్పకుండా దాటవేయడం తేమకరం కాదు. కనీసం ముఖ్యమంత్రిగారు అయినా దీనికి స్పందించి వారికి సదుపాయాలు కల్పిస్తామని చెబితే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ డి. వీరయ్య చౌదరి :— అధ్యక్షా, హైకోర్టు యిచ్చిన ఉత్తర్వుల మీద సుప్రీంకోర్టులో అప్పీలు చేసిన మీదట ఈ అప్లికేషన్స్ అన్నిటిని కన్సిడర్ చేయకూడదని సుప్రీంకోర్టు 28-9-88 న ఆదేశాలు యివ్వడం జరిగింది. కాబట్టి యిది సుప్రీంకోర్టు పరిధిలో వున్నది. ఈ కారణాల వలన ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదని మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— సుప్రీంకోర్టు ఎలాంటి స్టే యివ్వలేదు ప్రభుత్వ జి.ఓ.లు వున్నాయి. దాని ప్రకారంగా చేయవచ్చు. ఒకవేళ సుప్రీంకోర్టు, హైకోర్టు వారు యిచ్చిన ఆదేశాలకు భిన్నంగా యిచ్చినట్లయితే దయచేసి సభ ముందు పెట్టమని ప్రార్థిస్తున్నాను.

There is no Stay Order. Gevernment is not restrained from taking action.

Chief Minister (Sri N. T. Rama Rao) :—There is an Order issued by the Government. I will place it on the Table of the House

Sri Ch. Vidyasagar Rao :—Government can see that ....

Mr. Speaker :—Let the Government explain.

(శ్రీ) డి. వీరయ్య చౌదరి :— గవర్నమెంట్ యిదివరకు వున్న జి.ఓ. లన్నిటిని 1988 వ సంవత్సరంలో నిషేధించడం జరిగింది. నిషేధించిన తరువాత వారు హైకోర్టుకు పోవడం, హైకోర్టులో వారికి అనుకూలంగా వచ్చినందువలన తరువాత ప్రభుత్వం సుప్రీంకోర్టుకు అప్పీల్ చేయడం జరిగింది. అప్పీల్ చేసిన తరువాత కూడా హైకోర్టు మరల గృహ నిర్మాణ సంఘాలకు సంబంధించి ఆప్లికేషన్స్ వస్తే ఇండివడ్యువల్‌గా, క్లైమ్ బౌండ్‌గా కన్సిడర్ చేయమని ఇచ్చిన దాని మీద మరల సుప్రీంకోర్టుకు అప్పీల్ చేసినప్పుడు అవి కన్సిడర్ చేయవలసిన అవసరం లేదని 28-9-1988 న జడ్జిమెంట్ యివ్వడం జరిగింది.

(శ్రీ) సిహెచ్. విద్యాసాగరరావు :—ఈ పట్టణ భూ పరిమితి చట్టాన్ని విధించిన కారణంగా ఈ 900 ల సొసైటీలకు చెందిన వారు బాధపడే విషయాన్ని ప్రభుత్వం గుర్తించింది. వాస్తవం అని అంటున్నారు. సుప్రీంకోర్టు, హైకోర్టు పిటీషన్‌ల విషయం వదలిపెట్టండి. ప్రభుత్వమే జి.ఓ.లు ఇస్యూ చేసింది. వాటన్నిటిని కాంట్రడిక్ట్ చేస్తున్నది. ఈ మూడు పట్టణాలలో ల్యాండ్ వాల్యూ పెరిగిపోతున్నది. మన అర్బన్ ల్యాండ్ సీలింగ్ యాక్టును ఒకసారి తీసి మరల క్రొత్త యాక్టును ప్రతిపాదించుకోవలసిన అవసరం వున్నదని మేము ఎన్నిసార్లో చెప్పాము. ఇన్ని డిఫికల్టీస్ వున్నాయి కాబట్టి, వాటిని మరచిపోయి ముఖ్యమంత్రిగారు ఏదయినా కమిట్‌మెంట్ పెట్టి పరిశీలిస్తారా? వారందరు దీని మీదనే ఆధారపడి వున్నారు. కోర్టులకు పోయే పరిస్థితిలో లేరు. హైకోర్టులో గెలిచినప్పటికి సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ కారణాన ఇప్పుడు ఎలాంటి అవకాశం లేదు. సుప్రీంకోర్టు కూడా ఈ ప్రభుత్వాన్ని రెస్ట్రెయిన్ చేయలేదు. బాధ పడుతున్నారని గ్రహించారు కాబట్టి దానికి ఏదయినా పరిష్కార మార్గాన్ని కనుగొనడానికి ఒక చిన్న కమిటీని వేయండి. లేకపోతే ఆలోచించి వారికి ఒక ఎస్యూరెన్స్ ఈ సభాముఖంగా యివ్వండి. Only Government servants are entitled.

Mr. Speaker :— What about weaker section people ? You can plead on behalf of those deserving help.

(శ్రీ) ఎన్. రాఘవరెడ్డి (నర్సాకల్) :— వికర్ సెక్షన్ కార్మికులకు, గవర్నమెంట్ ఉద్యోగులందరికి ఇదివరకు ప్రభుత్వం రెండున్నర ఎకరాల వరకు ఎవరయిన చిన్న రైతులు అమ్మితే కొనుక్కుని యిస్తామని ముఖ్యమంత్రిగారు ప్రకటన యిచ్చారు. ఆ రూపంలో అయినా యివ్వడానికి అవకాశం వుంది గదా?

Sri N. T. Rama Rao :— The Government have appointed a Commission. It has given its report which is under the consideration of the Cabinet Sub-Committee. Within 2 months, it shall be implemented.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—ఈ సొసైటీల వల్ల హైదరాబాద్ సిటీలోనే ఇంకా కొన్ని చోట్ల ఇండ్ల నిర్మాణ కార్యక్రమం కొనసాగింది అనే విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ? అదే రకంగా ఇవన్నీ బ్యాన్ చేయడం వలన రిజిస్ట్రేషన్స్ అఫీషియల్ గా గాకుండా అనఫిషియల్ గా నోటరీస్ లావాదేవీల మీద జరగడం వలన సంవత్సరానికి 40 కోట్ల రూపాయల వరకు ఈ ప్రభుత్వానికి ఆదాయం తగ్గిన మాట వాస్తవమేనా ? ఎక్కువగా వీకర్ సెక్షన్స్ హౌసెస్ కడుతున్నారు కానీ ఇండ్లు కట్టుకోదలచుకొన్న వాళ్ళకు ఫైనాన్స్ రైజ్ చేసే విషయంలో ఏ రకమైన సదుపాయలు యివ్వడం లేదనే అభిప్రాయం సర్వత్రా నగరాలలో వున్నది. కాబట్టి దానిని చేయడానికి ఇంతవరకు సబ్ కమిటీని వేస్తామన్నారు. ఈ సబ్ కమిటీని వేసి చాలా కాలం అయింది. గత ఏడు సంవత్సరాల నుంచి ఈ రకంగా పెండింగ్ లో వున్నవి. ఇంకా రెండు నెలల సమయం తీసుకొంటామంటే ఎలా ? ఏదయినా ముందు వాళ్ళకు రిలీఫ్ యివ్వండి. తరువాత రెగ్యులరైజ్ చేయండి ఇరెగ్యులర్ గా వారు వీరు అమ్ముకుని రాష్ట్ర ప్రభుత్వానికి డబ్బులు దండుగ అవుతున్నాయి. ఇర్రెగ్యులర్ గా కన్స్ట్రక్షన్స్ అవుతున్నాయి. గ్రామ పంచాయతీలకు, మునిసిపాలిటీలకు టాక్సులు పే చేయడంలేదు. ఎవరికి పే చేయడం లేదు. టాక్సులు కలెక్ట్ చేయలేక పోతున్నారు.

8-40 ఉ॥

శ్రీ ఎన్. టి. రామారావు :—క్యాబినెట్ సబ్ కమిటీ 11వ తారీఖున వేయడం జరిగింది, దీని విషయంలో జాప్యం జరుగదు. సొసైటీల విషయం చెప్పారు: బినామీసొసైటీలు పూర్తిగా కలవారి జేబులోని సంస్థలుగా మారాయి. అమాయక ప్రజలయొక్క ఆస్థులను, దోపిడి విధానాలద్వారా, వాటికి, సొసైటీలకు కావాలని చెప్పి ప్రభుత్వం దగ్గరనుంచి అనుమతి తీసుకోవడం తరువాత వీరి ఇష్టం వచ్చినట్లు అమ్ముకోవడం జరుగుతున్నది. ఈ విధంగా దగాకోరు వద్దతి జరుగుతుంటే, తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఏ విధంగా చర్యలు తీసుకున్నదో కూడా తెలుసు. ఈనాడు గవర్నమెంటు పూర్తిగా వసతులు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నది. మిగిలిన 5 ఎకరాలనుకూడా అమ్ముకోవచ్చునని విప్లవాత్మకంగా తెలుగుదేశం ప్రభుత్వం చేసిందని కూడా గౌరవ సభ్యులకు తమద్వారా మనవిచేస్తున్నాను. కాబట్టి దీని విషయంలో వెంటనే అమలు చేయడానికి, పూర్తిగా చర్య తీసుకుంటుంది. అక్రమంగా అన్యాక్రాంతం నిర్వర్తించేవారిపై పూర్తిగా ప్రభుత్వం చర్య తీసుకుంటుంది. కాబట్టి, బినామీ, దగాకోరు వ్యవహారలను అంగీకరించడం జరుగదు. కేవలం చక్కని ఉద్దేశ్యంతో సాగేటటువంటి విషయాలు మా పరంగా....

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—5 ఎకరాలవరకు ఎగ్జంప్షన్ ఇచ్చామన్నారు, కాని 500 గజాలు ఉన్నవారు ఇళ్లు కట్టుకోవాలంటే, మునిసిపాలిటీ పర్మిషన్ తీసుకోవాలంటున్నారు. గ్రామ పంచాయతీలు, సర్పంచులు నుంచి పవర్స్ తీసుకున్నారు. హైదరాబాదు చుట్టుప్రక్కల ఉండే 100 గ్రామాలలో ఉండే సర్పంచులు ఒక్క పర్మిషన్ ఇవ్వకుండా మొత్తం పవర్స్‌ను తీసుకొని

హైదరాబాదుకు రావాలంటున్నారు. హైదరాబాదుకు రావడానికి ఎంత టైమ్ తీసుకుంటుంది? ఇవాళ, ఆఫీసర్స్‌లో ఎంత రెడ్‌టేపిజమ్ ఉందో మీకు తెలుసు. లాస్టు వన్ ఇయర్‌లో ఎంతమంది అప్లికేషన్స్‌ను క్లియర్ చేశారో చూడండి? అంతకుముందు క్లియర్ చేశారో చూడండి? మీరు పెట్టిన రెస్ట్రిక్షన్స్ నిజంగా యీ అవకతవకలు జరుగుతున్నటువంటి సొసైటీస్‌కు శిక్ష వేసేవిధంగా ఉంటే దానికి మార్చి స్తాము. కాని, ఎక్కడో అక్కడ ఒకరు తప్పు చేస్తే అందరు సఫర్ కావాలా? 2, 3 సర్పంచులు తప్పు చేస్తే అందరు సఫర్ కావాలనడం సరైంది కాదు. ఎవరు అయితే మోసం చేస్తున్నారో వారిని శిక్షించండి? అంతేగాని అందరిని శిక్షించాలనేటటువంటి పద్ధతిని పునరాలోచన చేసి వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు :—దీని విషయంలో పునరాలోచన చేయడం జరిగింది. ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ బి. కాల్ రెడ్డి :— నిజంగా, ఏడేళ్లకు ఏడుచెర్ల నీటిను తెలుగు దేశం ప్రభుత్వం తాపుతూ యీ సొసైటీలను ఇబ్బంది పెడుతుంటే అర్థం కావడంలేదు. హైకోర్టు పర్మిషన్ ఇచ్చినా కూడా తెలియదు అన్నట్లు సుప్రీం కోర్టుకు పోయా మని చెపుతున్నారు. సొసైటీలు బాధపడడానికి చేస్తున్నారు. ఇందులో ఎక్కువ ప్రభుత్వ ఉద్యోగస్థులే కాబట్టి, అలాగే, ఎంతోమంది బీదవారు కూడా మెంబర్స్ అయి, తాళిబొట్టు అమ్ముకొని భూమినికొంటే, ఇంటవరకు ఇళ్ళు కట్టుకొనే భాగ్యం దొరకడం లేదు. హైదరాబాదు చుట్టుప్రక్కల ఉన్న వందలాది ఎకరాలను ఆక్రమణ చేసుకుంటే, కొంతమంది లాండు గ్రాబర్స్ పర్మిషన్ లేకుండా కూడా సోటరీపై అమ్ముతుంటే, లక్షలాది ఇళ్ళను రోజురోజుకు ఆక్రమణదారులు కడుతుంటే, గ్రామ పంచాయతీలను గాని, మునిసిపాలిటీలపై గాని మీరు ఏమి ఏక్షన్ తీసుకుంటున్నారు? ఎన్నో సొసైటీలు ఆక్రమణదారులు ఆక్రమించడం విషయంలో ఎన్నో పిటిషన్లు ముఖ్యమంత్రిగారికి 5 సంవత్సరాల నుంచి ఇస్తే ఒక్క సొసైటీ భూమిని కూడా రక్షించలేదు. ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు, కాక్‌లైట్, హైలం, హెచ్‌బిహెచ్ కాలనీపైన ముఖ్యమంత్రిగారికి స్వయంగా భూఆక్రమణ కజ్జా చేసుకుంటున్నారు, అమ్ముకుంటున్నారు. కొన్నవారికి రావడం లేదు, ఈ సొసైటీ వారు అంతాకూడా భూఆక్రమణదారులతో కుమ్మక్కు అయి లాండును అమ్ము తున్నారు. దానికి సమాధానం లేదు. ఇక్కడ కార్పొరేషన్‌లో నిధులులేవు, కార్పొరేషన్ లో నిధులు లేకపోతే ప్రపంచ బ్యాంకునుంచి ఒడిసి, స్కీముద్వారా...

శ్రీ ఎన్. టి. రామారావు :—గౌరవసభ్యులకు నిన్ననే చెప్పాను. లాండు గ్రాబింగు కేసు ఉన్నది. అక్కడ అప్లికేషను ఇవ్వండి? ఫలానావారు యీ విధంగా తీసుకుంటున్నారని; ప్రత్యేకంగా కోర్టులున్నాయి.

శ్రీ బి. కాల్ రెడ్డి :—నిజమైన మెంబర్స్‌కు ఇవ్వండి?..

శ్రీ వి. శ్రీరాములు (వర్ధన్నపేట) :—అన్యాయంగా, అక్రమంగా ఏ సొసైటీలు అయితే ఇల్లీగల్ ఎక్టివిటీస్‌కు పాలుపడుతున్నాయో వాటిపై చర్య

తీసుకోండి. రాష్ట్రం మొత్తంలో ఇవాళ, 6, 7 సంవత్సరాలనుంచి సుమారు కొన్ని లక్షల ఇళ్లు — మిడిల్ క్లాసు వారికి యీ యిళ్ళు కట్టుకునే ప్రయోజనం పోయింది. ఇప్పటికైనా సుప్రీంకోర్టులో ఉన్న స్టేను విత్‌డ్రా చేసుకుని ఇల్లీగల్ సొసైటీలను బహిష్కరించండి. కాని, దీనివల్ల వేలాదిమందికి ఎంప్లాయిమెంటు పొటెన్షియల్ కూడా తగ్గింది. లక్షల మందికి అని చెప్పవచ్చు. ముఖ్యమంత్రి గారు దయచేసి మొత్తం రాష్ట్రంలో లక్షలాది మంది నిర్మించుకోవడానికి, వర్కర్స్‌కు పని కల్పించే వ్యవస్థను ఏర్పాటు చేయాలి. మీరు సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను విత్‌డ్రా చేసుకుని, ఇల్లీగల్ వాటిపై ఏక్షన్ తీసుకోవాలనే ఆలోచన ప్రభుత్వపరంగా చేస్తారా ?

శ్రీ ఎన్. టి. రామారావు :— నేను చెప్పాను, రెండు నెలల గడువు అడిగాను వారిని. రిపోర్టులో అన్నీ, కూడా మెన్షన్ చేయబడ్డాయి. కొన్ని విషయాలు చూడాలంటే, " . . . with a view to allegiate grievances of the innumerable members of the society mostly belonging to low income group, in public enterprises, banks, industrial sectors which would generate . . . . and pending the applications, . . . " అది రిపోర్టులో ఉన్నది. దాని విషయంలో నిర్ణయం చేయాలి.

శ్రీ పి. జనార్దన్ రెడ్డి (ఖైరతాబాద్) :— అధ్యక్షా, 900 హౌసింగు కో-ఆపరేటివ్ సొసైటీస్ సీలింగ్ పర్మిషన్ గురించి సుప్రీంకోర్టులు పోవడం జరిగిందని చెప్పారు. సొసైటీస్‌కు కాకుండా, వేరే సొసైటీస్‌కు ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చిందా ఇళ్ళు కట్టుకోవడానికి? అధ్యక్షా, ఐడిఎల్, ఫ్యాక్టరీకి సంబంధించిన కార్మికులు హౌసింగు సొసైటీవారు సీలింగ్ పర్మిషన్ గురించి అప్లయి చేస్తే వారికి పర్మిషన్ రెఫ్యూజ్ చేసిన సంగతి వాస్తవమా ? అదే విజయవాడలో హార్డ్‌వేర్ మర్చంట్స్ ఎసోసియేషన్ వారికి షాపింగ్ కాంప్లెక్స్ కట్టుకోవడానికి పర్మిషన్ ఇచ్చిన విషయం వాస్తవమా ?

Sri N. T. Rama Rao :— I am sorry, it is not a question to be considered now.

హైదరాబాదు నగరంలో రోడ్ల అధ్వాన్న స్థితి

42—

*10568—సర్వశ్రీ ఎన్. జనార్ధన రెడ్డి (నాగర కర్నూలు), డి. రామచంద్రారెడ్డి, కె. ఎర్రిస్వామయుడు (హరిశ్చంద్రాపురం), జి. ఎస్. ఎస్. శివాజీ (సోంపేట) :—పురపాలక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలియజేయగలరా :

(అ) రాజధాని నగరమైన హైదరాబాదు నందలి రోడ్లు చాలా అధ్వాన్న స్థితిలోనున్న విషయం వాస్తవమేనా ;

(ఆ) వాహనాలపై 'పార్కింగ్' రుసుమును వసూలు చేసుకొనుటకు ప్రభుత్వం చట్టబద్ధంగా వీలు కల్గించినప్పటికిన్నీ, హైదరాబాదు నగరపాలక సంస్థ అట్టి రుసుమును వసూలు చేయుట లేదా ;

(ఇ) హైదరాబాదు నగరపాలక సంస్థ యొక్క తన ఆదాయాలను పెంచుకొని ప్రాథమిక సౌకర్యాలను కలుగజేయవలసిందిగా పురపాలక సంస్థను ఒత్తిడి చేయటానికి తీసుకో సంకల్పించిన చర్యలేమి ?

పురపాలక శాఖా మంత్రి (శ్రీ వి. రంగారావు) :—(అ) అవునండీ.

(ఆ) లేదండీ. హైదరాబాదు నగరపాలక సంస్థ పార్కింగు రుసుమును వసూలు చేసేందుకుగాను చట్టపరమైన వీలును కల్పించడానికై ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలను తీసుకొంటున్నది.

(ఇ) హైదరాబాదు నగరపాలక సంస్థ ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచడానికై ప్రభుత్వం నియత కాలికంగా సమీక్షా సమావేశాలను నిర్వహిస్తున్నది. సంస్థ ఆర్థిక పరిస్థితిని మెరుగు పరిచేందుకుగాను చర్యలు జరిపి, ఆర్జనోపాయాలను కనుగొనడానికై హైదరాబాదు మేయరుతోను, సంస్థ అధికారులతోను 1–6–1989 తేదిన ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయడమైంది. వర్తమాన సంవత్సరంలో రూ. 22.00 కోట్లకు తక్కువ కాకుండా ఆస్తి పన్ను వసూలు చేస్తామని హైదరాబాదు నగరపాలక సంస్థ అధికారులు హామీ ఇచ్చారు. ఇందుకు సంబంధించి కట్టుదిట్టమైన చర్య తీసుకోవడమవుతున్నది.

(శ్రీ కె. ఎర్రిస్వామయుడు:—అధ్యక్షా, హైదరాబాదు రాజధాని నగరంలో రోడ్లు ఏ పరిస్థితిలో ఉన్నాయో మనం చూస్తున్నాము. మునిసిపల్ కార్పొరేషన్ వారు ముఖ్యమైనటువంటి రవాణారులను బాగుచేసే పరిస్థితి లేదు. కారణం ఏమిటంటే, కార్పొరేషన్ దివాళా తీస్తున్నది. దానికి ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుంది ? ఆర్థికంగా మునిసిపల్ కార్పొరేషన్‌ను పటిష్టం చేయడానికి ఏమి చర్యలు తీసుకోబోతుందో సవివరంగా చెప్పాలి ? రోజురోజులు రాజధాని నగరంలో రోడ్లు అధ్వాన్నంగా తయారవుతున్నాయి. కాబట్టి, ఒక నిర్దిష్టమైన కాలంలో దీన్ని చేయాలని, తమద్వారా మంత్రిగారు సభలో హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

పార్కింగ్ కోసం కూడా ప్రవేశ పెట్టడం జరిగింది. ఇంతకుముందు కూడా 8–50 ఉ
వసూలు చేయడం జరిగింది. మధ్యలో ఆపివేశారు. దాని విషయంలో ఏదైనా చట్టం రూపొందిస్తున్నారా అని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

(శ్రీ వి. రంగారావు:— అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా రోడ్లు చెడిపోయిన మాట వాస్తవం. ఈ సంవత్సరం వర్షాలు అమితంగా పడడం వల్ల హైదరాబాదు నగరంలోనే గాకుండా అన్ని పట్టణాల్లో కూడా రోడ్లు పూర్తిగా చెడిపోయిన మాట వాస్తవం. వెంటనే ఒక రోజులో అయిపోయే పని కాదు. సక్రమమైన మార్గంలో రోడ్లు మరమ్మత్తు చేసే పూర్తి బాధ్యతను కార్పొరేషను వారు తీసుకొని చేయడం కోసం పనులు ప్రారంభించారు. కొన్నిటికి టెండర్స్

పిలిచారు. సక్రమమైన మార్గంలో వేస్తారనే అభిప్రాయం వారితోబాటు నేను కూడా కలిగివున్నాను. రోడ్ల విషయంలో మేమంతరం కూడా నిన్న ఒక సమావేశం ఏర్పాటు చేసి కమిషనర్ గారితో మాట్లాడడం జరిగింది. త్వరలోనే రోడ్లను చాలావరకు మరమ్మత్తు చేయడానికి ఏర్పాట్లు జరుగుతాయని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. రెండు, పార్కింగ్ విషయం అడిగారు. ఈ యిస్యూలో 1-7-83 తేదీని కార్పొరేషన్ వారు నిర్ణయించినప్పుడు, అది చట్ట బద్ధంగా లేదని హైకోర్టువారు నిరాకరించడమైనది. తిరిగి దాన్ని తీసుకున్నాము. అది క్రమబద్ధంగా కార్యక్రమం ప్రకారం జరుగుతుంది. జనరల్ బాడీలో పాస్ అయిన తరువాత ఈ బిల్లును మేము పూర్తిగా పరిశీలన చేసి పాస్ చేయించి అమలు పరచడానికి సిద్ధంగా గవర్నమెంట్ వుంది. అందుకు ఏర్పాట్లు చేస్తున్నామని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. శ్యామసుందర శివాజీ:— అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారిని అడిగేది ఏమిటంటే, ప్రభుత్వం కొంత మొత్తం మునిసిపల్ కార్పొరేషన్‌కు యివ్వడం జరిగినట్లుగా పేపర్‌లో వార్త చూశాము. మునిసిపల్ కార్పొరేషన్‌కు ప్రభుత్వం యిచ్చిన మొత్తాన్ని దేనికోసం ఖర్చు చేస్తున్నారనేది మాకు అర్థము కావడం లేదు. రోడ్లు ఏ పరిస్థితిలో వున్నాయనేది తమకూ తెలుసు. ఫస్టు ప్రయారిటీ రోడ్లకు యిస్తారా? లేదా? రోడ్ల కోసం ఎంత మొత్తం ఖర్చు చేశారనేది తెలియజేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వి. రంగారావు:— అధ్యక్షా, రోడ్ల మరమ్మత్తు అనేదాంట్లో, 28 రోడ్లకు సంబంధించి ఎస్టిమేషన్ తయారుచేశారు. రెండు కోట్ల 20 లక్షల రూపాయలు ఖర్చుపెట్టాలని, పాతబస్తి అభివృద్ధి సంస్థ, మునిసిపాలిటీ కలిపి చెరి ఏభయిశాతం ఖర్చుతో రోడ్లను తీసుకోవడానికి ఏర్పాట్లు జరిగాయి. కొన్ని రెండర్సు పిలవడం జరిగింది. మరికొన్ని రెండర్సును పిలవడానికి సిద్ధంగా వున్నాము. కార్పొరేషన్ వారికి యివ్వవలసిన 50 శాతం ఎమవుంట్ విడుదల చేశాము. దాన్ని ఖర్చు చేయడానికిగాను ఎస్టిమేట్స్ తయారుచేస్తున్నారు. ప్రతిరోజూ వారితో కాంటాక్టుతో వుండి, హెచ్చరిక చేస్తూ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్ళడానికి ప్రయత్నిస్తున్నామని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్దనరెడ్డి:— అధ్యక్షా, హైదరాబాదులో రోడ్ల పరిస్థితి విషయంలో మంత్రిగారు అభ్యాన్నంగా వున్న సంగతిని 'ఔనండి' అంటూ చెప్పారు. రోడ్ల రిపేయిర్ గురించి, పార్కింగ్ ఫీజు గురించి, వసూలుగురించి ఏ విధంగా చేయాలో మంత్రిగారు చెప్పారు. నా మనవి ఏమిటంటే హైదరాబాదులో వర్షము పడకముందు కూడా రోడ్లు చాలా అధ్వాన్నపరిస్థితిలో వున్నాయి. ఎవరయినా యితర రాష్ట్రం నుండి హైదరాబాదు సిటీకి తెల్లవారక ముందే వచ్చినా, ఆటోమేటిక్‌గా సిద్ధిలేస్తారు. వాళ్లకు హైదరాబాదు సిటీ వచ్చినట్లుగా తెలుస్తుంది. రోడ్లు ఎంతో అధ్వాన్న పరిస్థితిలో వున్నాయి. 5 సంవత్సరాలుగా మంత్రులను అడుగుతున్నాము. ప్రభుత్వం రోడ్లను గురించి ఎంత డబ్బు కేటాయించింది? ప్రభుత్వం తరపున ఎంత డబ్బు ఖర్చు చేశారో తెలియజేయవలసిందిగా మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:— మీరు ఇంత ఆందోళన చెందనవసరంలేదు. కార్పొరేషన్ వాడు ఏమి చేస్తున్నారు? ఎన్నోసార్లు ప్రపోజల్స్ పంపడం, ఐదు సంవత్సరాలుగా డిఫర్ కావడం జరుగుతోంది. ఎవరూ పట్టించుకునే నాధుడు లేడు. మీరు కూడా అందులో మెంబరే కదా. కార్పొరేషన్‌ను కొంత యాక్టివైజ్ చేయాలి?

(శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:— మునిసిపాలిటీలో డబ్బు లేదు. ప్రభుత్వము ఏమి చేస్తోంది సర్?

మిస్టర్ స్పీకర్:—గవర్నమెంట్‌ను క్వశ్చన్ చేసేముందు కార్పొరేషన్‌లో అదే క్వశ్చన్ వేసుకోవాలి. వారిని యాక్టివైజ్ చేసి అప్పుడు తెలపాలి.

(శ్రీ పి. జనార్ధనరెడ్డి:— అక్కడ కార్పొరేషన్‌నూ అడుగుతున్నాము. ఇక్కడ ప్రభుత్వం ఏమి చేస్తోంది?

మిస్టర్ స్పీకర్:— రోడ్ల విషయంలో కార్పొరేషన్‌దే బాధ్యత.

(శ్రీ యస్. ఇంద్రసేనారెడ్డి:— అధ్యక్షా, నేను రెండు ప్రశ్నలు అడగదలచుకున్నాను.

(శ్రీ పి. జనార్ధనరెడ్డి:— అధ్యక్షా. నా ప్రశ్నకు సమాధానం రాలేదు.

(శ్రీ వి. రంగారావు:— అధ్యక్షా, జనార్ధనరెడ్డి గారు అడిగింది ఏమిటంటే వర్షాలకు ముందే కొన్ని రోడ్లు చెడిపోయాయి, వర్షాల తరువాత ఎక్కువగా చెడిపోయాయి అనేది. చెడిపోయాయనడంలో భిన్నాభిప్రాయం ఏమీ లేదు.

(అంతరాయం)

నన్ను చెప్పనివ్వండి. (జనార్ధనరెడ్డిని ఉద్దేశించి) మీ కంటే నా గొంతు పెద్దది. మీరు అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పే శక్తిసామర్థ్యాలు నాకున్నాయి. రోడ్లు చెడిపోయాయి అనే విషయంలో జనార్ధనరెడ్డి గారితో ఏకీభవిస్తున్నాను, జనార్ధనరెడ్డి గారిని, ప్రశ్న వేసిన టి ఎం.ఎల్.ఏస్. ను గాని అనేది ఏమిటంటే, రోడ్లు చెడిపోయాయనే మాట, ఒక్క హైదరాబాదు కార్పొరేషనే కాదు, మొత్తం భారతదేశమే చెడిపోయింది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా చెడిపోయాయి. మొత్తం సరిచేయాలంటే కొన్ని వందల కోట్ల రూపాయలు కావాలి.

(శ్రీ పి జనార్ధనరెడ్డి:— హైదరాబాదును గురించి అడుగుతే, మంత్రిగారు భారతదేశాన్ని గురించి మాట్లాడడం ఏమిటి? మేము అడిగిన దానికి జవాబు యిచ్చే స్థితిమితంలో మంత్రిగారు వున్నారా?

(శ్రీ వి. రంగారావు:— నన్ను చెప్పనివ్వండి. నేను ఎవరిని నిందించడం లేదు కదా. భారత దేశం అంటేనే మిమ్మల్ని నిందించినట్లుగా అనుకుంటే ఎలా?

(శ్రీ పి. జనార్ధనరెడ్డి:— మీరు స్థిమితంతో మాట్లాడుతున్నారా?

(శ్రీ వి. రంగారావు:— నేను ఎవరినీ నిందించడం లేదు. భారతదేశం విషయంలో నాకు బాధ్యత వుంది.

(శ్రీ) పి. జనార్దనరెడ్డి :— మీరు చేయవలసిందేదో చేయండి. భారతదేశం విషయం ఎందుకు ?

(శ్రీ) వి. రంగారావు :— అదే తెలుసుకోవాలి. మీకు కార్పొరేషన్ విషయంలో బాధ్యత వుంటే నాకు భారతదేశం విషయంలో బాధ్యత వుంది. దయచేసి ఓపికతో వినడం అలవాటు చేసుకుంటే మంచిది.

(శ్రీ) పి. జనార్దనరెడ్డి :— నువ్వు చెబితే కదా మేము వినేది.

(నవ్వులు)

Mr. Speaker :— Decurum must be maintained.

(శ్రీ) పి. జనార్దనరెడ్డి :—మంత్రిగారు భారతదేశం గురించి మాట్లాడుతుంటే, నేను ఏమి చెప్పాలి ?

మిస్టర్ స్పీకర్ :— మీకు ఏదయినా అభ్యంతరం వుంటే నా ద్వారా చెప్పండి. డైరెక్టుగా మినిష్టర్ గారిని ఎటాక్ చేస్తే ఎట్లా ?

డాక్టర్ యం. వి. మైసూరారెడ్డి (కమలాపురం):—అధ్యక్షా, మంత్రిగారు సరిగా సమాధానం యివ్వడం లేదు. మీరు మా రెసూక్కి రావాలి.

(శ్రీ) పి. జనార్దనరెడ్డి :— మీరు సీరియస్‌గా ఎన్నో విషయాలు మమ్మల్ని అడిగారు. మినిష్టర్ గారిని మేము ఏమి చేస్తున్నారని అడిగితే ఆయన భారత దేశానికి వెళ్లి పోయారు.

మిస్టర్ స్పీకర్ :— మీరు మునిసిపాలిటీకి వెళ్లండి. వారు రాష్ట్రానికి వస్తారు.

(శ్రీ) వి. రంగారావు :— అధ్యక్షా, రోడ్లను యిమీడియేట్‌గా మరమ్మత్తు చేయడం కోసం కార్పొరేషన్ వారు కోటి రూపాయలు ఎలాట్ చేశారు. మేము వారికి ప్రభుత్వపరంగా యివ్వవలసిన ఎమౌంట్ విడుదల చేశాము. మొత్తం డబ్బు వారికి చేరింది. వారు మొత్తం డబ్బు ఖర్చు చేస్తారు. అతి త్వరలో ఈ రోడ్లు సాధ్యమైనంతవరకు మరమ్మత్తు చేయడానికి ప్రయత్నాలు జరుగుతాయని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

(శ్రీ) పి. జనార్దనరెడ్డి :— ప్రభుత్వపరంగా ఎంత డబ్బు విడుదల చేశారు.

(శ్రీ) యన్. ఇంద్రసేనారెడ్డి :— అధ్యక్షా, నేను రెండు ప్రశ్నలు మాత్రమే అడుగుతున్నాను.

(శ్రీ) పి. జనార్దనరెడ్డి లేచి నిలబడ్డారు.)

మిస్టర్ స్పీకర్ :— నేను మంత్రిగారు యిచ్చిన ఆన్సర్‌తో శాటిస్‌ఫై అయినాను. ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్.

(శ్రీ) పి. జనార్దనరెడ్డి :— అధ్యక్షా, ఎంతడబ్బు కేటాయించిందీ చెప్పలేదు.

శ్రీ వి. రంగారావు :— అధ్యక్షా, అసెంబ్లీలో తీర్మానం ప్రకారం ఎంతయితే బడ్జెట్ ఎలకేట్ చేశామో అందులో 50 శాతం చెల్లించాము.

మిస్టర్ స్పీకర్ :—ఎంత ఎమౌంట్ యిచ్చిందీ ఫిగర్ వుంటే చెప్పండి.

శ్రీ వి. రంగారావు :— ఎంత రిలీజ్ చేశారని అడిగితే 50 శాతం అని చెప్పాను కదండీ. వివరాలు చెబుతున్నాను.

హైదరాబాదు సిటీకి ఈ ఏప్రిల్ ఫస్టు తారీఖు నుంచి నిన్నటివరకు రు. 7.11 కోట్లు విడుదల చేశాము—ప్లాన్, నాన్‌ప్లాన్.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—హైదరాబాదు సిటీలో ఇంతకుముందు 1988, 1984లలో ముఖ్యంగా 1988లో ఫ్లడ్స్ వచ్చినప్పుడు ఫస్టు ఫేజ్, సెకండ్ ఫేజ్ అని చెప్పి ఫ్లడ్ రిలీఫ్ క్రింద రోడ్లు తీసుకొని వెంటనే బాగుచేయడం జరిగింది. దానికి ఫ్లడ్ రిలీఫ్ క్రింద కేంద్ర ప్రభుత్వం కూడా సాంక్షన్ చేసినది. ఇక్కడి నుంచి మనము ప్రపోజల్స్ పంపించడం వల్ల. ఇప్పుడు ఆ రకంగా హైదరాబాదు సిటీలో ఎన్ని రోడ్లకు, ఎంత ఎమౌంట్ మొత్తానికి పంపించాము? దానిలో ఎంత సాంక్షనయిందని నేను అడుగుతున్నాను? అదే రకంగా ఇంతకుముందు పంపించి డబ్బులు తెప్పించుకున్నట్లుగా ఈ సారి కూడా ఈ ఫ్లడ్‌లో హైదరాబాదులో ఎన్ని రోడ్లకు, ఎంత ఎమౌంట్ ఫ్లడ్ రిలీఫ్ క్రింద పంపించాము. దానిలో ఎంత సాంక్షన్ అయింది చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. అదే రకంగా మన గవర్నమెంట్ నుంచి మున్సిపల్ కార్పొరేషన్‌కు రిలీజ్ చేసిన ఫండ్స్ ఏ హెడ్స్ క్రింద అయితే రిలీజ్ చేశారో దానికి కాకుండా ఇతర వాటికి ఖర్చు పెట్టడం వల్ల ఈ రోడ్ల మెయింటినెన్స్ సక్రమంగా లేదు. దీని విషయములో ప్రభుత్వం ఏ రకమైన చర్యలు తీసుకుంటోంది?

శ్రీ ఎన్.టి. రామారావు :—కొన్ని వివరాలు తమ ద్వారా గౌరవనీయ సభకు అందజేస్తాను. కులీకుతుబ్‌షా చేపట్టినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు ఈ అయిదు సంవత్సరాలలో రు. 24 కోట్లు. ఇప్పుడు, ఈ సంవత్సరం ప్రత్యేకంగా రు. 4.50 కోట్లు కేటాయించబడిందని మనవి చేస్తున్నాను. పాత బస్తీలో కులీకుతుబ్‌షా సంస్థ రోడ్లు పనులకు ఇంతవరకు వర్క్స్ ఆర్డర్స్ ఇవ్వబడివి — కుమార్‌వాడి నుంచి మాదన్న పేట, కుమార్‌వాడి నుంచి మీర్ జుమ్లా చెరువుకట్ట, చత్రినాక పోలీస్ స్టేషన్ నుంచి కందికల్ గేట్, చౌక్ మార్కెట్ నుంచి మిఠీగంజ్ రిజర్వాయర్, మంగళ్‌హాట్ పోలీసు స్టేషన్ రోడ్డు, షాఇనాయత్‌గంజ్ పోలీస్ స్టేషన్ వెనుక భాగం నుంచి మహంకాళి దేవాలయం రోడ్డు, ఉస్మాన్‌గడ్ రోడ్డు—మలక్‌పేట, జియాగూడ స్లాటర్ హౌస్ రోడ్డు నుంచి కారవాన్ మెయిన్ రోడ్డు — ఈ పనులు మొత్తం రు. 80.25 లక్షలు డ్రెయినేజ్ పనుల లోటి కార్యక్రమం ఇదివరకే చేపట్టబడిందని మనవి చేస్తున్నాను. (2) రోడ్లు పనులు ఇప్పటికి కొండర్స్ పిలిచినవి — చంచల్‌గూడ జూనియర్ కాలేజి నుండి హౌసుని రోడ్డు, ఫతే దర్వాజా నుండి బీబీ చమ్మా రోడ్డు. పమా టాకీస్ రోడ్డు, చౌకాన్‌పార్ నుంచి అలియాబాద్

రోడ్డు, కాలిగలి మరియు తత్సంబంధమైన రోడ్డు గోల్కొండ ప్రాంతములో రంగేళి కిడికి రోడ్డు, ఈదిబజార్ రోడ్డు, మొగల్‌పురా రోడ్డు, దూద్‌బౌలి నుంచి బహదూర్‌పురా రోడ్డు, ఆసిఫ్‌నగర్ రోడ్డు—మొత్తం రు. 97 60 లక్షలు డ్రెయినేజి పనులతో కలిసి శాంక్షన్ పిలవబడినది అని మనవి చేస్తున్నాను. పాత బస్తీలో చేపడుతున్నటువంటి ఈ రోడ్ల పనులకు వర్క్స్ ఆర్డర్సు ఇంతవరకు ఇవ్వబడినవి — టప్పా చబుత్రా నుండి ఆసిఫ్‌నగర్ నుండి, లంగర్ హౌస్ నుండి మొగల్ కానాలా రోడ్డు—ఈ పనుల అంచనా రు. 52 లక్షలు. ఈ పనులకు వర్క్స్ ఆర్డరు కూడా ఇవ్వబడింది. ఇతర పనులకు ఇప్పుడు శాంక్షన్ పిలవబడినవి ఉప్పుగూడ రైల్వేస్టేషన్ రోడ్డు, మిరాలం మండి రోడ్డు, పురానాపూల్ నుంచి మొగల్‌హాట్ రోడ్డు, నయాపూల్ నుంచి ముస్లింజంగ్ పూల్ రోడ్డు—ఈ పనుల అంచనా సుమారు రు. 82.75 లక్షలు. దీని విషయంలో మరి శాంక్షన్స్ పిలవబడ్డవి. రాగానే దాని విషయంకూడా వెంటనే పనులు ప్రారంభించడం జరుగుతుందని తమ ద్వారా గౌరవనీయ సభకు మనవిచేస్తున్నాను,

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :— ఇంతకు ముందు 1984లో హైదరాబాదులో ఫ్లడ్స్ వచ్చినప్పుడు ఫ్లడ్ రిలీఫ్ క్రింద కొన్ని రోడ్డు ఎస్టిమేట్ చేసి ఫేజ్ 1, ఫేజ్ 2 అని చెప్పి రిలీఫ్ క్రింద పంపించి ఆ రకంగా డబ్బు శాంక్షను చేయించి చెక్ చేశారు. ఆ రకంగా ఈ ఫడ్ రిలీఫ్ క్రింద ఎన్ని రోడ్లు ఎస్టిమేట్స్‌తో పంపించారు, దానిలో సాంక్షన్ అయి వచ్చింది ఎంతో మంత్రిగారు చెపుతారా ? అదేరకంగా మునిసిపల్ కార్పొరేషన్‌కి ఇచ్చి వటువంటి డబ్బు ఏ హెడ్స్‌కొరకు ఖర్చు పెట్టమని నియమించామో దాని కోసము ఖర్చు పెట్టకుండా వారిష్టము వచ్చినట్లు ఖర్చు పెడుతున్నారు. దానిని కంట్రోలు చేయడానికి ఈ ప్రభుత్వం ఏ రకమైన చర్యలు తీసుకుంటోంది ? అదేరకంగా ఈ కార్పొరేషనులో ఉండే ఫండ్ రెయిజ్ చేయడానికి ఈ ప్రభుత్వం అడ్డువడుతోందని చెప్పి మేయర్ గారు చెపుతున్నారు. ఏమని అంటే మేము కొన్ని చర్యలు తీసుకున్నాము, ఈ రకంగా మాకు పవర్సు ఇచ్చివట్లయితే మేము మాకై ఫండ్స్ రెయిజ్ చేసుకోంటామని వారు చెపుతున్నారు. వారు అడిగిన పర్మిషన్స్ ఏమిటి, అవి ఇవ్వడానికి ఉన్న ఇబ్బందులు ఏమిటో మంత్రిగారు చెపుతారా ?

శ్రీ ఎన్. టి. రామారావు :—ఇప్పటికి రు. 35 లక్షలు మంజూరు చేయడం జరిగింది రోడ్ల కోసమని. తరువాత, ఈ వర్షాకాలం ముగియగానే కార్పొరేషన్ పనులు చేపట్టడానికి రు. 8.40 కోట్లు పాత బస్తీ మినహాయించి అంచనాతోకూడా పూర్తిగా ప్రభుత్వం మంజూరు చేసిందని సవినయంగా మనవి చేస్తున్నాను. మిగిలిన ఇంకొక్క విషయంకూడా చెపుతాను. నిన్న నేను సీ.చాంబర్స్‌లోంచి చిన్నాను. గౌరవనీయులు నరసింహారెడ్డి గారు హైదరాబాదు ప్లానింగ్ బోర్డు విషయం అడిగారు. వెంటనే దాని విషయం కూడా ఏర్పాటు చేయబడుతుంది. ఈ కార్యక్రమాలు అన్ని అక్కడ వారి పర్యవేక్షణలో ఏదైనా ప్రభుత్వానికి తగినటువంటి రిపోర్టు ఇవ్వడానికి గాని వివరాలు అందజేయడానికిగాని అని. వారు లేరు. అయినప్పటికి తమద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—మీరు ఇచ్చిన డబ్బు ఎంత ? మీరు దేనికి కేటాయించారో దానికొరకు. దాని క్రింద ఖర్చుపెట్టం లేదు.

శ్రీ ఎన్. టి. రామారావు :—దాని విషయం పరిశీలించడం జరుగుతుంది. కమిషనర్ ఈజ్ హియర్. మన కళ్ళముందే ఉన్నారు. ఎప్పుడు రమ్మంటే అప్పుడు వస్తారు. . . .

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—కమిషనర్ చేతిలో లేదు.

శ్రీ ఎన్. టి. రామారావు :—మంత్రిగారు ఉన్నారు. అన్ రెస్పాన్సిబిలిటీ ది గవర్నమెంట్ రెప్యూస్.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—మా స్టాండింగ్ కమిటీ ఏది అపొయింట్ చేస్తుందో అదే వర్క్ తీసుకుంటామని వారు ప్రయత్నిస్తూ ఉన్నప్పుడు ఈ ప్రభుత్వం దానిని చక్కదిద్దడానికి ఏ రకమైన చర్యలు తీసుకుంటోంది అంటే కమిషనర్ గారు ఎప్పుడు పిలిస్తే అప్పుడు వస్తారు అంటున్నారు. ఆ కమిషనర్ మాట అక్కడ నడవదు. ఈ మంత్రిగారి మాట అక్కడ వినరు. దాని గురించి ఆలోచన చేయండి.

శ్రీ ఎన్. టి. రామారావు :—దాని విషయం పరిశీలిస్తాము. మంత్రి గారు కూడా పూర్తిగా సమర్థతతోనే వ్యవహరిస్తున్నారు. గౌరవ సభ్యులు సూచనలు చెప్పారు కాబట్టి మరొకసారి పరిశీలిస్తాము.

డాక్టర్ అల్లాడి పి. రాజకుమార్ (సికింద్రాబాద్) :—ఈ సిటీ రోడ్ల విషయములో ఒక హోచ్చెనవర్ డిస్కషన్‌కి తమరు ఎప్పుడు చేయాలని హంబుల్‌గా రిక్వెస్టు చేస్తున్నాను. రెండవది, మా సోదర శాసన సభ్యులు జనార్దన రెడ్డి గారు ప్రభుత్వం నిధులు ఇవ్వాలి అంటున్నారు. గత నాలుగు సంవత్సరాలుగా మున్సిపల్ కార్పొరేషన్‌కి ఎన్నికల తరువాత సుమారుగా రు. 50 కోట్లు ప్రభుత్వం గ్రాంట్స్ ఇచ్చింది. ఈ గ్రాంట్స్‌ని దుర్వినియోగం చేయడం జరిగింది. దీనిమీద సమగ్రమైన దర్యాప్తు జరిపించాలని తమ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

(సమాధానం లేదు)

బొబ్బిలి చక్కెర కర్మాగారంలో సారాబట్టి

48—

*10478—సర్వశ్రీ ఎన్. వి. చిన అప్పల నాయుడు, (బొబ్బిలి), కె. రాం మోహన్ రావు (చీపురుపల్లి), ఎల్. బి. దుక్కు (శృంగవరపు కోట):—చక్కెర శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలియచేయగలరా :

(అ) బొబ్బిలి చక్కెర కర్మాగారంలో ఏదైనా సారాబట్టి ఉన్నదా ;

(ఆ) పైదరు సారాబట్టి ప్రస్తుతం పని చేయుచున్నదా; లేనిచో అందుకు గల కారణములేవి;

(ఇ) దానిని ప్రారంభించుటకు తీసుకున్న చర్య ఏమి?

చక్కెర, బెల్లం శాఖ మంత్రి (శ్రీ జి. నాగిరెడ్డి) :—(అ) ఉన్నదండి.

(ఆ) & (ఇ) లేదండి. ఈ డిస్టిలరీని నిజాం షుగర్ ఫ్యాక్టరీకి అప్పగించడం జరిగింది. నిజాం షుగర్ ఫ్యాక్టరీ, ఈ డిస్టిల్లరీని, తమ సొంత ప్లాంటుగా ప్రారంభించడానికి పాయశక్తులా కృషి చేస్తున్నది, యంత్రాలు పాడై పోయాయి.

9-10 ఉ. శ్రీ ఎస్. వి. చిన అప్పలనాయుడు :— అధ్యక్షా, ఈ డిస్టిలరీ మూడు సంవత్సరాల క్రితం నేషనలైజ్ చేయడం జరిగింది. ఇంతవరకూ ఏ రకమైన చర్యలు తీసుకొన్నారు ? నిర్దిష్టంగా ఎప్పుడు ప్రారంభించడానికి చర్య తీసుకొంటారు ?

శ్రీ జి. నాగిరెడ్డి:—అధ్యక్షా, ఈ డిస్టిలరీని తిరిగి ప్రారంభించాలనే ఆశతో ప్రభుత్వం ఉంది. ఈ డిస్టిలరీ ఇప్పుడు కేవలం 6 వేల లీటర్ల ప్రొడక్షన్ సామర్థ్యం కలిగి ఉంది. ఇందులో యంత్రాలు అన్నీ పూర్తిగా పాడయినందున 30 వేల యూనిట్స్ ప్రొడక్షన్‌తో సరిక్రొత్త డిస్టిలరీగా ప్రారంభించాలంటే రు. 5 కోట్లు అవసరమవుతుంది. దీనికి గాను పైనాన్సియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌ను ఎప్రోచ్ కావడం జరిగింది. వాటినుంచి ఎప్పుడు క్లియరెన్స్ వస్తే అప్పుడు డిస్టిలరీని ప్రారంభించడం జరుగుతుంది.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి (నర్సాపూర్):—బొబ్బిలి చక్కెర కర్మాగారం నిజాం చక్కెర కర్మాగారానికి అప్పగించారా ? సారాబట్టి స్థాపించారు కదా ? దానికి ఎంత డబ్బు ఖర్చయింది? అది పని చేయడం లేదు కనుక నిజాం షుగర్ ఫ్యాక్టరీకి అప్పగించినట్లు మంత్రిగారు చెప్పారు. అదెప్పుడు ప్రారంభిస్తారు?

శ్రీ జి. నాగి రెడ్డి: — బొబ్బిలి, శీతానగరం—రెండు చక్కెర ఫ్యాక్టరీలు బొబ్బిలి రాజావారి ఆధీనంలో ఉండేవి. నష్టాలు వస్తున్నాయని వారు అకస్మాత్తుగా మూసేస్తే, ప్రభుత్వం రెండు షుగర్ ఫ్యాక్టరీలను నిజాం షుగర్ ఫ్యాక్టరీకి అప్పచెప్పడం జరిగింది. నిజాం షుగర్ ఫ్యాక్టరీలో ఉన్నా కూడా అందులో కూడా సాధక బాధకాలు, నష్టాలు ఎదుర్కోవలసి వస్తున్నది. ఎందుకంటే వాటికి విద్యుత్ జనరేషన్ స్వయంగా చేసుకొనే అవకాశం లేదు. 1000 మంది పని చేస్తున్నా, కేవలం 1440 టన్నులు మాత్రమే ఉత్పత్తి వస్తోంది. యంత్రాలు పూర్తిగా పాడయినాయి. కాబట్టి నిజాం షుగర్ ఫ్యాక్టరీలోని రెండు యునిట్స్‌నుకూడా తీసేసి సరిక్రొత్త చక్కెర ఫ్యాక్టరీని ఒక దానిని పెంచు సామర్థ్యం కలదానిని ఏర్పాటు చేయడానికి రాష్ట్రప్రభుత్వాన్ని ఎప్రోచ్ గావడం, రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి అనుమతికొసం వ్రాయడం, కేంద్రం నుండి అనుమతి లభించడం జరిగింది. కేంద్రం అనుమతి ఇచ్చాక పైనాన్సియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌ను ఎప్రోచ్ కావడం జరిగింది. ఇందుకు గాను రు. 25 కోట్లు ఖర్చవుతుంది. దానికి గ్రీన్ సిగ్నల్ రాగానే ప్రారంభించడం జరుగుతుంది.

శ్రీ ఎ. ధర్మారావు (దుగ్గిరాల):— అధ్యక్షా, రాష్ట్రంలో ఈ నిజాం షుగర్ ఫ్యాక్టరీ యొక్క బ్రాంచెస్, వాటికి సంబంధించి గవర్నమెంటు షుగర్ ఫ్యాక్టరీలు, కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలకు ఎటాచ్ చేసిన డిస్టిలరీస్ ఎన్ని? ఈ డిస్టిలరీస్ వల్ల అధికంగా లాభం వచ్చే అవకాశముంది. కో ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలు నష్టాలతో నడుస్తున్నాయి కనుక గవర్నమెంటు సబ్సిడీ లేదా గ్రాంటు ఇచ్చి ఆదుకొనే బదులు వాటికి డిస్టిలరీస్‌ను ఎటాచ్ చేయడానికి ఆలోచిస్తారా? దానివల్ల మొలాసిస్ అక్కడ వచ్చేది అక్కడే యుటిలైజ్ చేయడానికి, నష్టాలు రాకుండా చేయడానికి చర్య తీసుకొంటారా? కో ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలకు సంబంధించి అసలెన్ని డిస్టిలరీలు ఉన్నాయి? ప్రభుత్వానికి సంబంధించి ఎన్ని ఉన్నాయి? ఇంక్రీజ్ చేసే ఆలోచన ఉందా?

శ్రీ జి. నాగిరెడ్డి:— కో ఆపరేటివ్ రంగంలో ఒకే ఒకటి డిస్టిలరి ఉంది. గవర్నమెంటు రంగంలో నాలుగు ఉన్నాయి, వాటిలో రెండు చాలా బాగా పని చేస్తున్నాయి. కాబట్టి కో ఆపరేటివ్ డిస్టిలరీలకు ఎటాచ్ చేసే ప్రపక్తి లేదు.

శ్రీ ఎ. ధర్మారావు:— డిస్టిలరీలు కాదు. కో ఆపరేటివ్ ఫ్యాక్టరీలకు, డిస్టిలరీలకు సంబంధం ఉంది. మొలాసిస్ అక్కడ వస్తేనే డిస్టిలరీలు నడవాలి. కనుక డిస్టిలరీలు షుగర్ ఫ్యాక్టరీలకు ఎటాచ్ చేయాలి. దానివల్ల నష్టాలు పూడ్చుకొనే అవకాశం ఉంటుంది. అది చేస్తారా?

శ్రీ జి. నాగిరెడ్డి:— కో ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలున్న చోట క్రొత్త డిస్టిలరీలు కావాలని అడిగితే ప్రభుత్వం తప్పకుండా పరిశీలిస్తుంది. ఉన్న వాటిని కో ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలకు అప్పచెప్పే అవసరం లేదు. ఎందుకంటే గవర్నమెంటు సమగ్రవంతంగా నడుపుతోంది కనుక.

శ్రీ ఎ. ధర్మారావు:— అవకాశాన్ని బట్టి పర్మిషన్ ఇస్తే తప్పు లేదు.

మిస్టర్ స్పీకర్:— అప్లికేషన్స్ వస్తే కన్సిడర్ చేస్తామని మంత్రిగారు చెప్పారు.

శ్రీ ఎ. ధర్మారావు:— అన్ని ఫ్యాక్టరీల వారు అప్లయి చేశారు. ఆ అప్లికేషన్స్ గవర్నమెంటు వద్ద పెండింగ్‌లో ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్:— మంత్రిగారూ, మీ వద్ద అప్లికేషన్స్ వస్తే కన్సిడర్ చేస్తామన్నారు. అన్ని కో ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీల వారు అప్లికేషన్స్ ఇదివరకే పెట్టుకున్నారని అంటున్నారు. ఏం చేశారు?

శ్రీ జి. నాగిరెడ్డి:— పరిశీలిస్తాను. ప్రస్తుతం నావద్ద సమాచారం లేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:— అధ్యక్షా, చక్కెర ఫ్యాక్టరీలు మూతపడిన చోట రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఆ రైతులు ఎక్కడ అమ్మాలనే విషయంలో దగ్గరలో ఉండే మిగతా ఫ్యాక్టరీల వారు పోటీ పడి, ఆ ఏరియా తమ ఎలాట్‌మెంటుకు పోటీపడుతూ, మానిప్యులేట్ చేసుకొంటున్నారు. వారు వేరే వారికి అమ్మకుండా వీరు నిర్బంధంగా ధర ఇవ్వకుండా రైతులను మోసం

చేస్తున్నారు. ఈ రకంగా మూతపడిన ప్రాంతాలలో రైతులు మోసపోకుండా చర్యలు తీసుకొంటారా? నిన్న గాక మొన్న చల్లపల్లి ఏరియాలో ఉండే ఖండ సారి చక్కర ఫ్యాక్టరీ మూసేశారు. అక్కడ గల ఏరియా మాకు కావాలంటే మాకు కావాలని ప్రభుత్వం వద్ద బోటీపడి మానిప్యులేట్ చేస్తున్నారని ఉంది. దీనిపై ఆలోచిస్తారా?

(శ్రీ జి. నాగిరెడ్డి:— ఇది డిస్టిలరీలకు సంబంధించి ప్రశ్న. అయినా కూడా వారి ప్రశ్న సమంజసంగా ఉంది. కనుక ప్రభుత్వం తప్పకుండా పరిశీలిస్తుంది. తగిన చర్యలు కూడా తీసుకొంటుంది.

(శ్రీ ఎం. బాలకృష్ణా రావు (గన్నవరం):— అధ్యక్షా, కో ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీల విషయంలో కృష్ణా జిల్లా, హనుమాన్ జంక్షనులో డిస్టిలరీ మంజూరుకు కేంద్ర ప్రభుత్వం అనుమతించింది. ఎప్పుడు ప్రారంభిస్తారు?

(శ్రీ జి. నాగిరెడ్డి:— కృష్ణా జిల్లా హనుమాను జంక్షను డిస్టిలరీని వెంటనే ప్రారంభించడానికి ప్రభుత్వం చర్య తీసుకొంటుంది.

తూనికల, కొలతల శాఖచే కొలత పరికరాల నవీకరణ

44— *10410—సర్వశ్రీ వి. వెంకటరెడ్డి (కంభం), యం. కాశిరెడ్డి (కనిగిరి), ఎన్. ఆర్. జయదేవనాయుడు (చంద్రగిరి): — ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కొలతలకు ఉపయోగించే పరికరాలను ప్రతి సంవత్సరము తూనికలు మరియు కొలతల విభాగం వారు సవరించే విధానం వాడుకలో ఉన్నదా,

(ఆ) ప్రమాణాల నిర్వహణ మరియు కొలతల పరికరాలను మరమ్మత్తు చేయు పనిని కాంట్రాక్టర్లకు అప్పగించివారా;

(ఇ) కాంట్రాక్టర్లు వారు ఇచ్చిన రశీదులలోని మొత్తానికన్న మూడింతల సొమ్ము హెచ్చుగా వసూలు చేస్తున్నారని ప్రభుత్వానికి వర్తకుల సంఘము విన్నవించుకొన్నారా; అయినచో, దానిపై తీసుకొన్న చర్య ఏమి?

Minister for Small Scale Industries on behalf of Chief Minister (Sri Basheeruddin Babukhan):-(a) Yes, Sir.

(b) No, Sir.

(c) Yes, Sir. The determination of repairing charges is a matter between the repairers and the traders.

(శ్రీ ఎం. కాశిరెడ్డి:—అధ్యక్షా, మంత్రిగారు 'బి' ప్రశ్నకు సమాధానం చెబుతూ 'నో సర్' అన్నారు. ఈ ప్రయివేటు కాంట్రాక్టర్ కిమరమ్మత్తుల పేరిట వెయిట్స్ అండ్ మెజర్స్ వారి పరికరాలను రిపైర్ చేస్తారు. దానికి గాను చాలా రెట్లు వసూలు చేస్తున్నారు. మంత్రిగారు 'లేదు' అని సమాధానం చెప్పారు. ప్రతి సంవత్సరం తూనికలు, కొలతల పరికరాలకు స్టాంప్స్ వెయ్యడానికి కేవలం

ముద్ర మాత్రం వేస్తారు. ఆ వస్తువులు తీసుకొని '88' అని ఉన్న దానిపైన '89' అని వేస్తారు. దానికి గాను రూ 50 నుంచి రూ. 100 వరకూ అక్రమంగా కలెక్టు జేస్తున్నారు. వర్కర్స్ని హెరాస్ చేసే పద్ధతి ఉంది. అధికారులకు కాంట్రాక్టర్లకు చాలా లాలూచీ ఉంది. కనుకనే ఇది జరుగుతోంది. ఈ విషయంలో వర్కర్ సంఘాల వారు రిప్రజెంట్ చేసుకొన్నారు. వాస్తవమని అంటున్నారు. ఇప్పటికీ కొనసాగుతుంది. ఏం చేస్తారు?

Mr. Speaker :—Whenever the merchants go for stamping, illegally moneys are collected and what steps the Government is going to take to see that the harassment is stopped ? 9.20 గం.ఉ.

Shri Basheeruddin Babu Khan :—Sir, the Weights and Measures department does not have any contractors of its own. It only licenses certain persons whoever come forward to take the license from the department. They are getting any number of licensees who are doing this work. There is no bar on this to take.

Mr. Speaker :—You have not followed. The question is, that illegal moneys are collected for stamping purposes on those weights.

Shri Basheeruddin Babu Khan :—Sir, the license is given to the repairers. There are contractors appointed by the department. These repairers are only taking licenses, which are renewed every year. There can be any number of persons who can take licenses to repair instruments. The matter is between the traders and the repairers.

Mr. Speaker :—I am asking you – who is stamping ?

Shri Basheeruddin Babu Khan :—Sir, the stamping is done by the department.

Mr. Speaker :—So, there the question lies – that the Inspector or whoever is there—he is collecting money for purposes of stamping. Is he entitled to do that? What measures the Government is going to take to stop such malpractices ?

Shri Basheeruddin Babu Khan :—Sir, this not brought to the notice of the Government. If there is any complaint alleging that xcess amount is being collected by the department....

Mr. Speaker :—No, No, everybody known in the town.

There is malpractice going on and if the Government says "We do not" — You say: 'we are going to take measures and whoever guilty persons are there, we will punish them. Not only that' to facilitate the traders we are going to improve the system now prevailing."

That should be the answer.

Sri Basheeruddin Babu Khan :—Sir, the traders themselves can have their own....

Mr. Speaker :—That is about stamping Sir, you have not followed. Now the question is—not about repairs. Now if I take for repairs, I can get it done. It is my job and then I take them to the department and they stamp it. Now, what business these follows who stamp it, have got the business of collecting money—illegal money? That is the question.

Sri Basheeruddin Babu Khan :—Sir, that is the allegation. We have no proof that this Government has done that.

Mr. Speaker :—When the Hon'ble Member in the House is telling, it does not require any proof. Already he says that a number of representations were made. What the Government have done ?

Sri Basheeruddin Babu Khan :—Sir, it is the representation made against the repairers and not against the department personal.

(శ్రీ ఎం. కాశిరెడ్డి .—కోట్ల రూపాయలు కలెక్టు చేస్తున్నారు, అధికారుల మద్దతుతోనే ప్రైవేటు కంట్రాక్టర్లను ఎంగేజ్ చేసుకొని ఆక్కడికి వచ్చి చేసేది ఏమీ లేదు స్టాంప్ వేసి వెళ్ళి పోతారు. మెజరుమెంటు తగ్గిందా, పెచ్చిందా అన్నది చూడకుండా ఊరికే సర్టిఫై చేసి మనీ కలెక్టు చేస్తున్నారు.

Mr. Speaker :—There are some malpractices going on and what will you do about it ?

Shri Basheeruddin Babu Khan :—Sir, the Government will examine it.

(శ్రీ ఎన్. ఆర్. జయదేవనాయుడు :—ప్రైవేటు సంస్థలే కాకుండా ప్రభుత్వ సంస్థలలో కూడా మానికలూ కొలతల విషయంలో చాలా ఇబ్బందులు కలుగచేస్తున్నారు. ప్రత్యేకంగా సివిల్ సప్లయిస్ వారియొక్క స్టాక్ వసూలు కనుక వెళ్ళి చూస్తే మనం 100 కె.జి.ల చక్కెర తెచ్చి చూస్తే 94 కె.జీ.లు మాత్రమే ఉంటోంది. ఇలాంటివి లేకుండా చేయడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటుంది ?

Mr. Speaker :—Have you followed ?

Shri Basheeruddin Babu Khan :—No, Sir, I have not.

Mr. Speaker :—Because you are not using ear-phones. Now, what the Government is going to take steps for these illegal collections and to improve the function of the Government – I mean the department ?

Shri Basheeruddin Babu Khan :—Sir, if there are any complaints the Government will certainly take steps to improve the working in the department.

Mr. Speaker :—Already the complaints are received. What have you done there ?

Shri Basheeruddin Babu Khan :—Sir, these complaints will be looked into.

Mr. Speaker :—How ? When are you going to look into them when already 7 years / 5 years have passed ?

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి (నెల్లూరు):—అధ్యక్షా ఈ తూనికలు కొలతల విషయంలో ఎవరయితే నిజాయితీగా వ్యాపారం చేస్తున్నారో వారి పైన కఠిన చర్యలు తీసుకొని అక్రమంగా వారి పైన కేసులు పెడుతున్నారు. అదే విధంగా నిజాయతీగా కాక బ్లాక్ మార్కెటులో అమ్మి తూనికలూ, కొలతలూ తక్కువ చేసి వినియోగదారులకు ఎవరికయితే నష్టం చేస్తున్నారో వారి దగ్గర లంచాలు తీసుకొని అటువంటి వ్యాపారులను వదిలి వేస్తున్నారు. ధరలు రోజు రోజుకీ పెరుగుతున్నాయి. అదే విధంగా తూనికలు, కొలతలమోసాలు పెరుగుతున్నాయి. వ్యవసాయదారులూ, కూరగాయలూ మార్కెట్లో అదే విధంగా పెట్రోలు బంకుల్లో అన్ని స్థాయిల్లో అవినీతి జరుగుతున్నందువల్ల వినియోగదారుడు నష్ట పోతున్నాడు. వాటిపైన ఎన్ని కేసులు బుక్ చేసారు? వ్యాపారస్థుల పైన కేసులు పెట్టి వాటిని నివారించగలిగారా? నివారించలేకపోతున్నారని ప్రజలలో కూడా అభియోగం ఉంది. ఇది కేవలం ఇంస్పెక్టర్ వారు చెప్పినట్లు దీనిలో కంట్రాక్టర్స్ కాదు. రిపేరర్స్‌కి లైసెన్సు ఇచ్చారు. ఆ లైసెన్సు ఎంత వసూలు చేయాలి? రెండింతలా? మూడింతలా ఏ విధంగా చేస్తున్నారు? ఈ కొలతల స్టాంపింగ్ సరిగా చూడడం లేదూ రిపేర్ చేసినప్పుడు అన్నది అభియోగం. దీనిలో అవినీతి బాగా కూరుకు పోయింది. తచ్చారా వినియోగదారుడు పూర్తిగా నష్టపోతున్నాడు. ఇది అందరికి తెలిసిన విషయమే. దీనిని సరిగా అరికట్టాలి. ఏమి చర్యలు తీసుకొన్నారు? ఎన్ని కేసులు ఒక్కొక్క వ్యక్తి మీద ఎన్ని వర్యాయాలు బుక్ చేసి వీటిని నివారించగలుగుతున్నారు?

Mr. Speaker :—Simple question is– that the consumers are being hoodwinked; In the process, the licensee the repairer and the person who puts the stamp – are all creating lot of problems to the consumer and ultimately, the consumer is put to loss and harassment. Now, how many cases have been launched against those activities ? If you have some figures, you can say– otherwise you can place it.

Shri Basheeruddin Babu Khan :—Sir, I have got some figures of prosecutions.

Mr. Speaker :—What steps you have taken for those consumers being hoodwinked ?

Shri Basheeruddin Babu Khan :—No specific proposals are there.

Mr. Speaker :—If you go on any road you can find hundreds and hundreds of cases.

Shri Basheeruddin Babu Khan :—Under the Act and rules, we can only book cases.....

Mr. Speaker :—That is not the thing. The Hon'ble Members' anxiety and agitation is to see that the Government and the department is activised. They are able to take proper steps to see that the consumer is not put to loss.

Sri Basheeruddin Babu Khan :—From these fines, I can tell you Sir, these figures will speak for themselves; in the year 1985-86; 34,700 cases have been booked; in 1986-87; 39,300 cases have been booked. For 1987-88; 4920 and for 1988-89; 38,500 and upto 8/89; 15,750. The fines collected from those prosecuted is....

Sri K.V. Subba Reddy :—I don't want any money involved. You tell us, how many cases were detected and what all the action taken ?

Sri Mohd Jani (Guntur-I) :—How many people are punished ?

Sri Basheeruddin Babu Khan :—I am giving those figures only.

Mr. Speaker :—Now these are all for the purpose of statistics. Mere booking the cases will not solve the problem of the consumer. The only thing is, booking cases is not sufficient. Only for statistical purpose it is done. Everybody knows about it. How many of those booked cases ended in conviction etc., and what are those details ? The department would able to tell you. Why only about the figures of cases booked. About prosecution also, they should give you the information.

(శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—ప్రతి సంవత్సరం 88, 86, 89 వేల కేసులు పెడుతున్నామని చెప్పారు. ఇది వరకు పోర్టిఫికేషన్ ఉన్నప్పుడు ఆ కాలంలో కొన్ని వాడకం ప్రకారం కేసులు ఇస్తారు. ఆ విధంగా కనబడుతోంది సంవత్సరానికి అన్ని కేసులు బుక్ చేస్తున్నారు. శిక్షలు పడ్డాయా అంటే చెప్పలేకపోతున్నారు. కొలాయ్డ్ అయ్యి కేసులు పెడుతున్నారు తప్ప ఈ కేసులు భోగస్ అని చెప్పి అర్థం అవుతోంది. దానిని అరికట్టిన పరిస్థితి ఉంటే చెప్పమనండి.

Mr. Speaker :—I have asked him. If you are having information you can please tell. Otherwise I am postponing this question seriously—because the Government should pull up the department for making more efforts to see that the malpractice is put an end to because other consumers like me and you and everybody is being hoodwinked everyday on account of not weighing or anything like that. So the Government should be more active.

Shri Basheeruddin Babu Khan :—Sir, I will give you. Andhra Pradesh is the leading State in the country. The next

State has only 50% of the cases of what is being booked in Andhra Pradesh.

Mr. Speaker :—I understand the anxiety of the Members. But it is already 9-30 A M.

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి :—ఇది ఇంపార్టెంట్ ఇష్యూ సార్.

Mr. Speaker :—I am not concerned. That is why, I am coming to your rescue. If you require some time more I postpone. Otherwise, I will allow only one supplementary.

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి :—ఇంకా గం. 9—30 కాలేదు.

Mr. Speaker:-When I am asking him to reply it is 9-30 a.m. Throughout the country not more than a minute is allowed after question hour. మైసూరారెడ్డిగారు ఈ అసెంబ్లీలో కొంత అలెవెన్స్ చూపించడం జరుగుతున్నది. తప్పితే ఏ అసెంబ్లీలో కూడా కరెక్టుగా 9—30 గంటలకు బెల్ రింగ్ అవుతుంది. After exactly one hour, all the proceedings are stopped.

(శ్రీ డి. కె. సమరసింహారెడ్డి (గద్వాల్) :—14వ తేదీకి వాయిదా వేయండి.

(శ్రీ కె. ప్రభాకరరావు (అమలాపురం) :—14వ తేదీన క్వశ్చన్ అవర్ లేదు.

మిస్టర్ స్పీకర్ :—అలాగే, ప్రశ్న నెం. 45 (*11154) 15వ తేదీకి పోస్టపోన్ చేస్తున్నాను.

టి.టి.డి. చే ఆలిపిరి వద్ద అతిథి గృహా నిర్మాణం

46—

*11001—(శ్రీ వి. నర్సిరెడ్డి (మక్తల్):— దేవాదాయ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) ఆలిపిరి వద్ద టి.టి.డి. వారి ఇంజనీరింగ్ సిబ్బంది ప్రత్యక్ష పర్యవేక్షణలో 50 లక్షల రూపాయల ఖర్చుతో ఒక అతిథి గృహం మరియు ఒక ఫలహారశాలను నిర్మించిన విషయం వాస్తవమేనా ;

(ఆ) ఈ సందర్భంగా అదనపు రూపాయల దుర్వినియోగం జరిగిన విషయం కూడా వాస్తవమేనా ?

దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ కె. అప్పలనాయుడు):— (అ) ఆలిపిరి వద్ద అతిథి గృహము, ఫలహారశాలను 59 లక్షల 80 వేల రూపాయల ఖర్చుతో నిర్మింపబడినది.

ఈ నిర్మాణము కాంట్రాక్టరు పూర్తిచేయనందున, తిరుమల తిరుపతి దేవస్థానము ఇంజనీరింగు విభాగము వారిచే పూర్తి చేయించబడినది.

(ఆ) లేదండి.

9–80 గం. ఉ. (శ్రీ) సి. నర్సిరెడ్డి:— అధ్యక్ష, తిరుమల తిరుపతి దేవస్థానము వారి ఇంజనీరింగ్ సిబ్బందిచే పూర్తిచేయబడిన ఈ అతిథి గృహము కొరకు సాంకేతికంగా మంజూరు పొందిన డబ్బు ఎంత? ఎంత డబ్బు కొరకు అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ పొందినారు? కాంట్రాక్టర్ ఎందుకు పూర్తి చేయలేదు? ఎప్పుడు కాంట్రాక్టర్‌కు ఇచ్చినారు?

(శ్రీ) కె. అప్పలనాయుడు:—1931 వ సంవత్సరంలో అలిపిరి వద్ద 42 గదుల అతిథి గృహము, అందుకు తగిన ఫలహారశాల కట్టుటకు 20 లక్షల రూపాయలతో అంచనా వేయబడినది. టెండర్లు పిలువగా ఆరు మందిలో తక్కువ టెండరు వేసిన (శ్రీ) మబ్బువారి రెడ్డిగారికి 2 లక్షల 10 వేల రూపాయల అధిక రేటుకు మంజూరు చేయబడినది. ఈ కాంట్రాక్టరు చాలా జాప్యం చేసి మూడు సంవత్సరాలలో సుమారుగా నాలుగు లక్షల రూపాయల పని మాత్రమే చేసినారు. మిగతా పని పూర్తి చేయుటకు అసలు టెండరు రేటు మీద 15 శాతం ఎక్కువ చేయమని కోరగా అందుకు అంగీకరించక కాంట్రాక్టు రద్దు చేయబడినది. వీరు హైకోర్టులో వేసిన కేసు వీగిపోయినది. తరువాత 1984 వ సంవత్సరం జులై నెలలో మరి ఒక కాంట్రాక్టర్ (శ్రీ) మబ్బు రామిరెడ్డి గారికి వారు వేసిన టెండర్ ప్రకారం రూ. 31 లక్షల, 56 వేలకు కాంట్రాక్టుకు ఒప్పుకోబడినది. కాని వారు శాసన సభకు పోటీచేసినందున కాంట్రాక్టు రద్దు చేసుకొన్నారు. 1986 వ సంవత్సరం జూన్ నెలలో మరల టెండర్ పిలిచినారు. అప్పుడు (శ్రీ) రామదాస్ అండ్ కంపెనీ వారు రూ. 58 లక్షల 50 వేలకు టెండర్ వేసినారు. ఈ టెండర్ చాలా అధికంగా వున్నందున వారికి కాంట్రాక్టుకు ఇవ్వలేదు. ప్రయివేటు టెండర్ చాలా ఎక్కువగా వున్నందున తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు వారు ఈ విషయం సమీక్షించి మిగులు పనిని టి.టి.డి. ఇంజనీరింగు విభాగము వారిచే పూర్తి చేయుటకు నిశ్చయించినారు. ఇందుకు గాను మొత్తం రూ. 88 లక్షల 78 వేలు మంజూరు ఇచ్చినారు. 30–9–1987 న భవన నిర్మాణం పూర్తి అయినది. ఇందుకు రూ. 87 లక్షల 7 వేలు ఖర్చు అయినది. అదనంగా చేసిన శిల్ప పనికి రూ. 2 లక్షల 23 వేలు ఖర్చు అయినది. మొత్తం రూ. 89 లక్షల 30 వేల ఖర్చు మాత్రమే అయినదని మనవిచేస్తున్నాను.

(శ్రీ) సి. నర్సిరెడ్డి:—ఈ వసతి గృహము కోసం 20 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. మంజూరు చేయడం జరిగిందని మంత్రిగారు చెప్పియిచ్చారు. ఆ తరువాత అది ఇప్పుడు రూ. 89 లక్షల 30 వేలకు పెరిగింది. అది అక్కడ వుండే సిబ్బంది, కాంట్రాక్టర్స్ అందరు కలిసి ఈ 20 లక్షల రూపాయలలో పూర్తి అయ్యే దానిని రూ. 89 లక్షల 30 వేల వరకు తీసుకొని పోయినారని అనుకోవడంలో తప్పు ఏమయినా వుందా?

Mr. Speaker:—If you want some further enquiry to take place, Government should see that the enquiry takes place.

(శ్రీ) ఎం. రామిరెడ్డి (తిరుపతి):— ఈ సదరు కాంట్రాక్టులో రూ. 31 లక్షలకు 1984వ సంవత్సరంలో అప్పుడు నేను ఎం. ఎల్. ఎ. గా లేనప్పుడు వేసాను, మరల నేను ఎం. ఎల్. ఎ. అయిన తరువాత నాకు అక్కరలేదు.

నేను శాసన సభ్యుడిగా వుండి ఈ పని జరగకూడదని డ్రాప్ చేసుకొన్నాను. అప్పుడే 1984వ సంవత్సరం లోనే 84 ఆఫీసులు. వారు మొదలు పెట్టినది 1987వ సంవత్సరంలో. రాష్ట్రంలో టి. టి. డి. లో వున్నంత క్వాలిటీ వర్క్ ఎక్కడా వుండదు. న్యూస్ పేపర్లలో చూచి అక్కడ ఏదో క్వశ్చన్ వేయడం అంత న్యాయం కాదు. దాని లోతుపాతులు చూస్తే బాగుంటుంది.

భీముని పట్నంలో 'మహోదయ' కు తగిన ఏర్పాట్లు లేకుండుట

47—

*11105—సర్వశ్రీ జి. ఎస్. ఎస్. శివాజి, కె. ఎర్రన్నాయుడు:—రెవెన్యూ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నంలో 'మహోదయ' సందర్భంగా జిల్లా అధికారులు తగిన ఏర్పాట్లు చేయవండున 10 మంది మరణించిన విషయం వాస్తవమేనా ;

(ఆ) అయినచో, దానికి బాధ్యులైన వారిపైన తీసికొన్న మరియు బాధితులు, వారి కుటుంబాలకు సహాయం చేయుటకు, తీసికొన్న చర్యలేవి ?

హోంశాఖా మంత్రి (శ్రీ ఎ. మాధవరావు):—

(అ) ఆర్తోదయ, మహోదయ మేలా సందర్భంగా భీమునిపట్టణం వద్ద 5—2—1989 న సముద్రంలో పవిత్ర స్నానాలు చేసే సందర్భంలో వారి నిర్లక్ష్యంవల్లను, ముందు జాగ్రత్త చర్యలను ఉల్లఘించటం వల్లను 10 మంది వ్యక్తులు సముద్రంలో మునిగిపోయారు. భక్తులు సురక్షితంగా స్నానం చేయటానికి విస్తృతమైన ఏర్పాట్లు చేయటం జరిగింది. స్నాన వాటికల వద్ద ఆన్ని ముందు జాగ్రత్త చర్యలను తీసుకోవడం జరిగింది. ఈ సంఘటనపై మేజిస్టీరియలు విచారణ నిర్వహించటం జరిగింది. స్నానవాటికలుగా గుర్తించని ప్రమాదాలు జరగటానికి అవకాశమున్న ప్రాంతాన్ని మృతులు ఎంపిక చేసుకున్నట్లు విచారణలో వెల్లడయింది.

(ఆ) వారి మరణానికి ఎవరూ బాధ్యులు కారని తెలియవచ్చింది. అందువల్ల ఏ వ్యక్తి మీద చర్య తీసుకునే ప్రశ్న ఉత్పన్నం కాదు. సహాయాన్ని ఎవరు కోరలేదు.

శ్రీ జి. శ్యామసుందర శివాజి:—అధ్యక్షా, మీద్వారా మంత్రిగారిని అడిగేది ఏమంటే, ఈ మేళాలు 12 సంవత్సరాలకు ఒకసారి వస్తాయి ఏర్పాట్లలో లోపంవల్ల ప్రమాదం జరిగిందనేది మా మాభావన. ఎందరు ఆలకించారో, లేదో గాని చనిపోయిన వారికి సంబంధించి, సహాయానికి సంబంధించి ప్రశ్న వేస్తే జవాబు, వారు సహాయం కోరలేదు అని సమాధానం వచ్చింది. ప్రమాదం జరిగిన వెంటనే ప్రభుత్వం అక్కడకు చేరి తన వంతు కర్తవ్యంగా సహాయం చేయడం అనేది అనవాయితీ. ఎవరూ సహాయం కోరడం జరుగలేదని వారు చెప్పారు. స్థానిక 9-40 ఉ.

శాసనసభ్యులు. ప్రస్తుత ఎక్సయిజ్ మంత్రి అప్పలరాజుగారు చైర్మనుగా వుండి. వారిద్వారా చనిపోయిన వారికి సంబంధించి సహాయం కోరడం జరిగింది. అందులో నలుగురు వేద పూజార్ల బిడ్డలు వున్నారు. చనిపోయినవారి కుటుంబాలకు సహాయం అందించవలసిందిగా కోరుతున్నాను. ఇటువంటి ప్రమాదమే శ్రీకాకుళంజిల్లా కళింగపట్నంలో జరిగింది. అక్కడ డెడ్ బాడీస్ కూడా వెలికి తీయడం జరగలేదు. కలెక్టర్ గారు నేవీ అధికారులతో డెడ్ బాడీస్ కొరకు వెతికించడానికి కోరగా నేవీ అధికారులు తిరస్కరించడం జరిగింది. ఈ మేళాలు అనేవి 12 సంవత్సరాలకు ఒకసారి జరిగేవి కనుక, కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయవలసిందిగా కోరుతున్నాను. కాంపెన్సేషన్ విషయంలో ఖచ్చితమైన హామీ యివ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వి. మాధవరెడ్డి:—అధ్యక్షా, ఈ మేళా విషయంలో కట్టుదిట్టమైన చర్యలను తీసుకోవడం జరిగింది. కేవలం ఆ వ్యక్తుల ఆత్రుద్ధవల్లనే ప్రమాదం ఏర్పడి వారు మరణించడం జరిగింది. అయినప్పటికి సహాయం విషయంలో సంబంధిత కలెక్టరుకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది.

నిజాంపట్నం మండలం, కొత్తపాలెంలో ఐస్ ప్లాంటు

48—

*10457—శ్రీమతి ఇ. సీతారావమ్మ (కుచినపూడి), సర్వశ్రీ యు. వెంకటేశ్వర్లు (బాపట్ల), కె. వీరయ్య (వేమూరు), వి. పండరి (జుక్కల్), కె. ఆదెన్న (సంతనూతలపాడు), వై. శ్రీనివాసరెడ్డి (ఎల్లారెడ్డి):—పశు సంపర్థక శాఖా మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) గుంటూరు జిల్లా, నిజాంపట్నం మండలం, కొత్తపాలెం గ్రామంలో ఐస్ ప్లాంటును ఏ తేదీన ప్రారంభించారు;

(ఆ) ఆ ప్లాంటు పూర్తి చేశారా; యింతవరకు ఆ ప్లాంటునుండి ఎంత ఆదాయం వచ్చింది;

(ఇ) నిజాంపట్నం మండలంలో చేపల రేవుపని పూర్తి అయిందా; లేనిచో యింతవరకు ఎంత మొత్తం ఖర్చు చేసినారు?

(శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:—అధ్యక్షా, అందరికి తెలిసిన విషయమే– జుడీషియరీ, లెజిస్లేచర్, ఎగ్జిక్యూటివ్ సమానమైన ప్రతిపత్తి కలిగినటువంటివని, ఒకరితో ఇంకొకరు వివాద్ ఎంక్రోచ్ చేయకూడదని. ఈ సభ దృష్టికి తెచ్చేది ఏమంటే– ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో–మీరు స్పీకర్‌గా–స్పీకర్స్ కాన్ఫరెన్స్‌కు వెళుతూ ఉంటారు, అక్కడ పార్లమెంట్ స్పీకర్ అధ్యక్షత వహించే అవకాశం ఉంటుంది కాబట్టి, ఆ వేదికను మీరు ఉపయోగించి, ఈ సబ్జక్టుమీద తుణ్ణంగా చర్చించి, దేశంలో ఇటువంటివి జరగకుండా ప్రతిపాదనలు చేసి, స్పీకర్స్ కాన్ఫరెన్స్‌లో ఇంత ప్రధానమైన విషయం చర్చించి, ఆ చర్చల అనుసారంగా రాష్ట్రపతికి నివేదించడం బాగుంటుంది. ఇక్కడ చర్చ జరిగినంత మాత్రాన–
We are accepting judiciary as supreme.
జుడీషియరీ సుప్రీం అని భావించాల్సి ఉంటుంది కనుక స్పీకర్స్ కాన్ఫరెన్స్ వేదిక సరైనదిగా భావిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :—స్పీకర్స్ కాన్ఫరెన్సులో గతంలో ఈ విషయం చర్చించడం జరిగింది, యూనానిమస్‌గా ఒపీనియన్ చెప్పడం జరిగింది. There is no other point.
19వ తేదీన మరల కాన్ఫరెన్సు ఉంది – భోపాల్‌లో ఉంది. దాంట్లో ఎజెండాలో నెం. 1 ఇదే విషయం ఉంది. స్పీకర్స్ లెవెల్‌లో చర్చించడం అనేవి ఉంటాయి. లెజిస్లేచర్ సభ్యులు చర్చించి నిర్ణయించాల్సిన విషయం ఉంటుంది. That is unofficial and that decision cannot be acceptable to the House. ప్రత్యేకంగా మనం సమస్య ఎదుర్కొంటున్నాము కాబట్టి మనం నిర్ణయించాల్సి ఉంటుంది—I have not let out anything to go out of our control. I am serious about the privilege of this House. దీని కాన్సిక్వెన్సెస్ మొత్తం దేశంలోనే భయంకరంగా ఉంటాయి—and I am here to safe-guard the privilege of this House. I am not going to let down my own Members of this House. Once you say that you have no privilege, you cannot

convict – that is all – finished. You cannot do anything. You cannot conduct the House, because any mob can enter and disturb you.

(శ్రీ ఎమ్. ఓంకార్ :—అసలు పిర్విలేజెస్ కమిటి కూడా అవసరం ఉండదు.

మిస్టర్ స్పీకర్ :—అవును, అవసరం ఉండదు.

(శ్రీ పి. వెంకపతి:—అధ్యక్షా, ఈ రోజు చాలా ముఖ్యమైనటువంటి విషయం—శాసన సభ తన హక్కులను కాపాడుకోవడమే కాక తన ద్వారా ప్రజలు చాలా కాలంగా పోరాడి సంపాదించుకున్న ప్రజాస్వామ్య హక్కుల రక్షణ విషయం కూడా అందులో ఇమిడి ఉంది. అందుచేత చాలా బాధ్యతాయుతంగా ఆలోచించాలి. ఈ మూడు వ్యవస్థలు సమానమైనవా, ఏది ఎక్కువ అనే చర్చకంటే ప్రధానంగా మన పరిధిలోపల జరిగే విషయాల లోపల మనకు హక్కు ఉందా, దీని మీద ఇతరులకు హక్కు ఉందా అనేది ప్రధానమైన విషయంగా నేను అర్థం చేసుకొంటున్నాను. స్పీకర్ను ఏ కోర్టులో అయినా దావా వేసి, నోటీసు ఇచ్చి పిలిపించే అధికారం ఉంటే—దీనిని మనం ఆగస్టు హౌసు అని అంటూ ఉంటాము, ఇది ఆగస్టు హౌసు కాదు, సెప్టెంబర్ హౌసు అని అనుమానం వస్తుంది. ఇక్కడ మనలోనే మనం నిర్ణయించుకుని, మన గౌరవం కాపాడకోడానికి మనం సిద్ధంగా ఉన్నామా లేదా మన హక్కులను రక్షించుకునే ఆత్మవిశ్వాసం కలిగివున్నామా లేదా? ఆ రోజు మనం ఏకగ్రీవంగా నిర్ణయించి ఉన్నాము. ఆనరబుల్ స్పీకర్ అని మేము మిమ్ములను, మీరు సభను ఉద్దేశించి మాట్లాడటం—ఆ ఆనరబుల్ స్పీకర్ను నోటీసు ఇచ్చి పిలిపించడం విషయం వచ్చినప్పుడు — మనం సూటిగా మన అభిప్రాయం చెప్పినప్పుడే
12-10 మ. సభ గౌరవాన్ని కాపాడగలము అనుకుంటాను. అందువల్ల ఆ రకమైన ఆ సభ్యుల యొక్క ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి పార్టీ యొక్క విధానం కూడా అదేనా ? లేక అది ఒక వ్యక్తిగతమైన అభిప్రాయమా అనేది యిక్కడ కూడా చాలా ముఖ్యం. ఎందుచేతనంటే నేను రాజకీయాల ప్రస్తావన చేయడం కాదు. ఇది భారతదేశ వ్యాప్తంగా పరిపాలన చేస్తూ మెజారిటీ రాష్ట్రాల శాసన సభలను, యీ దేశపు అత్యున్నత శాసనాధికారం కల్గినటువంటి ఉభయ సభలలోను, మెజారిటీగా ఉన్నటువంటి పార్టీ యొక్క అధికారయుతమైన అభిప్రాయాన్ని, అది సభాధ్యక్షులను నోటీసు యిచ్చి కోర్టుకు పిలిపించ వచ్చుననే అభిప్రాయం పార్టీ అభిప్రాయమా అని తెలియవలసిన అవసరం ఉందని, అది స్పష్టం చేయవలసిన బాధ్యత కూడా ఆ పార్టీ వారి మీద ఉందని యీ సందర్భంలో చెబుతున్నాను. అందువల్ల యిది ప్రధానంగా ప్రజాస్వామికం కాము ఎన్నుకున్నటువంటి సభ్యుల యొక్క గౌరవాన్ని వేయి కళ్ళతో

గమనిస్తూన్నారు. అందువల్ల యేదైనా పోరాటం చేస్తే యీ సభ చేసిన పోరాటాన్ని యీ సభయే సవరించుకోవాలి. ఈ సభ అదనంగా శిక్ష వేస్తే ఆ శిక్షను యీ సభ తగ్గించుకోవడానికే తప్ప మరొక సంస్థ దీనిలో వేలుపెట్టడానికి, జోక్యం చేసుకోడానికి అధికారం లేని విధంగా యీ విధమైన చర్యలు తీసుకోవలసి ఉంటుంది. అటువంటి చర్యలు తీసుకోవడానికి స్పీకర్ గారికి అధికారం యిస్తూ యీ సమావేశంలో యేకగ్రీవంగా తీర్మానం చేయవలసిన అవసరం ఉందని చెబుతున్నాను.

శ్రీ వి. రంగారావు:— అధ్యక్షా, యీ సమస్య చాలా సున్నితం అయింది. చాలా ప్రతిష్టాకరమైనది. న్యాయసమ్మతంగా లాయర్లు అందరూ అనేక విధాలుగా రెండు ప్రక్కలా వాదించేటటువంటి శక్తి, సామర్థ్యం మన యొక్క న్యాయశాస్త్రంలోనే ఉంది. కొట్టిన వారి తరపున లాయరు వకాల్తా తీసుకుంటారు. చనిపోయిన వారి తరపున లాయరు వకాల్తా తీసుకుంటారు. అది వారి తప్పు కాదు. మీ న్యాయ శాస్త్రంలోనే ఆ అవకాశాన్ని కలుగజేశారు. అందువల్ల వారు మాట్లాడేది అంతా యెవరు, యే న్యాయాన్ని తీసుకుంటే దానినిమాట్లాడడానికి వారికి సమర్థత ఉంటుంది. మామూలు పౌరులు మా బోటివారికి అని అన్నింటితో నిమిత్తం ఉండదు. ప్రపంచంలో జరుగుతున్నది యీ పోరాటాలు జరిపించి యీ స్వరాజ్యం తెచ్చుకున్నది, ప్రాణాలు బలిదానం చేసింది, రక్తాన్ని రోడ్ల మీద పారబ్రోలగొట్టింది, భర్తకు భార్య లేకుండా, భార్యకు భర్త లేకుండా, తండ్రికి బిడ్డ, బిడ్డకు తండ్రి లేకుండా దానం చేశారు. ఇది స్వరాజ్యం తెచ్చింది. మీ యొక్క హక్కులను మీరు శాపాడకోండి. అటువంటి సమస్య దీనిలో యిమిడి ఉందని మనందరం తెలుసుకుంటే చాలా మంచిదని నా అభిప్రాయం. మేము 50 సంవత్సరాలుగా యీ దేశంలో మానవుల హక్కులు కాపాడుకోవడానికి ఆన్ని విధాల త్యాగాలు చేసి ఈ నాడు అసెంబ్లీలోకి వస్తే యిక్కడ కూడా యేమి జరుగుతున్నది తెలుసుకున్నప్పుడు మా బోటివారము ఉడికిపోతున్నాము. 80 కోట్లు జనాభా కలిగిన భారతదేశానికి రక్షణ కల్పించడానికి భారత జాతి గౌరవం నిలబెట్టడం కోసం మనము యిక్కడ పార్టీతో నిమిత్తం లేకుండామానవతా ధ్యేయంతో పోరాటం జరపాలన్నదే నా దృఢం. మనము యేమి అనుకుంటున్నాము రోజువారి పరిపాలనలో అడ్డం వచ్చేది యేమిటి, రోజువారీ పరిపాలలో వారికి మనకు ఉన్న వ్యత్యాసం, యీ వ్యత్యాసం కంటిన్యూవస్ గా జరుగుతోంది. దాని ప్రభావమే యిక్కడ కూడా కనపడుతోంది. ఎప్పుడూ మామూలు మానవునికి సక్రమమైన మార్గంలో సంఘం ఉన్నత స్థాయికి రావడానికి పైన ఉన్న శక్తి ప్రక్కదారికి ప్రయత్నిస్తాయి. ఇది

నగ్న సత్యం. ఇది వెపైడ్ యింక్రెస్ట్ అంటారు—మీ ఇంగ్లీషు భాషలో. అందువల్ల ముఖ్యంగా యీ దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి పోరాటంలో పాల్గొన్న భాగస్వాములుగా ఉన్నారో వారొకసారి తిరిగి చరిత్రనుపునరావృతం చేసుకోవాలి. అందువల్ల యే పరిస్థితిలో కూడా పార్లమెంటును కాని, లేక అసెంబ్లిని కాని కన్వెన్షన్ చేయడానికి మీరు ఈరోజు ఉప్పుకుంటే వాటిని రద్దు చేసి యెవరికో ఒకరికి సైన్యాధిపతికి పరిపాలనా అధికారం అప్పగిస్తే బాగుంటుంది, యేమో. కాని ఇక్కడ అసంబ్లీలో విధానాన్ని సృష్టించినామని మనమే అనుకుంటూ దీనిని ముక్కలు ముక్కలుగా చేయడానికి ప్రయత్నిస్తే యిది మానవత కాదని, రాజ్యం కాదని చెప్పడానికి వెనుకాడడం లేదా. సామర్థ్యం లేని మానవుడు కత్తి తీసుకుని లేక కర్ర తీసుకొని పోరాడాలి. యీ రెండింటిలో యేదో ఒకటి నిర్ణయించుకుని, యీ రెండూ కాకుండా యింకొక పేరు యేమిటో ఒకటి పెట్టినారు. అది యిక్కడ చెప్పడం మంచిది కాదు, అది పార్లమెంటు విధానము కాదు. అందువల్ల నేను మనవిచేస్తున్నాను, హెచ్చరిక చేస్తున్నాను మేము అనేక పోరాటాలు జరిపి యెన్నో కష్టాలు అనుభవించి తెలుసుకున్న అభిప్రాయం యేమిటంటే యెప్పుడూ కూడా పార్లమెంటు విధానాన్ని సృష్టించేది కార్యకర్తల విధాన సభ. కాబట్టి దీనికి భిన్నంగా యిందులో వేలు పెట్టడానికి వీలు లేదు. ఇటువంటి విధానం అనే మాట వదిలివేసి మీ చరిత్రలో యింకొక పేరు ఉంటే పెట్టుకోండి అభ్యంతరం లేదు. విధాన సభ అని పేరు పెట్టినప్పుడు విధానానికి అడ్డం చెప్పేది యింకొకటి లేదు. సుప్రీం కోర్టు జడ్జిలను, హైకోర్టు జడ్జీలను, నియమించేది యెవరు? వారిని అప్పాయింట్ చేసేది ఆకాశంలో యెవరూ లేరు. మనము యెవరికయితే అధికారం యిస్తామో వారే వీరిని నియమిస్తారు. వారు పెద్ద ఉద్యోగస్థులు కావచ్చును, మేధావులు కావచ్చును. కాని యీ శాసన సభ విధానాలకు అడ్డం రావడానికి యెవరికీ యే విధమైన అధికారం లేదు. ఇది నా అనుభవంలో చెప్పే మాట. మీ శాస్త్రం చూసి చెప్పడము లేదని మనవి చేస్తున్నాను.

డా. ఎం.వి. కృష్ణారావు (ఇచ్ఛాపురం) :— శాసన సభ కార్యక్రమంలో యెవరయినా యింటర్ ఫియర్ అయితే వారిని శిక్షించే అధికారం శాసన సభకు ఉంది. ఈ అధికారంలో యింటర్ ఫియర్ కావడానికి సుప్రీం కోర్టుతో సహా యే కోర్టుకు అధికారం లేదు. ఒక ముఖ్యమైన విషయం తమ దృష్టికి తీసుకు రావలసి వుంది. మనము 30 రోజులు శిక్ష విధించినాము. ఆ 30 రోజులలో 10 గంటలు మిగిలి ఉండగానే సుప్రీం కోర్టు వారిని రిలీజ్ చేసింది. నేను సూచన చేయడం లేదు కాని యీ హౌస్‌కు మరల 10 గంటలు యింప్రిజన్‌మెంటు చేసే అధికారం ఉందని గుర్తు చేస్తున్నాను.

(శ్రీ) ఎం. వెంకటేశ్వర రావు (డిచ్‌పల్లి) :— ఇక్కడ కాన్‌స్టిట్యూషన్ మేధావులు ఉన్నారు. కాని, బాధ్యతాయుతంగా పాలసీమేకర్స్‌గా వచ్చిన మనము కొన్ని మాటలు వింటూ వుంటే బాధ కల్గుతోంది. ప్రత్యేకించి యెవరి అధికారాలు యేమిటి, యెవరి పరిధిలు యేమిటనే విషయం వచ్చినప్పుడు క్లారిటీ కనపడడం లేదు. ఇక్కడనే కాదు, యిది పార్లమెంటులో కూడా చాలాసార్లు చూస్తున్నాము. కాని యీ సందర్భంగా ఒక యిష్యూను మనము తీసుకుని వచ్చినవారము అవుతామనే ఉద్దేశ్యం ఉంది. చాలా సంతోషం కూడా ఉంది. కాని యిక్కడ లెజిస్లేటివ్, జుడీషియరీ, ఎగ్జిక్యూటివ్ అనే విషయం వచ్చినప్పుడు పాలసీలు తయారు చేయడం వరకు లెజిస్లేటివ్ సుప్రీం అని, తర్వాత దానిని పాలసీలో ఉన్నంతవరకు అమలుచేయడానికి ఎగ్జిక్యూటివ్ అని యిందులో తప్పు ఒప్పులు ఉన్నాయని నిరూపించడానికి జుడీషియరీ ఉంది అనే దానిలో యెవరికీ అభిప్రాయభేధం ఉండడానికి వీలులేదు. మనము చేసినటువంటిది కరక్టా, కాదా అని చర్చించడం భావ్యం. ఒకవేళ మనము చేసింది కరక్ట్ అనే అభిప్రాయం వచ్చినప్పుడు మనము యేదైతే చేసినామో దానిని తిరిగి చేయడానికి మనము ముందుకు రావాలి. దీనికి అన్ని పార్టీలు సహకరించాలని కోరుతున్నాను. ఇక్కడనే కాదు పార్లమెంటుకు కూడా నిర్ణయాలు తీసుకోవలసింది, మార్గదర్శకాలు, చేయవలసినటువంటి డిసైజన్‌గా రూల్స్, ఎవరి పరిధి యేమిటనేది క్లేరిఫై చేయవలసిన గురుతర బాధ్యత పార్లమెంటుకు ఉందని దానిని వారు తీవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ :—పార్లమెంటు రూల్స్ ఫ్రేమ్ చేస్తుంది. వాటిని మనం ఆమోదించాలని ఏమీ లేదు. కాన్‌స్టిట్యూషను మార్చుకోవాలి. పార్లమెంటు రూల్స్ మనకు వర్తించవు. మన రూల్స్ మనకు ఉన్నవి. Assemblies are entirely different from Parliament. మనకు సబార్డినేషను ఏమీ లేదు. సెంట్రల్ సబ్జెక్ట్స్, స్టేట్ సబ్జెక్ట్స్ అని కన్‌కరెంట్ లిస్ట్స్ ఉంటాయి. అవసరమనుకుంటే రాజ్యాంగాన్ని సవరించుకోవాలి..... 12—20 మ.

(శ్రీ) యం. వెంకటేశ్వరరావు :—మనకున్న పరిధిలోనే మనకున్న అధికారాన్ని బట్టి ఇంప్లిమెంటు చేయవలసిన అవసరం ఉంది. పార్టీ వరంగా అందరం సుముఖంగా ఉన్నామని మనవి చేస్తున్నాను.

(శ్రీ) వి. శ్రీరాములు :—మన సభలో జరిగినటువంటి అలజడి చేసిన వ్యక్తుల మీద సభ తీసుకున్న చర్య మీద సుప్రీంకోర్టు వారు సభాపతికి సమను చేయడం అనేది చాలా విచారకరమైన విషయం. సభలో తీసుకున్నటువంటి నిర్ణయాల పట్ల అవి అమలుపరచడంలోను, సభా మర్యాదను కాపాడడములోను,

రూలు—274 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము:

ఆంధ్రప్రదేశ్ శాసనసభ శిక్ష విధించిన యువజన కాంగ్రెసు కార్యకరలను భారతీయ ఉత్తున్నత న్యాయస్థానపు ఆదేశాలపై విడుదల చేయుటను గూర్చి.

సభా గౌరవాన్ని కాపాడడం విషయంలోను అందరి సభ్యులు మీద బాధ్యత ఉందనే విషయం కొంత మరచిపోయారేమోనని అనుమానం వస్తున్నది. కాన్‌స్టిట్యూషను ప్రకారం 194, 212 ప్రకారం క్లియరుగా ఉన్నటువంటి అధికారాలు చాలా స్పష్టముగా తెలియపరిచారు. 212 ప్రకారం ఫండ్ మెంటల్ రైట్ ఉన్నది. But not connected with legislative matters, ఆ మిత్రులు మరచిపోయినట్టున్నారు. వారు కాంగ్రెసు వారు చేసినారనే విషయాన్ని మనస్సులో పెట్టుకుని ఆ విధంగా మాట్లాడి ఉంటారని అనుకొంటాను. వేరే పార్టీ వారు ఎవరైనా అయి ఉన్నట్లయితే వారు యింకొరకంగా మాట్లాడి ఉండేవారనుకుంటాను. రూల్సు ప్రకారం—ఆర్టికల్ 212 నుంచి 219 లెజిస్లేచర్సుకు మాత్రం ఉన్నది ఆసెంబ్లితో భాషా మర్యాదను కాపాడడంలో సరిగా మనం అర్థము చేసుకొనకపోతే మనం అందరం అవమానంతో సిగ్గుపడవలసిన విషయంగా మనవి చేస్తున్నాను. దీని విషయంలో పొలిటికల్‌గా ఆలోచించకుండా శాసనసభకున్న అధికారాలను అర్థము చేసుకుని—స్పీకరు గారిని సమన్ చేసిన విషయంలో మనకున్న అధికారులను అర్థం చేసుకోవలసిన విషయం యిది. మనకు ప్రజాస్వామ్యబద్ధంగా ఉన్నటువంటి అధికారాలను తొలగించే విషయంలో కోర్టుకు అధికారం ఉందా అనే విషయం ఇమిడి ఉంది. కేంద్ర ప్రభుత్వం విషయంలో రాజ్యాంగానికి మార్పు రావాలని స్పీకరు గారు సలహా యిచ్చారు. మేము జూనీయర్సుము. నరసింహారెడ్డి గారు సీనియరు ఎడ్వకేట్ కాన్‌స్టిట్యూషనులో ఫల్ అనే పదము వాడడము వల్ల సుప్రీంకోర్టుకు కాని, హైకోర్టుకు కాని ఇంటర్ ఫియరెన్సు లేదనే విషయం వారికి వేరే చెప్పవలసిన అవసరం లేదు. దీని విషయంలో అందరు మూకుమ్మడిగా సహకరించాలి. లేకపోతే ఈ దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థకు చెడ్డ గొడ్డలి పెట్టుగా అవుతుంది. లేకపోతే శాసనసభలో చేసినటువంటి తీర్మానములు అమలు చేసే విషయంలో కోర్టులు అడ్డు వచ్చే అవకాశం ఉంది. నరసింహారెడ్డిగారు — పార్టీ అని కాకుండా అందరూ యునానిమస్‌గా అందరూ కూడా ఈ సభద్వారా తీర్మానం పాసు చేసి రాష్ట్రపతికి పంపించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి —అధ్యక్షా, మా దృష్టికి రెండు విషయాలు తీసుకుని రావలసింది. సుప్రీంకోర్టు యిచ్చినటువంటి నోటీసు తమరికి ఒక్కరికే యిచ్చినది కాదు. మేము అందరం పాసు చేసినటువంటి తీర్మానం కనుక—ఆ తీర్మానం ప్రకారం ఆ నోటీసు మా అందరికి యిచ్చినట్లుగా భావిస్తున్నాను. సమస్య చాలా తీవ్రమైనది నరసింహారెడ్డి గారు ఎడ్వకేట్‌గా వాదించారు. ఎవరైనా హత్య చేసినప్పుడు వారు ఎడ్వకేట్ దగ్గరకువెళ్ళి వారు హత్య చేసినట్లుగా ఒప్పుకుంటారు, రక్షించమని కోరుతారు. ఆ ఎడ్వకేట్ వారిని

గణించడానికి హత్య చేయగలదు అని ఊహించడం తప్పని. అతను హత్య చేశాడని తెలిసి కూడా అతనిని రక్షిస్తాడు. నాకు ఆ ఉద్దేశ్యం ఆ ప్రభుత్వమెంటు చేసి ఉంటారని అనుకొంటున్నాను. శాసనసభలో శాసనసభ్యులమైన మనం మన హక్కులను కాపాడుకోలేకపోతే బయట ప్రజలు శాసనసభ్యులుగా ప్రజలకు రక్షణ కల్పించలేమని, చట్ట సభలకు న్యాయం కల్పించలేని మనకు చేస్తున్నాను. రాజ్యాంగంలో క్లియరుగా న్యాయ వ్యవస్థ లెజిస్లేచరు పరిధిలోకి రాకూడదని స్పష్టముగా చెప్పబడింది. కాని చాలాసార్లు ఏన్‌క్రోచ్‌మెంట్ జరిగింది. నాకు తెలిసినంతవరకు గత నాలుగున్నర సంవత్సరాలలో అదిలాబాదు జిల్లాకు చెందిన శాసనసభ్యుని విషయంలో—మీరు డిస్‌క్వాలిఫై అని పార్లమెంటు చేసిన చట్టానికి అనుగుణంగా మీరు ప్రకటన చేసిన తరువాత ఆ విషయంలో హైకోర్టుకు వెళ్ళితే హైకోర్టు ఇంటర్ ఫియరు అవ్వడం జరిగింది. అదే విధముగా వెంకటేశ్వర కమర్షియల్ కాంప్లెక్స్ విషయంలో మీరు వకాస్ కమిటీని వేస్తే దానిని సాల్వ్ చేయడానికి హైకోర్టుకు వెళ్ళితే ఆ విధముగా హైకోర్టు ఎంక్రోచ్‌మెంటు జరిగినది. తీర్మానం పాసు చేసినప్పుడు శాసనసభ్యులు కూడా భాగస్వాములనీ మాకు కూడా రేపు ప్రొద్దున కోర్టు వారు నోటీసులు పంపినా పంపవచ్చు. మన హక్కులను మనం కాపాడుకోలేకపోతున్నాము. కోర్టు వారిని వారు ఎంక్రోచ్‌మెంటు ఎందుకు చేస్తున్నారని నిలదీసి అడిగే హక్కులను మనం ఉపయోగించుకోలేకపోతున్నాము. పార్టీ అని మనం మూడకూడదు... యిన్వాళ కాంగ్రెసు అవ్వవచ్చు. రేపు ప్రొద్దున మరో పార్టీ అవ్వవచ్చు. బి. జె. పి. అవ్వవచ్చు కమ్యూనిస్టు పార్టీ అవ్వవచ్చు. తెలుగుదేశం పార్టీ కావచ్చు. ఎవరు చేసినా మరెవరు చేసినా తప్పు తప్పే. ఏ పార్టీ వారైనా సరే, స్పీకరు గారు తిరిగి జైలుకు వెళ్ళిన కార్యకర్తల విషయంలో వారు యింకా 10 గంటలు శిక్ష అనుభవించాలి కనుక మరల వారికి 10 గంటలు శిక్ష వేసినా తప్పు లేదు. లోప్లులు అడ్డము రాకుండా ఉండాలంటే ఈ విధంగా చేయాలి. మన రాష్ట్ర శాసన సభ యొక్క మర్యాదను, గౌరవాన్ని కాపాడుకోవాలంటే మనకున్న సార్వభౌమాధికార హక్కును ప్రదర్శించిన వారికి చెప్పవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఈ విషయం మన అందరికి సంబంధించిన విషయం, ఈ సభ ఒక తీర్మానం ఏకగ్రీవంగా పాసుచేసి తీర్మానము ద్వారా మన హక్కులను కాపాడవలసిందిగాను, న్యాయ వ్యవస్థ మన మీదకు రాకుండా చూడవలసిందిగాను మిమ్మరిని కోరుతున్నాను.

డా. యం. వి. మైసూరారెడ్డి :— అధ్యక్షా, రామోజీరావు గారి కేసు విషయంలో ఏమి చెబుతారు వారు అని మీ ద్వారా అడుగుతున్నాను.

రూలు–304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చిన విషయము : ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ శిక్ష విధించిన యువజన కాంగ్రెసు కార్యకర్తలను భారతీయ అత్యున్నత న్యాయస్థానపు ఆదేశాలపై విడుదల చేయుటను గూర్చి.

Mr. Speaker :– Mr. Mysoora Reddy, I am not here to refer to other cases.

Dr. M. V. Mysoora Reddy :– Let him explain Sir.

Mr. Speaker :– He will not answer or reply. We are only discussing on a subject which is a disturbed one.

డా. యం. వి. మైసూరారెడ్డి :– నాకు కూడా ప్రివిలేజ్ ఉంది. వివరించమని కోరే హక్కు లేదా?

Mr. Speaker :– You may ask him to explain. He will refuse to answer you. I will not ask him to explain.

డా. యం. వి. మైసూరారెడ్డి :– మిమ్మల్నే అడుగుతున్నాను. Let him explain Sir.

మిస్టర్ స్పీకరు :– సంజాయిషీ అడగడానికి మీకు హక్కు లేదు. He will not explain.

12–30 గం.

డా. ఎం. వి. మైసూరారెడ్డి :– మేము అతీతులం అని అంటున్నారు. ఇక్కడే చట్టం చేస్తాము. ఆ చట్టము గురించి చెప్పమని అడుగుతున్నాను.

Mr. Speaker :– Mr. Samarasimha Reddy gave a reference of the Kesava Sing's case. In that, the Supreme Court Judgement is like this: The Supreme Court said that the Legislature had privileges of punishing for contemtp, and Judges should not interefere with the Jurisdiction of the House. The Alahabad High Court then affirmly upheld the privileges of the Legislature. He extensively quoted it. The matter went upto Parliament, and the Parliament said 'no' they cannot interfere. Then the matter was referred to the President of India. Under 143 he referred the matter to the Supreme Court.

(శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):– అధ్యక్షా, మనముందున్నసమస్య శాసనసభ యొక్క హక్కుల యొక్క ప్రివిలేజెస్ రైట్స్, ఇమ్యునిటీస్ ప్రత్యేకమైన హక్కులు. ప్రజలతో ఎన్నుకోబడిన శాసనసభ, శాసనసభ్యులు, సమస్యలపైన చర్చించేటప్పుడు, తీర్మానాలను, నిర్ణయాలను చేసేటప్పుడు, చట్టాలను చేసేటప్పుడు వారు చేసే చర్చలు, వారు చేసే చర్చల సరళి, ఇవన్ని కూడా రక్షించబడకపోతే, ప్రశ్నించబడకపోతే, వారు సంపూర్ణంగా కృషిచేసి, దిగ్విజయంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. వారుచేసే చర్యలు, చర్చలు ఇవన్ని కూడా ప్రశ్నించబడినట్లయితే, కోర్టుల్లో ప్రశ్నించటానికి అస్కారముంటే, వారికి కొన్ని ప్రతి

బంధకాలు వుంటాయి కాబట్టి ప్రివిలేజెస్ అనేవి ఇవ్వడం జరిగింది. రాజ్యాంగంలో చెప్పబడ్డాయి. ప్రపంచ వ్యాప్తంగా వున్నాయి. మన పార్లమెంటరీ డెమోక్రసీకి పితామహులు అనే బ్రిటిషు పార్లమెంటు–హౌస్ అఫ్ కామన్స్ యొక్క సాంప్రదాయాలు అందులో చట్టంలో వ్రాయబడక పోయినప్పటికి, సాంప్రదాయాలు అన్నింటిలో కోకొల్లలుగా, శాసనసభ్యుల యొక్క, శాసనసభ యొక్క సార్వభౌమత్వానికి అనుకూలమైన తీర్పులు ఎన్నో ఇవ్వబడ్డాయి. వాటిలోకి ఇపుడు పోవలసిన అవసరం లేదు. అయితే, భారతదేశంలో మన రాజ్యాంగము వచ్చిన కొలది కాలంలో, చరిత్రలో; బ్రిటిష్ పార్లమెంటులో మిగతా చోట్ల చూచినప్పటికి, మన చరిత్రలో 1950కి, 1989-90కి 40 సంవత్సరాల తేడా మాత్రమే వుంది. ఈ 40 సంవత్సరాల చారిత్రకంగా పరిమితమైన కాలంలో శాసనసభల కుండే ప్రివిలేజెస్‌కు, ఇమ్యూనిటీస్‌కు సంబంధించిన నిర్దుష్టమైన భాగాలు ఏవ రాజ్యాంగములో వున్నమేరకేతప్ప, కోర్టులు జోక్యము తీసుకొని చర్చించామే తప్ప, అవి సంపూర్ణంగా క్లించ్ చేయబడి, నిర్దుష్టం చేయబడి పరిష్కారము కాలేదు. కోర్టులు ప్రశ్నిస్తూనే వున్నాయి. శాసనసభ్యులు, శాసనసభాపతులు, శాసనసభ తమయొక్క ఔన్నత్యం గురించి, సార్వభౌమాధికారం గురించి ప్రత్యేక రక్షణల గురించి వాదిస్తూ వున్నారు. కోర్టులు ఆ వాదనలమ వింటూనే వున్నాయి, అంగీకరిస్తూనే వున్నాయి. అయితే కొన్ని సందర్భాలలో శాసనసభ లేక ప్రివిలేజి కమిటీ చేసిన తీర్మానాలు శాసనసభకు సంబంధించినవా? లేక శాసనసభా ప్రాంగణానికి సంబంధించినవా? శాసనసభతో నిమిత్తం లేక శాసనకార్యకలాపాలు, శాసనసభా కార్యకలాపాలకు దూరంగా, సంబంధం లేకుండా వున్నాయని చెప్పగలుగుతామా? ఏ ఏ సందర్భంలో ప్రత్యేక ప్రివిలేజెస్ ఇమ్యూనిటీస్ వర్తించబడతాయి? ఏవి వర్తించబడవు? అనేవి చర్చనీయాంశంగా వున్నాయి, మన ముందు ఇదివరకు జరిగిన కేసులలో చర్చలలో కూడా శాసనసభకు ఎంత వరకు అది రిలెవెంట్? శాసనసభ బయట ఎంత రిలివెంట్? కాబట్టి శాసన సభలకు వుండే ప్రివిలేజెస్‌కు, ఒక సామాన్య మానవుడికి వుండే ఫండమెంటల్ రైట్స్‌కు వైరుధ్యం వచ్చినప్పుడు, ఏమి చేయాలనే విషయంలో ఇంకా మనదేశం యొక్క ఈ పరిణామ లో చూస్తే నా అభిప్రాయంలో ఈ మెచ్యూరిటీ అన్నారే బ్రిటీష్ గవర్నమెంటులో ప్రతి సంస్థ తమ యొక్క అనుభవాల ఆధారంగా, చర్చల ఆధారంగా, నిర్ణయాల ఆధారంగా ఏ మెచ్యూరిటీని ఏ సమగ్రతను, పరిపూర్ణతను సాధించుకొన్నాయో, మన దేశ లో సైకోర్టులేగాని, సుప్రీంకోర్టులేగాని, లేక శాసనసభలేగాని, ఇంకా అంతటి పరిపక్వస్థాయికి, పరిపూర్ణ స్థాయికి చేరుకోకపోవడం వల్ల మన సమస్యలు పరస్పరం అభిప్రాయ భేదాలుగా గురవుతున్నాయని, చర్చనీయాంశాలుగా వస్తున్నాయనే విషయాన్ని ఈ సంబద్ధంగా మనవి చేస్తున్నాను. మనము ఈ రాష్ట్రములో, మీరు, మనమూ

అంతా నిర్ణయం చేశాము. శాసనసభ ఒక నిర్ణయంచేసింది. ఉదాహరణకు-ఒకానొక సందర్భంలో వచ్చిన కొంతమంది వ్యక్తులు శాసనసభా కార్యక్రమాలకు ప్రమాదం. భంగం కలిగించే సందర్భం కలిగినప్పుడు, అది శాసన సభ్యుడిగా, శాసన సభాపతిగా మీరు, సభ్యులుగా మేము ఒక ప్రతిస్పందన జరిగి స్పందించి, వాటిని చర్చల్లో తీసుకొని, మా హక్కులకు శాసన సభ్యులుగా అధికారపూర్వకంగా కార్యక్రమాలు నిర్వహించే సందర్భాన్ని భంగపరిచే విధంగా పరిణమించినానే నిర్ధారణ చేసి, తీర్పు యిచ్చి పంపిన తరువాత దాన్ని హైకోర్టు ఒప్పుకుంటే, తరువాత సుప్రీంకోర్టులో ప్రశ్నించబడడం ఇది దురదృష్టకరం తప్ప, మరొకటి కాదు. కాబట్టి ఈ ప్రొసెస్‌లో శాసన సభ్యులుగా మనము, శాసన సభగా మనము, మన హక్కుల యొక్క ప్రాధాన్యతను ప్రాశస్త్యతను, దాని ప్రాముఖ్యతను, ప్రజా ప్రతినిధులుగా ఖచ్చితంగా వాటికోసం అందోళన చేయడం, పట్టుదలతో వుండడమేతప్ప, కోర్టులు చేసిన కొన్ని నిర్ణయాలను ఆసరాగా తీసుకొని, కోర్టులో కేస్ లాను చూపెడుతూ, అడ్వకేట్లు వాదించే విధంగా కాకుండా, మౌలికంగా మన యొక్క సృష్టిలోనే, మన యొక్క నిర్మాణంలోనే మనము ఇన్‌హెరెంట్‌గానే ఏ అధికారంలో వున్నామో, ఏ అధికారాలు మనకు సంతరించి వున్నాయో, బ్రిటీష్ హౌస్ ఆఫ్ కామన్స్ యొక్క అడుగు జాడల్లో నడవడంవల్ల వాటినన్నింటిని దృష్టిలోపెట్టుకొని మన శక్తి సామర్థ్యాలను ఉపయోగించి, వాటిని ఎనర్ట్ చేసుకోవలసిన అవసరంతప్ప, ఏమాత్రం కూడా వాటిని ప్రశ్నార్థకం పట్టించడానికి అవకాశం లేదు. కొన్ని నిర్ణయాలలో కోర్టులు ఎలా అన్నప్పటికీ నిర్వచించినప్పటికీ, శాసన సభ్యుల యొక్క హక్కులు, ప్రివిలేజెస్, సామాన్య పౌరుని యొక్క ఫండమెంటల్ రైట్స్‌తో వైరుధ్యం వచ్చినప్పుడు, తప్పకుండా ఫండమెంటల్ రైట్స్‌కే ప్రివెయిల్ కావలెనని కొన్ని సందర్భములలో కొందరు అభిప్రాయపడినప్పటికీ అది ప్రతి కేసును బట్టి వుంటుంది. ప్రివిలేజ్ కమిటీ, లేక శాసన సభ చేసిన, ఆ నిర్ణయం యొక్క సందర్భాన్ని పరిస్థితులను బట్టి అది వుంటుంది తప్ప, జనరల్‌గా రూలు చేయడానికి వీలు లేదు. నేను మీయొక్క సమయాన్ని ఎక్కువగా తీసుకోకుండా, ఈ శాసన సభ భారత దేశంలో పార్లమెంటే గాని, ఒక రాష్ట్రము యొక్క శాసన సభలే గాని అవి సర్వసత్తాకమైన హక్కు కలిగి వున్నాయి. వాటి యొక్క ప్రివిలేజిని, ఇమ్యునిటీని ప్రశ్నించడానికి వీలు లేదు. సుప్రీంకోర్టు వారు నోటిచ్చి స్పీకరుగారిని కూడా పార్టీగా చేయడం అంటే నిజంగా ఆక్కడకు, పార్లమెంటుకు, శాసన సభ్యులకు వుండే సార్వభౌమాధికారం అనండి లేక సర్వసత్తాకహక్కు అనండి వాటికి తుది వాక్యం పలుకుతారేమోననే

12-40 గం. పరిస్థితికి దిగజార్చడం సుప్రీంకోర్టు చాలా దురదృష్టకరమైన పరిస్థితికి దారి
ము. తీసిందనే విమర్శ నేను చేయకతప్పదు. ఒకవేళ స్పీకరుగారికి ఇన్‌హాల్వ్

ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ విషయము విధించిన యువజన కాంగ్రెసు కార్యకర్తలను భారతీయ అత్యున్నత న్యాయస్థానపు ఆదేశాలపై విడుదల చేయుటను గూర్చి.

పరోక్షంగా శాసన సభ యొక్క తీర్పును ప్రశ్నిస్తున్నారు కనుక చర్చించడానికి అస్కారం ఉంది అనుకుంటాను, ఈ సందర్భంలో ఏమీ చేయగలగుతాము అని చెప్పి మరొక దారిలో ఆలోచిస్తే దానికి ఏమైనా మార్గము దొరుకుతుందో లేదో అది వేరే విషయము కాని స్పీకరుని అంటే మొత్తం సభని, సభకు స్వరూపముగా ఉండే స్పీకరు గారిని సమ్మక్ చేయడం అంటే నిజంగా ప్రజలతో ఎన్నుకోబడినటువంటి ప్రజా తంత్రాన్ని ప్రశ్నించినట్టు ప్రశ్నించి బోనులో నిలబెట్టినట్టు అవుతుంది. అది ఎట్టి పరిస్థితిలోను కూడ అంగీకరించడానికి వీలులేదు. సమర్థనీయం కాదు. ప్రజాస్వామ్యం అనే చెట్టును ఇంకా పోషించవలసిన మనం అందరము అటు జుడిషియరీ, ఎగ్జిక్యూటివ్, లెజిస్లేచర్ ఈ మూడు అంగాలలో ప్రజాస్వామ్యం అనే చెట్టును వేళ్లతో పటిష్ట వేసే పద్ధతిలో కాక ఆ ప్రజాస్వామ్యం అనే వృక్షం పెరిగి పెద్దది అయ్యేట్లు పోషించకపోతే ప్రాణ నష్టము చేసిన వారము అవుతాము. ఒక పరిణామ కార్యక్రమంలో ఉన్నాము కాబట్టి, పరిణితి చెందవలసిన అవసరం ఉంది కాబట్టి ఇంకా అనేక తీర్పులు రావలసి ఉన్నాయి అనేక అనుభవాలు కావలసి ఉన్నాయి. ఈ పాస్పెక్ట్‌లో మన నిర్ణయాన్ని, మన హక్కును—అసలు రాజ్యాంగం చరిత్రలోనే అపూర్వమైనటువంటి విషయం. సుప్రీము కోర్టువారు స్పీకరుగారికి ఇచ్చినటువంటి సమను చరిత్రలో చాల అపూర్వం. మన ఆంధ్రప్రదేశ్ అసంబ్లీకి ఎట్టి పరిస్థితిలో కూడ ఇది ఆమోద యోగ్యముగా లేదని చెప్పడానికి హక్కు ఉంది. మన అసెంబ్లీకి సర్వసత్తాక హక్కు ఉంది. నేను ఆ హక్కుని పురస్కరించుకుని ఈ శాసన సభలో శాసన సభ్యుడుగా సుప్రీము కోర్టువారు స్పీకరు గారిని పార్టీ చేయడం అనేది ఎట్టి పరిస్థితిలోను ఆమోదయోగ్యము కాదు అని సగౌరవముగా మనవి చేయక తప్పదు, ఇంతో ఇంతం ఏమిటంటే పార్లమెంటు, లెజిస్లేచరు, కోర్టు తరువాత ఎగ్జిక్యూటివ్ మూడు స్థంభాలపైన ఉన్న ప్రజాస్వామ్యంలో కోర్టు పట్ల భేదాభిప్రాయాన్నిగాని, ద్వేషభావాన్నిగాని నేను ప్రకటించే, సమస్య లేనే లేదు, న్యాయస్థానాలు లేకపోతే మనం చేసిన తీర్మానాలను, చట్టాలను అన్వయింప చేయడానికి నిర్వచించడానికి ఏజెన్సీ లేకుండా పోతుంది. అందుకొరకు కోర్టులకు ఉండే ప్రతిపత్తి గౌరవాన్ని మనం ఎట్టి పరిస్థితిలో కూడ కించపరిచే పరిస్థితి లేదు. అది నేను కూడ చేయడం లేదు. అటువంటి పొరబాటుగా ఎవరూ కూడ అర్థము చేసుకోడానికి వీలు లేదు. కాని కోర్టులు ఎగ్జిక్యూటివ్ చేసి నియమింప బడినవి. జెడ్జస్ ని సెలెక్టు చేస్తాము. కాని ఇక్కడ వ్యక్తులు ఎన్నుకోబడ్డవారు. వారియొక్క రాజ్యాంగ పరిజ్ఞానాన్ని ఇట్టి చట్టాలకు సంబంధించి న్యాయ సంబంధమైన పరిజ్ఞానాన్ని దృష్టిలో పెట్టుకుని న్యాయమూర్తులను సెలెక్టు చేయడం జరుగుతుంది. ఇక్కడ శాసన సభ ప్రజ లందరిచేత ఎన్నుకోబడినటువంటిది. సార్వభౌమాధికారం కలది కాబట్టి వారికి

వీరికి ఘన్నణ రాకూడదు. వచ్చినట్లయితే మేము ఎన్నుకోబడిన వారము, మీరు నియమింప బడినవారు మాచేత అని మనం మాట్లాడితే అది సరి కాదు. ఎవరి హద్దులలో, ఎవరి సరిహద్దులలో వారు ఉండి, అందులోనే నిబడి అక్కడ నుంచే ప్రవర్తించాలి. అంతేగాని శాసన సభలో అడుగు పెట్టి శాసన సభ్యులకు ఉండే ప్రివిలేజస్ని కాదు అనే ధోరణిలో చేయడం దురదృష్టకరం. అయితే నేను ఎదివరకే మనవి చేసినట్లు ఇంకా పరిణితి పొందవలసి ఉంది. ఇంకా అనుభవాలు పొందవలసిన పరిస్థితిలో వైరుద్ధ్యాలు తప్పవు. ఇంకా చాల కాలం కావాలి. ప్రస్తుతం మాత్రం మనం ప్రపంచ వ్యాపిత సంప్రదాయాలను సర్వ సాధారణంగ దృష్టిలో పెట్టుకుని బ్రిటిష్ హౌస్ ఆఫ్ కామన్స్ సాంప్రదాయాలను దృష్టిలో పెట్టుకుని ఈ నాడు మన హక్కులను తిరిగి ప్రతిధ్వనింపచేయడం, తిరిగి ఎసర్టు చేసుకోవడం, మన యొక్క ప్రివిలేజస్ని ఇమ్యూనిటీస్ని కాపాడుకోడానికి పోరాడడం సుప్రీమ్ కోర్టు వారు ఇచ్చిన ఈ సమన్స్ రూపములో ఇచ్చి నటువంటి జోక్యాన్ని ఈ పద్ధతిలో మన రంగంలో అడుగుపెట్టడానికి మనం ఏ మాత్రం కూడ అంగీకరించకుండా సవినయంగా, అవసరమైతే అధ్యక్షుల వారు ఈ విషయంలో శాసు ఏమి చేసినప్పటికి తమతో తమ వెనుక మేము కూడ ఉన్నామని మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

మిష్టర్ స్పీకర్ :—ఇక్కడ రెండు పాయింట్లు ఉన్నాయి. తొందరపడకుండా మనం అవసరమైతే ఎడ్వొకేట్ జనరల్ యొక్క ఒపీనియన్ తీసుకొవచ్చు. అవసరం లేదనుకుంటే ఫరవాలేదు. I will spell out my views.

సభాసమక్షమునందు వుంచిన పత్రములు

Mr. Speaker:—All the papers are demeed to have been laid on the Table.

27th Annual report and accounts of A. P. Mineral Development Corporation Limited for 1988

"A Copy of the Twenty Seventh Annual Report and Accounts for the year ended 31st March, 1988 of the Andhra Pradesh Mineral Development Corparation Limited as required under section 619-A3 of the Indian Companies Act, 1956."

G. O. Ms. No. 45, Law Department, Dated 30-3-1989

"A Copy of the Andhra Pradesh Advocates' Welfare Fund Rules, 1989 issued in G. O. Ms. No. 45, Law, dated 30th March, 1989 as required under section 26 of the A. P. Advocates' Welfare Fund Act, 1987."

Report of the Comptroller and Auditor General of India for the year ending 31st March, 1987

"Copies of the Report of the Comptroller and Auditor-General of India for the year ending 31st March, 1987 Government of Andhra Pradesh No. 3 of 1989 (Civil), Finance Accounts for 1986-87 and Appropriation Accounts for 1986-87, as required under clause (2) of article 151 of the Constitution of India."

సభాసమక్షమునందు పెట్టిన పత్రము

సభాకార్యక్రమ సలహా సమితి నిర్ణయములు

The following decisions were taken by the Business Advisory Committee at its meeting held on 11th September, 1989 in regard to the Business to be transacted in the Assembly.

13-9-1989 (Wednesday)	Morning and Evening	1. The Andhra Pradesh Appropriation (No. 3) Bill, 1989 2. The Andhra Pradesh Industrial Workers (Representation, Participation in Management and Relief) Bill, 1989. 3. The Andhra Pradesh Private Educational Institutions Grant-in-aid (Regulation) Amendment Bill, 1989. 4. The Andhra Pradesh University Acts (Amendment) Bill, 1989. 5. The Hyderabad Public School (Taking over of Management) Bill, 1989.
14-9-1989 (Thursday)	Morning 8-30 a. m. to 11-30 a. m.	There will be no question hour 1. The Andhra Pradesh Institute of Professional Studies Bill, 1989. 2. The Andhra Pradesh Irrigation Projects (Special Land Tax) (Repeal) Bill, 1989. 3. The Andhra Pradesh Gram Panchayats (Second Amendment) Bill, 1989.
15-9-1989 (Friday)	Morning	1. The Arbitration (Andhra Pradesh Amendment) Bill, 1989.
	11-30 a. m. to 1-30 p. m. Evening	Private Members Business 1. The Andhra Pradesh Mandala Praja Parishads, Zilla Praja Parishads and Zilla Abhivrudhi Sameeksha Mandals (Second Amendment) Bill, 1989. 2. The Andhra Pradesh Assigned Land (Prohibition of Transfers) Amendment Bill, 1989, 3. The Andhra Pradesh Mandala Praja Nyaya Parishads Bill, 1989. 4. The Andhra Pradesh Advocate's Welfare Fund (Amendment) Bill, 1989.
16-9-1989 Saturday	Morning	Government Bills

ప్రభుత్వ ప్రతిపాదన :

రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి అప్పు చెయదగు గరిష్ట పరిమితి గురించి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్ గౌరవ విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు, విద్యుత్ బోర్డు వారు రుణాలు సేకరించడానికి ఒక పరిమితిని రూ. 16 కోట్ల వరకు పరిమితి కావాలి అనేటటువంటిది కొరుతున్నారు. 1600 కోట్లు రుణాలు పొందడానికి శాసన సభ అనుమతితో ఇది వరకు దీనిని పెంచుతూ, పెంచుతూ పదికోట్ల వరకు వచ్చాము. 8 నుంచి 16కోట్లకి ఇప్పుడు అమాంతంగా 1600 కోట్లకు పెంచితే ఈ విద్యుత్ శాఖ బోర్డువారు ఒక ప్రత్యేకమైనటువంటి పద్ధతులలో రుణాలు వసూలు తీసుకోవడం అనేది ఒక వింత అయిన పద్ధతిలో ఈ సామాన్య నిబంధనను ఆధారము చేసుకొని అసమాన్యమైనటువంటి, ఇది వరకు లేనటువంటి మొత్తాలలో డబ్బు రుణాలు పొందే అధికారం ఇవ్వడం నిజంగా ఈ నిబంధన క్రింద ఇంత పెద్ద అధికారాన్ని ఈ శాసన సభ వారికి అప్పజెప్పడం న్యాయమా, సాధ్యమా, అనే దానిని పరిశీలించవలసిన అవసరం ఉందని కోరుతున్నాను.

Mr. Speaker :—That we will consider.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—నా అభ్యంతరం విన్నారు కదా ?

Mr. Speaker :—I have heard it.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—ఇప్పుడు ఒక నిబంధన ఉండి రూ. 4 కోట్లు, 10 కోట్లు 15 కోట్లు అంటే దాని క్రింద 10 నుంచి 1600 కోట్ల వరకు అప్పు తీసుకునే అధికారం తీసుకొంటూ ఉంటే రేపు 5000 కోట్లు తీసుకోవచ్చు ఈ బడ్జెట్ అంతా కామే తీసుకొవచ్చు. లేకపోతే ఇంత పెద్ద డబ్బు తీసుకోడానికి వేరే ఒక చట్టముగాని ఆ సందర్భంగా ఏమీ చూపించకుండా వివరాలు ఇవ్వకుండా చేయడం ఏమిటి ?

మిస్టర్ స్పీకర్ :—ఎలక్ట్రిసిటీ బోర్డుకి అత్యవసరం. ఇప్పటికే పవరు షార్టేజి ఉంది...

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, వారి అవసరాన్ని ప్రశ్నించడంలేదు. మనకు పవర్ అవసరం. పవర్ హౌసు అవసరం. థర్మల్ పవర్ ప్రధానంగా అవసరం. కాదని చెప్పడం లేదు. కాని ఈ శాసనసభ పద్దులు మంజూరు చేసేటప్పుడు ఒక అధికారాన్ని వారికి హస్తగతం చేసేప్పుడు ఏ సందర్భంగా, ఏ పవరు హౌసు గురించి ఎన్ని కోట్లు ఖర్చు పెడతారు, ఎక్కడ అప్పుతీసుకువస్తారు అ వివరాలు అన్ని మా ముందు పెట్టకుండా వీటిని చర్చించడానికో, పరిశీలించడానికో కనీసం చదువుకోడానికో అవకాశం ఇవ్వకుండా ఫలానా రూలు క్రింద మాకు మీరు రుణాలు తీసుకునే అధికారం ఇవ్వవచ్చు కాబట్టి ఇచ్చేసేయండి 10 కోట్ల నుంచి 16 కోట్ల వరకు అంటే అంత నిఃశబ్దముగా శాసన సభ నుంచి అధికారాన్ని మీరు పొందడం న్యాయం కాదు. దానికి సంబంధించిన వివరాలు మీరు ఎక్కడ అప్పు తీసుకోబోతున్నారు, ఎంత చెల్లించినారు

మొదలైన వివరాలతో నోటు మాకు సర్క్యులేట్ చేసి మమ్ములను మీతో భాగస్వాములుగా చేసుకోవాలి అంటే మొత్తం వివరాలు మాకు అందిన తరువాతనే తప్ప ఈ విధంగా సుభంగా 'వుయ్ ఆర్ ఎప్రంవర్డ్' అని అంటే అది న్యాయం కాదు మంచి సాంప్రదాయం కాదు. కాబట్టి దయచేసి మంత్రిగారు ఆ వివరాలు అన్ని మాకు ఇచ్చిన తరువాతనే మాకు ఈ అవకాశం కల్పించాలని కోరుతున్నాను.

మిష్టర్ స్పీకర్ :— నోటు ఒకటి సర్క్యులేట్ చేయండి. దీనిని చేపు తీసుకుంటాను. I will take it up tomorrow.

1989—90 సంవత్సరమునకు వ్యయపు అనుబంధ అంచనాలు.

Minister for Finance (Sri M. Rajaiah) :—Sir, I beg to move.

"That the Government be granted a sum not exceeding Rs. 108, 84, 17, 600 for further expenditure in the year 1989–90 as per the Heads of Demands shown in the notice, dated 7th Septembet, 1989."

On the recommendation of the Governor, the Minister for Finance will move that a sum not exceeding 108,84,17,600 rupees be granted for further expenditure in the year 1989–90 as per the Heads of Demands shown in the Annexure :

ANNEXURE

Demand No. (1)	Service and Purpose (2)	Sums not exceeding (3)
		Rs.
I.	State Legislature	2,51,500
II.	Governor and Council of Ministers	1,18,700
III.	Administration of Justice	13,71,100
IV.	Elections	1,29,23,000
V.	Revenue and District Administration	32,72,61,200
VII.	Excise Administration	3,80,07,000
VIII.	Commercial Taxes Administration	31,20,000
XI.	Secretariat and Other Miscellaneous Administrative Servics	3,50,000
XII.	Police Administration	12,45,62,900
XIII.	Jails Administration	6,77,000
XIV.	Stationery and Printing Department	10,00,000

(1)	(2)	(3)
XV.	Public Works	3,84,83,500
XVI.	Fire Services	66,00,000
XVIII.	General Education, Sports, Art and Culture	35,24,36,100
XIX.	Technical Education	12,62,000
XX.	Medical and Health Services	2,96,04,500
XXI.	Urban Development	1,38,87,700
XXIII.	Labour and Employment	2,24,900
XXIV.	Social Welfare	75,00,000
XXXI.	Agriculture	9,11,29,500
XXXII.	Animal Husbandry and Dairy Development	10,00,000
XXXV.	Co-operation	1,42,53,000
XXXVI.	Rural Development	21,00,000
XXXVII.	Irrigation	11,14,000
XXXVIII.	Minor Irrigation	40,00,000
XXXIX.	Power Development	5,00,000
XL.	Village and Small Industries	56,00,000
XLI.	Industries	10,00,000
XLII.	Mines and Minerals	12,00,000
XLIV.	Roads and Bridges	56,30,000
XLV.	Science, Technology and Environment	12,50,000
	Total :	108,84,17,600

Mr. Speaker :—Motion moved.

12-50 మ. (శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, నా పాయింట్ ఏమిటంటే. ఇదివరకే బడ్జెట్ ఆమోదించాము. ఆమోదించి ఆరు మాసాలు కాలేదు. అందులో, 1×'0 వ వంతు బడ్జెట్ కూడా విడుదల కాలేదు. ఖర్చు కూడా కాలేదు. అప్పుడిప్పుడే పందకు మించిన కోట్ల రూపాయల సప్లిమెంటరీ గ్రాంట్ల కొరకు మీరు వస్తే? అదనపు బడ్జెటు తీసుకు వస్తే ఏ రకంగా అర్థం చేసుకోవాలి?

(శ్రీ యం. రాజయ్య :—మీకు యిచ్చిన సప్లిమెంటరీస్‌లో క్లియర్‌గా మెన్షన్ చేశాము. డిస్కషన్ సందర్భంగా మాట్లాడండి. ఇది అడిషనల్ ఎక్స్‌పెండిచర్ కొరకు ఉద్దేశింపబడింది.

(శ్రీ) సి.హెచ్. రాజేశ్వరరావు :—అగలు ఎక్స్‌పెండిచరే వేదంకో, అడిషనల్ ఏమిటి ?

Mr. Speaker:-Anyway, before we put to vote, let them also say what they have got to say.

(శ్రీ) డి. కె. సమరసింహారెడ్డి :—ఒక సబ్‌మిషన్ సర్. వారికి ఆర్టికల్ 205 ప్రకారం సప్లి మెంటరీ గ్రాంట్స్‌కోసం అడగడానికి పవర్స్ వున్నాయి. మా మనవి ఒకటే. ముందుగా వారిని ఏ పద్దు క్రింద ఖర్చు పెట్టడానికి ఎందుకు అవసరం వచ్చిందో బ్రీఫ్‌గా ఎక్స్‌ప్లయిన్ చేయమనండి.

మిష్టర్ స్పీకర్ :—ఇంట్రడక్షన్‌కు ముందే అందరికి సర్క్యులేట్ చేయడం జరిగింది.

(శ్రీ) డి. కె. సమరసింహారెడ్డి :— బడ్జెట్ సందర్భంలో కూడా బడ్జెట్ ప్రెజెంట్ చేసేముందు చదువుతారు కదా ?

Mr. Speaker :—Now that the Government wants a sum, it has come before the House for granting a sum of Rs. 108 crores. So, already those particulars are circulated. If you want to say anything, you might say and it is subject to voting.

(శ్రీ) డి. కె. సమరసింహారెడ్డి :—బడ్జెట్ ప్రెజెంట్ చేసే సందర్భంలో కూడా, ఫైనాన్స్ మినిష్టర్ లేచి నిలబడి, ఎందుకోరకు అడుగుతున్నది, ఏమి యిబ్బందులు వున్నది ఎక్స్‌ప్లెయిన్ చేయడం జరుగుతుంది.

Mr. Speaker:—How does it help you?

Sri D.K. Samarasimha Reddy:—We will be able to know what exactly is the position.

Mr. Speaker:—He will read the same which he has circulated.

Sri D.K. Samarasimha Reddy:—Sir, you have to come to our rescue.

(శ్రీ) ఎ. ధర్మారావు:—ఏపద్ధతిలో ఖర్చు చేస్తారో కారణాలు చెప్పమనండి.

(శ్రీ) మహమ్మద్ జానీ:—కారణాలు చెప్పకుండా పాస్ చేయమంటే ఎట్లా?

(శ్రీ) యం. ఓంకార్ :— అధ్యక్షా, ఎలాగూ ఖర్చు చేస్తారు. చేసిన ఖర్చును ఆమోదించక తప్పదు. ఈ సందర్భంలో నేను తమ ద్వారా మంత్రిగారికి విన్నవించుకునేది ఏమిటంటే, గత శాసనసభ బడ్జెట్ సమావేశంలో గ్రామీణ విద్యుదీకరణ విషయంలో, గ్రామాల్లో స్ట్రీట్స్‌కు ఎక్స్‌టెన్షన్స్ యిచ్చినా, వ్యక్తులు తీసుకున్నప్పటికయినా లైన్ ఛార్జెస్, సర్వీస్ ఛార్జెస్ వేయకుండా యిస్తామని అన్నారు. ఆ వాగ్దానం యింతవరకూ నిలబెట్టుకోలేదు. రెండు, 1988-89

సంవత్సరానికి ఖలహీన వర్గాలకు గృహ నిర్మాణం స్కీమును ఏదయితే పెట్టారో, అది గ్రౌండ్ కాలేదు. మీరు వాటి కోసం ఖర్చు చేశారా?

శ్రీ యం. రాజయ్య:— అధ్యక్షా, సప్లిమెంటరీ ఎస్టిమేట్స్ విషయంలో మేము నిన్ననే సర్కులేట్ చేశాము. అందులో డిటియిల్స్ వున్నాయి. మార్చిలో బడ్జెట్ ఆమోదం తీసుకున్న తరువాత, కొన్ని అనుకోని స్కీమ్సు తీసుకోవడం జరిగింది. పట్టేదారు పాస్‌బుక్, పోలీస్ యంత్రాంగాన్ని యింవూల్వ్ చేయడానికి గ్రేహౌండ్స్, ఈ విధంగా కొన్ని కొత్త స్కీమ్సును తీసుకోవడం వల్ల ఎడిషనల్ ఎక్స్‌పెండిచర్ వచ్చింది. దానికి ఓటింగ్ ద్వారా అవూర్వల్ తీసుకొని ఖర్చుచేయాలని సప్లిమెంటరీ గ్రాంట్స్ కొరకు ఎస్టిమెషన్స్ ప్రవేశపెట్టడం జరిగింది. డిటెయిల్స్ ఆల్‌రెడీ సర్కులేట్ చేశాము. దాని ప్రకారం ఆర్గ్యూ చేస్తే మేము సమాధానం యిస్తాము.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:— అధ్యక్షా, మంత్రిగారు, పట్టేదారు పాస్‌బుక్స్, గ్రేహౌండ్స్ అంటున్నారు. ఇవన్నీ కూడా గత సంవత్సరం నుండి చర్చించినవే. మీరు ఇదివరకు ఆమోదించిన బడ్జెటులో పట్టేదారు పాస్‌బుక్, యింక్, పుస్తకం యివన్నీ కూడా బడ్జెట్‌లో యిన్‌కార్పొరేట్ అయి వున్నాయి. కొత్తగా, అమాంతంగా వచ్చిపడిన అవాంతరం ఏమీలేదు. ఒక టెక్నికల్ అభ్యంతరం చెబుతాను. నేను పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీలో కొన్ని దశాబ్దాలు వున్నాను. పబ్లిక్ ఎకవుంట్స్ కమిటీలోవచ్చే సర్వసాధారణ చర్చ ఏమిటంటే, ఎందుకు మీరు పరిశీలించకుండా, డిపార్టుమెంటు వారితో చర్చించి, ఎవరెవరు ఎంత డబ్బు మిగిల్చారు, లేదా ఎంత ఖర్చు చేశారు; లేదా ఎంత వాపస్ చేశారు అనే వివరాలు పరిశీలించకుండా సప్లిమెంటరీ గ్రాంట్సుకు, ఎడిషనల్‌గా ఎందుకు బడ్జెటు పాస్ చేయించుకుంటారు అనేది సర్వసాధారణంగాచేసే విమర్శ అధికారుల సమాధానం ఏమిటంటే, ఎందుకైనా మంచిదని అడుగుతాము అనేది. అవసరమైతే ఖర్చు పెట్టుకోవచ్చు అనే పద్ధతిలో అడుగుతామని వారు సమాధానం చెబుతారు. ఇది సామాన్యమైన విషయం కాదు. అందువల్ల మంత్రిగారు సప్లిమెంటరీ గ్రాండ్స్ కొరకు వచ్చే ముందు, ఏ ఏ డిపార్ట్‌మెంట్స్‌లో ఎంత కేటాయింపులు యింతవరకు జరిగాయి. అందులో ఎంత ఖర్చు చేశారు? ఖర్చు చేయడంలో జీవోలు, యల్.ఓ.సి.లు ఎన్ని యిచ్చారు? గ్రాంటింగ్ ఎంత జరిగింది? ఉన్న డబ్బు సరిపుచ్చలేరా? సాధారణంగా బడ్జెట్ ఆమోదం చేసుకోవడం, ఖర్చు చేయకుండా వుండడం అనే పద్ధతి మంచిది కాదనే విషయం పరిశీలించారా? నోట్‌లో వివరాలు యిచ్చారు. నిజమే. పరిశీలన ఏమిటి? మీ అనుభవం ఏమిటి? ఎగ్జిక్యూటివ్‌లో ఈ పొరబాట్లు జరుగుతూ వున్నాయి. నేను ఛార్జ్ చేస్తున్నాను. ఎగ్జిక్యూటివ్ పొరబాటు చేస్తున్నది, వేరియస్ డిపార్టుమెంట్సు వారు తాము తీసుకునే డబ్బు ఖర్చుపెట్టే విషయం ఆలోచించకుండా ఒక పద్ధతిలో లెక్క యిచ్చి ఎడిషనల్‌గా సప్లిమెంటరీ గ్రాంట్స్ అడుగుతారు. మనం కూడా మంజూరు యిస్తున్నాము. ఆ తరువాత ఎకౌంటెంట్ జనరల్ విమర్శించిన తరువాత,

1989వ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ మధ్యవర్తిత్వం (ఆంధ్రప్రదేశ సవరణ) బిల్లు. (ప్రవేశ పెట్టబడినది).

పరిశీలించడం అనేది ఏమి పద్ధతి? శాసనసభ ఎందుకు ఆమోదిస్తుంది? అడిగే వారు అడిగినా, యిచ్చే వారికి ఔచిత్యం లేదా అనే పద్ధతిలో ఆడిటర్స్ అడుగుతున్నారు. పబ్లిక్ ఎకవుంట్స్ కమిటీలో సమీక్షలు పస్తున్నాయి. ఎకౌంటెంట్ జనరల్ ఆఫ్ ఇండియా అడుగుతున్నారు. అటువంటప్పుడు మాకూ బాధ్యత వుంది. ఎ.జి.ని సంతృప్తి పరచాలంటే, ఇటువంటి పొరపాట్లు మన అంకెల్లో, లెక్కల్లో దొర్లకుండా వుండాలంటే, మనం ఆమోదించిన ప్రతి నయాపైసా సంపూర్ణంగా వినియోగించినట్లు, అదనంగా పెంచాలని ముజువు చేస్తే తప్ప ఈ విధంగా ఆపామాపీగా డబ్బు మంజూరు చేసే విధానం, శాసనసభను చులకనగా తీసుకోవడం మంచిది కాదని మవవి చేస్తున్నాను. ఈ విషయం పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:— ఇవన్నీ అప్రాపియేషన్ బిల్ సందర్భంగా మాట్లాడవచ్చు కదా? That can be discusssed to-morrow.

The question is : "That the Government be granted a sum not exceeding Rs 108,84,17,600 for further expenditure in the year 1989-90 as per the Heads of Demands shown in the notice, dated 7th September, 1989."

(Pause)

The motion was adopted and the Demands granted.

ప్రభుత్వ బిల్లు :

(1) 1989 సం. మధ్యవర్తిత్వం (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు.

Minister for Law (Sri C. Ananda Rao):—Sir, on behalf of the Chief Minister, I beg to move :

" That leave be granted to introduce the Arbitration (Andhra Pradesh Amendment) Bill, 1989."

Mr. Speaker:—Motion moved.

The question is :

"The leave be granted to introduce the Arbitration (Andhra Pradesh Amendment) Bill, 1989."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

ప్రభుత్వ బిల్లు :

1989వ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక కార్మికుల (మేనేజిమెంటులో ప్రాతినిధ్యము, పాల్గొనుట మరియు సహాయ)బిల్లు. (ప్రవేశ పెట్టబడినది)

(2) 1989 సం.ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయతీల (రెండవ సవరణ)బిల్లు.

Minister for Panchayatiraj (Sri P. Chandrasekhar) :—Sir, I beg to move :

"That leave be granted to introduce the Andhra Pradesh Gram Panchayats (Second Amendment) Bill, 1989."

Mr. Speaker:— Motion moved.

The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Gram Panchayats (Second Amendment) Bill, 1989."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

(శ్రీ) యన్. రాఘవరెడ్డి:— అధ్యక్షా, ఇంట్రడక్షన్ మాట నిజమే కాని, వారం రోజుల ముందే యింట్రడ్యూస్ చేయాలి. లేకపోతే, ఎల్లుండో అసెంబ్లీ మొదలవుతుందనగా యింట్రడ్యూస్ చేసి, పాస్ చేయండనడం, ఇదిసాంప్రదాయాలను గౌరవించని పద్ధతి, అధ్యక్షా, మనకు కొన్ని పార్లమెంటరీ సాంప్రదాయాలు వున్నాయి. వారం రోజుల ముందు యింట్రడ్యూస్ చేయడం, నోటీస్ యివ్వడం, ఏమీ లేకుండా, ఇదేమిటండీ?

డాక్టర్ యం. వి. మైసూరారెడ్డి :— అసెంబ్లీ సాంప్రదాయాలను గౌరవించాలని మీరే చెబుతారు. రూల్స్, ప్రొసీజర్ వుండాలంటారు. ఇప్పుడు అక్కరలేదు అంటారా?

మిస్టర్ స్పీకర్ :— నేను చెప్పేది మీరు అర్థం చేసుకోవడం లేదు. ఇది కేవలం బిల్ ఇంట్రడక్షన్ మాత్రమే.

(శ్రీ) కె. కాపిరాజు :—మీరేమో, యునానిమస్‌గా పోతాను సుప్రీం అనాలని అంటారు.

(శ్రీ) సిహెచ్. రాజేశ్వరరావు :— ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి ఎప్పుడూ బాగుండదండీ. శాసనసభ ఇలా వుండకూడదు. ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలుస్తూ వుండాలి.

1—00 మ॥

(3) 1989 సం. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక కార్మికుల (మేనేజిమెంటులో ప్రాతినిధ్యము, పాల్గొనుట మరియు సహాయ) బిల్లు.

Minister for Labour (Sri B. Janardhan) :— Sir, I beg to move :

"That leave be granted to introduce the Andhra Pradesh Industrial workers RePresentation Participation in Management and Relief) Bill, 1989".

1989వ సంవత్సరం ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేట్ విద్యా సంస్థల గ్రాంట్ ఇన్ ఎయిడ్ (క్రమబద్ధీకరణ) సవరణ బిల్లు. (ప్రవేశ పెట్టబడినది).

Mr. Speaker :—motion moved.

The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Industrial Workers (Represen ation Participation in Management and Relief) Bill, 1989."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

శ్రీ సి. ఆనందరావు:—అధ్యక్షా.....

Mr. Speaker:—(Looking to the Law Minister) The voice and the sentiments raised in the House has to be taken into consideration. When you are introducing Bills, you must give sufficient time to the House so that they will have sufficient time to go through the Bills. If they are not studied properly, then the Courts again will intervene . . . Sufficient time should be allowed to the Members to go through the Bills and have an opportunity for discussion so that things can be done correctly. Hustling is not proper. It is my feeling that sufficient time be given to the Members and they have a right to discuss the Bill and approve the Bill. Sufficient time to be given is a must and you must see to it.

శ్రీ సి. ఆనందరావు:—గౌరవ టంకార్ గారికి, ఇతరులకు పర్తి బిల్లు విషయంలో చెప్పడం జరిగింది. . . .

(ఇంటరప్షన్)

Mr. Speaker:—No, sufficient time be given.

శ్రీ పి. జనార్దన్ రెడ్డి:—గవర్నమెంటు ఇండస్ట్రీస్‌ను కూడా ప్రైవేటుకు ఇస్తున్నారు.

(4) 1989 సం. ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విద్యా సంస్థల గ్రాంట్ ఇన్ ఎయిడ్ (క్రమబద్ధీకరణ) సవరణ బిల్లు.

Minister for Education (Smt. Y. Sita Devi):—Sir, I beg to move:

"That leave be granted to introduce the Ahdhra Pradesh Private Educational Institutions Grant-in-Aid (Regulation) Amendment Bill, 1989."

1989వ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ విశ్వ విద్యాలయ చట్టముల (సవరణ) బిల్లు. (ప్రవేశ పెట్టబడినది).

Mr. Speaker:—Motion moved. The Education Minister should see that hereafter the entire things are provided in Telugu and translations are available. Already there is a comment 'చెప్పుకోవడం ఎక్కువ చేయడం తక్కువ' అనిక నీసం ఎడ్యుకేషన్ మినిష్టరుగారు అయినా మార్గదర్శకంగా ఉండాలి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—ఇది ఏనాడో అలవాటు అయింది—ఈ బెగ్గింగ్.

Mr. Speaker :—The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Private Educational Institutions Grant-in-Aid (Regulation) Amendment Bill 1989."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

(5) 1989 సం. ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయ చట్టముల (సవరణ) బిల్లు.

Smt. Y, Sita Devi:—Sir, I beg to move:

"That leave be granted to introdece the Andhra Pradesh University Acts (Amendment) Bill, 1989."

(Interruptions)

Mr. Speaker :—It is only at the stage of the introduction. Now, I am only permitting them to introduce the Bill. When discussion comes, you might raise all your points.

డా. ఎం. వి. మైసూరారెడ్డి:—ఇప్పుడే వస్తున్నాయి సార్ . . . . ముందు ఇస్తే చూసుకొవచ్చు కదా, పొర్షీజరు చెప్పండి: . . . .

Mr. Speaker :—Please do not ask such questions. Please do not belittle the Chair.

Motion moved.

The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh University Acts (Amendment) Bill, 1989."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

(6) 1989 సం. హైదరాబాదు పబ్లిక్ పాఠశాల (మేనేజిమెంటు స్వాధీనం చేసికొనుట) బిల్లు.

Mr. Speaker:—Now, the Minister for Education to move the motion for introducing the Bill.

శ్రీ ఎన్. ఇందర్‌సేనా రెడ్డి :— రేపటి ప్రోగ్రామ్ కూడా సర్క్యులేట్ చేశారు. ఇది రేపు తీసుకుంటున్నట్లు కూడా ఈ రోజు సర్క్యులేట్ చేశారు. ఈరోజు బిల్లు వస్తుంది; ఎప్పుడు చదవాలి? ఎమెండుమెంట్స్ ఎప్పుడు ఇవ్వాలి?

మిస్టర్ స్పీకర్ :— యు సీడ్ నాట్ వరీ ఎబౌట్ ఇట్. ఐవిల్ చేంజ్ ది డేట్స్.

శ్రీ మహమ్మద్ జానీ :— ఏడు రోజుల టైమ్ ఇవ్వాలని అడగండి?

శ్రీ డి. కె. నరసింహారెడ్డి :— పబ్లిక్ స్కూల్ లేక్ ఓవర్ ఏది అయితే ఉందో సభముందు ఇంట్రడ్యూసు చేయడానికి పర్మిషన్ ఇచ్చారా?

మిస్టర్ స్పీకర్ :— ఇంకా రాలేదు...

శ్రీ కె. కాపిరాజు :— ఇది కోర్టులో ఉన్నది. రాకూడదు.

(ఇంటరప్షన్)

శ్రీమతి వై. సీతాదేవి :— ఇది చాలా చిన్న ఎమెండుమెంటు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :—ఇవాళ చాలా బిల్సు ఇంట్రడ్యూసు చేశారు. రేపు కొన్ని చేయండి?...

(ఇంటరప్షన్)

శ్రీ మహమ్మద్ జానీ :—అధ్యక్షా, పాయింట్ ఆఫ్ సబ్‌మిషన్. వారం రోజులు టైమ్ యిస్తామని మీరు గ్యారంటి యిస్తే చాలు. 1—10 మ!

మిస్టర్ స్పీకర్ :—నేను దాన్ని కన్సిడర్ చేస్తాను.

శ్రీ నాయని నరసింహారెడ్డి :—16 వ తారీకువరకే వుంటుందని పోస్టుగ్రామ్ యిచ్చారు సారీ. బిల్సు ఎప్పుడు డిస్కస్ చేస్తారు?

మిస్టర్ స్పీకర్ :—మీరు మీ అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. దాన్ని గవర్నమెంట్‌కు వదిలివేయండి.

శ్రీ మహమ్మద్ జానీ?—ఇది శాసనసభ హక్కులకు భంగం కలిగించినట్లు కాదా?

మిస్టర్ స్పీకర్ :—ఇది డిస్కషన్‌కు వస్తుంది కదా.

శ్రీ వి. వెంకటేశ్వరరావు :—అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో యిది ఆమోదించినట్లుగా వచ్చింది. బి.ఎ.సి. లో వచ్చినప్పుడు అందరూ పోర్ లీడర్స్ ఏమయ్యారో నాకు అర్థం కావడం లేదు.

1989వ సంవత్సరం ప్రైవేటు పబ్లిక్ పాఠశాలు (మేనేజిమెంటు స్వాధీనం చేసికొనుట) బిల్లు. (ప్రతిపాదింపబడినది).

(శ్రీ) నాయని నరసింహారెడ్డి :—అధ్యక్షా, డిస్కషన్‌కు సఫిషియంట్ టైమ్ వుండాలని ఇంతకుముందు మీరే చెప్పారు.

(శ్రీ) యస్. రాఘవరెడ్డి :—అధ్యక్షా, యిక్కడ చెప్పిన అభ్యంతరమే బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో కూడా చెప్పాను. చెప్పిన తరువాత, కొందరు లీడర్స్ ఏమీ ఫరవాలేదు, పాస్ చేద్దాము అని చెప్పారు. అక్కడ ఆమోదించిన పెద్దలే యిక్కడ యిలా మాట్లాడుతున్నారు.

(శ్రీ) సిహెచ్. విద్యాసాగరరావు :—బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో అన్నీ పాస్ చేద్దామని అనుకోవడం జరుగదు. పాస్ చేస్తామని అక్కడే సంతకం చేస్తామా? ప్రపోజ్ చేసిన దానికి మేము అబ్జెక్ట్ చేయలేము, తమ ఆదేశాలతో సహకరిస్తామే తప్ప పాస్ చేస్తామని చెప్పలేదు.

(శ్రీ) నాయని నరసింహారెడ్డి :—అధ్యక్షా, మీరు చాలా ఉదార భావంతో డిస్కషన్‌కు తగినంత సమయం యిస్తామని చెప్పారు. ఎవరైనా సరే చర్చించడానికి అవకాశం కావాలని అన్నారు. మీరు అనుకున్న ప్రకారం అవకాశం యిచ్చేటట్లయితే మరో వారం రోజులు సమావేశాలను పొడగించవలసి వుంటుంది. ఎందుకు ఈ ప్రభుత్వానికి యింత తొందర? మరో వారం రోజులు సమావేశాలను పెంచండి. ఇది అన్యాయం కాదా?

(శ్రీ) సి. ఆనందరావు :—అధ్యక్షా, ముందు యింట్రడక్షన్ కానివ్వండి. తరువాత చూద్దాము.

(శ్రీ) మహమ్మద్ జానీ :—వారి లీడర్ నర్సిరెడ్డిగారు కూడా బి.ఎ.సి.లో వున్నారు.

(శ్రీ) మహమ్మద్ రజబ్ అలీ :—మేము అందరం కలిసి తయారు చేసిన అనుమతించదగిన అజెండా యిది. వీటి డిస్కషన్‌కు సమయం సరిపోదనేది వేరే యిస్యూ. మనందరితోపాటు నర్సిరెడ్డి గారు కూడా ఆ కమిటీలో వున్నారు. ఇది అగ్రిమెంట్ అజెండా. ఈ విధంగా వస్తాయి. 15 వ తేదీ నాటికే పూర్తి చేయండని అన్నారు. అందరూ ఆ మాటే చెప్పారు. కాదు, కూడదు, వీటి మీద సుదీర్ఘమైన చర్చ కావాలంటే మరో 5 రోజులన్నా సమయం కావాలి. ఈ విషయంలో చర్చలకు దిగవలసినంత అవసరం ఏమీ కనబడడం లేదు.

(శ్రీ) యస్. ఆంధ్రసేనారెడ్డి :—ఈ రోజే యింట్రడ్యూస్ చేసి, ఈ రోజే పెట్టడం సరి అయిన పద్ధతి కాదు.

(శ్రీ) కె.వి. నారాయణరావు (సిరిపురం) :—మొన్న అయిపోవలసిన వరదల మీద చర్చ ఈ రోజు కూడా వుంది. నిన్న రావలసిన బిల్లు ఈ రోజు కూడా రాలేదు. ఎప్పుడో వస్తాయి. బిల్లు మూవ్ చేస్తేనే తొందరపడితే ఎలా?

1989వ సంవత్సరం హైదరాబాదు పబ్లిక్ పాఠశాల (మేనేజిమెంటు స్వాధీనం చేసికొనుట) బిల్లు. (ప్రతిపాదింపబడినది)

Sri D. K. Samarasimha Reddy:—I am on a point of Order, Sir.

Mr. Speaker:—There are Bills which were introduced in 1987. They may come or may not come. They are only introduced. You can object later. When I am permitting them to introduce the Bill and if you prevent the Government from introducing the Bill . . .

(Interruptions)

శ్రీ యన్. ఇందర్‌సేనారెడ్డి:—ఇంటర్‌డక్షన్ విషయం కాదు. మీరు బి.ఎ.సి. లో రేపు పొద్దున తీసుకుంటామని సర్క్యులేట్ చేసింది. 4, 5 రోజులకు కూడా రానివి వున్నాయి.

Mr. Speaker:—The understanding was the papers will be given in time and sufficient time would be given to the Members వేరే డిస్కషన్‌లోకైమ్ పోయింది కనుక, రేపు కూడా తీసుకునే వీలులేకపోవచ్చు. We can reschedule them. Tomorrow the B.A.C.will meet and discuss.

శ్రీ యన్. ఇందర్‌సేనారెడ్డి:—ఇది ముందు తీసుకొని, తరువాత మిగతావి చేసుకోవచ్చు. ఇంతకుముందు ఆ విధంగా జరిగింది?

Mr. Speaker:— That is why tomorrow the B. A. C. will meet again and if there is any difficulty we can also change it. Sufficient time may be given for the discussion on the Bill.

Sri D. K. Samarasimha Reddy:—We have got the programme circulated.

Mr. Speaker:—I said I am going to change it.

Smt. Y. Sita Devi:—Sir, I beg to move :

"That leave be granted to introduce the Hyderabad Public School (Taking over of Management) Bill, 1989."

Mr. Speaker:—Motion moved.

శ్రీ యన్. ఇందర్‌సేనారెడ్డి:—పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. ఎడ్యుకేషన్ అనేది కాంకరెన్స్ లిస్టులో వుంది. పబ్లిక్ స్కూల్‌ను టేక్ ఓవర్ చేయడం కోసం ఈ ప్రభుత్వం కేంద్రప్రభుత్వం నుండి కాంకరెన్స్ తీసుకుంటా ? వారి అనుమతి తీసుకుందా?

Mr. Speaker:—That can be brought out when the Bill comes up for discussion.

1989వ సంవత్సరం హైదరాబాదు పబ్లిక్ పాఠశాల (మేనేజిమెంటు స్వాధీనం చేసికొనుట) బిల్లు.
(ప్రతిపాదింపబడినది).

(శ్రీ యస్. ఇందర్ సేనా రెడ్డి:-బేసిక్ క్వశ్చన్ ఏమంటే, సెంట్రల్ గవర్నమెంట్ నుండి క్లారిఫికేషన్స్ తీసుకుంటా? చెప్పిడెంతను అడగడం జరిగిందా?

Sri D. K. Samarasimha Reddy:—Kindly see Rule 90 sub-rule (2)" If the Bill is a Bill which under the Constitution cannot be introduced without the previous sanction of the President or recommendation of the Governor, the member shall annexe to the notice such sanction, or recommendation conveyed through a Minister, and the notice shall not be valid, until this requirement is complied with."

Mr. Speaker:—I have taken into consideration your objection. I will give a decision on that also.

Sri D. K. Samarasimha Reddy:- Education is under the concurrent list. It is only now the papers have been given to us. The requirement is not complied with. Added to that Rule 95 is not complied with while introducing the Bill. What is the financial burden? There is no definite financial memorandum. You may say that it is given just for some technical satisfaction. The figures are not given. It is clear the Government itself is not definite as to what is its financial obligation that is going to cast upon them by virtue of introducation of the Bill. These are the two objections I am raising. Let the Minister give a reply.

Mr. Speaker:—Now that it is under the concurrent list and as per the view of the Member it requires the assent of the President. You will have to tell this. (interruptions) Let the hon'ble Minister show her skill also.

1-20 మ. Smt. Y. Sita Devi :—Regarding this Bill, there is no necessity for us to get the President's assent eventhough it is in the concurrent list. We have already sent it for the approval of the Government of India. There is much delay. That is why we have introduced this Bill urgently.

Sri K. Bapi Raju :—Mr. Speaker, Sir. Are you satisfied Sir.

(శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి :—వారు ఏ పద్ధతి ప్రకారంగా పెట్టారు. రూల్స్ ఫాలో అయ్యారా అన్నది చెప్పాలి. వారు అడిగితే రిప్లై వచ్చిందా ?

Mr. Speaker :- I will give a rulling, as to whether it is properly introduced or whether it can be introduced.

Sri D. K. Samarasimha Reddy :- Admittedly according to the Minister the President's assent has not been obtained; admittedly the

permission of the Central Government has not been obtained, admittedly it is under the concurrent list and having admitted all these facts what is the great urgency for them to immediately introduce the Bill? The matter is already subjudice. It is pending in the High Court, Under the circumstances, when there is no urgency why should they resort to it by flouting Rule 90 sub-rule (2). Even while giving the financial memorandum they must be precise. They must be definite. They are not definite about it. It is couched in big terminology which nobody can understand. This Bill should never be introduced in this fashion, Sir.

Sri N. Indrasena Reddy :—Whether the Minister is confident that the Central Government has not replied to the letter? డిలే అన్నారు. రిప్లయి రాలేదని అనడం లేదు. రిప్లయి వచ్చిందా, రాలేదా? వస్తే ఏమి వచ్చింది?

(శ్రీ) కె. భాపిరాజు :—అందరూ ఒకే మాట మీద ఉన్నాము. Did you obtain the permission? అని మన స్పీకర్ గారు అడిగినటువంటి క్వశ్చన్‌కు అన్సర్ రాలేదు. రాలేదని చెప్పేవి ఎమర్జెన్సీ ఉందని చెప్పి ఆనడంలో ఏ రకంగాను ధర్మముగా లేదు. అసలు మన రాష్ట్రంలోని స్కూల్స్‌లో బ్లాక్ బోర్డ్స్ లేవు, చాక్ పీసెస్ లేవు, టీచర్స్ లేరు. ఈ స్థితిలో ఈ స్కూల్ మీద వీరి దృష్టి ఎందుకు పడిందో మాకు అర్థం కావడం లేదు నేను ఆ పబ్లిక్ స్కూల్స్ స్టూడెంట్‌ను. నేను అక్కడ చదువుకొన్నాను. ఆ స్కూలు మీద వీరికి ఇది ఎందుకు కలిగిందా అని బాధ పడుతున్నాను.

Mr. Speaker :—Permission is required.

(శ్రీ) నాయని నరసింహారెడ్డి :—హైదరాబాదు పబ్లిక్ స్కూలు కొన్ని సంవత్సరాల క్రితం పూర్తిగా చాని స్టాండర్డ్ పడిపోయింది కాని ఇప్పుడు ఆ స్టాండర్డ్ తిరిగి తీసుకురావడానికి ఆ మేనేజ్‌మెంట్ వారు ప్రయత్నం చేస్తున్నారు. ఈ టైములో గవర్నమెంట్ తీసుకోవడం దురదృష్టకరమైన విషయం. అసలు మీకు నిధులే లేవు. ఆ స్కూల్‌ను ప్రైవేటు వారు నడిపిస్తేనే మంచిగా ఉంటుంది. నడవనివ్వండి. దీని మీద మీ కన్ను ఎందుకు పడింది?

Mr. Speaker :—There is a valid point. There is a long standing convention. Long back a decision was taken by the Legislative Council that in the introduction of the Bill it is not opposed. Convention is being followed. After a lapse of time, the convention has given place to a Rule or law. రెగ్యులర్‌గా లోక్‌సభ, రాజ్యసభ, ఇక్కడ స్టేట్స్‌లో జరుగుతోంది.

1989వ సంవత్సరం హైదరాబాదు పబ్లిక్ పాఠశాల (మేనేజిమెంటు స్వాధీనం చేసికొనుట) బిల్లు.
(ప్రతిపాదింపబడినది).

(శ్రీ) నాయని నరసింహారెడ్డి :—మూవ్ చేసిన తరువాత మెజారిటీ ఉంది, అది పాసయి పోతుంది.

Mr. Speaker :—You can certainly object when the Bill comes for discussion. This is not the stage to oppose it.

Sri K. Bapi Raju :—When it is before the Court and when it is subjudice, it should not be taken.

డాక్టర్ ఎమ్.వి. మైసూరారెడ్డి :—మీరు కన్వెన్షన్ ఉంది అంటున్నారు. మనం పెట్టుకున్న ప్రొసీజర్ ప్రకారం ఇది జరిగిందా? ఇందులో అర్జెన్సీ ఏమిటి? ఈ స్కూల్ టేకోవర్ చేయడములో అర్జెన్సీ ఏమిటి? Why should we commit such an irregularity?

Mr. Speaker :—It is the accepted practice in Lok Sabha that the Speaker does not given any ruling on a point or order raised whether a Bill is constitutionally within the legislative competence of the House or not. The House also does not take a decision on the specific question of vires of a Bill. It is open to Members to express their views in the matter and to address arguments for and against the vires for the consideration of the House. The members take this aspect into account in voting on the motion for leave to introduce the Bill or on the subsequent motion on the Bill.

(శ్రీ) కె. బాపిరాజు — ఇటువంటి తొందరపాటు వల్లనే కోర్టులు ఇంటర్ ఫియర్ అవవలసి వస్తోంది. ఇటువంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటారు మళ్ళీ కోర్టులు ఇంటర్ ఫియర్ అయ్యాయని అంటారు.

(శ్రీ) ఎన్. ఇంద్రసేనారెడ్డి :—మేము దానికి అబ్జెక్షన్ చెప్పడం లేదు. మనము ఫారమ్ చేసిన రూల్స్‌కి వ్యతిరేకముగా చేస్తున్నారు అంటున్నాము.

(శ్రీ) నాయని నరసింహారెడ్డి :—ఆర్థిక వనరులు లేవు. అనవసరంగా దీనిని నెత్తి మీద పెట్టుకోవడం ఎందుకు.

మిస్టర్ స్పీకర్ :—నరసింహారెడ్డిగారు, బిల్లు మూవ్ చేసినంత మాత్రాన పాస్ కావడం లేదు.

(శ్రీ) నాయని నరసింహారెడ్డి :—మెజారిటీ ఉంది, పాస్ చేసుకుంటారు.

మిస్టర్ స్పీకర్ :—మీరు చెప్పినట్లుగా ఎప్పుడూ ఇంటర్‌డ్యూస్ చేశాక డిస్కషన్ అవుతుంది, పాస్ చేసుకుంటారు. ఇప్పుడు కూడా అంతే జరుగుతుంది.

(ఇంటరప్షన్స్)

(శ్రీ) నాయని నరసింహారెడ్డి :—అందుకే మేము మొదలే రిక్వెస్టు చేస్తున్నాము.

1989వ సంవత్సరం హైదరాబాదు పబ్లికు పాఠశాల (మేనేజిమెంటు స్వాధీనం చేసుకొనుట) బిల్లు.
(ప్రతిపాదింపబడినది).

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్. వారు ఇంట్రడ్యూస్ చేసిన తరువాత మీరు ఏదైనా చేయవచ్చు. అసలు ఇంట్రడ్యూస్ చేసే పద్ధతిలోనే తప్పు ఉన్నట్లయితే మీరు మా రెక్యూకి రావాలి. ఈ రూల్స్ మనము చర్చించి ఫారమ్ చేసుకున్నవి. ఆప్పుడు ఇవన్నీ దృష్టిలో పెట్టుకునే చేశాము కదండి!

మిస్టర్ స్పీకర్ :—రెండు పాయింట్స్ ఉన్నాయి. ఒకటి, బిల్ ఎట్లా ఇంట్రడ్యూస్ చేయాలి, ఎన్ని రోజుల నైమ్ ఇవ్వాలి, ఆ ప్రకారంగా ఎన్ని కాపీలు-దీని విషయములో రూల్స్ ఫ్రేమ్ చేసుకున్నాము. Going into the very subject matter is not permitted at this stage. మీరు అనేది ఏమిటంటే నైమ్ము సరిగా లేదు. కాపీలు సప్లయి కాలేదు అన్నారు. కానిస్టిట్యూషనల్ వేలిడిటీ ఈ స్టేజ్‌లో రాదు.

శ్రీ ఎన్. ఇందర్‌సేనారెడ్డి :— ఇంట్రడ్యూస్ చేయడములో బేసిక్‌గా తప్పు ఉంది. రూల్స్ ఫాలో కావడం లేదని.....

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :—అధ్యక్షా, రూల్ 90 రెలెవెంట్ రూల్స్ సబ్ రూలు (2) (3) (4) ఉన్నాయి. సబ్ రూలు (4) ప్రకారంగా 7 రోజులు నిక్లియర్‌గా ఉంది. కాని తమరికి కొన్ని అధికారాలున్నాయి. వేవ్ చేయడానికి వాటిని ఎక్సర్‌సైజ్ చేశామన్నారు. Sub-rule (2) of Rule 90 reads like this, "If the Bill is a Bill which under the Constitution cannot be introduced without the previous sanction of the President or recommendation of the Governor, the member shall annexe to the notice such sanction, or recommendation conveyed through a Minister and the notice shall not be valid, until this requirement is complied with. 1-30 మ.

Sub rule (3) reads like this :—"If any question arises whether a Bill or an amendment is such a one that it cannot be introduced or moved, save with the previous sanction of the President or recommendation of the Governor, the question shall be referred to the authority which would have power to grant the previous sanction or recommendation, if it were necessary and decision of that authority on the question shall be final."

Whether sub-rule (2) and (3) of Rule 90 are complied with?

Mr. Speaker :—Whether the Sub rule (2) and (3) of Rule 90 are complied with or not, I will see. Hon. Member says it is a must; and it has to be complied with. I will go through the procedure. If there is a 'must', or sanction or accent of President of India or the

relevant officials are necessary, then I can give a ruling Till that time let us wait It will be taken up tomorrow.

(7) 1988 సం. ఆంధ్రప్రదేశ్ అగ్నినివారక సేవలు బిల్లు (1988 సం.పు 19 వెం. ఎల్. ఎ. బిల్లు)

Sri A Madhava Reddy .—Sir, I beg to move :

" That leave be granted for continuance of the Andhra Pradesh Fire Services Bill, 1988."

Mr. Speaker :—Motion moved.

The question is :

" That leave be granted for continuance of the Andhra Pradesh Fire Services Bill, 1988."

(Pause)

The motion was adopted and the leave was granted for continuance of the Bill."

(8) 1988 సం ఆంధ్రప్రదేశ్ నిత్యాపరాధుల (సవరణ) బిల్లు. (1988 సం.పు 27 వెం ఎల్ ఎ. బిల్లు)

Sri A. Madhava Reddy :—Sir, I beg to move :

" That leave be granted for continuance of the Andhra Pradesh Habitual Offenders (Amendment) Bill, 1988."

Mr. Speaker :—Motion moved.

The question is :

" That leave be granted for continuance of the Andhra Pradesh Habitual Offenders (Amendment) Bill, 1988."

(Pause)

The Motion was adopted and the leave was granted for continuance of the Bill.

(9) 1988 సం. ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) సవరింపు బిల్లు.

(1988 సం.పు 28 వెం. ఎల్.ఎ. బిల్లు).

Sri G. Surya Rao :—Sir, I beg to move :

" That leave be granted for continuance of the Andhra Pradesh Co-operative Societies (Amendment) Amending Bill, 1988."

Mr. Speaker :—Motion moved.

The question is :

" That leave be granted for continuance of the Andhra Pradesh Co-operative Societies (Amendment) Amending Bill, 1988."

(Pause)

The motion was adopted and leave was granted for continuance of the Bill.

Mr. Speaker :—The House adjourned till 3-00 p. m. today,

(The House then adjourned at 1-40 p. m. till 3-00 p. m.)

(సభ తిరిగి సాయంత్రం 3—00 గంటలకు సమావేశమైనది.)

(కె. ఎర్రన్నాయుడు అధ్యక్షస్థానములో వున్నారు)

రాష్ట్రంలో వరద పరిస్థితిపై చర్చ.

రెవిన్యూశాఖ మంత్రి (శ్రీ డి. వీరయ్యచౌదరి):—అధ్యక్షా, జులై, ఆగస్టు మాసాల భారీవర్షాల వల్ల రాష్ట్రంలో ఏర్పడిన వరద, ముంపు పరిస్థితులను గురించి దాదాపు20 మంది వివిధ పక్షాలకు సంబంధించిన నాయకులు,సోదర శాసనసభ్యులు కూడా చాలా సవివరంగా చెప్పారు. దీనితోపాటు అయా ప్రాంతాలలో, జిల్లాలో రాష్ట్రీవ్యాప్తంగా వున్న సమస్యల గురించి చెప్పడం జరిగింది. ఇంత ప్రాముఖ్యత కలిగివ విషయానికి ఎక్కువ సమయాన్ని కేటాయించి ఎక్కువ మంది సభ్యులు చర్చలో పాల్గొనడానికి అవకాశం కల్పించిన అధ్యక్షులు వారికి కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా గతంలో వచ్చిన వరదలకు, ఈనాడు జులై, ఆగస్టు మాసాలలో వచ్చిన వరదలకు చాలా వ్యత్యాసాలు వున్న విషయం మన అందరికి తెలిసినదే. గతంలో వరద వస్తే ఏదో ఒక జిల్లాలో, తాలూకాలో, మండలానికో పరిమితం అయి వుండేది. సహజంగా వరద వస్తే పల్లపు ప్రాంతాలు వరద తాకిడికి గురి అయ్యేవి. కాని ఈసారి వరదలు దానికి భిన్నంగా ఎగువ ప్రాంతాలు, పల్లపు ప్రాంతాలు, మెట్ట ప్రాంతాలు అనేది లేకుండా అన్ని ప్రాంతాలు వరదకు ముంచిగిన పరిస్థితులు మన అందరికి తెలుసు. ఎప్పుడు వరద రాని జిల్లాలు కూడా ఆశ్చర్యకరమైన రీతిలో తీవ్రమైన వరద తాకిడికి గురి అయిన పరిస్థితులు కూడా వున్నాయి. ఇక్కడ తెలంగాణా, రాయలసీమ జిల్లాలోని రైతులు కూడా తీవ్రమైన వరద బాధకు గురి అయిన విషయం అందరికి తెలుసు. ఆ సమయంలో పూర్తిగా రాకపోకలు స్తంభించిపోయాయి. వ్యవసాయానికి సంబంధించిన సేద్యపు బావులు, ఎలక్ట్రికల్ మోటారులు తీవ్రమైన నష్టానికి గురి అయినందువ రైతాంగం దుర్భరమైన, దయనీయమైన దుస్థితిలో వున్నారు. 16, 17 తేదీలలో కడపలో అధిక వర్షాలు వచ్చినపుడు సంభవించిన నష్టాన్ని 21వ తారీఖున వెళ్ళి చూడడం జరిగింది. అదే విధంగా తిరిగి 21వ తారీఖు నుంచి ప్రారంభమయిన అధిక వర్షాలు 28వ తారీఖు వరకు కురవడం వలన

తెలంగాణా జిల్లాలు, కోస్తా జిల్లాలు ముంపుకు గురి అయ్యాయి. ఆ సందర్భంలో ముఖ్యమంత్రిగారు 25వ తారీకున కొన్ని జిల్లాలను సందర్శించడం జరిగింది. వరద సంభవించిన చోట సహాయ కార్యక్రమాలు చేపట్టి ఏదయినా శాశ్వతిక రెస్టారేషన్ చేయాలనే ఉద్దేశ్యంతో యంత్రాంగం అంతా నిమగ్నమైన సందర్భంలో మరల ఆగస్టులో రెండుసార్లు వరద వచ్చి తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలు తీవ్రంగా నష్టపోయాయి. వరద అంటే కోస్తా జిల్లాల వారికి బాగా తెలుసు. కానీ రాయలసీమ, తెలంగాణా జిల్లాల వారికి వరద అంటే అనుభవం లేదు. ఒక వేళ వరద వచ్చినా 4-00 గంటలలోనో, 8 గంటల లోనో తగ్గిపోయి మామూలు పరిస్థితులు నెలకొనేవి. కానీ ఇక్కడ రోజులు తెలలు తరబడి ముంపుకు గురి అయి పొలాలు అన్నీ కూడా జలాశయాలలాగా
8-10 మ. వున్న విషయం అందరికీ తెలుసు. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి గారు ఆయా జిల్లాలను సందర్శించి కొన్ని నిధులను కూడా మంజూరు చేసిన విషయము మనందరికి తెలిసిన విషయమే. ఆ సందర్భంలో రెండు విడుతలుగా నిధులు మంజూరుచేసే దానికి వారు ఎనౌన్స్ చేసిన విధంగా మంజూరు చేయడం, రిలీజు చేయడం జరిగింది. పోతే గౌరవ సభ్యులు కొన్ని విషయాలు చెప్పారు. వాటికి సంబంధించి వివరాల్లోకి పోయే ముందు ముఖ్యంగా తెలంగాణా జిల్లాల్లో నీటిపారుదలకు సంబంధించిన చెరువులు తెగిపోవడం వల్ల విపరీతమైనటువంటి నష్టం జరిగిందని మనవి చేస్తున్నాను, కోస్తా జిల్లాలకు వచ్చేవ్పటికి, స్థానికంగా వున్న ముఖ్యమైన ముదుగునీటి పారుదలకు సంబంధించిన కాలువలు, వాగులు పొంగిన పరిస్థితులు వచ్చాయి. పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలకు వచ్చేసరికి ఆవి అన్ని కలిసి సముద్రములోకి పోయే దారి కొల్లేరు సరస్సు, ఉప్పుటేరు ద్వారా తప్ప వేరే మార్గం లేదు. బుడమేరు గాని, ఎర్రకాలవగాని, తమ్మిలేరుగాని, ఎనమదురు డ్రెయిన్ గాని గుండేరు గాని, ఏ డ్రెయిన్ తీసుకున్నా కూడా యివి అన్ని పోయి కొల్లేరు సరస్సులో కలిసి ఉప్పుటేరు ద్వారా సముద్రములోకిపోయే అవకాశం తప్ప వేరే మార్గం లేదు.

శ్రీ కె. కాపిరాజు :— అధ్యక్షా, మంత్రిగారు తప్పు చెబుతున్నారు, ఎన్‌లైటన్ చేయాలి. ఎనమదురు డ్రెయిన్ కొల్లేరులోకి వెళ్ళదు, తెలియకపోతే చెబుతున్నాను.

శ్రీ డి. వీరయ్యచౌదరి :— ఉప్పుటేరులో కలుస్తుంది గదా. అన్ని కలిసి ఉప్పుటేరు ద్వారా సముద్రములోకిపోవలసిందే గదా. ఈ సందర్భములో మిశ్రా కమిటీ సిఫారసుల విషయం కూడా మిత్రులు చెప్పడం జరిగింది. మిశ్రా కమిటీ 85 పాయింట్సును సిఫారసు చేయడం జరిగింది. వాటిలో దాదాపు 25 పాయింట్సుకు సంబంధించి వారి సలహాలను, సూచనలను, ప్రభుత్వం యిప్పటికే అమలు చేయడం జరిగింది. ఇంకా 10 సూచనలను అమలు జరుపవలసిన అవసరం వుంది. ఆయితే మిశ్రా కమిటీ సిఫారసులు ఆవాడు ఉన్నటువంటి నీటి ప్రవాహాన్ని, పరిమాణాన్ని దృష్టిలో పెట్టుకొని చేసినటువంటి సూచనలు. ఈ పరిమాణాన్ని దృష్టిలో పెట్టుకొని చేసిన సిఫారసులనుబట్టి కొంత అభివృద్ధి చేసుకోవడం జరిగింది. అయితే యివాళ వచ్చే నీట ప్రవాహాన్ని, పరిమాణాన్ని దృష్టిలో పెట్టుకొని యిప్పుడు వున్న ఈ కాలాలను దృష్టిలో పెట్టుకొని డ్రెయిన్స్ అభివృద్ధి చేయవలసిన

అవసరం వుంది. ఇందుమ్మల్లనే శాసనసభలో వున్నటువంటి పక్షాల నాయకులతో కూడ మఖ్యమ్మంత్రిగారు ఒక కమిటీని ఏర్పాటు చేయడం, ఈ కమిటీ సూచనలను దృష్టిలో పెట్టుకొని అదే విధంగా ఒక పై పవరు కమిటీని కానిస్టిట్యూట్ చేశారు ముఖ్యమంత్రిగారు. ఈవాటి అంశాలను దృష్టిలో పెట్టుకొని చేసే ఈ కమిటీ యొక్క సిఫారసులు వచ్చిన తరువాత కావలసిన విషయాలలో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుంటుందని మనవి చేస్తున్నాను. ఈ వరదల వల్ల జరిగిన నష్టాల గురించి చాలామంది గౌరవ సభ్యులు చెప్పినటువంటిది తెలుగుదేశము ప్రభుత్వం అధికారములోకి వచ్చిన తరువాత డ్రేన్స్ గురించి పెద్దగా పట్టించుకోలేదని కాని వాస్తవానికి యీ ప్రభుత్వం అధికారములోకి వచ్చేనాటికి 82–83వ సంవత్సరములో 416.64 లక్షలు డ్రేనేజికి కేటాయించడం జరిగింది. అయితే యీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 86–87వ సంవత్సరములో 456 లక్షలు, అదే విధంగా 87–88లో 675 లక్షలు—అయితే ఆనాడు 86–87లో ప్లడ్సు రావడం వల్ల అదనంగా కేంద్ర ప్రభుత్వం నుండి కూడ నిధులు రావడం జరిగింది— 86–87, 87–88 సంవత్సరాలలో తప్పుడు ప్లానులో చేర్చిన నిధులతో పాటు ఆనాడు వచ్చినటువంటి నిధులు 86–87లో 524.40 లక్షలు యీ డ్రేనేజ్ సదుపాయాలకు అందజేయడం జరిగింది. 87–88 సంవత్సరమునకు సంబంధించి...

(శ్రీ) కె. బాపిరాజు :— కేంద్రము నిధులు యిచ్చిందన్నారు, ఆ నిధులు ఎంతో చెప్పలేదు.

(శ్రీ) . వీరయ్య చౌదరి :— ప్లానులో ఎలోకేషన్స్ గురించి ముందే చెప్పాను. 86–87లో 456 లక్షల ఎలోకేషను వుంది; 524 లక్షలు ఖర్చు పెట్టడం జరిగింది అంటే 68.40 లక్షలు ప్లడ్సులో యిచ్చిందని అర్థం. అదే విధంగా 87–88లో 875 లక్షలు ప్లానులో పెట్టుకుంటే మళ్లీ 68.70 లక్షలు రావడం జరిగింది. కరువు క్రింద 27.71 లక్షలు ఇవ్వడం జరిగింది. అంటే 1001 లక్షలు ఖర్చు పెట్టడం జరిగింది. అదే విధంగా ప్రీవియస్ సంవత్సరాలలో ఖర్చు పెట్టడం జరిగింది. ఖర్చు పెట్టలేదనడం సరైనది కాదని; గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. సభలో గౌరవ సభ్యులు చాలా విషయాలు చెప్పారు. 20 సభ్యులు మాట్లాడారు, ప్రతి ఒక్కరి పేరు చెప్పలేను గాని వారు మనవి చేసిన అంశాలకు మాత్రము ప్రభుత్వపరంగా తీసుకున్న చర్యలు గురించి చెబుతాను. నాలుగు సంవత్సరాల నుండి చూస్తున్నాము. యింకా చెప్పాను. కోస్తా జిల్లాలకు వరదలు అంటే మొదటి నుండి తెలిసినటువంటిదే. ఎప్పటికప్పుడు మనకున్నటువంటి వనరులను దృష్టిలో పెట్టుకొని పనులు సాగించాము. అయితే యీ పనులు చేపట్టడానికి కొన్ని ప్రాంతాలలో లెండర్సు పిలిచినా కాంట్రాక్టర్లు పనులు నిర్వహించలేని సందర్భాలు వున్నవి. మొన్న పోయినప్పుడు చూశాము. కొల్లేటి కోటకు మంచినీటి విషయం చెప్పడం జరిగింది. అదొక ఉలాశయం, ద్వీపంలాగా వుంటుంది, మంచినీరు లేదని గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది. ఆ రోజు జిల్లాపరిషత్తు చైర్మన్, బాపిరాజు గారు మా కమిటి సభ్యులందరము పోయినప్పుడు చెప్పడం జరిగింది. అనేకసారు లెండర్సు పిలిస్తే అక్కడ మెటీరియల్ చేర్చడానికి అస్కారం లేదని ఎవరు ముందుకు రావడం లేదని చెప్పారు. అందుకని ఆ

రోజు జిల్లా పరిషత్తు చైర్మన్ గారికి చెప్పడం కూడ జరిగింది. ఏదైన వున్నటు వంటి నియమాలను, నిబంధనలను మార్పు చేసి అక్కడ వున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఎక్సెస్ యిచ్చే దానికి కూడ ప్రయత్నం చేస్తాము యిూపారి ఎవరైనా స్థానికంగా వున్న వారితో కొండర్సు పెట్టి ప్రభుత్వానికి పంపించుమని చెప్పడం జరిగింది. అదే విధంగా యిక్కడికి వచ్చేప్పటికీ. యింతవరకు కొండర్సు విలువ లేదు, నామినేషన్సు అన్నారు. దానికి కూడ కొన్ని నియమాలు పెట్టి కొన్ని నామినేషను ప్రాతిపదిక మీద, ఎక్కువ మొత్తంలో అయితే కొండర్సు పద్ధతిన పిలిచే దానికి యివ్వడం జరిగింది.

ఇకపోతే క్రాప్ యిన్స్యూరెన్సు గురించి చెప్పారు. అందరికీ తెలిసిందే. ఇంతవరకు యీ శాసనసభలో చాలాసార్లు మాట్లాడుకున్నాము. క్రాప్ యిన్స్యూరెన్సుకు సంబంధించి పైతు నష్టపోయినప్పుడు, క్రాప్ కటింగ్ సాంపిల్స్ తీయడం తద్వారా బ్యూరో ఆఫ్ ఎక్నామిక్స్ వారు సర్వే చేసి భారత ప్రభుత్వానికి పంపించడం, తరువాత యిన్యూరెన్సు కంపెనీ దానికి సంబంధించి పరిశీలన చేసి యిస్తున్నది. ఇది యివాళ మండల స్థాయిలో వున్నటువంటి విషయం దీనిని గ్రామ స్థాయికి కావాలని కోరడం జరిగింది. పోతే వర్క్సు చేసేప్పుడు ఇసుక బస్తాలు బదలు మట్టి బస్తాలు వేయడం జరిగిందని గౌరవ సభ్యులు చెప్పారు మేము కూడ కండ్లార చూచిన విషయం. అది కూడ మేము ముందు పోయినప్పుడు చూడలేదు. పడిపోయినప్పుడు చూశాము. ఐడెంటిఫై చేయడం జరిగింది. ముందుకు పోయినప్పుడు వాస్తవంగా అవి ఇసుక బస్తాలు అనుకున్నాము. అవ్వుడే అక్కడ వున్నటువంటి యింజనీర్సును అడగడం జరిగింది. అడిగితే, ప్రభుత్వం నుండి కూడ మేము అనుమతి తీసుకున్నాము, రిటైర్డ్ సంవత్సరములో కూడ యిదే పద్ధతిలో ఎక్కడైతే ఇసుక లభ్యం కాదో అటువంటి ప్రాంతములో మట్టి బస్తాలు వేసే దానికి రింగ్ బండ్ వేసే దానికి ఆ విధంగా ప్రభుత్వ అనుమతి తీసుకోవడం జరిగిందని చెప్పడం జరిగింది. ఇవాళ ముఖ్యంగా ఏదో రాజకీయానికి ప్రాధాన్యం ఇస్తున్నారు ప్రజా సంక్షేమానికి ఏ విధంగాను ప్రాధాన్యం యివ్వడం లేదని గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది కాని యీ ప్రభుత్వం అధికారములోకి వచ్చిన తరువాత ప్రజా సంక్షేమం కొరకు జన సంక్షేమం కొరకు ఎన్నో కార్య క్రమాలు తీసుకున్నాము. అదే విధంగా ప్రభుత్వం తీసుకున్న సహాయ కార్య క్రమాలవల్ల, పునరావాస కార్యక్రమాల వల్ల వరదలు వచ్చి ఇంత పెద్ద విపత్తు వచ్చినప్పటికీ కూడ మృతుల సంఖ్యను సాధ్యమైనంత వరకు కంట్రోలు చేయ గలిగామని మనవి చేస్తున్నాను. కొల్లేటి ప్రాంత గ్రామాల గురించి, వారి సమస్యల గురించి బాపిరాజు గారు చెప్పడం జరిగింది. వాస్తవంగా ఆ ప్రాంతం చూచే వరకు ఆ ప్రాంతం యిట్లా వుంటుందని భావించలేదు. ఒక సముద్రము లాగా వుంది, అదొక ద్వీపంలాగా వుంది. ముఖ్యంగా భయానక పరిస్థితులు వున్నవి అంత భయానక పరిస్థితులు వున్నా కూడ, మీరందరు యింకొక చోటకు తరలి రండి అని చెప్పినా వచ్చే పరిస్థితి లేదు. వారు ఒక రకమైనటువంటి జీవితానికి అలవాట్లు అయిపోయినారు. ఏది ఏమైనా అక్కడే వారి జీవనభృతిని గడుపు కోవడానికి సిద్ధంగా వున్నారు గాబట్టి అక్కడ వున్నటువంటి వారి సమస్యలను

పరిష్కారం చేయడానికి కృషి చేయవలసిన అవసరం, వారి రాకపోకలకు, నీధ్యానికి, రవాణాలకు సంబంధించి సౌకర్యాలు కలుగచేయవలసిన అవసరం ఎంతైనా వుందని మనవి చేస్తున్నాను. పోతే వరదలు వచ్చినప్పుడు యిండ్లు పోయినప్పుడు 500 రూపాయలు, 200 రూపాయలు యిచ్చారు, మరి రైతాంగానికి ఏమి చేశారని చాలా మంది గౌరవసభ్యులు ప్రశ్నించారు. చెప్పారే తప్ప దానిని అమలు జరుపలేదని గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది. రైతులకు సంబంధించి ముఖ్యమంత్రిగారు ప్రకటన చేసింది—అప్పటి వరకు ఉన్న పరిధిలో అయిదు వేల రూపాయలు రుణం తీసుకుంటే—ఇసుక మేట తీసివేయడానికి భారత ప్రభుత్వం నుంచి సబ్సిడీ రు. 2500 ఉన్నాయి—రైతులు అంతా గత అనుభవాలు దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఇచ్చేది నేరుగా అందేట్లు ఇస్తే బాగుంటుంది అనుకోవడం జరిగింది. హెక్టారుకు వెయ్యి రూపాయలు చొప్పున ప్రకటించాము. నిధులు 31న తేదీన విడుదల చేయడం జరిగింది. ఆ డబ్బు చాలదు, దానివల్ల ఇసుక మేట తీసివేయలేము అనుకొన్నప్పుడు స్థానిక కలెక్టరు బ్యాంకర్స్‌తో మాట్లాడి ఎక్కువ చేయమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. పంట నష్టపోయిన వారికి ఇన్‌పుట్స్—ఎరువులు, విత్తనాలు, పెస్టిసైడ్స్ ఇవ్వాలని అనుకోవడం జరిగింది. తరువాత ప్రజలు ఉన్న పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని, రైతులు ఎంత కోరితే అంత—హెక్టారుకు రు. 625 ఇవ్వాలని అనుకోవడం జరిగింది. ఆ ప్రకారం ఆదేశాలు ఇవ్వడం జరిగింది. 50 శాతం సబ్సిడీ ప్రాతిపదిక మీద ఇవ్వడం జరిగింది. ఈ రూ. 625లో కేంద్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారం — హెక్టారుకు రూ. 200లు — రాష్ట్ర ప్రభుత్వం రూ. 100, కేంద్ర ప్రభుత్వం రూ. 100 లు — మిగతా డబ్బు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని ఇటువంటి ప్రకటన చేయడం జరిగింది. డెల్టా ఆధునికీకరణ గురించి చెప్పడం జరిగింది. వరదలు నివారించే విషయంలో వెయ్యి కోట్ల రూపాయలు ఇంజనీర్స్ సేకరించిన సమాచారం ప్రకారం ఖర్చు పెడితే వరదలు అరికట్టేందుకు, నీటిపారుదల సౌకర్యాలు మెరుగుపర్చడానికి అవకాశం ఉంటుందని కొన్ని స్కీమ్స్ తయారు చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వానికి వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడమంటే సాధ్యమయ్యే విషయం కాదు. అధిక వ్యవసాయోత్పత్తి అనేది జాతీయ సంపద కాబట్టి కేంద్ర ప్రభుత్వం ఊత ఇచ్చి సహాయం చేస్తే, రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంస్థల నుంచి రుణం పొంది ప్రభుత్వం కృషి చేయడానికి సిద్ధంగా ఉంది. అందుచేత ఈ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. రైతులలో ఇంకొక అపోహ కూడా ఉంది ఇప్పుడు ఇస్తున్న ఈ హెక్టారుకు రు. 650 ఖరీఫ్‌కు మాత్రమేనని—రబీకి కూడా ఇచ్చేందుకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. స్కాండ్ కార్పొరేషన్‌కు రు. 824.91 లక్షలు విడుదల చేయడం జరిగింది. పార్టియల్లీ డేమేజ్‌డ్‌కు ఒక బస్తా యూరియా, రూ. 312.12 లక్షలు విడుదల చేయడం జరిగింది. ఇన్‌పుట్స్‌కు రూ. 506.98 లక్షలు విడుదల చేయడం జరిగింది. సుమారు రు 1209.08 లక్షలు వ్యవసాయ అవసరాలు దృష్టిలోపెట్టుకుని ఎరువులు మొదలైనవాటికి సంబంధించిన నిధులు విడుదల చేయడం జరిగింది. సహకార సంస్థలద్వారా లోనింగ్ ప్రోగ్రాములో ఎక్కడైతే వరద ప్రాంతాలు ఉన్నాయో, వరదలలో ముణిగిపోయిన వారిని ఆదుకోవాలని రీషెడ్యూల్ కార్యక్రమం చేపట్టాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. 8—20 మ.

అయితే రిషెడ్యూల్స్ చేయడంలో 60 శాతం మాక్సిమమ్ 40 శాతం అవెరేజ్, ఇ.సి.బి. సంస్థలు స్థానిక సంస్థలు భరించవలసి అవసరమని ఉదారిక కార్యదర్శి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇళ్ల కేటాయింపులో జిల్లాకు జిల్లాకు వ్యత్యాసం ఉండని రాజకీయాలు దృష్టిలో పెట్టుకుని, ఎన్నికలు వస్తున్నాయని చేస్తున్నారు అనడం జరిగింది-ఇది సరైంది కాదు. ఆనాడు ముఖ్యమంత్రి జనరల్ కోటాలో ఏమైనా అవసరాలు వచ్చినప్పుడు వినియోగించుకోడానికి కొంత రిజర్వు చేశారు. 48,500 ఇళ్లు వివిధ జిల్లాలకు ఇవ్వడం జరిగింది వాటి వివరాలు మీకు సమర్పించిన పత్రంలో ఉన్నాయి. ఈ వరద నష్టానికి సంబంధించిన ప్రాంతాలలో విత్తనాలు-శెల్లహంస, ఐ.కె.టి 14 44, ఐ.ఆర్. 64 రకాలు, 110 నుంచి 120 రోజుల్లో పంట వచ్చే విత్తనాలుగా ప్రభుత్వం గురించి అటువంటి వాటిని రైతులకు సరఫరా చేయడం జరిగింది. సభ్యులు కాంప్లెక్స్ ఎరువులు పార్టేజి ఉన్నాయని మార్కెట్‌లో ఎక్కువ ధరకు అమ్ముతున్నారని ఆందోళన వెలిబుచ్చారు. ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందంటే– కాంప్లెక్సు ఎరువులు–17–17, 20–20, 28–28, డి. ఏ. పి.– ఈ ఎరువులు తయారుకు కావలసిన ఫాస్ఫారిక్ ఏసిడ్ విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాలి, అది రానందువల్ల ఉత్పత్తి తగ్గిపోయింది. ఆ ఎరువుల ఉత్పత్తికి అవసరమైన లిక్విడ్ అమ్మోనియా కూడా దొరకడం లేదు. అందువల్ల ఆ ఎరువుల ఉత్పత్తికి ఇబ్బంది వచ్చింది. ఇది అందరికి తెలిసిన విషయమే. ఈ పార్టేజి వెంటనే తగవుగా ఉంది. ధరలు పెరిగిన మాట వాస్తవం. వ్యవసాయ శాఖ ఇప్పటికే మార్క్‌ఫెడ్‌కు, ఆగ్రో ఇండస్ట్రీస్‌కు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వాటి అన్నిటి ద్వారా కాంప్లెక్స్ ఎరువులకు ప్రాధాన్యత ఇచ్చి పి. ఏ. సి. ఎస్. ల ద్వారా సరఫరా చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఆదేశాలు ఇచ్చినప్పటికి స్థానిక అధికారులు డీలర్సుతో కుమ్మక్కై రైతులకు రావడం లేదంటే ఆ విషయంలో అధికారులు చర్యలు తీసుకున్న విషయం కూడా మనవిచేస్తున్నాను చాలామంది సభ్యులు చెరువులకు, కుంటలకు పడిన గండ్లు పూడ్చడం లేదు, వాటికి మెంటెనెన్స్ గ్రాంటు ఇవ్వడం లేదు. అందువల్ల ఎంతో నష్టం జరిగింది అని చెప్పడం జరిగింది. 9వ ఆర్థిక కమీషన్ సిఫార్సు మేరకు, ఆ మార్గదర్శక సూత్రాలకు అనుగుణంగా బడ్జెట్‌లో కేటాయింపు మేరకు ఈ నిధులు కేటాయించుకొంటున్నామని మనవి చేస్తున్నాను. అదే విధంగా హైదరాబాదు సిటీకి సంబంధించిన విషయాలు కూడా సభ్యులు
8–30 మ. చెప్పినారు. ఇప్పటికి హైదరాబాదు సిటీకి రూ 37 లక్షలు యివ్వడం జరిగింది. ఏవైతే అధికంగా నష్టం అయిన జిల్లాలు ఉన్నాయో అవి సుమారు 18 జిల్లాలు అధిక నష్టానికి గురి అయినట్లు, మిగతా జిల్లాలు అధిక వర్షాల వల్ల అక్కడ ఉన్నటువంటి రహదార్లు పూర్తిగా ధ్వంసం అయి రాకపోకలకు యిబ్బంది కల్గిన పరిస్థితులతో ఉన్నాయి కాబట్టి ఆ జిల్లాలకు రూ. 1 కోటి రూపాయలు యివ్వడం జరిగింది. అదే విధంగా ముఖ్యంగా యీ వరదకు సంబంధించిన సహాయ కార్యక్రమాలలో మనకు ఉన్నటువంటి ప్రొవిజన్స్‌లో 43 24 కోట్లు రూపాయలు మనకు మార్జిన్ మనీగా ఉన్న దీనిలో 20 పర్సంటు రాష్ట్ర ప్రభుత్వం, 50 పర్సంటు కేంద్ర ప్రభుత్వం భరించే ప్రతిపాదిక మీద మనకు అవకాశం ఉంది. ఆయితే దీనిలో మనందరికీ తెలిసినదే. ఆ నాడు మనకు యిచ్చిన చానిలో

యిప్పటికీ రూ. 65 కోట్లు వాకా రిలీజ్ అయి మనకు ఖర్చు పెట్టడము జరిగింది. అయితే దీనిలో ముఖ్యంగా కేంద్రం నుంచి సహాయం కావాలని అనుకుంటున్నాము దీని విషయంలో మిత్రులు కొన్ని విషయాలు చెప్పినారు యూనియన్ ప్రభుత్వం వారు నిధులు మంజూరు చేయాలంటే కొంత ప్రొసీజర్ ఉంది. దీని ప్రకారం కొంత ఆలస్యం అవుతుంది. కేంద్ర పరిశీలక బృందం రావాలి, వారు పరిశీలన చేసిన తర్వాత విడుదల చేయాలి. కాని ప్రివిలేజ్ ప్రిసిడెంట్స్ చూసుకుంటే, గతంలో అనుభవాలు చూసుకుంటే తాత్కాలికంగా కొంత ఎమౌంటు ఎనౌన్స్ చేసి, రిలీజ్ చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇక్కడ ఉన్న పరిస్థితిని, నష్టాలను దృష్టిలో పెట్టుకుని చూస్తే యివన్నీ గతంలో కూడా చేయడం జరిగింది. 1984–85 లో రూ. 42 కోట్లు ఆ నాడు యూనియన్ ప్రభుత్వం యివ్వడం జరిగింది. అట్లాగే 1986–87 లో రూ. 132 కోట్లు యివ్వడం జరిగింది, అయితే మనకు యీ నాటికి ఆ మార్జిన్ మనీ రిలీజ్ చేయడం జరగలేదు. అయితే మనం ఖర్చు పెట్టడానికి అస్కారం ఉన్నప్పుడు వారికి లెక్కలు చూపించాలి. వీటి వారు రిలీజ్ చేయవలసి పరిస్థితి ఉంది. ఈ సందర్భంగా వరదలలో జరిగిన నష్టాలు ముఖ్యంగా మొత్తం వరి పైరు నష్టం అనగా విస్తీర్ణం 5 లక్షల 16 వేల 447 హెక్టార్లు, దీనిలో సన్నకారు, చిన్నకారు రైతులకు సంబంధించి 2 లక్షల 14 వేల 528 హెక్టార్లు భూమి నష్టపోయింది. అదే విధంగా మెట్ట ప్రాంత ప్రజలకు సంబంధించి 2 లక్షల 6 వేల 559 హెక్టార్ల భూమి యీ వరదల వల్ల రాష్ట్రీ వ్యాపితంగా నష్ట పోయింది. దీనిలో సన్నకారు, చిన్నకారు రైతులకు సంబంధించిన భూమి 93,645 హెక్టార్లు, అదే విధంగా రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో యీ నాడు కూడా 41 254 హెక్టార్ల భూమి యిసుక మేట వేసి ఉంది. దీనిలో సన్నకారు, చిన్నకారు రైతులకు సంబంధించిన భూమి 29,461 హెక్టార్లు ఉంది. అదే విధంగా భూమి కోతకు గురి అయిన భూమి విస్తీర్ణం 11,419 హెక్టార్లు. అందులో చిన్నకారు, సన్నకారు రైతులకు సంబంధించి 7,581 హెక్టార్ల భూమి ఉంది. అదే విధంగా యిప్పటివరకు ప్రభుత్వం విడుదల చేసినటువంటి నిధులలో యిరిగేషన్‌కు సంబంధించి 1 వేయి 54 83 లక్షలు రిలీజ్ చేయడం జరిగింది. అదే విధంగా పంచాయితీరాజ్‌కు సంబంధించి 1 వేయి 15.40 లక్షలు విడుదల చేయడం జరిగింది. అదేవిధంగా ఆర్ అండ్ బికి సంబంధించి 600.50 లక్షలు రిలీజ్ చేయడం జరిగింది మునిసిపాలిటీకి సంబంధించి 257 లక్షలు రిలీజ్ చేయడం జరిగింది. ఇతర వాటికి పచ్చేప్పటికి సుమారు 245.77 రిలీజ్ చేయడం జరిగింది. ఇప్పటికి సుమారు రూ. 65 కోట్లకు పైగా రాష్ట్రీ ప్రభుత్వం నిధులు విడుదల చేయడం జరిగింది. దీనిలో యీ నాటికి కేంద్ర ప్రభుత్వం సహాయం లభించలేదు అన్నది నిర్వివాదాంశం అన్నది గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అయితే ప్రభుత్వం సహాయ చర్యలు తీసుకున్నా యివన్నీ తాత్కాలికం అయినవి. పూర్తి స్థాయిలో చేసే దానికి కొన్ని ప్రాంతాలలో యీ కార్యక్రమాలు నిర్వహించాలంటే ఆటంకాలు ఉన్నాయి. వర్షాకాలం కావడం వల్ల అక్కడ మెటీరియల్ కలక్ట్ చేసుకోవాలన్న, యిబ్బందులు ఉన్నాయి కాబట్టి సకాలంలో యీ కార్యక్రమాలు చేపట్టడానికి అస్కారం లేదు. కొన్ని ప్రాంతాలలో డిశంబరు నుంచి మాత్రమే యీ కార్యక్రమాలు

పూర్తిచేయడానికి ఆస్కారం ఉంటుంది. దీనిని గురించి గౌరవ సభ్యులు కొంతసుంది. ముఖ్యమంత్రి గారు యీ సభలో లేరు, అందువల్ల ప్రభుత్వానికి యీ వరదల విషయాల పట్ల యే విధమైన ప్రాధాన్యత ఉన్నది అర్థం అవుతున్నదని చెప్పినారు ఈ వరదల సందర్భంలో పెద్దలు కుడిపూడి ప్రభాకరరావుగారు చెప్పినారు. అప్పుడెప్పుడో ఒక ముఖ్యమంత్రిగారు గోదావరి బ్రిడ్జ్ అయితే అక్కడ ఉండి పూడ్చించినారని అన్నారు. నేను చూసిని కాదనడం లేదు. కాని ఆనాటి పరిస్థితులకు యీనాటి పరిస్థితులకు చాలా తేడా ఉంది. ఈనాడు రాష్ట్రంలో ప్రతి జిల్లాలో ఉద్విగ్న పరిస్థితి ఉంది. కాబట్టి ముఖ్యమంత్రిగారు రాజధానిలో ఉండి ఎప్పటికప్పుడు రోజు జరుగుతున్నదో రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో మారుమూల ప్రాంతాలలో నిర్ణయం తీసుకొని వాటికి కావలసిన సహాయ కార్యక్రమాలను యెప్పటికప్పుడు అందచేసేదానికి ఆదేశాలు యిస్తున్నారు.

శ్రీ కె. ప్రభాకరరావు:— నేను చెప్పింది. వెంగళరావుగారి హైములో గోదావరికి బ్రిడ్జ్ పడినప్పుడు ఆ సందర్భంలో చెప్పినాను. సెన్స్ ఆఫ్ టర్గిస్టు, మ్యూచువల్ టర్గిస్టు మన ఆఫీసర్స్‌ను మనము నమ్మాలి. వారిని నమ్మి, వారిపైన కొన్ని బాధ్యతలు పెట్టాలి. ప్రతి దానికి వారి మీద అవనమ్మకం ఉంచి, ఎ.సి.బి. రెయిడ్ చేయడం వల్ల వారు భయానికి లోనయి చాలామంది వారి డ్యూటీ సక్రమంగా చేయడం లేదని చెప్పినాను. మ్యూచువల్ టర్గిస్టు ఉండాలని ఆ సందర్భంలో చెప్పినాను తప్ప ముఖ్యమంత్రిగారు అక్కడకు పోయి కూర్చుని దగ్గర ఉండి చేయించాలని చెప్పలేదు.

శ్రీ డి. వీరయ్య చౌదరి:— నేను చెప్పేది ఇంటెన్షనల్‌గా, దురుద్దేశ్యంతో కాదు. ఎందుచేతనంటే గతంలో వచ్చిన వరదలకు, యీనాటి వరదలకు తేడా ఉంది. ఈ విషయం మనందరికీ తెలుసు. ఆ పరిస్థితులలో రిలీఫ్ కమీషనర్ కాని దానికి సంబంధించిన అధికారులు కాని చక్కగా పని చేసినారని అభినందనలు చెప్పినారు. ఆ విధంగా పని చేయడానికి యెప్పటికప్పుడు ముఖ్యమంత్రిగారు ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం అధికారులతో ఆ రోజు కార్యక్రమం యేమి చేయాలి, చర్చించి నెక్స్ డే జీ.ఓ. యిస్యూ అయ్యేటట్లు ఎనౌన్స్ చేశారు. అదేవిధంగా నిధులు విషయంలో కొంత జాప్యం జరిగింది. ఎందుచేతనంటే యిరిగేషన్ డిపార్టుమెంటు ఉంటుంది యిరిగేషన్ సి.ఇ. కి పోవడం సి ఇ. నుంచి ఆ డిపార్టుమెంటుకు ఎలాట్ చేయడంలో కొంత ఆలస్యం అయింది. అట్లాగే ఆర్. అండ్ బి.కి సంబంధించి అయితే ఆ విధంగా జరిగినాయి, కాని యీ ఫీల్డ్ వర్క్స్‌కు కలెక్టర్స్‌కు నిధులు ఆ విధంగా యెప్పుడూ మంజూరు చేయలేదు. ఈనాడు యీ వరదలువల్ల యీ జిల్లాలో యీ రాష్ట్రంలో మునుపెన్నడూ కనీవిని ఎరుగని విధంగా నష్టం జరిగింది. ఈ నష్టం మనము ఎవరమూ పూడ్చుకోలేమని ఈ ఆపదలో ఉన్నవారికి తాత్కాలికంగా వెంటనే సహాయం చేయాలని వ్యవసాయానికి సంబంధించి రూ. 883 కోట్లు నష్టం జరిగిందని, అంటువంటప్పుడు మీరు రూ. 20 కోట్లు మాత్రమే కోరినారని ధర్మారావుగారు అన్నారు. కాని మనము నష్టాన్ని అంచనా వేసేటప్పుడు వ్యవసాయ ఉత్పత్తి యెంత ఉంటుంది, దాని వేల్యుయేషన్ యెంత దానిని బట్టి వేస్తారు. అయితే

యీనాడు మనకు ఉన్నటువంటి పరిధిలో డ్యామేజ్‌లకు సంబంధించి మనము సహాయ కార్యక్రమాలు అందించగలిగే అవకాశం ఉంది. ఆ సహాయ కార్యక్రమాలకు రూ. 20 కోట్లు అవసరం అని సూచించడం జరిగింది. యీ విషయంలో అందరూ జరిగిన కార్యక్రమాల గురించి చెప్పారు. రెవెన్యూ వారు యీ కార్యక్రమాలలో ఉండడం వల్ల మిగిలిన కార్యక్రమాలు వెనుకబడుతున్నాయని అంటే యిది అవసరమే. ఇది మొదటినుంచి వస్తున్నదే. ఈ సహాయ కార్యక్రమాలు విషయం వచ్చినప్పుడు ముఖ్యంగా వ్యవసాయ శాఖ వారు యెన్ని పొలాలు మునిగినాయి, యెంత నష్టం జరిగిందని అంచనా వేయడం, యిళ్ళకు సంబంధించి, భూములకు సంబంధించి అగ్రికల్చర్ యీ రెండు డిపార్టుమెంట్స్ కలిసి పని చేయడం మీకు తెలిసిన విషయమే. అదేవిధంగా ఎక్కడనో టెలిఫోన్ డిస్‌కనక్ట్ చేసినారని అంటే ఎక్కడనో హాస్పిటల్‌లో ఆలస్యం జరిగి ఉంటుంది కాని దీనికి వరదలకు సంబంధం లేదు

శ్రీ కె. ప్రభాకరరావు:—డబ్బు లేక ఎం ఆర్ ఓ ఆఫీసులకు టెలిఫోన్ కనెక్షన్ లేని పరిస్థితి వచ్చిందని, ఆ రకమైన యిబ్బంది వచ్చిందని ధర్మారావుగారు పాయింటౌట్ చేసినారు.

శ్రీ డి. వీరయ్యచౌదరి — మనందరికీ తెలుసు. డబ్బు లేకపోతే కలక్టరును అడిగితే చేనిలో నుంచి అయినా డబ్బులు ఇచ్చేదానికి అస్కారం ఉంది. కేవలం...

శ్రీ కె. ప్రభాకరరావు:— తూర్పు గోదావరి జిల్లాలో రాజమండ్రి సబ్ కలెక్టరు ఆఫీసును రూ. 16,000 కు ఎటాచ్ చేయడం జరిగింది.

శ్రీ డి. వీరయ్యచౌదరి:—అవన్నీ కోర్టు అటాచ్‌మెంట్ కాబట్టి అవి దానికి సంబంధించిన విషయాలు.....

శ్రీ కె. ప్రభాకరరావు.—దీనికి కాంపెన్‌సేషన్ కట్టలేదు.

శ్రీ డి. వీరయ్య చౌదరి:—కొన్ని విషయాలలో మనము లీగల్‌గా కోర్టులో కంటెస్ట్ చేస్తాము. వాటి పరిణామం, యివి అట్లాంటిది కదా. ఎం. ఆర్. ఓ. డబ్బులు కాని, ఆర్. డి. ఓ. డబ్బులు కాని.....

శ్రీ కె. బాపిరాజు.— యం.ఆర్.ఓ.ల దగ్గర సబ్ కలెక్టరు దగ్గర జీపు కొనడానికి డబ్బులు లేవు..... 3-40 గం. మ.

శ్రీ డి. వీరయ్య చౌదరి:—ధర్మారావు గారు మాట్లాడుతూ చాలా శీఘ్ర మైన ఆరోపణ, వ్యక్తిగతంగాను ముఖ్యమంత్రి పట్ల చేశారు. వారిని పార్టు పైనుు ముఖ్యమంత్రి అని అన్నారు. అది చాలా కరుకైన మాట. ఆ మాట అనడం సబబు కాదు. ఆ మాట యదార్థము కాదు సినిమా షూటింగుకు వారు వెళ్ళడం పార్టుపైము ఎట్లాగు అవుతుంది. వారు తీరిక సమయాలలో పాల్గొంటారు. దాని వలన ప్రజా సంక్షేమానికి, పరిపాలన యంత్రాంగమునకు విఘాతం ఎక్కడా జరుగలేదు. అట్లాగు జరిగి ఉంటే — ఈ రోజున సహాయ కార్యక్రమాలు జరిగి ఉండేవి కాదని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు

వరదల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మొదటి దఫా, రెండవ దఫా చేసినటువంటి సహాయాలు గాని తాత్కాలిక సహాయము అని మాత్రమే చెప్పడం కూడా జరిగింది. ఆ వాళ్ళ డబ్బు ఎంత వరకు ఖర్చు పెట్టారు అనే విషయాలు తెలుసుకుని ఇంకా డబ్బు కావాలని అంచేయివ్వడం ఆ ప్రకారంగా సహాయ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నది.

శ్రీ కె. ప్రభాకరరావు:— యింత ప్రధానమైన చర్చ జరుగుతున్నప్పుడు వారు హౌస్‌లో లేకుండా ఎందుకు వెళ్ళిపోయారు? యిది పార్టు టైము కాక మరేమిటి?

చైర్మన్:— వారిని వెళ్ళనివ్వండి.

శ్రీ డి. వీరయ్యచౌదరి:— మేము ఉన్నాము, కావలసినటువంటి సమాచారం యిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ఉండాలి అని అంటే ఎట్లాగు?

(ఇంటరప్షన్)

శ్రీ కె. ప్రభాకరరావు:— అంతా భజంత్రీమేళము.

శ్రీ డి. వీరయ్యచౌదరి:— భజంత్రీ మేళము ఏమీ కాదండి. నేను సమాధానము చెబుతున్నాను.

శ్రీ కె ప్రభాకరరావు:— సారీ — తమరిని కాదు. యిది పర్సనల్ ....

శ్రీ కె. బాపిరాజు:— తమరు ఫాక్టు చెబుతున్నారు. తమరు చెప్పండి. మీరు ఎట్లాగు ముఖ్యమంత్రిగారికి చెప్పలేరు కాబట్టి మాచ్యారా వినిపించుకోనివ్వండి.

పంచాయతీరాజ్ శాఖా మంత్రి (శ్రీ పి. చంద్రశేఖర్):— పంచాయతీ రాజ్‌కు సంబంధించి ఏమైనా వివరాలు కావాలంటే నేను, రోడ్లు భవనాలు శాఖామాత్యులు ఉన్నారు రోడ్లు సంబంధించి వారు చెబుతారు ఏమైనా కావాలంటే—పార్లమెంటులో బోఫోర్సుకు సంబంధించి దేశ రక్షణకు సంబంధించి చర్చ జరుగుతూ ఉంటే ప్రధానమంత్రి లేరు.....

శ్రీ కె. ప్రభాకరరావు:— యిక్కడ బోఫోర్సు సంగతి ఎందుకు తీసుకుని వస్తారు. బోఫోర్సు, గాడిపొయ్యి గుడ్డా.....పిడుగుకు బియ్యానికి ఒక్కటే మంత్రమా?

శ్రీ కె. బాపిరాజు:— అన్నీ తూతా బాకాలు చేరాయి.

చైర్మన్:— నా పర్మిషన్ లేనిదే రికార్డు లోకి పోకూడదు.

శ్రీ కె. బాపిరాజు:— చాలా ముఖ్యమైన విషయం కనుక ముఖ్యమంత్రి గారు ఉండాలి అని అన్నాము.

శ్రీ కె. ప్రభాకరరావు:— చరిత్రలో ముఖ్యమంత్రి ఎక్కడైనా బయట ఉండడం జరిగిందా? ముఖ్యమైన సమస్య యిది.....

(పంచాయతిరాజ్ శాఖా మాత్యులు మాట్లాడడానికి లేవలోగా) మీరుఏమి చెబుతారు? మీకు ఎ బి సి డి లు తెలియవు....కూర్చోండి.....

చైర్మన్:—రెవిన్యూ మినిష్టరు గారు సమాధానం చెబుతారు. వినండి.

(శ్రీ) సి. ఆనందరావు:—యిక్కడ అసెంబ్లీ జరుగుతూ ఉంటే మీ కాంగ్రెసు సభ్యులు 60 మందిలో మీరిద్దరు ఉన్నారు. మీ లీడరు లేడు. వెనుకకు తిరిగి చూసుకోండి.

(శ్రీ) కె. ప్రభాకరరావు:—మీ కౌరవ సైన్యంలో ఎంత మంది ఉన్నారో మీరు వెనుకకు తిరిగి చూసుకోండి. 200 మంది ఉండవలసిన సభ్యులలో 15 మంది సభ్యులు మాత్రమే ఉన్నారు. అందుకు మీరు సిగ్గుపడాలి.

(శ్రీ) జి. బుచ్చయ్యచౌదరి:—రెవిన్యూ మినిష్టరు గారు మీకు చెబుతున్నారు. వినండి. వినే ఓపిక లేకపోతే ఎట్లాగు? పార్లమెంటులో గైరుహాజరు....

(ఇంటరప్షన్)

(శ్రీ) డి. వీరయ్యచౌదరి:—యిప్పటివరకు వర్క్సు నిమిత్తం 8198.50 లక్షల రూపాయలు విడుదల చేయడం జరిగింది. దీనికి సంబంధించిన టోటల్ డెమేజెస్ గురించి నేటివరకు నివేదికగా మొదటి విడత, రెండవ విడతగా కేంద్ర ప్రభుత్వానికి పంపించింది ఆంధ్రప్రదేశ్‌లో 600.08 లక్షల రూపాయలు నష్టము జరిగిందని అందులో చెప్పడం జరిగింది. సెక్టారు వైజు వర్క్సు మొత్తం 543.75 కోట్ల రూపాయలు. రిలీఫ్ మెజర్స్ 15.04 కోట్ల రూపాయలు, హౌసింగు 18.62 కోట్ల రూపాయలు, కోఆపరేషను క్రింద 22.62 కోట్ల రూపాయలు. 600.08 కోట్ల రూపాయలు అని కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగింది. రెండవ సారి, మూడవసారి 44.22 కోట్ల రూపాయలు నష్టముజరిగిందని చెప్పడం జరిగింది. అదే విధంగా వర్క్సుకు సంబంధించి 31.98 కోట్ల రూపాయలు. ఫిషింగ్‌కు 0.14 కోట్ల రూపాయలు, ఎగ్రికల్చరుకు సంబంధించి 13.29 కోట్ల రూపాయలు, రిలీఫ్ మెజర్సుకు 15.00 కోట్ల రూపాయలు మొత్తం 60.68 కోట్ల రూపాయలు యివాళ రిలీజ్ చేయడం జరిగింది. మనకు ప్రొవిజను 48.21 కోట్ల రూపాయలు ఉంటే 60 కోట్ల రూపాయలు రిలీజ్ చేస్తున్నాము అంటే—రాష్ట్ర ప్రభుత్వం తన పరిధిలో ఎంతవరకు చేయాలో అంతవరకు వ్యవహరిస్తున్నదని, మనవి చేస్తున్నాను. ప్రధానమంత్రిగారు పర్యటించినప్పుడు వరదల వచ్చిన సందర్భంలో 21 కోట్ల రూపాయలు సహాయం ప్రకటించారు. అది యింతవరకు అందలేదు. అందరు పెద్దలు ఈ రాష్ట్రము యొక్క అభివృద్ధికి సమైక్యంగా పాటుపడాలని, రైతుల కష్టాలను దృష్టిలో పెట్టుకుని వారికి ఏ విధంగా సాయపడాలో ఆలోచించాలని కోరుతున్నాను. అందరూ రైతులకు సహాయం అందించాలని చెప్పారు. సహాయం అందించడంలో కూడా ఉన్నటువంటి తిరకాసు ఏమిటో తెలుసుకుని దానిని తొలగించేందుకు మీ అందరిని కూడా ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. సహాయం యిచ్చినా, యివ్వకపోయినా మాకున్న పరిధిలో సహాయ కార్యక్రమాలు

చేస్తున్నామని అదే విధంగా ఉత్సాహంగా నాయకులు అందరూ కృషి చేయాలని మరొకసారి మనవి చేస్తున్నాను. ఈ కార్యక్రమాలు అమలులో ఎక్కడ లోపము ఉందో తెలుసుకుని వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకుని వస్తే దానిని సరిచేసుకుని సరియైన పద్ధతిలో మనం ముందుకు పోయే దానికి కృషి చేస్తామని మనవి చేస్తున్నాను. తెలంగాణా ప్రాంతములో శాసనసభ్యులను, ప్రతిపక్ష నాయకులను కలిసినప్పుడు చెప్పడం జరిగింది. దీనికి సంబంధించి సాంకేతిక నిపుణులతో ఒక సంఘము ఏర్పాటు చేయడం జరిగింది. వారు యిచ్చిన రిపోర్టును దృష్టిలో పెట్టుకుని నేటి కాలమాన పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని కాలువలను, మురుగు కాలువలను అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. పనులు చేయవలసిన చోట మేన్ పవరును కాకుండా మెషిన్ పవరు ఉపయోగి చవలసి ఉంది. నీటి పారుదలకు సంబంధించి-మురుగు కాలువలకు సంబంధించి వాటిని డ్రెజ్జర్సు అవసరం ప్రభుత్వం గుర్తించింది. శాసనసభ్యులు గుర్తించారు. ప్రజలు కూడా అవే కావాలని కోరుతున్నారు. రైతాంగం మెషినరీతో పూడికలు తీయాలని కోరుతున్నారు. ఇప్పుడున్న డ్రెజ్జర్సు నాలుగైదు అడుగులు లోతు మాత్రమే పూడికలు తీయగలుగుతాయి. కాని నీరు నిలువ ఉన్న రోజులలో పనులు చేయలేని పరిస్థితులు వేవు. వీటికి సంబంధించి డ్రెజ్జర్సు కొత్తగా కొనుగోలు చేయవలసిన అవసరం ఉంది. సంవత్సరం పొడువునా సాగతుంది, ఒక నెల కాలువలు కడుతాము కాబట్టి సాధ్యము కాదు. ప్రభుత్వము సకాలంలో సరియైన చర్యలు తీసుకుంటుందని మనవి చేస్తున్నాను. కాలువలు, మురుగు పారుదల కాలువలు, వాగులు వీటి గట్ల మీద ఆక్రమణ చేయడం వలన నీటి ప్రవాహము అడ్డు పడడము వలన ఈ మధ్యన వచ్చిన వరదలవలన రైతులు తీవ్ర నష్టాన్ని చవి చూసిన కారణాన్న ఆక్రమణలను తొలగించాలని ప్రభుత్వ విధానం దీని విషయంలో ఒక రెనిమ్యా మీదనే ఆధారపడకుండా పి.డబ్ల్యూ.డి. అధికారులు సహకారంతో, ఒకరికొకరు సహకరించుకుంటూ వారి చేత ఈ ఆక్రమణలను తొలగించాలనే కార్యక్రమము చేపట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అందుకు

5-50 గం. మీ అందరూ కూడా సహకరించాలని కోరుతున్నాను. ఆక్రమణలను

సా॥ తొలగించడానికి ప్రభుత్వము సిద్ధంగా వుంది. దానికి మీరందరూ సహకరించాలని కోరుతున్నాను. ముఖ్యంగా రాష్ట్రములో తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలు కూడా 2-3 సారులు వరదలకు గురయ్యాయి. వివరీత మైన నష్టము జరిగింది. కొల్లేరు సరస్సు కూడా అక్కడ చూడడం జరిగింది. ఓల్డు కోర్సు వుంది. దాన్ని మరమ్మత్తు చేస్తే తప్ప, పూర్తి వరిమాణంలో సముద్రములోనికి పోయేదానికి అస్కారము లేదని అక్కడ స్థానికంగా వున్న రైతులు చెప్పారు. ఈ విషయంలో సాంకేతి నిపుణులు పరిశీలన చేయవలసిన అవసరం ఎంతయినా వుంది. ఈనాడు ఓల్డు కోర్సు ఫంక్షన్ చేయడంలేదనే ఉద్దేశంతో పుస్సుచేరు స్టయికింగ్ కట్ చేయడం, కొంతవరకు ప్లడ్ బ్యాంక్స్ వేయడం ఇంకా కొంత భాగము వేయవలసిన అవసరం వుంది. ఈ రోజు ఉప్పు చేరు పోయి సముద్రములో కలిసేచోట ఆ సముద్రమునుండి వచ్చే పోటువల్ల ఇసుక మేట వేసే పరిస్థితి వుంది. అ డైరెక్షన్ మార్చవలెనని ఇంజనీర్సు చెబుతున్నారు. అది ఏ డైరెక్షన్‌లో మార్చవలెనో ఇప్పటి వరకు పూనా నుండి

సాంకేతిక నిపుణులు వచ్చి, పరిశీలన చేయడం జరిగింది. వారి రిపోర్టు వచ్చిన తరువాత ప్రభుత్వము చర్యలు తీసుకొంటుందని మనవి చేస్తున్నాను.

బుడమేరు గురించి బాలకృష్ణారావుగారు చెప్పారు. ఖమ్మం జిల్లా నుండి ఏ మాత్రం వర్షము పడినా కృష్ణా జిల్లాలో చివరిదాకా కొల్లేరు దాకా మునిగి పోయే పరిస్థితి వుంది. కృష్ణా నదిలోకి సర్ ప్లస్ ని ఏర్పాటు చేశారు 7,600 క్యూసెక్కులతో ఈవాళ అది కూడా చాలదు. 20-25 వేల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తున్నది విజయవాడ వచ్చేటప్పటికి. దానికి సంబంధించి పైన రిజర్వాయర్ కట్టుకోవలెనని సూచనలు చేయడం, ఆ రిజర్వాయర్ అక్కడ నిర్మించాలన్నప్పుడు, రైతాంగము నిర్మించడానికి వీలులేదని ఆందోళన చేయడం-ఈ కృష్ణా నది-ప్రకాశం బ్యారేజి వైపు కలపాలా, లేక క్రింద కలపాలా అనే ఆలోచన కూడా వుంది. అది కూడా పరిశీలనలో వుంది. అక్కడ ఏదో విధంగా కృష్ణా నదిలోకి వేరే ఒకటి సర్ ప్లస్ గా పెట్టి కలిపితేతప్ప క్రింద ముంపు నీరు పరిమాణమును తగ్గించడానికి ఆస్కారం లేదు. వాస్తవంగా పెద్ద డ్రెయిన్స్ కు అన్నిటికి కూడా పెద్ద వరద కట్టలు వెయవలసిన అవసరం వుంది. అదే విధంగా పెద్ద డ్రెయిన్స్ లో నీరు వున్నప్పుడు, చిన్న చిన్న పంట కాలువల ద్వారా నీరు మురికి కాలువల్లోకి వెళ్ళి పంట పొలాలన్నింటిని జలమయం చేసే పరిస్థితి వుంది. ముఖ్యంగా మెయిన్ డ్రెయిన్స్ కు పట్టర్స్ ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. అదే విధంగా కొన్ని డ్రెయిన్స్ కు ఆటోమాటిక్ పట్టర్స్ ఏర్పాటుచేస్తే, ఆలస్యము లేకుండా, ఆ కార్యక్రమం త్వరగా పూర్తి చేయడానికి, నీరు క్రిందకు పోయే దానికి అస్కారముంది. వీటన్నింటిని దృష్టిలోకి పెట్టుకొని, ఈ కమిటీ రిపోర్టు వచ్చిన తరువాత, తదుపరి చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వము సంసిద్ధంగా వుందని మనవి చేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. ప్రభాకరరావు:—మంత్రిగారు చాలా క్లుప్తంగా అన్ని పాయింట్స్ని చాలా వరకు కవర్ చేస్తూ చెప్పారు.

శ్రీ డి. వీరయ్య చౌదరి:— బాపిరాజుగారు ఉపన్యాసము చెప్పకూడదని ముందే చెప్పారు. అందువల్ల క్లుప్తంగా చెప్పాను.

శ్రీ కె. ప్రభాకరరావు:— థాంక్యూ. ముఖ్యమైన కొన్ని ఇస్యూస్ను మేము రెయిజ్ చేశాము. వాటిని నోటు చేసుకొని, సమాధానము చెప్పాలని కోరుతున్నాను. ఒక వెయ్యి కోట్ల యాపాయలు మాడర్ రైజేషన్ ప్రోగ్రాము క్రింద ఎక్స్పర్ట్స్ ఎస్టిమేట్స్ తయారు చేశారని, ఇది ముఖ్యమైన ప్రాజెక్టు కాబట్టి, ఇదివరకటి డెవలెప్డు అయకట్టును ఇంప్రూవ్ చేసే కార్యక్రమం కాబట్టి, ప్రపంచ బ్యాంకు ఎయిడ్ దొరికే అవకాశం వుంది. దానిని గురించి ప్రయత్నం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వము ఏవిధమైన స్టెప్స్ తీసుకొనడానికి ఇంతవరకు ఇనిమియేట్ చేశారా? లేక ఇతర దేశాలనుండి ఎనీ అదర్ ఎయిడ్ తీసుకోడానికి ఏ ప్రయత్నం ప్రారంభించారు? ముఖ్యమంత్రిగారు 50 శాతం రైతులు ఇస్తే, మేము చూస్తాము. రైతుకే ఈ పని ఇస్తామని అన్నారు. అది ఎంత మాత్రం సాధ్యముకాదు.

అది అవాస్తవికమైనది. సాధ్యము కాదు. అందువల్ల ఈ లోను విషయం మీరు ఏమి ప్రయత్నం చేస్తున్నారు ?

రైతులకు ఎకరాకు రు. 250 లు వర్తి ఎకరాకు సబ్సిడీ క్రింద ఎరువులు, సీడ్ రూపంలో ఇస్తామని అన్నారు రైతులు ఏమంటున్నారంటే, క్రెడిట్ కంటే క్యాష్ ఇమ్మని అంటున్నారు. మీరు ఇచ్చే ఎరువుల కొరకు పదేపదే తిరగడానికి వీలు వుండడంలేదని, సకాలంలో అవి అందడం లేదని, అందువల్ల తరువాత ఇచ్చినా వాటిని యూజ్ చేయలేకపోతున్నామని రైతులు అంటున్నారు. అందువల్ల క్యాష్ ఇస్తే వారే కొంటారు. కమర్షియల్ క్రాప్స్—కేవలం వరి ఒకటే కాదు. వరదలవల్ల దెబ్బతినింది. కమర్షియల్ క్రాప్స్‌కు కోస్తా జిల్లాలలో సైక్లోన్ ఎఫెక్ట్ తగిలింది. దానివల్ల అరటి, చెరకు తోటలు పడిపోయాయి. గెలలు వేసినటువంటి అరటి చెట్లు సర్వనాశనం అయ్యాయి. కొన్ని కోట్లు నష్టము వాటిల్లింది. రైతులు ఏమంటున్నారంటే, వంద, రెండు వందలు రూపాయలు బూస్టర్ డోజ్ ఇచ్చేదానికన్నా, ఎకరాకు 4—5 వేల రూపాయలు ఇస్తే, తిరిగి రైతు బ్రతికి బట్ట కట్టడానికి వీలుంటుందని అంటున్నారు. ఆ రకంగా కమర్షియల్ క్రాప్స్‌కులోను ఇచ్చేదానికి ప్రయత్నం చేయాలని అడుగుతున్నాను.

అలాగే మగ్గాలు నేసే వీవర్స్ ఇండ్ల ముంగిట నీరు రావడంతో మగ్గము నేసే గోతుల్లోకి పోవిగా నీరు వెళ్ళడంవల్ల, మగ్గాలు నేయడానికి వీలులేకుండా పోయింది. ఆ పరిస్థితిలో వాళ్లకు సమ్ ఎక్స్‌గ్రేషియా - ఒక కుటుంబానికి 25 కే. జి. ల బియ్యం 'టు ప్రైడోవర్ స్కీమ్యేషన్', ఇవ్వడానికి ప్రయత్నం చేస్తారా ? ఈ విషయం గురించి కలెక్టరును అడిగితే, ప్రభుత్వం నుండి ఆర్డర్సు ఏమీ లేవు, అందువల్ల మేము ఏమి చేయలేము అని అంటున్నారు. కలెక్టరుకు ఫ్రీ హాండ్ లేదు. ఇటువంటి డిస్ట్రెస్ సమయంలో కనీసం వారి డిస్క్రిషన్ యూజ్ చేయడానికి తగిన పవర్స్ కలెక్టర్లకు ఇవ్వాలి. ప్రభుత్వము ఆ ప్రయత్నం చేస్తుందా ?

శ్రీ డి. వీరయ్య చౌదరి :—వెయ్యి కోట్ల రూపాయలు మురుగు నీటి పారుదల అభివృద్ధికి సంబంధించి ప్రస్తుతం రఫ్‌గా ఎస్టిమేట్స్ తయారు చేయడం జరిగింది. ఈ విషయం ఏదో వరద వచ్చినప్పుడు అనుకోవడం తరువాత మరచి పోవడం కాకుండా, శాశ్వత ప్రాతిపదిక మీద నీటిపారుదల సౌకర్యాలు, మురుగు నీటిపారుదల, ముంపు నుండి రక్షింపవలెననే ఉద్దేశంతో శాసన సభ్యులతో కమిటీని వేయడం, ఈ శాసన సభా కమిటీ యొక్క అభిప్రాయాలతో, సాంకేతిక నిపుణుల యొక్క — పార్టిక్యులర్‌గా మన అనుభవాన్ని మన రిపోర్టులో తెలియ జేస్తాము. సాంకేతిక నిపుణులైన వారి రిపోర్టునూ రెండింటిని సమన్వయించుకొని, మొత్తం ఎంత డబ్బు అవుతుంది ? ఈ డబ్బును రాష్ట్ర ప్రభుత్వము ఏవిధంగా సమకూర్చుకోవలెను లేదా కేంద్రమునుండి ఎంత సహాయం అందుతుంది ? మిగిలినది ఏవిధంగా ? ఆర్థిక సహాయ సంస్థల నుండియా లేక ప్రపంచ బ్యాంకునా ఏ సంస్థ నుండి తీసుకోవలెననే విషయం గురించి ప్రభుత్వము పరిశీలన చేస్తుందని మనవి చేస్తున్నాను. సభ్యులందరూ మేము కూడా పర్యటన సందర్భంలో ఈ విషయం అనుకోవడం జరిగింది. ప్రభాకరరావుగారు అన్నట్లుగా, 4—5

సంవత్సరాలలో లేక 5 సంవత్సరాలలో మాగ్జిమం ఈ కార్యక్రమాన్ని పూర్తి చేస్తే, సస్యశ్యామలమైన ఈ భూములలో రైతు అష్టకష్టాలు పడకుండా వుంటాడనే ఉద్దేశముతో అనుకోవడం జరిగింది. అటువంటి కార్యక్రమం తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

సబ్సిడీకి సంబంధించి అడిగారు. ఇపుడున్న సబ్సిడీ రూ. 625 లు. ఈ సబ్సిడీని నేరుగా ఇవ్వండి వారు సగం భరించకుండా అని అన్నారు. ఈ వాళ తుఫానులు, వరదలు వచ్చినప్పుడు, కొన్ని నియమ నిబంధనలున్నాయి. ఈ నియమ నిబంధనల మేరకు ఇటువంటి కార్యక్రమం చేపట్టడం జరిగిందని మనవి చేస్తున్నాను.

యూరియాకు క్యాష్ ఇమ్మని అంటున్నారు. ఎరువులకు గాని, సీడ్స్‌కు గాని సబ్సిడీ క్యాష్ ఇస్తే దానిపైన అభియోగాలు వచ్చే ఆస్కారం వుంది. అందుకు నియమ నిబంధనలు ఒప్పుకోవు. కాబట్టి కేవలం ఎరువుల రూపంలో మాత్రమే ఇస్తాముతప్ప వేరే విధంగా కాదని మనవి చేస్తున్నాను.

(శ్రీ) కె. ప్రభాకరరావు :— రెవిన్యూ అఫిషియల్స్ స్వయంగా వెళ్ళి చెబ్యతిన్నవి, నష్టపోయిన వారిని గురించి రికార్డు చేశారు. ఆ సర్వే నెంబర్సు గలవారికే ఈ సబ్సిడీ ఇస్తాము తప్ప, ఇతరులకు ఇవ్వము కదా ? క్యాష్ ఇచ్చినా కైండ్ ఇచ్చినా అపవాదు అనేది ఎలాగైనా వస్తుంది. కానీ రెవిన్యూ అఫిషియల్స్ రికార్డులో చూపిన సర్వే నెంబర్సుగల వారికే ఇస్తున్నాము కదా ? ఇతరులకు ఇవ్వడానికి వీలుండదు కదా ? ఇటువంటి కార్యక్రమం వచ్చినప్పుడు గతములో ఎప్పుడూ కూడ ఇవ్వలేదు ఇప్పుడు కూడ మనం ఆ 50 పర్సంటు సబ్సిడీ మీదనే చేయాలి. అ నియమాలు 4-00 సా
నిబంధనలు ఆ విధంగా ఉన్నాయి. దానికి భిన్నంగా మనం చేయలేము. కమ్మర్షియల్ క్రాప్సు గురించి చెప్పారు. వాస్తవంగా కమ్మర్షియల్ క్రాప్సుకి గతములోఇచ్చారు. నెల్లూరు జిల్లాలో, తునిలో మిగతా చోట్ల తమలపాకుల తోటలు అరటి తోటలు పడిపోయినపుడు ఎక్కువ మొత్తంలో నష్టపరిహారం ఇవ్వడం జరిగింది. అయితే ఆ నాడు ఏదో ఒక జిల్లాలో ఒక ప్రాంతంలో నష్ట పోవడం జరిగింది. ఈ వేళ నష్టము ఎక్కువగా ఉంది. ఆ నష్టము దృష్టిలో పెట్టుకుని, రెండవది ఈ వేళ కమర్షియల్ క్రాప్సు అంటే వాణిజ్య పంటలు. వాణిజ్య పంటలు అంటే వ్యాపారాత్మకము అయినవి. ఆ దృష్టితో కూడ వీటిని ప్రభుత్వము ఎన్‌కరేజి చేయదల్చుకోలేదు అని చెప్పి వాటికి కూడ వీటికి ఇచ్చే విధంగానే 625 రూపాయలే ఇవ్వడానికి నిశ్చయించడం జరిగింది.

(శ్రీ) కె. ప్రభాకరరావు:— నష్టపరిహారము ఇవ్వమని అడగలేదు. నష్టపరిహారముకి బదులు లోను ఇవ్వమని అడుగుతున్నారు. కొన్ని ప్రాంతాలలో కమర్షియల్ తోటలే వారి బ్రతుకుతెరువు. వాటిమీదనే బ్రతుకుతారు. మా దగ్గిర మెట్ట ప్రాంతాలలో మామిడి చెట్లు వేస్తారు. అమ్ముడానికి వేయరు. తినడానికి మాత్రమే వేస్తారు. మాదగ్గర మామిడి తోట లగ్జరీ. మిగతా చోట్ల వాటిని అమ్ముకోడానికి వేస్తారు. తోటలు వారికి బ్రతుకు తెరువు. అటువంటి వారికి లోను ఇవ్వడానికి ప్రయత్నం చేస్తారా ?

(శ్రీ డి. వీరయ్య చౌదరి:— ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు కూడ గత ములో చెప్పడం జరిగింది. ఎవరైతే అటువంటి వాటికి లోను కావాలి అంటారో వారికి లోను కార్యక్రమాన్ని ఎరేంజి చేయమని కలెక్టర్లకు కూడ చెప్పడం జరి గింది. ఒక వేళ మీరు అడిగినప్పుడు కలెక్టర్లు ఆదేశాలు రాలేదు అంటే తప్పని సరిగా అటువంటి ఆదేశాలు ఇచ్చి సహకార సంస్థలు, వాణిజ్య బ్యాంకుల లోన్సుతో కైలెన్ చేసే దానికి ఈ ప్రొగ్రాము ఇంప్లిమెంట్ చేసే దానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను. చేనేత మగ్గాల గురించి కూడ చెప్పారు. చేనేత మగ్గాల గురించి ఇదివరకే జి.ఓ. ఇవ్వడం జరిగింది. దానిలో ఏదైనా ఈ వరద ముంపుకి గురి అయితే 200 రూపాయలు మగ్గానికి, దారానికి సంబధించి 200 రూపాయలు ఇవ్వడానికి ఇదివరకే ఇన్ స్ట్రక్షన్సు ఇవ్వడం జరి గిందని కూడ మనవి చేస్తున్నాను. ఎక్కడైనా ఏ ప్రాంతాలలో వారికైనా అందలేదు అంటే ఎక్కడ అందలేదో మాకు సూచిస్తే ఇస్తాము.

(శ్రీ కె. ప్రభాకరరావు:— నష్టము గురించి కాదు. నీరు గోతిలో ఉండి పోతే వారు పని చేయలేరు. చుట్టుప్రక్కల నీరు ఉన్నంతసేపు మగ్గం పని చేయదు. వారికి సబ్ సిస్టెన్సు ఎలవెన్సు క్రింద ఒక పది రోజులు ఒక 20 కె. జి. ల బియ్యము ఇస్తే వారికి ఇబ్బంది ఉండదు.

(శ్రీ డి. వీరయ్య చౌదరి:— అటువంటి ఏరియాస్ ఉంటే చెప్పండి.

(శ్రీ కె. ప్రభాకరరావు:—నేను కలెక్టరు దృష్టిలో పెడితే కలెక్టరు ఏమీ చేయ లేకపోయాడు. ఇంకొక విషయం. ఎన్ క్రోచ్ మెంట్సు విషయంలో మీరు కలెక్టరుకి అన్ ఫెట్టరడు పవర్సు ఇవ్వడం ఒకటి, రెండవది మీరు పి.డబ్లు డి. కూడ రెవెన్యూ డిపార్టుమెంటు వాళ్ల దగ్గరకి వెళ్లి ఎన్ కోచ్ మెంట్సు వెకేట్ చేయించమని అడిగితే కర్మకంటే వారే ఎన్ కోచ్ మెంట్సుని రిమూవ్ చేసే దానికి వారికి పవర్సు కన్ ఫర్ చేస్తే బాగుంటుంది. రెవెన్యూతో కాకుండా. డ్యూయల్ పవర్సు వల్ల ఇబ్బంది వస్తున్నది.

(శ్రీ డి. వీరయ్య చౌదరి:— మొన్న ఆర్. అండ్ బి. వారికి ఇచ్చినట్లుగానే పి.డబ్ల్యు. వారికి కూడ అధికారాలు ఇవ్వడానికి ఒక బిల్లు తీసుకురావడం జరుగు తుంది. బిల్లు ప్రిపేర్ అయింది.

(శ్రీ వి. వెంకటేశ్వరరావు:— మంత్రిగారు సరే క్లుప్తముగా చెప్పినప్ప టికి వివరంగా ప్రభుత్వం వైపునుంచి అందే సహాయం ఏమిటో చెప్పారు. ప్రకృతి వైపరీత్యాలలో ఎంత నష్టము జరిగినా ఒకేసారి ఏ ప్రభుత్వమూ పూడు స్తుందని మేము అనుకోవడంలేదు. కాని ప్రభుత్వం కదిలిన మాట నిజం. ప్రభు త్వము అధికారులు చాల కృషిచేశారు. రిహేబిలిటేట్ చేయడానికి చాల కృషి చేశారు. చాల సంతోషం. అందుకు వారిని అభినందిస్తున్నాము. కాని రైతుకి ఏమీ ఇవ్వలేదు అని చెప్పిన వాళ్లలో నేను కూడ ఉన్నాను. పొక్కారుకి వెయ్యి రూపాయలు ఇస్తామన్నారు. కాని ఖమ్మంజిల్లాలో నేను అధికారులను అడిగాను. రైతుకు ఒక్క రూపాయి అందలేదు, లెక్కలు తయారు

అవుతున్నాయన్నారు. డబ్బులు లేవు అని అన్నారు. ఈ ఇస్తానన్న వెయ్యి రూపాయలు అయినా అవతల ఎవరైనా లోను ఇస్తే మీరు దానికి బదలాగా ఇస్తారా? డొక్కుపోయిన పొలాలు, శాండు కాస్టు పొలాలు వీటిని సరిగా లెక్క చేయడం జరగడం లేదు. రెవెన్యూ డిపార్టుమెంటుకి అగ్రికల్చర్ డిపార్టుమెంటుకు సమిష్టిగా ఈ బాధ్యత అప్పజెప్పాలి. ఎరువుల విషయంలో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నిబంధనల ప్రకారము ఇస్తారా? నిబంధనలు మనం తయారు చేసుకున్నవే. కాని ఈ నాటికి కూడా ఆ నిబంధనలు మారకపోవడం దురదృష్టకరం. మీరు ఇస్తానన్న 250 రూపాయలు ఎరువులు ఇవ్వండి. మంత్రిగారి సమీక్షలో దినిమీద గుడివాడలో చర్చ జరిగింది. అక్కడ ఉన్నటువంటి జాయింటు డైరెక్టర్ అగ్రికల్చర్ సరిఅయిన సమాధానం చెప్పలేక పోయారు. మంత్రిగారు నిగ్గదీసారు. జాయింటు డైరెక్టరు మీద కలెక్టరు కూడా విసుక్కున్నారు. 250 రూపాయలకు మీరు ఇచ్చే ఆ ఎరువు ఇవ్వండి, బ్యాంకులు రైతుకి ఇవ్వడంలేదు. ఇప్పించటానికి ఎవరు బాధ్యత తీసుకుంటారు? సి. సి. బ్యాంకులు చాలా చోట్ల వారి అంచనాలకు మించి వసూలు చేయలేదు. మీరు రైతులకు ఎప్పుడు ఇస్తారు. వారిని ఏ రకంగా ఆదుకుంటారు. వాణిజ్య బ్యాంకుల ద్వారా ఇప్పిస్తారా? రైతులకు అందలేదు. ఇప్పుడు కొన్ని చోట్ల గ్రామాలకు గ్రామాలు కొట్టుకుపోయినవి. మీ నిబంధనలు ఉన్నాయి. కొత్తగా ఇళ్ల స్థలాలు ఇస్తే ఉపయోగము లేదు. ఇళ్లు యిస్తే వాటికి స్థలం లేదు. ఫ్లడ్ ఎఫెక్టు అయిన ప్రాంతంలో అయినా డబ్బును రిలీజు చేసి ఆ ఇళ్ల స్థలాలు తీసుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా? ఇప్పుడు కొన్ని పెద్ద పెద్ద ప్రాజెక్టులు ఉన్నాయి. మా జిల్లాలో పెదవాగు ప్రాజెక్టు, కట్టలేరు ప్రాజెక్టు పశ్చిమ గోదావరి జిల్లాలో చెక్‌డామ్, నిజాం సాగరులోను డామ్‌లు కొన్ని పోయినవి. అవడానికి అక్కడ అధికారులు ప్రయత్నం చేశారు కాని ఆగలేదు. ఒక సారి, రెండు సార్లు, ఇప్పుడు నాల్గవ సారి వస్తూ ఉంది దయచేసి ఈ వర్షాలు వెనకబట్టిన తరువాత అయినా కనీసం రింగు బండు వేయడం గాని కనీసం వాళ్ళకు రెండవ పంటకు నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలి. వాల్డు బ్యాంకు నుంచి అయినా మనం అడిగి తీసుకుంటే తప్ప ఈ సమస్య పరిష్కారం కాదు. మొన్న ఇచ్చిన నోటులో కూడా చేనేత పారిశ్రామికులకు ఏమి ఇచ్చింది లేదు. వారి పరిస్థితి దయనీయంగా ఉంది. మీరు ఇచ్చిన సహాయం ఏమీ లేదు. కాబట్టి రైతు తిరిగి వ్యవసాయం చేసుకునేట్లు మీరు ఇచ్చినటువంటి హామీని అమలు చేసి వారికి ఏరకంగా ఇస్తారో చెప్పండి.

శ్రీ డి. వీరయ్యచౌదరి:—అధ్యక్షా, యీ అగ్రికల్చర్ సెక్టార్‌కు సంబంధించి ఇంతకుముందు చెప్పడం జరిగింది. అగ్రికల్చరల్ సెక్టారుకుగాను 81 వ తేదీన నిధులు ఇవ్వడం చేసాము. హెక్టారుకు 1000 రూపాయలు సబ్సిడీ అనేది నేరుగా యిచ్చినదే. దీనిలో అనుమానం ఏమీలేదు. ఇది ఏ లోనుతో సంబంధములేదు. ఇక ఎరువుల విషయంలో ప్రభాకరరావుగారు అడిగినపుడు చెప్పడం జరిగింది. ఎరువుల రూపంలో యిచ్చేది 625 రూపాయలు విలువకు మించకుండా సబ్సిడీ యిచ్చే సౌకర్యం ఉంది. తరువాత జాయింటు డైరెక్టరుకు అగ్రికల్చర్ విషయం సభ్యులు చెప్పారు. మీటింగులో వెంకటేశ్వరరావు గారు 4-10 సా.

కూడా ఉన్నారు. వ్యవసాయ శాఖవారు ఖరీఫ్ పంట వేసేనే రైతులకు కావలసిన ఇన్‌పుట్స్ యిస్తామని అంటున్నారని అన్నారు. ఆరోజు ఖాపిరాజు గారు కూడా అక్కడ ఉన్నారు. దరిమిలా వ్యవసాయశాఖ వారికి చెప్పడం జరిగింది. రబీగాని, ఖరీఫ్‌గాని పంటలకు వేటికైనా రైతులను ఇన్‌పుట్స్ యిస్తారు, తరువాత యీ ఎసెక్స్ బ్యాంకు, సెంట్రల్ బ్యాంకు, నాపాడ్ వారు యిచ్చిన లోన్సు రైతుల విషయంలో రీ ఇన్‌స్టాల్‌మెంట్సు రీ షెడ్యూల్ చేయడం కోసం బ్యాంకు వారికి ఇన్‌స్ట్రక్షన్స్ యిస్యూ అవుతున్నాయి. ఈ లోన్సు రీ షెడ్యూల్ చేసి రైతులకు మరల లోన్స్ యిచ్చే సౌకర్యం కలగజేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:— ఇపుడు పెద్ద ప్రాజెక్టుల క్రింద ఉన్న చెక్‌డామ్స్ యితర వాగులకు బ్రిడ్జిలు పడిన సందర్భంగా వారిని యీ ప్రభుత్వం పట్టు విడవకుండా మరమ్మత్తులు చేస్తారా?

శ్రీ డి. వీరయ్య చౌదరి:— ఈ బ్రిడ్జెస్ రిపైర్స్ విషయంలో ముఖ్యమంత్రిగారు ఇందివరకే క్లియర్‌గా చెప్పడం జరిగింది. ఎక్కడైనా వాగులకు బ్రిడ్జిలు పడ్డపుడు అవి తాత్కాలికంగా చేస్తే డబ్బు వృధా అవుతుంది కాబట్టి అత్యవసరమైనచోట మాత్రం తాత్కాలికంగా రిపైర్స్ చేపట్టి మిగతావి మటుకు శాశ్వతంగా బ్రిడ్జిలు నిర్మించే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని చెప్పడం జరిగింది.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి —మొన్న పచ్చిన అధిక వర్షాలవల్ల హోండ్ లూమ్‌కు సంబంధించిన పిట్ లూమ్స్ నీటిలో మునిగిపోతున్నాయి. దానివల్ల చేనేత కార్మికుల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. కాబట్టి ఆ పిట్ లూమ్స్‌కు బదులు వీవర్స్‌కు ఆధునిక మగ్గాలు యిచ్చే కార్యక్రమం చేపడతారా ? అట్లాగే మొన్న తీవ్రంగా వచ్చిన గాలి, వర్షాలవల్ల తుఫానులో ఫిషర్‌మెన్ పడవలు కొట్టుకుపోయినాయి. చేపలు పట్టే వలలు కూడా కొట్టుకు పోయినాయి. కాకినాడలోనూ, రాజమండ్రిలోనూ, అమలాపురంలోనూ యీ విధంగా బెస్తవారికి చాలా నష్టం జరిగింది. కాబట్టి వారు మరల వారి వృత్తులు చేసుకునే విధంగా పడవలు రిపైర్ చేయడం, చేపలు పట్టుకునే వలలు యివ్వడం విషయంలో ప్రభుత్వంవారు ఏమి చర్యలు తీసుకుంటున్నారు ? ఇక రైతులకు సహాయం విషయంలో మేము మా నియోజకవర్గానికి వెళ్ళినపుడు రైతులు మమ్ములను నిలదీస్తున్నారు. పెద్ద రైతుల విషయంలో ఎలా ఉన్నా స్మాల్, మీడియం ఫార్మర్స్‌కు లోన్సు రీ షెడ్యూల్ చేయడానికి సెంట్రల్‌నుంచి పర్మిషన్ లేదు, వారమ్స్ ఫిక్స్ చేయలేదని అంటున్నారు. ఈ రైతులకు 500 రూపాయలు సబ్సిడీ కాకుండా కేవలం 250 రూపాయలు హెక్టారుకు యిస్తామంటున్నారు. ఇపుడు 48 కోట్ల రూపాయలు ప్లాను ఆసిస్టెన్సు ఉంటే ఎటు తిరిగి 80 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు కనుక యింకా ఎక్కువ మొత్తం రైతులకు ఖర్చుపెడితే న్యాయం చేయగలుగుతాము. తరువాత సెంట్రల్ టీమ్ విజిటింగు నిన్న, మొన్న ఉందన్నారు. వారి ఆసిస్టెన్సు ఇండికేషన్ ఏమైనా

వచ్చిందా ? శాసనసభ సమావేశములు ముగిసేలోపల అసిస్టెన్సు వస్తుందని అనుకుంటున్నారా ?

(శ్రీ డి. వీరయ్య చౌదరి: — గౌరవసభ్యులు పాండ్లూమ్స్‌కు బదులు పవర్ లూమ్స్ వీవర్స్‌కు యివ్వాలని అన్నారు. దానికి పరిశీలించడం జరుగుతుంది. అదే విధంగా రైతులకు రుణ సదుపాయం గురించి చెప్పారు. పెద్ద రైతులు లోన్సు ఎట్లాగూ సహకార సంస్థలనుంచి తీసుకోగలరు కాబట్టి వారికి రిలీఫ్ మెజర్సు ప్రత్యేకంగా ఏమీ లేవని మనవిచేస్తున్నారు. ఇక మత్స్య కార్మికులకు రిలీఫ్‌కు సంబంధించి 40 లక్షల రూపాయలు ఒప్పుడు రిలీజ్ చేయడం జరిగింది. తదుపరి 40 లక్షల రూపాయలు ఖర్చు అయిన తరువాత అదనంగా నిధులు మంజూరు చేయడానికి ప్రయత్నం చేస్తాము. తరువాత రజకులిగారు ప్రాణనష్టం జరిగినవారికి నష్టపరిహారం విషయం అడిగారు. సంపాదన ఉన్నవారు చనిపోతే 5000 రూపాయలు, సంపాదనలేనివారు చనిపోతే 2000 రూపాయలు నష్టపరిహారం యివ్వడం జరుగుతోంది. ఈ సందర్భంలో ప్రధానమంత్రి సహాయ నిధినుంచి 17 లక్షల రూపాయలు వారు పంపించడం జరిగింది. అందువల్ల వారు 10,000 రూపాయలు నష్టపరిహారం యివ్వమనడం జరిగింది. కాని ఆనాడు 5,000 రూపాయలు యిచ్చాము కాబట్టి యింకా 5,000 రూపాయలు యిద్దామనుకుంటే అట్లాగుకాదు ప్రత్యేకంగా 10,000 రూపాయలు ఇవ్వమనడం జరిగింది. ఆ విధంగా డబ్బు పంచితే యింకా 8 లక్షల రూపాయలు కావాలని సెంటర్‌కు వ్రాయడం జరిగింది. ఆ డబ్బు వచ్చిన తరువాత దానిని కూడా నష్టపరిహారం క్రింద యివ్వడం జరుగుతుంది. తరువాత సెంట్రల్ టీమువారు రికమెండు చేసే అసిస్టెన్సు గురించి అడిగారు. ఆ విషయంలో సెంట్రల్ గవర్నమెంటునుంచి ఏమీ ఇండికేషన్ లేదు.

(శ్రీ కె హనుమంతరావు(నూజీవీడు): — నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ క్రింద ఉన్న బాబుల్‌పాడు, నూజీవీడు, పేంపాడు మేజర్ కెనాల్స్‌కు దాదాపు167 గండ్లు పడినాయి. ఐ. డి. స్కీమ్‌కు నవంబరునుంచి వాటర్ రిలీజ్ చేయాలి. వాటి రిపైర్ కొరకు 12 లక్షల రూపాయలు రిలీజ్ కావాలి. కృష్ణా జిల్లాలో సుమారుగా 50,000 ఎకరాలలో పంటలకు కేవలం బుడమేరు వరదవల్ల నష్టం వచ్చింది. ఆ బుడమేరకు 40 గండ్లు పడ్డాయి, 6 గురు వ్యక్తులు కూడా మరణించారు. 1988 సంవత్సరంలో వరదలు వచ్చినపుడు రైతులకు సబ్సిడీ మీదఎరువులు యివ్వడం జరిగింది. ఇపుడు కనీసం రైతులు తీసుకున్న లోన్సు వేవే చేయడానికి వాటిని రీ షెడ్యూల్సు చేయాలని కోరుతున్నాను. అట్లాగే మునిగిపోయిన పంట పొలాలకు సంబంధించిన రైతులకు రెమిషన్ యిప్పించాలని కోరుతున్నాను.

(శ్రీ డి. వీరయ్య చౌదరి: — గౌరవసభ్యులు బుడమేరకు సంబంధించిన బ్రీచెస్ విషయం చెప్పారు. బుడమేరు క్రింద ఉన్న భూములకు చాలా నష్టం జరిగింది. కాజ్‌వేస్‌కు బ్రీచ్‌లు పడడంవల్ల ఎక్కువనష్టం సంభవించింది. గత ములో యీ వాగులమీద బ్రిడ్జస్ కట్టకుండా నిధుల కొరతవల్ల కాజ్‌వేస్ కట్టడం జరిగింది అందువల్ల ఆ కాజ్‌వేస్ ఎక్కువగా కొట్టుకుపోయి అక్కడ చెట్లు

మొదలైనవి వరదలలో వచ్చి యింకా ఎక్కువ బ్రీచ్‌లు పడడానికి అస్కారం అయింది. అందువల్ల యివ్వడు యీ డ్రయినేజ్ బోర్డులో ఒక తీర్మానం చేయడం జరిగింది. లో లెవల్ క్రాస్ వేస్ మేజర్ డ్రయిన్స్‌మీద కట్టకుండా బ్రిడ్జీలు మాత్రమే కట్టాలని నిర్ణయించడం జరిగింది. ఇక ఫార్మర్స్‌కు లోను యిచ్చే విషయంలో ఎవరు అయితే సన్నకారు రైతులు ఉన్నారో వారికి లోన్సు రీ షెడ్యూల్ చేసి లోన్సు వాయిదా వేసే సదుపాయం కలిగించడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నది.

(శ్రీ) పి. ధర్మారావు:— మేము మొత్తం రైతులకు యిచ్చిన రుణాలు అన్ని కూడా మాఫీ చేయాలని అన్నాము. అది సాధ్యం కాకపోతే రుణాలకు సంబంధించిన వడ్డీ అయినా రద్దు చేయడం యీ అతివృష్టి. అనావృష్టి పరిస్థితులలో ఆ విధంగా రైతులకు సహాయం చేయడం అనేది ప్రభుత్వానికి పరిపాటిగా వస్తున్నది. కాబట్టి యీ కోఆపరేటివ్ లోన్సుపై రైతులు తీసుకున్న వాటిపై ఇంట
4-20 సాం. రెస్టును రద్దుచేయడానికైనా ప్రభుత్వం ఒక నిర్ణయం చేస్తుందా?

రెండవది హౌసింగు 40 వేల దాకా ఇచ్చారు మంచిదే. అవి ఫుల్ గ్రాంట్‌తో చేస్తున్నారని చెప్పి అనుకొంటున్నాము. ఫుల్ గ్రాంట్‌తో చేసే హౌసింగ్‌గా అది లేకపోతే పీకర్ సెక్షన్స్‌కు ఇచ్చేదానిప్రకారం సగం గ్రాంట్, సగం లోనూ ఇచ్చి చేస్తున్నారా? మూడవది, మత్స్యశాఖకు మా గుంటూరు జిల్లాకు సంబంధించిన విషయం ఈ సందర్భంలో మనవిచేస్తున్నాను. మే నెలలో తుఫాను లాంటి సుడిగాలి వచ్చి అరటి తోటలు 2,500 ఎకరాలలో పూర్తిగా నాశనం అయ్యాయి. అప్పుడు సర్వే చేసి ఒక కోటి 69 లక్షల విలువకట్టి డిపార్టుమెంటువారు రిపోర్టు మంత్రిగారికి కూడా సబ్మిట్ చేయడం జరిగింది. ఇంతవరకూ ఎవరికీ ఏమీ ఇవ్వలేదు. 2,500 ఎకరాల కాలూకు రైతులకు ఈ సందర్భంలో నయినా సహాయం చేస్తారా? వరద సహాయ కార్యక్రమాలు సక్రమంగా జరగడానికి జిల్లాస్థాయి ఆల్ పార్టీ మెంబర్స్‌తో కాన్‌స్టిట్యూట్ చేయమని సూచించాము. అది చేస్తే సమర్థవంతంగా చేయడానికి వీలుంటుంది.

(శ్రీ) డి. వీరయ్య చౌదరి:— వడ్డీ మాఫీ గురించి అడిగారు. గతంలో కూడా ప్రభుత్వం చేసిందని చెప్పారు. అయితే ప్రభుత్వానికి ఉన్న పరిస్థితులు కూడా మీకు తెలుసు. ఆరోజు వారు కూడా గుంటూరు జిల్లా, ప్రకాశం జిల్లాలలో పరిస్థితి వరుసగా 4, 5 సంవత్సరాలు పోతే వాణిజ్య బ్యాంకులలో ఉన్నటువంటి వారు కనీసం వడ్డీ మాఫీచేయాలంటే సాధ్యం కాలేదు. అంటే పరిస్థితులు విమర్శించడం కాదు. ఉన్న పరిస్థితులు అవి. ఇవ్వాళ మనకు ఆర్థికపరమైన ఒడిదుడుకులున్నాయి? కాబట్టి వడ్డీ మాఫీ చేయడం సాధ్యం కాదు. హౌసింగ విషయం. పీకర్ సెక్షన్ హౌసింగ్ ప్రోగ్రాం ఏ విధంగా అమలు జరుగుతున్నదో ఆదే పద్ధతిలో వరదలకు గురయినవారికి అమలు జరుగుతుంది. అరటి తోటల గురించి చెప్పారు, నేను ఆరోజు వారు చెప్పినప్పుడు జిల్లా కలక్టరుగారికి చెప్పి ఎంక్వయిరీ చేసి ఎన్ని ఎకరాలలో పోయిందీ సమాచారం సేకరించి పంపమని చెప్పడం జరిగింది. ఆ తరువాత ఫాలో అప్ ఎమి జరిగిందీ గుర్తు లేదు. తప్పని సరిగా ఆవిషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకొంటుంది.

(శ్రీ ఎ. ధర్మారావు :— ఆ రిపోర్టు కాపీ నా వద్ద కూడా ఉంది. ఆ కాపీ మీకు పంపిస్తున్నాను. (సభ్యులు మంత్రిగారికి కాపీ అందజేశారు)

(శ్రీ డి. వీరయ్య చౌదరి :—జిల్లా స్థాయిలో సంఘం ఏర్పాటుచేస్తారా అని అడిగారు. ఇప్పటికే జిల్లాల్లో అభివృద్ధి సమీక్షా మండలులు ఉన్నాయి. దానిలో అన్ని పార్టీల శాసన సభ్యులూ సభ్యులుగా ఉన్నారు. దీనికోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయవలసిన ఆవసరం లేదు. వరద సహాయక కార్యక్రమాలు మిగతా వరద నివారణకు సంబంధించిన అన్ని విషయాలలో కూడా స్టేట్ లెవెల్ కమిటీ అపాయింట్ చేసారు. కమిటీ నివేదిక వచ్చిన తరువాత ప్రభుత్వం కూడా దానికి కావలసిన కార్యక్రమం రూపొందించి ముందుకు పోతుంది. కాబట్టి అది అవసరం లేదని భావిస్తున్నాను.

(శ్రీ కె. విద్యాధరరావు:—ఎన్నో సూచనలు చేసాము. ఆ సూచనలన్నిటికీ ఇప్పుడే సమాధానం కావాలంటే మంత్రిగారికి చెప్పడానికి సాధ్యం కాదు. వారిని సూచిగా నేను ఒక ప్రశ్న అడగదలచుకొన్నాను. ఈనాడు మా పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరుగారు కమిటెడ్ ఎమౌంటు రెండు కోట్ల రూపాయలకు ఎక్స్‌టెంచర్ ఇంకర్ అయ్యారు. మీరు ఇచ్చిన 8 కోట్లు కాక మరో 2 కోట్లు ఖర్చుచేస్తే తప్ప గట్లు పూడ్చలేమని చెప్పడం, మేము పేమెంటు చేయలేమని చెప్పడం జరిగి, రిలీఫ్ కమీషనర్‌గారికి లెటర్ పంపాము. వివిధ హెడ్స్ క్రింద డిటెయిల్డ్ రిపోర్టు పంపించాము. ఆ రెండు కోట్లు వెంటనే ప్రభుత్వం విడుదల చేస్తుందా?

(శ్రీ డి. వీరయ్య చౌదరి:—ముందే చెప్పాను. ఒక జిల్లాకు ఇంకొక జిల్లాకు జరిగిన నష్టాలలో వ్యత్యాసం ఉంది. తేడా ఉంది. ఆ నష్టాన్ని బట్టి తప్పని సరిగా నిధులు అందచేయడం జరుగుతుంది.

(శ్రీ కె. విద్యాధరరావు:—ప్రైం లోగా చేయాలి. బిల్స్ మూడు సంవత్సరాల దాకా ఆగిపోయాయంటే లాప్స్ అయిపోతాయి. రైతులుముందుకు వచ్చి పూడ్చుకొన్న గట్లు కంట్రాక్టర్లు చేసింది కాదు, రైతులు పెట్టుబడి చారులు కాదు.ఎక్కడో పెట్టుబడి తెచ్చి కొని గట్లు పూడ్చుకోవడం జరిగింది.ఒక్కొక్క ఊరిలో ఒక గ్రూప్ ఆఫ్ రైతులు కలసి కమిటీ ఫారమ్ చేసి చేసుకొన్నారు. ఒక్కొక్క చెరువు గండిపడితే లక్ష రూపాయలు ఖర్చు అయింది. వెంటనే బిల్స్ పేమెంటు చేయకపోతే వాళ్లు నష్టపోతారు. ఒక రకంగా పంటలు పోయి రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. రెండవ ప్రక్క ఈ డబ్బు కూడా పేమెంటు చేయక పోతే ఇంకా నష్టపోతారు. కాబట్టి తక్షణమే ఇన్ని రోజులలో చేస్తాము అని చెప్పగలిగితే సంతోషిస్తామని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

(శ్రీ డి. వీరయ్య చౌదరి:—అధ్యక్షా, నేను చెప్పడం జరిగింది. తప్పనిసరిగా పరిశీలన చేసి చేస్తాము.

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి :—కడప జిల్లాలో కూడా వరదలు వచ్చాయి. ఇది మేము ఎప్పుడూ ఊహించింది కాదు. దాదాపు 100 సంవత్సరాల క్రిందట వచ్చిందో లేదో మాకు తెలియదు కాని ఇప్పుడు వచ్చింది. దాని వల్ల ఏటి

పోరంబోకుల క్రింద ఏక్‌సాల్ పర్మిషన్ తీసుకొని చాలా నిరుపేదలయిన వాళ్ళు దాదాపు ఎకరానికి రు.10 వేలు, 15 వేలు, 20 వేలు ఖర్చు పెట్టి భూమి చదును చేసుకొనిసాగు చేసుకొన్నారు. పంటలనుకూడా పండించుకొంటున్నారు. ప్రభుత్వం నుంచీ కొంత మంది రుణ సహాయం కూడా పొందడం జరిగింది. డి.ఆర్.డి.ఏ, ప్లాస్మా మొదలగు పోగ్రామ్స్ క్రింద కూడా లబ్ధి పొందడం జరిగింది. అటువంటి భూములలో ఈ దినం కొట్టుకు పోయి, ఇసుక మేట వేసి, కోతలు పడడం జరిగింది. కలెక్టరు గారు సహాయం చేయడానికి ఆలోచన చేస్తాము అంటున్నారు. కానీ వారికి ఇతర పట్టా భూములతోపాటు సహాయం అందించే విషయం గురించి ఇంతవరకూ ఏమీ సహాయ చర్యలు తీసుకోలేదు. నేను మంత్రిగారిని కోరేది ఏక్‌సాలా పర్మిషన్ ఉన్న భూములకు కూడా ఇతర భూముల మాదిరి సహాయం అందించాలని. ఎందుకంటే మళ్ళీ వరదలు నదిలో వస్తాయనే ప్రమాదం ఏమీ లేదు. పంటలు పోతాయనే భయం లేదు. కాబట్టి ఇప్పుడు పంటలు పోయిన వారికి ఇప్పటికయినా సహాయం అందజేస్తారా? అక్కడ పేద వారు, హరిజనులూ, గిరిజనులూ ఎక్కువ మంది ఉన్నారు. మంత్రిగారు కూడా కమిటీకి వచ్చినప్పుడు ఆ ప్రాంతాన్ని సందర్శించడం, వారు విజ్ఞప్తి చేసుకోవడం జరిగింది. పులివెందుల తాలూకాలో చీనీ అరటి పళ్ళ తోటలు ఎక్కువగా దెబ్బ తిన్నాయి. ధర్మారావు గారు అరటి తోటల విషయం చెప్పినప్పుడు పరిశీలన చేస్తామని మంత్రిగారు అన్నారు. అలాంటి సహాయమే ఇక్కడ కూడా ఎక్స్‌పెండ్ చేస్తారా? రెవిన్యూ కమిటీ మీటింగులో అడిగినప్పుడు ముఖ్యమంత్రిగారు కమర్షియల్ క్రాప్స్ అన్నారు. గుంటూరులో వానికి సహాయం అందించాలని వారు కోరినప్పుడు పరిశీలిస్తామంటున్నారు.

శ్రీ డి. వీరయ్య చౌదరి:—అధ్యక్షా, ధర్మారావు గారు అడిగితే గుంటూరులో అది కాదు. ప్రభాకరరావు గారు అడిగినప్పుడు కూడా స్మాల్ ఫార్మర్, మార్జినల్ ఫార్మర్ ఉంటే రూ. 6250 లు ఏదయితే ఉన్నదో అది కూడా లోనింగ్ పోగ్రాం ఎక్స్‌టెండ్ చేయమన్నారు. తరువాత మీ జిల్లా సమస్య మీరు చెప్పారు.

డాక్టర్ ఎం.వి. మైసూరరెడ్డి:—ఆ లోనింగు పోగ్రాం అయినా ఇస్తారా?

శ్రీ డి. వీరయ్య చౌదరి:—అట్లాగే. తరువాత అక్కడికి వచ్చినప్పుడు మీరు కూడా ఉన్నారు. పాపాగ్ని నది వాస్తవంగా అయితే ఎప్పుడూ కూడా నీళ్ళు ఉండవు. కానీ ఈ సంవత్సరం విపరీతమయిన వరద రావడం రైతుల భూములు కొన్ని కోసుకుపోవడం జరిగింది. పాపాగ్ని నదిలో బోర్ వెల్స్ వేసి, మోటార్లు వేసుకొని ఏక్‌సాలా లీజ్ అని చెప్పి భూములు సాగు చేసుకుంటున్నారు. ఈ భూములకు నష్ట పరిహారం కావాలని రైతులు వచ్చి అడగడం జరిగింది. ఈ విషయంలో అభ్యంతరం కాని వాటి విషయంలో ప్రభుత్వం ఆలోచిస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. వెంకటపతి :— అధ్యక్షా, అధిక వర్షాలూ వరదలూ వచ్చినప్పుడల్లా ఎన్నటికప్పుడు అంటే—తగలబడినప్పుడే శాపులు తప్పడం లాంటిది. ఎందుకంటే అరలుసాంప్రదాయకంగా వస్తున్నటువంటి ప్రమాదాలన్నిటికీకూడా సమగ్రమయిన పథకాలు తయారు చేసేటటువంటి ఆలోచన ఉన్నదా ?ఆ సమగ్రమయిన పథకానికి అయ్యే ఖర్చు ఎంత ? మొత్తం కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ఇద్దరూ బాధ్యత వహించవలసి ఉంటుంది. కనుక కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడానికి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తెచ్చినటు ప్రజల దృష్టికి తీసుకు రావడానికి, రాష్ట్ర ప్రజానీకాన్ని విశ్వాసంలోకి తీసుకొని మనకురావలసిన న్యాయమయినటువంటి వాటా డబ్బు తీసుకు వచ్చి ఈ పథకాలు పూర్తి చేయడానికి కానీ ప్రయత్నం చేస్తారా ? రెండవది పరిమితమైన వనరులో, ఖర్చుచేసేవకాశంతో కొన్నికొన్ని పరియాలలో తాత్కాలిక సహాయం చేయాల్సిందే.అదే సమయంలో సబ్ డివిజన్‌కు ఇంత,ఫలానా 4.30
పనికి ఇంతరోడ్డుకు, కాలువలకు ఇంత అని వంపిణీ చేయడం ద్వారా ఇవాళ ఉన్నటు సాయంత్ర
వంటిడబ్బు సద్వినియోగం కావడం లేదనే అభిప్రాయం ప్రజానీకంలో ఉన్నది. ఒక రోడ్డుకు, ఏదో పనికి ఇస్తే ఏ పని పూర్తి కావడం లేదు. కొద్దిపాటి ఖర్చుతో, పరిమితమైన వనరులతో వేలాది ఎకరాలను ముంపు నుంచి. అధిక వర్షాల నుంచి వచ్చే నష్టాన్ని నివారించడానికి వీలుంటుంది. ఇదివరకు ప్రతిపాదించబడి, సాంకేతిక అమోదం పొందబడి, చేస్తున్నటువంటి స్కీమ్స్‌లకు, ఒక్కొక్క ప్రమాదం వచ్చినప్పుడు, ఒక్కొక్క జిల్లాలో ప్రయారిటిగా తీసుకుని ప్రారంభం చేసి, శాశ్వత ప్రయోజనాలు పొందడానికి రాష్ట్ర ప్రభుత్వం తమ పరిధిలో అటువంటి ఆలోచన ఉందా? ఎరువుల విషయం కాంప్లెక్స్ ఎరువులు రాలేదు, దిగుమతి కాలేదు, ఉత్పత్తి తగ్గింది అనడం కొంతవరకు నిజం కావచ్చు గాని, ఒక బస్తాకు 20–40 రు. అదనంగా రేటు ఇస్తే ఎంత కావాలంటే అంత మార్కెట్‌లో దొరుకుతున్నది కారణం ఏమిటి? ప్రత్యేకంగా విదేశాల నుంచి దిగుమతి అయిందా? దీనికి కారణం ఏమిటి? ఎక్కడ నుంచి వస్తున్నది? అంతా నిజమేనని అంగీకరిస్తున్నాను. ఇటు వంటి దుఃఖ సమయంలో రైతాంగము విచారంతో ఉన్న సమయంలో అయినా అధికారాన్ని ఉపయోగించి ఎందుకు వాటిని సరైన రేటుకు అందించలేదు. అందుకు ఏమి చర్య తీసుకోబోతున్నారు?

శ్రీ డి. వీరయ్యచౌదరి :— గౌరవ సభ్యులు అడిగిన విధంగా ఏదో వరదలు వచ్చినప్పుడు కాకుండా ఈ సంవత్సరం జరిగిన భారీ నష్టాన్ని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా శాశ్వత ప్రాతిపదిక మీద నివారించడానికి ఇంచార్జ్ చెప్పాను—శాసన సభ్యులతో కమిటీ, అదే విధంగా హైపవర్ కమిటీని సాంకేతిక నిపుణులతో ఏర్పాటు చేయడం జరిగింది. సమగ్రమైనటువంటి ప్రణాళికను తయారుచేసి దాని ప్రకారం రాష్ట్రంఎంతవరకు నిధులను కేటాయించగలదో, యూనియన్ ప్రభుత్వం ఎంతవరకు వనరులను సమకూరుస్తుందో ఆ నిధులనుబట్టి, పరిష్కారంగా ఈ ప్రభుత్వం చేపడుతుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. అదే విధంగా ఎరువుల విషయం చెప్పారు—ప్రొడక్షన్ తక్కువగా ఉంది మార్కెట్‌లో రు 20–30 ఎక్కువ పెడితే ఎంత కావాలంటే అంత దొరుకుతుందని చెప్పారు, దీనికి ఏమి చర్యలు తీసుకుంటున్నారన్నారు, ఇప్పటికే వ్యవసాయశాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

వ్యవసాయ అధికారులతో ఆ జిల్లాలో ఎంత స్టాకు డీలర్స్‌కు వస్తున్నది? దాన్ని సక్రమంగా పంపిణీ చేయడానికి ఎగ్రో ఇండస్ట్రీస్ ద్వారా, జిల్లా మార్కెటింగు సొసైటీల ద్వారా పిఎసిస్ ఎరువులు ఇచ్చి, రైతులకు తక్కువ ధరలకు అందించడానికి చర్యలు తీసుకుంటున్నాము. అయినా ఇప్పటికి కూడా ఎక్కువ అమ్మే వారుంటే, విజిలెన్సు ద్వారా రైడ్స్ చేసి అక్కడక్కడ ఇటువంటి వారిని అరెస్టు చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ రజబ్ అలి :— అధ్యక్షా, మంత్రిగారు కరువుకు సంబంధించిన విషయాలు చాలా వరకు అధ్యయనం చేసి నివారణోపాయం కోసం కావించిన ప్రతిపాదనలన్ని కూడా ప్రభుత్వం తరపున చెప్పారు. అంతా బాగానే ఉంది. ఈ వరదలో ఇళ్ళు చాలా కూలిపోయాయి. వాటిని రెండు రకాలుగా విభజించారు. ఒకటి పార్షల్, రెండు ఫుల్లి అన్నారు. దీనిలో సహాయం ఏది అయితే ఉన్నదో అది లోపభూయిష్టంగాను, అన్‌సైంటిఫిక్‌గానూ ఉన్నది. రు.200 రు.500 ఇస్తున్నారు. మంత్రిగారు ఛమ్మంమెట్ వచ్చిన సందర్భంలో ముఖ్య మంత్రిగారు సమక్షంలో ఒక విషయాన్ని చాలా వివరంగా మనవి చేశాను. అయ్యా, ఇప్పుడు, ఈ ఇళ్ళు కట్టుకోవడానికి సరిపోవు. జొన్న చొప్ప కట్ట రూపాయలు అమ్ముతున్నారు. కలప ఖరీదు పెచ్చు అయింది. నిట్టాడు తెచ్చి పెట్టుకునే, వాటికి కొమరకొయ్యలు కొనుక్కుని పెట్టుకునే కలప కప్పు కూడా రాదు. మీరు ఇచ్చే సహాయంతో ఈ రెండు రోజులు జలసా కోసం ఇస్తే ఏమీ చెప్పలేను. పునరావాసం కల్పించాలని వారికి నేను కోరుతున్నాను. అనాడే చెప్పాను. దీన్ని రు. 2,500 లేదా 5,000 చేయాలని, ఈ రోజు కూడా చెప్పుతున్నాను. ఇది లేకపోతే అన్‌సైంటిఫిక్‌గా ఉంటుంది. మన గౌరవ మంత్రిగారికి తెలుసు. జొన్న చొప్పకట్ట ఎలా ఉన్నది., అసలు చొప్ప ఎవరు పండిస్తున్నారు? జొన్నల ఖరీదు చాలా తక్కువయింది. నిజంగా దీనిని పరిశీలించవలసినవసరం ఉన్నది. ఇసుక మేటల విషయంలో నా ఉపన్యాసంలో చెప్పాను. బహుశ: దాన్ని నోటు చేసుకున్నారో లేదో తెలియదు. ఇసుక మేటల విషయంలో 1986 నుంచి మేము చూస్తున్నాము. అప్పుడు వచ్చిన నష్టం మా జిల్లాలో ఎక్కువగా ఉంది. వాటిని తొలగించలేని పరిస్థితిలో ఉన్నారు. 10 అడుగుల మేరకు ఇసుక మేటలు వేసి వ్యవసాయానికి నిరుపయోగంగా మిగిలిపోయిన దృశ్యాలు ఉన్నాయి. ఈనాటికి కూడా పోయాయి. దీన్ని ఇతర రాష్ట్రాలలో మాదిరిగా రు. 5,0000 10,000 ఇవ్వాలని కోరుతున్నాను. మీరు ఒక వెయ్యి అన్నారు. అంటే, అసలు దేనికి సరిపోతుంది? ఇవాళ రు. 17 నుంచి 25 కూలీ అడుగుతున్నారు. బుల్‌డోజర్లుతో చేసే అవకాశం ఉన్నదా? చేసే సహాయం సంతృప్తికరంగా చేయకపోతే ఏమవుతుందంటే, ఆ కన్నీటి గాథే మిగులుతుంది. దీనిని అధ్యయనం చేయండి? త్వరపడకండి? ఇతర రాష్ట్రాలలోని ప్రాక్టీసును చూడండి? ఆ రకంగా ఈ స్యాండు కాస్టును తొలగించకుంటే మొత్తం శిలా విగ్రహాలుగా తయారవుతాయి.

అందువల్ల దాన్ని తొలగించడానికి మార్గోపాయం మీరు అన్వేషించాలి. 4–40
రూ. 5 వేల నుండి రూ. 10 వేల దాకా యిప్పించడానికి పాసిబిలిటీస్ వున్నాయి పొర్రిడక్షన్ పాయింట్ ఆఫ్ వ్యూలో మీరు చూడాలి. దానిపైన ఆలోచించి దెప్పవలసిందిగా మనవి చేస్తున్నాను.

శ్రీ డి. వీరయ్య చౌదరి:—రజబ్ అలీ గారు అడిగిన దానికి సమాధానం: గృహాలు నష్టపోయిన వారికి పూర్తిగా, పాక్షికంగా యిప్పుడన్న విధానం రూ. 500, రూ. 200 యివ్వడం. దీనివల్ల, ఈ డబ్బు వారేదో పూర్తిగా గృహాలను నిర్మించుకోవడానికి సరిపోతుందని కాదు. ప్రభుత్వం కర్తవ్యంగా, కార్యతగా చేయూతను యివ్వడానికి, ప్రోత్సహించడానికి యిటువంటి సహాయం అందిస్తుందే తప్ప ఈ డబ్బుతో అతను ఇల్లు వేసుకోగలుగుతాడని ప్రభుత్వం కూడా భావించడం లేదు. దీన్ని పెంచడానికి సాధ్యం కాదని మనవి చేస్తున్నాను. అదే విధంగా ఇతర రాష్ట్రాల విషయం తీసుకుంటే, ఈ మధ్య పంజాబులో ఇసుక మేటలకు సంబంధించి ఇక్కడికంటే ఎక్కువగా సబ్సిడీ యిచ్చే ప్రతిపాదిక మీద కొన్ని ఆదేశిక సూత్రాలను రూపొందించడం జరిగింది. ఆ జీవోను కూడా మన రిలీఫ్ కమిషనర్ గారు తెప్పించారు. అయితే అక్కడి వడ్డతులకు, ఇక్కడి పద్ధతులకు, ఆ జీవోను అన్వయించినా, మాకు వచ్చే మొత్తం ఎలిజిబిలిటీ కూడా రాదు కనుక, ఇప్పుడు ఎవరైనా వెయ్యి రూపాయలు అవసరం లేదనుకుంటే రూ. 5 వేలు బ్యాంకు లోను యిప్పించడానికి కృషిచేసి అందులో రూ. 2,500 సబ్సిడీగా యిస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. బాపిరాజు:— అధ్యక్షా, జరిగినటువంటి దురదృష్టంలో ఈ సైక్లోన్‌లో, అదృష్టం ఏమిటంటే ఎక్కడెక్కడ నష్టం జరిగిందో అదంతా రెవిన్యూ మినిస్టర్ గారు స్వయంగా చూడడం. అదృష్టంలో దురదృష్టం ఏమిటంటే, ఆయన కళ్లారా చూసినప్పటికికూడా, ఆయన స్పందించినప్పటికికూడా తగినంతగా సహాయం చేయలేకపోవడం. మంత్రిగారు తమ పర్యటనలో చాలా విపులంగా అధికారులతో కాన్ఫిండి, అనధికారులతో కానివ్వండి, చాలా పరిశ్రమ శ్రద్ధతో, ప్రజల కష్టసుఖాలను వినడం మాత్రమే కాకుండా. తగు యిన్‌స్ట్రక్షన్స్ కూడా యిచ్చారు. వాటి వెనుకాల వున్న ఆర్థిక పరిస్థితులను బట్టి సరిగా జరగలేదు అని అనుకుంటున్నాను. కార్యక్రమంలో లోపం వుందని అనడంలేదు. ఇప్పటికి నెల 20 రోజులైంది. ఈనాటికి వరదలు తగ్గలేదు. ఇంకా రెండు మూడు యిన తగ్గేటట్లు లేదు. నేను చెప్పడానికి ముందే మంత్రిగారి మనసులో ఇదంతా మెదిలి వుండాలి. మా కొయిల్ ఎండ్ ఏరియాలోవున్న సూపరింటెండింగ్ ఇంజనీర్ గారు కాఫీ త్రాగే ముందు కూడా పరిస్థితి తెలుసుకుని కాఫీ త్రాగేవారు. కొయిలెండ్ ఏరియా ఇరిగేషన్ ఫెసిలిటీస్‌ను అయన అంత శ్రద్ధగా చూసేవారు. ఆయన అంత విశ్వాసంగా పని చేసేవారు. మన మినిస్టర్ గారు ఏమి చేయాలంటే ఈ సాగింతాల్లో ప్లడ్స్ ఎలా వున్నయో తెలుసుకొని కాఫీ త్రాగాలి. ఆ విధమైనటువంటి శ్రద్ధ మీరు చూపించాలి.మాకు మూడు రకాలైన సమస్యలు వున్నాయి. అవి కొల్లేరు ప్రాంతం, ఉప్పుటేరు, రైతులు, వీరికి సంబంధించి సమస్యలు వున్నాయి. కొల్లేరు ప్రాంతంలో వున్న వడ్డె, ఇతర కులాలవారు,

ఉప్పుటేరు ప్రాంతంలోని అగ్నికుల క్షత్రియులు, రైతులు, వీరు అనేక యిబ్బందులకు గురి అగుతున్నారు. వడ్డె కులస్థులకు గడ, ఇప్పటికి వెంటనే సరఫరా చేయవలసిందిగా కోరుతున్నాను. వారు కాళీగా కూర్చోకుండా, పలలు తయారు చేసుకొని పని చేసుకోవడానికి వీలు వుంటుంది కనుక, యుద్ధ ప్రాతిపదిక మీద గడ, యివ్వటానికి కొల్లేరు ప్రాంతవాసులకు యిప్పించవలసిందిగా కోరుతున్నాను. ఉప్పుటేరు ప్రాంతంలోని అగ్నికుల క్షత్రియులకు నైలాన్ నెట్ యివ్వవలసిందిగా కోరుతున్నాను. దోనే, పడవలు యిచ్చే విషయం నెక్కడరీ. ఇమిడియేట్‌గా నైలాన్ యిస్తే వారు వలలు అల్లుకునే అవకాశం వుంటుంది. అదే విధంగా రైతాంగం విషయం తీసుకుంటాము. రైతుల విషయంలో, మీరు యిస్తానన్న రూ. 250 రూపాయలు, డబ్బుగా కాకుండా అయినా ఎరువుగా అయినా యివ్వండి. రైతు పెట్టుకునే డబ్బుతో సంబంధం లేకుండా ప్రభుత్వం యివ్వవలసింది రైతుకు డైరెక్టుగా యివ్వవలసిందిగా ప్రత్యేకంగా, అప్పుడు కూడా మినిష్టర్ గారికి చెప్పాను. ఏ విధమైన రిలాక్సేషన్ స్టేట్ గవర్నమెంట్, సెంట్రల్ గవర్నమెంట్ యిస్తోందనే విషయం నాకు తెలియదు. ప్రజల కష్ట సుఖాలను మీదగ్గరకు తీసుకు వచ్చాను. లేబర్ లోన్ విషయం—పనులు లేకుండా లేబర్ వున్నారు కనుక కన్‌జమ్షన్ లోన్‌ను, నేషనలైజ్ బ్యాంకు ద్వారా యిప్పించవలసిందిగా కోరుతున్నాను. లేదా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ద్వారా రూ. 500 చొప్పున లేబర్‌కు యిప్పించి రబీ పంట కాలం వరకు వ్యక్తులు బ్రతకడానికి అవకాశం కల్పించవలసిందిగా కోరుతూ, ఆ విశ్వాసంతో మీ ద్వారా అడుగుతున్నాను. స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్ అనకుండా 1986-87 సంవత్సరంలో యిచ్చినట్లు రైతులందరికీ రూ. 250 ఎరువు దక్కేటట్లు ప్రభుత్వం ఉదారంగా సహాయం చేయవలసిందిగా కోరుతున్నాను

(శ్రీ) డి. వీరయ్య చౌదరి :— గౌరవసభ్యులు రాపిరాజు గారు చెప్పిన దానిలో నిధుల విషయంలో జరిగిన సష్టాన్ని కాదనడం లేదు. అందులో ఏ విధమైన అనుమానం. అపోహ వుండవలసిన అవసరం లేదు. అదే విధంగా కొల్లేరులో నివసించే వారు ఏ కులం వారయినా, ఏ మతం వారయినా వారు మత్స్యకారులుగానే జీవిస్తున్నారు. మేము వెళ్లినప్పుడు వారు, గతంలో కూడా వెదురు, బొంగులు యిచ్చినట్లు, ఇప్పుడు కూడా యిచ్చే అవకాశం వుందని చెప్పారు. అధికారులు వెదరు, బొంగులు సరఫరా చేయడానికి చర్యలు తీసుకుంటున్నారని మనవి చేస్తున్నాను. వలల విషయంలో, డిఆర్ డిపి ప్రోగ్రాం క్రింద వలలు యిప్పించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

(శ్రీ) ఎ. లక్ష్మినారాయణ (మిర్యాలగూడ) :—అధ్యక్షా, నల్గొండ జిల్లాలోని మెట్ట ప్రాంతం గత నాలుగు సంవత్సరాలుగా పడావ్‌గా వుంది. ఈ సంవత్సరం మెజారిటి వాగులు పొంగిపోయాయి. అదే విధంగా మూసీ నది బ్రిడ్జ్ండంగా రావడం వల్ల 22 లిప్టులు కొట్టుకుపోవడం వల్ల, ఈ వర్షాకాలం వ్యవసాయం కూడా మానుకోవడం జరిగింది. ప్రధానంగా, మిర్యాలగూడా, హుజూర్ నగర్ దగ్గర ప్రధాన రహదారి మీద, మూసీ నది మీద కట్టిన బ్రిడ్జి కొట్టుకు పోవడం వల్ల బస్సులు ఆగిపోయాయి, అందువల్ల తాత్కాలిక ఏర్పాట్లు చేసుకున్నాము.

ందవల్ల మా జిల్లాకు, మెజారిటీ వాగులు చెరువులను చూడ్డం కోసం ర్పాట్లు చేయవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా కొట్టుకు పోయినటువంటి 32 తిప్పలను యిప్పుడే పూర్తి చేస్తే, రెండవ కాను పంట అయినా పండడానికి వకాశం వుంటుంది.

(1) వి. శ్రీరాములు :—అయ్యంకా, మిశ్రా కమిషన్, శివరామ కృష్ణ మిషన్ యిది వరకు కొన్ని రిపోర్టులను యిచ్చాయి, అన్నీ కోఆర్డినేట్ చేస్తూ పై లెవల్ కమిటిని వేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ? (2) ఈనాడు వరంగల్ జిల్లాలో 5 వేల ఎకరాల భూమి ఇసుక మేటలు వేసి, ప్రజలు అల్లాడి పోతున్నారు. మేము చెప్పేది ఏమిటంటే డ్రెజ్జింగ్ కార్పొరేషన్ ఒకటి పెట్టి, పైరుకు అవసరం వచ్చినప్పుడు వాటి ద్వారా ఇసుక మేటలు తీయించడానికి డ్రెజ్జింగ్ కార్పొరేషన్ ఒకటి ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తారా? (3) రేవు నంబర్ ప్రకారంగా కార్పస్ ఇన్స్యూరెన్సు పథకం ఏర్పాటు చేయడానికి మీరు వీయగు చర్యలను తీసుకుంటారా ? (4) ఈ నాడు కుంటను, చెరువులను పర్మనెంట్‌గా మెయిన్‌టెయిన్ చేయడం కొరకు ఫండ్స్ లేవు అందువల్ల ఈనాడు ఏమాత్రం వర్షం పడినా చెరువులు, కుంటలు కొట్టుకపోయి ప్రమాదాలు ఏర్పడుతున్నాయి. ఎరువాత లక్షల, కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాము. చెరువులు కుంటల పర్మనెంట్ మెయిన్‌టెనెన్స్ ఫండ్ గ్రాంట్ చేయడానికి. అదే విధంగా చెరువులు, కుంటలు కంప్యూటరైజ్ చేయడానికి ప్రభుత్వం ఆ చిసుంచా ? (5) ఈ రాష్ట్రంలో ఇచ్చంపల్లి ప్రాజెక్టును గోదావరి నది మీద కట్టవలసిన అవసరం ఎంతయినా వుంది. ధవళేశ్వరంలో 1988 లో వరదల వల్ల 1600 కోట్ల రూపాయలను నష్టపోయాము అందువల్ల మన ప్రభుత్వం ప్రక్క రాష్ట్రాలతో సంప్రదింపులు జరిపి, కేంద్రం మీద వత్తిడి తెచ్చి అయినా సరే ఆ ప్రాజెక్టును నిర్మించి, ప్రజలకు కొంత ఉపశమనం కలిగించి, వరదలను తగ్గించే ఏర్పాటు చేస్తారా ? (6) వరదల్లో సర్వం కొట్టుకుపోయిన నేత, గీత కార్మికులకు రూ. 200 కన్‌టింజన్సీ లోన్స్ యిస్తామని అన్నారు. ఇంతవరకు మా జిల్లాలో యివ్వలేదు. అందువల్ల ఏదయినా నిర్ణయం తీసుకొని, వారికి సహాయ చేస్తారా ? ఈ విషయాల మీద క్లారిఫై చేయవలసిందిగా కోరుతున్నాను.

4—50 సాయి

(శ్రీ జె.సి. దివాకర రెడ్డి (తాడిపత్రి)) :— మా అనంతపురం జిల్లా నిత్యం కరవుకు, కాటకానికి నిలయం అయితే ఆనావృష్టి కొద్దో, దురదృష్టం కొద్దో ఈ సంవత్సరం మాత్రం వరదలు వచ్చాయి. మరి వర్షాలు వచ్చి ఉన్నటువంటి చెరువులు కొన్ని తెగిపోతే ఈ నాటికి కూడా ప్రభుత్వం ఒక్క చెరువును కూడా రెస్టోర్ చేయలేదు 32 చెరువులు తెగిపోతే ఒక్క గుత్తి చెరువు మాత్రం కొంత మరమ్మత్తు చేసినట్లు తెలిసింది. మిగిలిన 31 చెరువులు అలాగే ఉన్నాయి. వీటిని ఎప్పుడు రిపేర్ చేసి నీళ్ళు నిలవడానికి అవకాశం కల్పిస్తారో అన్నది ఓకటి. అట్లాగే ప్రధాన మంత్రి గారిని మేము రెండు మూడు సార్లు కలవడం జరిగింది. ప్రమ్మసాగర్ నుంచి అథారిటి లైన్స్ పైన కరవు నిలయమైనటువంటి రాయలసీమ ప్రాంతం కానివ్వండి, తెలంగాణ ప్రాంతము కానివ్వండి— వీటి కోసం ఒక డ్రైట్ ప్రోన్ అథారిటీ ఏర్పాటు చేయాలని మేము అడిగాము. మొన్న

అనంతపురం వచ్చినప్పుడు వినతి పత్రం ఇచ్చాము. అంతకు ముందు కడప వచ్చినప్పుడు వినతిపత్రం ఇచ్చాము. అంతకుముందు 2 లెటర్స్ కూడా వ్రాయడం జరిగింది. దాని పై ఏ మాత్రం తెలిసినంత వరకు ప్రధానమంత్రి గారు ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డ్రాట్ ఫోర్స్ అథారిటీ ఏర్పాటు చేయాలని అడిగారు మరి మీ కామెంట్స్ ఏమిటంటే వీరు దానికి చెప్పినది రెండు మూడు సెంటెన్సెస్ చదువుతాను.

"The State Government's commen's, have been sought in the matter. According to the State Govrnment, Anantapur district is covered under the Central sector scheme of Drought Prone Area Programme The programme is being effectively implemented by the District Rural Development Agency, Anantapur and consequently there is no necessity of creating a separate authority for the development of drought prone areas of Anantapur."

అధ్యక్షా, మరి ఎన్నిసారి ఈ ప్రభుత్వమేమో కేంద్ర ప్రభుత్వాన్ని ఒక వైపున ఏమో పరోక్షం చేయడం లేదని దుయ్యబడుతూ ప్రజల కోరిక పైన వాళ్ళకి నుంచి ప్రధానమంత్రి గారు వారు ఇలా ఒక సెపరేట్ డ్రాట్ ఫోర్స్ అథారిటీ ఏర్పాటు చేయాలని అంటే ఈ ప్రభుత్వం ఈ రకంగా పంపించింది. దీనికి ఈ ప్రభుత్వం ఏమి సమాధానం చెపుతుంది? అమ్మ పెట్టదు అడగనివ్వదు అన్నట్లుగా ఉంది. ఈ కాపీ మీకు పంపిస్తున్నాను.

(కాగితములు చైర్మన్ గారికి అందజేశారు.)

శ్రీ ఎమ్. రామకృష్ణా రావు (ఖమ్మం) :— ఈ మధ్య వచ్చిన వరదల వల్ల పట్టణాలకు మంచినీరు అందించే డామ్ము కట్టలు అన్నీ కొట్టుకుపోయాయి. వీటికి సరయిన సహాయం చేయడం లేదు మా ఖమ్మంలో మంచి నీరు అందించే మున్నేరు మీద కట్టిన అనకట్ట తెగిపోయింది. దానికోసం సహాయం చేయాలి. దాని విషయం మంత్రిగారు చెప్పాలి. రహదారుల మీద ఉన్న వంతెనలు కూడా కొట్టుకుపోయాయి. బ్రిడ్జెస్ కొట్టుకు పోయాయి. ముఖ్యంగా ఖమ్మం—రాజమండ్రి రోడ్డు ప్రమాదంగా ఉంది. వాటి విషయం చూడాలి. ఇళ్ల స్థలాల గురించి ఆడిగితే బి.సి. ల గురించి ఉన్న పథకమే అన్నారు. ఇళ్ళ స్థలాలు సేకరించడానికి డబ్బు లేదు ఇప్పటికే కొన్ని కోట్ల రూపాయలు బకాయి పడి అది దివాళా తీసి ఉంది. గ్రామాలలో ఇళ్ళ స్థలాలు సేకరించడానికి ప్రత్యేకంగా నిధులు ఏర్పాటు చేశారా? గోదావరికి అటు ఇటూ కోయలు ఉన్న ప్రాంతాలలో ఇళ్లు చాలా దెబ్బ తిన్నాయి. అది పెద్ద సమస్య. వారికి ఇళ్ళ స్థలాల కోసం ప్రత్యేకంగా ఏమైనా చేస్తారా?

శ్రీ డి. వీరయ్య చౌదరి :— గౌరవ సభ్యులు తమకు ఉన్నటువంటి అనుమానాలు, సూచనలు చెప్పడం జరిగింది. ముఖ్యంగా ఈ పడిపోయిన బ్రిడ్జెస్, వాటి నిర్మాణానికి సంబంధించి చెప్పారు. ఆయా శాఖలు—ఆర్. అండ్ బి. పంచాయతీరాజ్ కాని ఎక్కడయితే కాజ్‌వేస్, కల్వర్టులు, బ్రిడ్జెస్ పడిపోయాయో వాటి పునర్నిర్మాణం కొరకు చర్యలు తీసుకుంటున్నారు

అని చెప్పి మనవి చేస్తున్నాను. అట్లాగే చెరువు కు సంబంధించి, తరువాత మిశ్రా కమిటీ, శివరామకృష్ణయ్య కమిటీ సిఫార్సుల గురించి చెప్పారు. కాని వాస్తవంగా మిశ్రాకమిటీ సిఫార్సులమేరకు ఏవయితే ఈనాడు పునరుద్ధరించారో అవి ఈనాడు వాస్తవంగా అవసరాలకు సరిపోవడం లేదు. ఎందుకంటే అవి ఎప్పుడో చాలా కాలం క్రితం తయారు చేసిన ఆ నివేదికను ఆధారం చేసుకొని ఈ వేళ మనం చేస్తే విపత్తు పరిణామాలు సంభవించేదానికి ఆస్కారంఉంది. అందు వల్ల ఈనాడు పై పవర్ కమిటీని కాన్‌స్టిట్యూట్ చేయడం జరిగింది. ఆ కమిటీ నివేదిక వచ్చిన తరువాత ఈ వరద ముంపుకు గాని నీటిపారుదల సౌకర్యాలు గాని మెరుగుపరిచేదానికి ఏ విధంగా చర్యలు తీసుకోవాలో ఆ విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. కార్గిల్ ఇన్సూరెన్స్ గురించి సభ్యులు చెప్పారు. వాస్తవంగా ఈవేళ మండల స్థాయిలో ఉంది. దానిని రెవెన్యూ గ్రామస్థాయిలో అడిగాము. అదే జరగలేదు. సర్వే నెంబర్ ఏవిధంగా సాధ్యమవుతుందో మీరే చెప్పండి? సాధ్యం అయ్యేదా? ఈ విషయములో ఇబ్బంది మీరు గమనించాలి. డ్రెడ్జర్స్ గురించి చెప్పాను. ఈ పారుదల సౌకర్యం మెరుగుపరచాలంటే అధునాతనమైన డ్రెడ్జర్స్ అవసరం. ఈవేళ దీనికి కార్పొరేషన్ ఏర్పాటు చేయడమో, కాంపోనెంట్ అప్పచెప్పడమో ప్రభుత్వం ఒక నిర్ణయం చేస్తుందని మనవి చేస్తున్నాను. కంప్యూటరైజేషన్—ఇప్పుడయితే నివేదిక వస్తుంది దానిని బట్టి డ్రెయిన్స్ గాని, నీటిపారుదల ఇరిగేషన్‌కు సంబంధించి దృష్టిలో పెట్టుకొని మేము కంప్యూటరైజేషన్ విషయం కూడా సభ్యులు చేసినటువంటి సూచనల మేరకు—మేము కూడా సభ్యులుగా ఉన్నాము ఆ నివేదికలో పొందుపరచడం జరుగుతుంది. ఇచ్ఛాపల్లి పాస్‌బుక్కు గురించి చెప్పారు. మనం అనేక సార్లు కేంద్రములో పెండింగులో ఉన్నటువంటి పాస్‌బుక్కు గురించి చెప్పుకుంటూ వస్తున్నాము. మళ్ళీ ఇంకోసారి పదేపదే చెప్పుకున్నా మరి ప్రభుత్వం కూడా ఈవేళ చిత్తశుద్ధితో నీటిపారుదల సౌకర్యాలకు జలాశయాలను మనము ఎక్కువగా ఏర్పాటు చేసుకుంటే భూగర్భ జల సంపద కూడా లభ్యమయ్యే దానికి ఆస్కారం ఉంటుందనే ఉద్దేశముతో ముఖ్యంగా నీటిపారుదల సౌకర్యాలు మెరుగుపరచే దానికి ప్రభుత్వం ఫలవంతమైన కృషి చేస్తున్నదని మనవి చేస్తున్నాను. అదే విధంగా చేనేత కార్మికులు, మత్స్య కార్మికులకు సంబంధించిన విషయాలు చెప్పారు. అందాకనే చెప్పాను. చేనేత కార్మికుల మగ్గాలు చెడిపోయి ఉంటే రూ. 200, నూలు కొరకు రూ. 200 ఇవ్వమని చెప్పి ఇదివరకే ఆదేశాలు పంపడం జరిగింది. అనంతపురం జిల్లా విషయం దివాకర్ రెడ్డిగారు చెప్పారు. ముఖ్యముగా ఈ రాష్ట్రములో ఇదివరకు కరువు ఎక్కువగా ఉన్న జిల్లాలలో దానికి భిన్నముగా వరద ఎక్కువైన జిల్లాలు ఉన్నాయి భిన్నమైన పరిస్థితులు ఉన్నాయి. అనంతపురం జిల్లాలో వరద అంటే ఎవరూ నమ్మరు. అటువంటి పరిస్థితులలో అనంతపురం జిల్లాలో వరద వచ్చిన విషయం యథార్థమే. కాని పాపాగ్ని, పెన్నా డివర్స్ వల్ల ముఖ్యంగా చిత్తూరు, కడప, అనంతపురం జిల్లాలలో ఎక్కువగా వరదలు రావడం ఆ వరదలలో చెరువు కట్టలు గండ్లు పడడం, కాలేరుకు సంబంధించి ఎక్కువ భాగం కాకపోయినా కొంత భాగమైనా ఉందనే ఉద్దేశముతో ముఖ్య మంత్రిగారు ఆ జిల్లాకు కూడా డబ్బు ఎలాట్ చేయడం జరిగింది. అదే విధంగా

డ్రోట్ ప్రోన్ అథారిటీ ఏర్పాటు చేస్తే బాగుంటుందని సెంట్రల్ గవర్నమెంట్‌కు వ్రాశాము, వారు మరి రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా చేస్తామని అంటున్నామని చెప్పారు. నిజానికి మనందరికి తెలుసు ఇలాంటి వరదలు, తుఫానులు వచ్చినప్పుడు, కరువు కాటకాలు వచ్చినప్పుడు నిపేదిక ఆధారముగా యూనియన్ ప్రభుత్వం నిధులు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాలు చేస్తుంది. మరి వారు చెప్పిన దాని గురించి వాస్తవాలు తెలుసుకొని ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. సి. దివాకర రెడ్డి :—నేను లెటర్ చదివి వినిపించాము. రాష్ట్ర ప్రభుత్వం డ్రోట్ ప్రోన్ అథారిటీ అవసరం లేదని వ్రాసింది. దానికి దీనికి ఏమిటి సంబంధం అని అడుగుతున్నాను.

5-00 సా.

శ్రీ డి. వీరయ్య చౌదరి :—గతములో కరువు, వరదలు వచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వ సహాయం వస్తూ ఉండేది అటువంటి సహాయం రాలేదు. కరువు ప్రాంతంగా డిక్లేర్ చేస్తే, దాని సహాయం ఎట్లా వస్తుంది?

శ్రీ కె. సి. దివాకర రెడ్డి :— అధ్యక్షా, మంత్రిగారు అర్థం చేసుకోవాలి, రాయలసీమ, తెలంగాణాలో ఒకటి రెండు జిల్లాలను కలిపి, కరువు కాటకాలకు గురి అయిన సందర్భంలో సెపరేట్‌గా డ్రవుట్ ప్రోన్ అథారిటీని క్రియేట్ చేయాలని మేము అడిగాము. బ్రహ్మపుత్రా వేలీ లైన్స్‌లో క్రియేట్ చేయాలని మేము అడిగిన సందర్భంలో, ప్రైమ్ మినిస్టర్ సెక్రటేరియట్ నుంచి వ్రాసిందే మంత్రి, ఈ విధంగా అడిగారు. మీ కామెంట్స్ ఏమిటి అని రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగిన సందర్భంలో అటువంటి డ్రవుట్ ప్రోన్ అథారిటీ అవసరం లేదని వ్రాశారు. చేసే వారిని ఎందుకు చెయ్యవ్వరు? మీ ద్వారా మంత్రిగారికి లెటర్ పంపాను! చూడమనండి.

శ్రీ డి. వీరయ్య చౌదరి :— అంత దయాగుణం వారికుంటే...

శ్రీ కె. సి. దివాకర రెడ్డి:—ఉన్నా, ఎందుకు అవసరం లేదని వ్రాశారు!

శ్రీ డి. వీరయ్య చౌదరి :— ఆ పేపర్ నాకు పంపండి.

శ్రీ కె. సి. దివాకర రెడ్డి :— పంపాను.

శ్రీ డి. వీరయ్య చౌదరి :— సరే. రామకృష్ణారావుగారు మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలలో మంచినీటి సమస్య వరదల వల్ల ఏర్పడిందన్నారు. నిజమే. కొన్ని ప్రాంతాలలో ఇబ్బంది ఉంది. ఖమ్మంలో ఇటువంటి పరిస్థితి వచ్చింది. దీనికి సంబంధించి ఆ శాఖకు ఉత్తర్వులు ఇస్తాము. ఇక ఇళ్ళ స్థలాల గురించి చెప్పారు. వరదలలో కూలిపోయిన వారికి మంజూరు చేశాము. ఇళ్ళ స్థలాలు ఉన్నవారికి కేటాయింపు స్థలం సేకరించి, కట్టడి కాదు. తరచుగా మునిగిపోయే ప్రాంతాలకు నివసించిన వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి, గృహనిర్మాణం చేయాలని ప్రభుత్వం ఒక కార్యక్రమం తీసుకొంది ప్రభుత్వ భూమి లభ్యమయితే

1987 సంవత్సర ఆంధ్రప్రదేశ సివిలు
న్యాయస్థానాల (సవరణ) బిల్లు.
(1987 సం. 71 నెం. ఎల్. ఎ. బిల్లు)

అవసరమయితే భూమిని సేకరించి, మురుగుకు, ముంపుకు గురయ్యే మెరక ప్రాంతాలలో గల గ్రామాలను వేరే చోట తరలించడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది. అట్టి వారికి రీహాబిలిటేషన్ కల్పిస్తుంది.

హోం మంత్రి ప్రకటన

నరసరావుపేట విద్యార్థిని ఆత్మహత్యపై జుడిషియల్ ఎంక్వయిరీ గురించి

(శ్రీ) ఎ. మాధవ రెడ్డి :— అధ్యక్షా, నరసరావుపేట, ఎస్. ఎన్. ఎన్. కాలేజీలో బి. ఎ. ఫైనల్ ఇయర్ చదువుతున్న కుమారి శైలజను అదే కాలేజీ స్టూడెంట్స్ టీజ్ చేయడం వల్ల బాధలో పడి ఆత్మహత్య చేసుకొన్న సందర్భంలో కొందరిని అరెస్టు చేసాము. ఈ రోజు ముఖ్యమంత్రి గారు జ్యుడిషియల్ ఎంక్వయిరీ ఆర్డర్ చేశారు.

శాసన : శ వ్యవహారాల శాఖ మంత్రి ప్రకటన

న్యూ ఎం.ఎల్.ఎ. క్వార్టర్స్‌లో ఓపెన్ ఎయిర్ థియేటర్ నిర్మాణం గురించి

(శ్రీ) సి. ఆనందరావు :— అధ్యక్షా, చాలా కాలంగా న్యూ ఎం. ఎల్. ఎ. క్వార్టర్స్‌లో ఓపెన్ ఎయిర్ థియేటర్ కావాలని కోరుతూ వచ్చారు. 3-1-89న ఎమినిటీస్ కమిటీ వారు రికమెండ్ చేశారు. ఆ ప్రతిపాదనను ఈ రోజు ఒప్పుకొంటూ ముఖ్యమంత్రిగారు రు. 3 లక్షల వ్యయంతో తక్షణమే ఒక ఓపెన్ ఎయిర్ థియేటర్‌ని నిర్మించాలని ఆదేశించడం జరిగింది.

(శ్రీ) వి. (శ్రీ) రాములు :— ఓపెన్ ఎయిర్ థియేటర్ సరే. క్వార్టర్స్‌లో నీరు కూడా సరిగ్గా రావడం లేదు. వర్షాకాలంలో కూడా ఇబ్బందిగానే ఉంది.

(శ్రీ) సి. ఆనంద రావు :— అది వేరే విషయం.

(శ్రీ) వి. (శ్రీ) రాములు :— మీ దృష్టికి తెచ్చాను.

(శ్రీ) సి. ఆనందరావు :— చూస్తాము. ఓపెన్ ఎయిర్ థియేటర్ వచ్చిందని సంతోషంగా, సభకు సంబంధించిన విషయం కనుక చెబుతున్నాను.

ప్రభుత్వ బిల్లులు

1987 సం. ఆంధ్ర ప్రదేశ్ సివిల్ న్యాయాస్థానాల (సవరణ) బిల్లు

(1987 సం. 71 నెం. ఎల్. ఎ. బిల్లు)

Minister for Law & Commercial Taxes (Sri C. Ananda Rao):— Sir, I beg to move :

"That the Andhra Pradesh Civil Courts (Amendment) Bill, 1987 be taken into consideration."

Chairman :— Motion moved.

1987 సంవత్సర ఆంధ్రప్రదేశ్ సివిల్ న్యాయస్థానాల (సవరణ) బిల్లు.
(1987 సం. 71 సెం. ఎల్. ఎ. బిల్లు)

శ్రీ ఎ. ధర్మారావు :– అధ్యక్షా, ప్రభుత్వం తరపు నుంచి కూడా సవరణ మూవ్ చేసినట్లుంది. ఇప్పుడే ఇచ్చారు. ఈ సవరణ కాన్సిక్వెన్షియల్ అమెండ్ మెంట్ అని అర్థమవుతోంది. ఈ సెషన్ లో పాస్ చేసిన స్మాల్ కాజెస్ కోర్టుస (అమెండ్ మెంట్) యాక్ట్ లో ఉమకున్న దానికంటే పెచ్చుగాదాని జ్యూరిస్ డిక్షన్ పెంచడం వల్ల, బహుశా దాంతో సమానంగా, దీని విషయంలో కూడా జ్యూరిస్ డిక్షన్ పెంచాలనే ఉద్దేశంతో పెంచినట్లుగా ఉంది. అది అవసరమే అంగీకరించాలి. చెయ్యక తప్పదు. ఈ సందర్భంగా న్యాయశాఖ మంత్రిగారికి ఒక విజ్ఞప్తి. స్మాల్ కాజెస్ కోర్టు జ్యూరిస్ డిక్షన్ పెంచాలని సభ్యులు పెంకటపతిగారు కాజువల్ గా సజెస్ట్ చేస్తే సరే అన్నారు. కాని దానిలో సాధకబాధకాలు గురించి పరిశీలించినట్లుగా కనిపించలేదు. కారణమే మంచే. స్మాల్ కాజెస్ కోర్టుల జ్యూరిస్ డిక్షన్ మీద అప్పీలు లేదు. రివిజన్ పైన రివిజన్ తప్ప హైకోర్టుకి, ఎవిడెన్సు రికార్డు చేసే పని లేదు. సమ్మరీ డిస్పోజల్ మాత్రమే. అటువంటప్పుడు రూ. 10 వేలు స్మాల్ కాజెస్ కోర్టులకు జ్యూరిస్ డిక్షన్ ఇవ్వడం చాలా ఎక్కువ. ఒరిజినల్ గా గవర్నమెంటు ప్రపోజ్ చేసింది చాలా బాగుంది. అమెండ్ మెంట్ చేసినందువల్ల పెచ్చయిందని భావిస్తున్నాను. దానితో సమానంగా ఈ సవరణ ఉండక తప్పదు, ఉండాలి. మెయిన్ యాక్ట్ కి సంబంధించి వారు వారు ప్రపోజ్ చేసిన అమెండ్ మెంటులో సబార్డినేట్ జడ్జి కోర్టులలో ఇంతవరకూ రు. 80 వేలకు మించకుండా ఉంచే జిల్లా కోర్టులకి అప్పీలు ఉంది. దానిని ఇప్పుడు రు. 1 లక్ష చేయడానికి ప్రతిపాదన అయింది. ఒక్కసారిగా అట్లా చేయడం డిజైరబుల్ కాదు. జిల్లాలలో రూ. 1 లక్షకి సంబంధించిన విషయాలుంటే, జిల్లా కోర్టులకు ఓవర్ బర్డెన్ అవుతుంది. పెండింగ్ మేటర్స్ ను ఫేనల్ డిస్పోజల్ ఇవ్వడానికి వీలు లేదు. కనుక రూ. 50 వేలు అయితే బాగుంటుందని సవరణ ఇచ్చాను. దానిని ఆమోదిస్తారని ఆశిస్తున్నాను. తరువాత ధరలు పెరిగితే సవరించుకోవచ్చు. సెంచరీ ఆఫ్ అమెండ్ మెంట్స్ ఎట్లాగూ చేస్తున్నాము కనుక సమస్య కాదు. అంగీకరించాలి ఈ సందర్భంగా మంత్రిగారి దృష్టికి ఒక విషయం తేవాలని అనుకొంటున్నాను సబార్డినేట్ జ్యుడిషియరీకి సంబంధించి రెండు విషయాలు చెబుతాను. గత సంవత్సరం నవంబరులో జ్యుడిషియల్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ జరిగినప్పుడు ముఖ్యమంత్రిగారు, వ్యాయశాఖామాత్యులుగారూ కూడా పాల్గొన్నారు ఆ సదస్సులో వారొక వాగ్దానం కూడా చేశారు. జిల్లా కోర్టులకు గ్రేడ్–I జడ్జిల పోస్టులు 10 మాత్రమే ఉన్నాము అని కూడా 1986లో కాంక్షన్ చేసినవి. జిల్లా జడ్జిల సంఖ్య పెరిగి సుమారుగా 100 వరకూ వచ్చింది. మూడురెట్లు పెరిగింది. కనుక 10 పోస్టులు చాలవు ప్రపోర్షనేట్ గా కాకున్నా, 10 సంఖ్య 14 వరకూ చేస్తామని వాగ్దానం చేశారు. హైకోర్టు ప్రపోజల్ పంపినా కూడా ఇంకా చేయలేదు. కాంక్షన్ అయిన 10 పోస్టులలో కూడా రెండు మాత్రం ఫిల్ చేశారు. ఇంకా 8 పోస్టులు వేకెంటుగానే ఉన్నాయి. ప్రమోషన్స్ లేక ఆఫీసర్స్ ఫ్రస్ట్రేషన్ లో ఉన్నారు. ఉన్నవికూడా వేకెంట్ గా పెట్టడం బాగాలేదు.

1887 సం. ఆంధ్ర ప్రదేశ సివిల్ న్యాయ స్థానాల (సవరణ) బిల్లు.
(1887 సం. 71. సెం. ఎల్.ఎ. బిల్లు)
(ఆమోదించబడినది).

మంత్రిగారు శ్రద్ధ తీసుకొని మిగతా ఎనిమిది పోస్టులను భర్తీ చేయడంతో పాటు, వాగ్దానం చేసినట్లుగా మరొక నాలుగు పోస్టును క్రియేట్ చేయాలి. ఆ సదస్సులో మరొక వాగ్దానం కూడా చేశారు సబార్డినేట్ జడ్జెస్ సంబంధించి కన్వేయెన్స్ ఎలవెన్సును రూ. 150 ఇస్తామని, డిస్ట్రిక్ట్ మునిసిఫ్స్‌కి రూ. 100 నెలకు గాను ఇస్తామని అన్నారు. నవంబరు అయి 10 నెలలు అయినా ఇంత వరకు అమలు చేయలేదు. హైకోర్టు ప్రపోజల్ పంపింది. దానిని ప్రభుత్వం ఆమోదించి ఇంప్లిమెంట్ చేస్తే బాగుంటుంది. ఇటీవల్ల కాలంలో సబార్డినేట్ జ్యుడిషియరీ ఇమేజ్ బాగా దెబ్బతిన్నది. ఇంతకు ముందు సబార్డినేట్ జ్యుడిషియరీ కూడా బాగా పేరు పొందింది. ఈ ప్రభుత్వం ఉప్పు అని నేను అనడం లేదు కానీ పరిస్థితులు అలా ఉన్నట్లుగా వచ్చాయి. సబార్డినేట్ జ్యుడిషియరీ ఇమేజ్ అంత బాగా లేదు. కరప్షన్ చాలా ఉన్నట్లుగా వినిపిస్తున్నది. కాబట్టి ఫెసిలిటేట్ చేసి, ఇమేజ్ మెయిన్‌టెయిన్ చేయడానికి కావలసిన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం నిజాయితీగా, ఖచ్చితంగా పరివర్తిస్తున్నదని వారికి కనిపిస్తుందో, అప్పుడు, వారు జాగ్రత్తగా ఉండడానికి, ఇమేజ్ పెంచుకోవడానికి ప్రయత్నిస్తారు. తరువాత ఈ ఆఫీసర్ల అపాయింట్‌మెంట్ విషయంలో ఒక అనవాయితీ ఉంది. ప్రిన్సిపుల్ వుంది. జస్టిస్ ఉంది జడ్జెస్ మంచి పేరు తీసుకుంటారు. ముగ్గురు పేర్లు వస్తే, మొదటి పేరు అయితే మరీ న్యాయంగా చేశారని అనుకోవటారు. రెండవ పేరయితే ఫరవాలేదు. మూడవ పేరు అయినా సరే కానీ ఫైనల్‌గా బాగాలేదని రిటర్న్ చేసి, ఢిల్లా కనిపిస్తుంది, వారు చెప్పిన పేర్లు వంపాలి అంటే ఈ ఆఫీసర్స్ అపాయింట్‌మెంట్ పాలిటికల్ అవుతున్నది. మెరిట్‌కి ప్రాధాన్యం రావడం లేదు. లేదని జ్యుడిషియల్ ఆఫీసర్లకు అర్థం అవుతోంది. ఒకసారి గవర్నమెంటు పాలసీ జుడీషియల్ ఆఫీసర్లకు అర్థం అయిన తరువాత వాళ్లు కూడా మరీ అంత ఆనెస్టుగా, ఆవ్‌రైట్‌గా, షార్ పెట్టుగా యాక్ట్ చేస్తారా అంటే చేయరు. కాబట్టి చెడిపోవడానికి దోహదం చేసిన వాళ్లవుతారు. మీరు ఎప్పుడు షార్ పెట్టుగా యాక్టు చేస్తారో అప్పుడు వాళ్లు కూడా జాగ్రత్తగా ఉంటారని చెప్పి, మనవి చేస్తున్నాను. ఈ సందర్భంలో ఇంకొక విషయం. హైకోర్టు బెంచ్ అన్న దాని గుంటూరులో పెట్టాలని చాలా కాలంగా ఆందోళన ఉంది. గుంటూరులో బెంచ్ విషయం కొత్త ప్రపోజల్స్ జరిగి సభలో గతంలో ఈ విషయం వచ్చినప్పుడు లా మినిస్టర్ నర్సింగరావు గారు అన్నారు. ఒక్క బెంచీ ఏమిటి 4 బెంచీలు కూడా పెడతామని అన్నారు. రాష్ట్రంలో హైకోర్టు బెంచీ లేదు. నేను అప్పుడే అనుకొన్నాను. 4 బెంచీలని ఎప్పుడయితే అన్నారో ఈ ఒక్క దానిని చెడగొట్టటానికి అన్న మాట అది అని అనుకొన్నాను. 4 బెంచీలంటే సాధ్యం అయ్యేది కాదు. జరిగితే మాకు అభ్యంతరం లేదు కానీ జరిగేదు కాదు. ఒక్క బెంచీ పెట్టడానికి ప్రత్యేకంగా,

5—10 సా

ప్రభుత్వ బిల్లులు :

1987 సం. ఆంధ్రప్రదేశ సివిల్ న్యాయ స్థానాల (సవరణ) బిల్లు.
(1987 సం. 71. నెం. ఎల్.ఎ. బిల్లు)
(ఆమోదించబడినది).

ప్రధానంగా పెషాలిటీ ఉందని మాత్రం మనవి చేస్తున్నాను. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏర్పడక ముందు ఆంధ్ర ప్రదేశ్ ఉండగా గుంటూరులో హైకోర్టు ఉండేది. ఆ హైకోర్టును తీసుకొని హైదరాబాదు హైకోర్టులో మెర్జ్ చేసారు అప్పుడు ఆ హైకోర్టు మెర్జ్ చేసిన సందర్భంలో రెండు హైకోర్టులు ఉండడానికి వీలులేదు ఒకే స్టేట్‌లో రాబట్టి ఒకే హైకోర్టు ఉండాలి కాబట్టి చేసాము. దీని తెలుక్కు బెంచీని గుంటూరులో పెడతామని వాగ్దానం చేయడం జరిగింది. జంటిల్‌మన్ అగ్రిమెంటు కూడా అప్పుడు ఢిల్లీలో సంజీవరెడ్డిగారూ, లచ్చన్న గారూ, బూర్గుల రామకృష్ణారావు గారూ చేసినటువంటి ఆ జంటిల్‌మన్ అగ్రిమెంట్‌లో కూడా గుంటూరులో హైకోర్టు బెంచీ తప్పకుండా లోకేట్ చేస్తామని చెప్పి వాగ్దానం చేయడం జరిగింది. ఆ వాగ్దానాలు అమలు జరగలేదు. ఈనాటి అవసరాన్ని బట్టి చూసినా ఆ ప్రాంతానికి హైకోర్టు బెంచ్ చాలా అవసరం. ఆ ప్రాంతం నుంచి ఇక్కడకు రావాలంటే చాలా ఇబ్బంది పడుతున్నారు. శ్రీకాకుళం, చిత్తూరు, గుంటూరు అటు కోస్తా జిల్లాలే కాకుండా ఇటు రాయలసీమ ప్రాంతం వారు కూడా గుంటూరు బెంచ్ కోరకు ఆందోళన చేస్తున్నారు. దాని గురించి వివాదం లేదు. గుంటూరు బెంచ్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం తప్పని సరిగా శ్రద్ధ తీసుకోవాలి. 4 చోట్ల అని పోటీ పెట్టి దానిని డైల్యూట్ చేయకుండా చిత్తశుద్ధితో ఆచరించి చేస్తారని చెప్పి ఆశిస్తున్నాను. ఒక్కొక్క జిల్లాలో, జిల్లా హెడ్ క్వార్టర్సులో 4 జిల్లా కోర్టులున్నాయి. వలుగురు జెడ్జీలు ఉన్నారు. గుంటూరు జిల్లాకు వలుగురు జెడ్జీలు, లేబర్ హైకోర్టుకు ఇ జెడ్జీలు. ఐదుగురు జెడ్జీలు గుంటూరులో పని చేసే బదులు నర్సారావుపేటకు ఒక జెడ్జి అలాగే తెనాలిలో ఒక జెడ్జీని పెట్టి మూడు డివిజన్స్‌లో సర్దినట్లయితే బాగుంటుంది గుంటూరులో ఇద్దరు, ముగ్గురిని పెట్టండి. అంతెగానీ అయిదుగురు గుంటూరులో ఉండవలసిన అవసరం లేదు. ఇదేమీ క్రొత్త ప్రిన్సిపుల్ కాదు, గుంటూరులో చేసారు. ఇది వరకే గుంటూరు ఎపరేషన్ ఉంది. రాజమండ్రి, కాకినాడలో మచిలీపట్నం విజయవాడలలో ఉన్నాయి. నర్సారావుపేట, తెనాలిలో రెండు బెంచీలు పెడితే పబ్లిక్‌కు చాలా కన్వినియంట్‌గా ఉంటుంది. జెడ్జీలంతా ఒక్క చోట ఎక్యూములేట్ కాకుండా బాగుంటుందని చెప్పి నేను భావిస్తున్నాను. ఈ ప్రపోజల్ కూడా కొంత వరకూ నడిచి ఎందుకో ఆగిపోయింది. కొద్దిగా ఫైనాన్స్ బర్డెన్ అని చెప్పారు. కొద్ది ఫైనాన్షియల్ బర్డెన్ కంటే దీని వల్ల కలిగే ఉపయోగం చాలా హెచ్చుగా ఉంటుంది కాబట్టి తప్పని సరిగా శ్రద్ధ తీసుకోవాలని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వి. శ్రీరాములు:—ఈ బిల్లును ప్రభుత్వ పరంగా వారు ముందుగా వేట్టినట్లు స్మాల్ కాజ్ కోర్టుకు వదయితే రూ. 2,500 నుంచి రూ. 5,000 వరకూ పెంచారో దానితో పెద్ద అబ్జక్షన్ లేకుండా తదుపరి అమెండ్‌మెంట్

1987 సం. ఆంధ్ర ప్రదేశ్ సివిల్ న్యాయస్థానాల (సవరణ) బిల్లు.
(1987 సం. పు. 71 సెం. ఎల్. ఎ. బిల్లు)
(ఆమోదించబడినది).

ఎమెంటుమెంటులో రు. 10 వేలు పెట్టారు. వాస్తవానికి ఇది చాలా ప్రాపర్ అమౌంట్ డెసిషన్ తీసుకొంటారు కాబట్టి పేద వారికి, చిన్న వాళ్లకూ చాలా నష్టదాయకంగా ఉంటుంది. దాని మీద అపీల్‌కు పోయే పరిస్థితిలూ అవకాశం ఉండదూ. కాబట్టి ఇది కేవలం 5 వేల వరకే ఉంచేటే బాగుంటుందని నా యొక్క భావన. అదే విధంగా ఈ యొక్క బిల్లులో డిస్ట్రిక్ట్ కోర్టుకు, మరి అదే విధంగా అపీల్స్‌లో కానీ అడిషనల్ జడ్జీలకు కానీ సిటీ సివిల్ కోర్టులో కానీ సబార్డినేట్ జడ్జీలకు కానీ అపీల్ పెక్యూనియరీ జ్యూరిస్‌డిక్షన్‌లో రు. 80 వేలు నుంచి ఒక లక్ష రూపాయలకు పెంచడం ఏదయితే జరిగిందో అది చాలా ఎక్కువగా ఉందని భావిస్తున్నాను. అ పెక్యూనియరీ జ్యూరిస్‌డిక్షన్ రు. 80 వేల నుంచి రు 50 వేల వరకూ ఉంచేటే అది బాగుంటుంది. ఆ విధంగా ఈ యొక్క యాక్ట్‌లో ఉన్నటువంటి రెండు సవరణలు ప్రభుత్వ దృష్టికి తీసుకు రావడం అవసరంగా భావిస్తున్నాను. ముఖ్యంగా ఈ కోర్టులలో ఉన్నటువంటి జడ్జీలకు వాళ్ళకు ఉన్నటువంటి మనం ఇచ్చివటువంటి యాక్ట్స్ ప్రకారం యాక్టు చేయడానికి వాళ్ళకు కావలసిన ఎమినిటీస్ కానీ, ఫెసిలిటీస్ కానీ, వాళ్ళకు ఉండే రెసిడెన్షియల్ క్వార్టర్స్ కానీ, జిల్లా జడ్జీలకు, అడిషనల్ జడ్జీలకు కావలసిన వెహికల్స్ కానీ కొంతవరకూ ప్రభుత్వం భరించకపోతే మనం ఏదయితే న్యాయం చేయాలని ఆశిస్తున్నామో ఆ న్యాయం జరిగే అవకాశం లేదు. మీకు ఒక ఉదాహరణ చెబుతాను. ఒక అడ్వకేట్‌గా అపీల్ ఈ సందర్భంగా లా మినిష్టరు గారికి గుర్తు చేయాలి. ఏక్సిడెంటులో ఓ. పి. అపీల్ హైకోర్టులో వేస్తే 6 సంవత్సరాల తరువాత ఇప్పటివరకూ కూడా జడ్జిమెంటు రాలేదు. అంటే మరి ఏ విధంగా కోర్టులలో జాప్యం జరుగుతున్నదో ఏ విధంగా మెషనరీ జడ్జస్ యొక్క కొరత ఉన్నదో దానిని కూడా ఈ ప్రభుత్వం దృష్టికి నేను తీసుకు రాదలచుకొన్నాను. అదే విధంగా ఇవ్వాళ రాష్ట్రంలో అనేకమంది అసిస్టెంటు జి. పి.లను గవర్నమెంటు అపాయింట్ చేసింది. వర్క్ లోడ్ బట్టి చేసింది చాలా సంతోషమే. కానీ అసిస్టెంటు జి. పి.లకు ఎలాంటి ఎమాల్యుమెంట్సు లేవు. దాదాపు ఒక్కొక్క అసిస్టెంటు జి. పి.కి దాదాపు 1000 కేసులు ఫైల్స్ వారియొక్క ఆఫీసులో డిఫరెంటు కేసులకు సంబంధించి ఉన్నాయి. పోస్టల్ ఛార్జెస్ వాళ్ళు తరువాత క్లెయిమ్ చేసుకొనే పరిస్థితి ఉంది. వారిని గజిటెడ్ ర్యాంకుగా ప్రమోట్ చేసారు. కానీ వాళ్లకు ఎమాల్యుమెంట్స్ కూడా లేవు. దీని విషయంలో ఇంతకుముందు లా మంత్రిగారికి వరంగల్లు జిల్లా నుంచి ఇద్దరు, ముగ్గురు ఎం ఎల్. ఏ. లము కూడా మెమోరాండం సబ్మిట్ చేయడం జరిగింది. వారు సింపతిటిక్‌గా కన్సిడర్ చేస్తామన్నారు. కానీ ఇంతవరకూ ఈ విషయంలో ఏమీ జరగలేదు. కొన్ని వేల వందల కేసులు చూసేటువంటి అసిస్టెంటు జి పి.లను గజిటెడ్ ఆఫీసర్లుగా చేసి వాళ్ళకు ఎమాల్యుమెంట్స్ లేకుండా చేస్తే చాలా అన్యాయంగా కనపడుతోంది. ఈ విషయంలో

1984 సం. ఆంధ్రప్రదేశ్ సివిల్ న్యాయస్థానాల (సవరణ) బిల్లు.
(1987 సం. వు. 71 నెం. ఎల్. ఎ. బిల్లు
(ఆమోదించబడినది).

కూడా ప్రభుత్వం సరయిన చర్య తీసుకొని వారి మీద ఉన్న వర్క్‌లోడ్‌ను గుర్తించి ప్రభుత్వం తరపున ఎప్పాయింట్‌మెంట్స్ ఫిక్స్ చేసే ప్రయత్నం చేస్తే తప్ప కోర్టులో న్యాయం జరిగే అవకాశాలు లేవు. ఇవ్వాళ్ళ రాష్ట్రంలో ఉన్నటువంటి కోర్టులలో జరిగేటటువంటి గవర్నమెంటు అపాయింట్‌మెంట్స్ జి. పి. లు కాని పి. పి. లు కాని జిల్లా స్థాయిలో రాష్ట్ర స్థాయిలో ఉన్న విధానం హైకోర్టు లెవల్లో కూడా మనం అపాయింట్ చేసే గవర్నమెంటులా ఆఫీసర్సందరిలో కూడా రోస్టర్ సిస్టం మాత్రం ఎక్కడా కూడా పాటించలేదు. ఇది కొంత బిల్‌కు సంబంధించి ఉంది కనుక ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తున్నాను. రెండు మూడు సంవత్సరాలుగా హైకోర్టులో 45 మంది లా ఆఫీసర్లను నియమించారు కాని రోస్టర్ సిస్టం పాటించలేదు. బి. సి., ఎస్. సి. ఎస్. టి. లకు యివ్వడం లేదు. లా మినిస్టరుగారు ఈ విషయాన్ని పరిచేయవలసిన అవసరం ఉంది. రిజర్వేషన్సు సరిగా అమలు చేయకుండా న్యాయం చేసే కోర్టులలోనే ఈ విధంగా ఉంటే ఇంక ఎక్కడ చేస్తామో అర్థంకాని పరిస్థితి ఉంది. ఈ బిల్లులలో మీరు పెట్టినటువంటి అపీల్ జ్యూరిస్‌డిక్షన్‌లో రూ. 50 వేలుగా ఉంచుతూ మిగతా స్మాల్ కాజ్ కోర్టులలో పడయితే ఇంక్రీజ్ చేసారో రూ. 10 వేలు కాకుండా రూ. 5 వేలు మాత్రమే ఉంచాలన్న ఎమెండుమెంటును సమర్థిస్తూ ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు అర్పిస్తూ, సెలవు తీసుకొంటున్నాను.

5.20 సా॥

(శ్రీ) ఎం. రామకృష్ణారావు:—అధ్యక్షా, ఈ సవరణ బిల్లు ప్రవేశపెడుతూ దీని ఉద్దేశ్యాలు చెబుతూ ఈ రోజు రూపాయి విలువ, భూమి విలువ పెరిగి పోయిందని, అందుకోసం పెంచామని అన్నారు. కానీ ఆ పెంచడంలో రు. 30 వేలు వున్న దానిని మూడు రెట్లు పెంచి లక్ష రూపాయలు చేశారు. రు. 20 వేలు వున్న దానిలో నాలుగవ వంతు పెంచి రు. 25 వేల వరకే చేశారు. అసలు రూపాయి విలువ పెరిగితే క్రింది కోర్టుకు వచ్చేసరికల్లా రూపాయి విలువ తక్కువ అయి రు. 20 వేల వున్న దానిని రు. 25 వేలు చేసి పై కోర్టుకు పోయేసరికి రు. 30 వేలు ఎక్కువ పెరిగి లక్ష రూపాయలు చేశారు. రు. 30 వేల నుంచి మూడు రెట్లు పెంచినప్పుడు దీనిని అలాగే పెంచాలి. లేకపోతే 20 వేల మాదిరిగానే రు. 30 వేలలో కూడా నాలుగవవంతు పెంచాలి. రు. 20 వేల నుంచి రు. 60 వేల దాకా వుండాలి. అలా లేకుండా 25 వేలు ఎందుకు చేశారు? ఈ పెంచిన పద్ధతిని సరైనది కాదు. కోర్టులకు జూరిస్‌డిక్షన్ పెంచిన దానిని మేము కాంట్రడిక్ట్ చేయడం లేదు. దీనిని ఆలోచించి సరైన పద్ధతిలో చూడమని కోరుతున్నాను.

(శ్రీ) సి ఆంధ్రరావు:— జూరిస్‌డిక్షను విలువ పెంచాలన్న దానిలో ధర్మారావుగారు కొన్ని అమెండ్‌మెంట్స్ సబ్‌స్ట్ చేశారు. దీనిలో రు. 25 వేలకు బదులు రు. 50 వేలు చేయమని చెప్పారు. రామకృష్ణరావుగారు మాట్లాడుతూ

1987 సం. ఆంధ్రప్రదేశ్ సివిల్ న్యాయ స్థానాల (సవరణ) బిల్లు.
(1987 సం. పు 71 సెం. ఎల్. ఎ. బిల్లు).
(ఆమోదించబడినది.)

జిల్లా కోర్టులు అప్పిలేట్ జూరిస్‌డిక్షన్ రు. 30 వేల నుంచి లక్ష రూపాయలు చేసినప్పుడు అదే పద్ధతిలో రు. 20 వేల నుంచి రు. 25 వేలు చేయడం ఏమి సమంజసం. రూపాయి విలువ పడిపోయినప్పుడు దానిని కూడా ప్రపోర్షనేట్‌గా పెంచాలని వారు చెప్పడం జరిగింది. రామకృష్ణారావు గారు చెప్పిన అమెండ్‌మెంట్‌ను దృష్టిలో పెట్టుకొని దీనిని ఆఫీషియల్ అమెండ్‌మెంట్‌గా మునిసిఫ్ కోర్టు జూరిస్‌డిక్షన్ రు. 50 వేలకు పెంచడానికి ప్రభుత్వ పరంగా మేము ఒప్పుకోవడం జరుగుతుంది రు. 30 వేలకు బదులు ఒక లక్ష రూపాయలు అప్పిలేట్ జూరిస్‌డిక్షన్ డిస్ట్రిక్ట్ కోర్టుకు యివ్వడం చాలా ఎక్కువ అని సభ్యులు అభిప్రాయపడ్డారు. కాని ప్రతి సంవత్సరం ఇన్‌ఫ్లేషన్ 10 శాతం పెరుగుతూ రూపాయి విలువ 10 శాతం పడిపోయే పద్ధతి చూస్తే ఎన్నడో పెట్టిన రు. 30 వేలను లక్ష రూపాయలు చేయడంలో తప్పులేదు. అప్పుడే శ్రీరాములుగారు మాట్లాడుతూ ఒక చిన్న అప్పీల్ చేస్తే ఆరు సంవత్సరాల దాకా మోటర్ వెహికల్ యాక్టుకు సంబంధించిన అప్పీల్స్ డిస్‌పోజ్ కావడం లేదని అన్నారు. కేసులు త్వరగా పరిష్కారం అయ్యే అవకాశం వుంటుంది గనుక రు. 30 వేల నుంచి లక్ష రూపాయలని ప్రభుత్వ పరంగా అమెండ్‌మెంట్ చేయబడ్డదో దానిని ఒప్పుకోవాలని సభ్యులకు మనవి చేస్తున్నాను. మరి స్మాల్ కాజ్ జూరిస్‌డిక్షన్ విషయం వచ్చినప్పుడు మొన్న ప్రభుత్వ పరంగా అమెండ్‌మెంట్ ప్రవేశపెట్టబడింది. సబ్ కోర్టు పరిధి రూ. 2,500 నుంచి రూ. 5,000 వరకు పెంచడానికి మేము అమెండ్‌మెంట్ పెట్టినప్పుడు ప్రతిపక్ష సభ్యులు కొంత మంది రూపాయి విలువ బాగా పడిపోయింది గనుక రూ. 10 వేల వరకు అమెండ్‌మెంట్ చేసి దాన్ని స్మాల్ కాజ్ జూరిస్‌డిక్షన్ క్రింద జిల్లా కోర్టుకు రూ. 10 వేలు యివ్వాలని కోరినప్పుడు మంచిదని దానిని ఆమోదించడం జరిగింది స్మాల్ కాజెస్ కోర్టులు ఇప్పుడు జిల్లా కోర్టు వారి జూరిస్‌డిక్షన్ రూ. 10 వేలని చెప్పి ఇదివరకు చానికి సవరణ జరిగిపోయింది. ఆ సవరణకు అనుగుణంగానే కరస్పాండింగ్ అమెండ్‌మెంట్ సివిల్ కోర్టు యాక్టులో తీసుకోబడ్డది. అందుకొరకు స్మాల్ కాజెస్ కోర్టు అమెండ్‌మెంట్ ఎప్పుడయితే రూ. 10 వేలు అని నిర్ణయం జరిగిందో ఈ కరస్పాండింగ్ అమెండ్‌మెంట్‌లో ఇప్పుడు అభ్యంతరం తెలుపవలసిన అవసరం లేదు. ఎందుకంటే ఇది ఇదివరకే అమెండ్‌మెంట్ అయింది. దానిలో క్యారీఔట్ చేయడానికి అమెండ్‌మెంట్ జరుగుతుంది. కాలానికి అనుగుణంగా తరిగిపోయిన రూపాయి విలువకు అనుగుణంగా ఈ కోర్టు జూరిస్‌డిక్షన్ పెంచబడింది. అందుకొరకు ప్రభుత్వపరంగా ప్రవేశపెట్టబడిన ఈ అమెండ్‌మెంట్‌ను ఆమోదించవలసిందిగా కోరుతున్నాను. ఇంకా కొన్ని వేరే విషయాలు కూడా సభ్యులు చెప్పడం జరిగింది. ఈ అమెండ్‌మెంట్స్‌తోటి దానికి సంబంధం లేదనుకొంటే జనరల్ డిస్కషన్ బడ్జెట్‌లో డిస్కస్ చేసినట్లు సాధారణ అడ్మినిస్ట్రేషన్ విషయంగా వారు కొన్ని విషయాలు

1987 సం. ఆంధ్ర ప్రదేశ సివిల్ న్యాయ స్థానాల (నవరణ) బిల్లు.
(1987 సం. వు. 71 నెం. ఎల్. ఎ. బిల్లు)
(ఆమోదించబడినది).

చెప్పారు. ధర్మారావుగారికి తెలుసు—హైకోర్టు బెంచెస్ పెట్టాలని ప్రభుత్వం అనుకొంటేనే కాదు. దానికి సుప్రీంకోర్టు కూడా ఒప్పుకోవలసి వుంటుంది. అలాగే డిస్ట్రిక్టు కోర్టులు, జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో చాలా వరకు వున్నాయి. వేరే చోట్ల కావాలంటే హైకోర్టులో కరస్పాండెన్స్ చేసినా కానీ చాలా వరకు వాళ్ళు జిల్లా హెడ్ క్వార్టర్స్ నుంచి వేరే చోటికి జిల్లా కోర్టులను అడిషనల్ కోర్టుగా మార్చడానికి కూడా వాళ్ళు ఒప్పుకోకపోవడం వల్ల కొన్ని మేము అనుకొన్న పద్ధతిలో చేయలేకపోతున్నాము. ఇంకా కొన్ని వేరే విషయాలు చెప్పారు. అమినిటీస్ కొన్ని యివ్వాలని, కన్వేయన్స్ అలవెన్స్ యివ్వాలని వారు చెప్పడం జరిగింది. ఇవన్నీ పరిశీలించడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

ఈక ఆఫీసర్స్ విషయం వచ్చినప్పుడు రోష్టర్ సిస్టమ్ పాటించడం లేదని శ్రీరాములుగారు చెప్పారు ఈ రోష్టర్ సిస్టమ్ రాష్ట్రం అంతటా చూసి చేయమని హైకోర్టు తీర్పు కూడా వుంది. హైకోర్టు నిర్ణయం ప్రకారం బి.సి., ఎస్.సి. ఎస్.టి. రిజర్వేషన్స్ రూల్స్‌కు అనుగుణంగానే స్టేట్ మొత్తాన్ని ప్రాతిపదికగా తీసుకొని చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. అయినా ఈ రోష్టర్ సిస్టమ్ కానీ, అమినిటీస్ పెంచడం కానీ జిల్లా కోర్టులు కొత్త చోట్ల పెట్టడం కానీ, హైకోర్టు బెంచెస్ గుంటూరులో పెట్టాలన్నా, ఇంకా నాలుగు చోట్ల పెట్టాలన్నా కానీ ఈ అమెండ్‌మెంట్‌తో అంత సంబంధం లేదు. ఈ అమెండ్‌మెంట్‌ను ఏ మాత్రం ఆబ్జక్షన్స్ లేకుండా ఒప్పుకోవాలని వారిని కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీరాములు :—అసిస్టెంట్ జి.పి. లకు సాలరీస్ లేవు.

శ్రీ సి. ఆనందరావు :—సబ్‌కోర్టులో వున్న ఎ.జి.పి.లకు జీతం వున్నది. మున్సిఫ్ కోర్టులో వున్న వారికి జీతం లేదు. ప్రయివేట్ అడ్వకేట్సుకు రూల్సు ప్రకారంగా ఎలా ఫీజు ఇవ్వబడుతుందో మునిసిఫ్ కోర్టులో వున్న ఎ.జి.పి. లకు కూడా అదే రూల్సు ప్రకారంగా ఫీజు చెల్లించబడుతుంది. వారు ఫిక్స్‌డ్ సాలరీ మీద లేరు గనుక జీతం అనే సమస్య రాదు. వారు అడ్వకేట్సుగనే పని చేస్తారు.

శ్రీ వి. శ్రీరాములు :—సబ్‌కోర్టు జడ్జెస్‌కు సాలరీస్ ఇస్తున్నారు. కేసెస్ వారీగా ఫీజు ఇస్తున్నారు గదా. మరి ఈ డిఫరెన్సు ఏమిటి ?

శ్రీ సి. ఆనందరావు :—డిస్ట్రిక్టు కోర్టులలో వున్న పి.పి., జి.పి. లకు సబ్ కోర్టులో వున్న జె.జి.పి లకు సాలరీస్ ఫిక్సు చేయబడ్డాయి.

శ్రీ వి. శ్రీరాములు :—వాళ్ళకు రు. 3,000 లు వుంటే, వీళ్ళకు 1,500 లు, రు. 2,000 లు చేయండి.

శ్రీ సి. ఆనందరావు :—కేసు వైజు ఫీజు యివ్వడంలేదు.

1987 సం. ఆంధ్రప్రదేశ్ సివిల్ న్యాయ స్థానాల (సవరణ) బిల్లు.
(1987 సం. వు 71 నెం. ఎల్. ఎ. బిల్లు)
(ఆమోదించబడినది).

శ్రీ వి. శ్రీరాములు :—వీళ్లకు ఇస్తున్నారు, వాళ్లకు ఇస్తున్నారు. మరల సారీస్ ఎక్స్‌ట్రా ఇస్తున్నారు.

శ్రీ సి. ఆనందరావు :—వీళ్ళకు డబ్బు తక్కువ అవుతుందనే లెక్క కొద్ది ఏదో అప్పుడు నిర్ణయం చేసినారు, అది మళ్ళీ సమీక్ష జరుగుతూ వున్నది.

శ్రీ వి. శ్రీరాములు :—45 మంది లా ఆఫీసర్ల అపాయింట్‌మెంట్ విషయంలో బి.సి., ఎస్.సి., ఎస్.టి. లకు రిజర్వేషన్‌ను పాటించడం లేదు. ఒక సారి రిపోర్టు తెప్పించుకుని చూసి అలా జరగకుండా చర్యలు తీసుకోవాలి.

శ్రీ సి. ఆనందరావు :—తప్పకుండా ఏమయినా పొరపాట్లు వుంటే పరిశీలిస్తాము.

శ్రీమతి ఇ. వరలక్ష్మి :—గౌరవనీయ మంత్రివర్యులు న్యాయ పరిపాలనా శాఖ మంత్రి మాట్లాడింది చాలా సమంజసంగానే వున్నది. మా తాడేపల్లిగూడెం తాలూకాలో ఫస్ట్‌క్లాస్, సెకెండ్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులు సబ్‌కోర్టులు ఎప్పుడో 10-30 ఉ.
పూర్వం కట్టిన బిల్డింగ్‌లలో వున్నవి. ఆ బిల్డింగ్‌లు డిప్ క్వాలిటై అయి సుమారుగా 4,5 సంవత్సరములు అవుతుంది. ఆ బిల్డింగ్‌లు కట్టమని 1988 వ సంవత్సరము నుండి అడగడం జరుగుతున్నది. ఆబ్జర్వింగ్‌లు కట్టే ప్రతిపాదన వుందని చెప్పడం జరిగింది. కొంత గ్రాంట్ కూడా శాంక్షన్ చేశారు. వి.వి. చౌదరిగారు శంకుస్థాపన చేశారు, కానీ ఈ రోజువరకు బిల్డింగులు కట్టకపోవడంతో అద్దె బిల్డింగ్‌లలో కోర్టులు వుండడం చాలా హాస్యాస్పదంగావున్నది. ఎన్నోసార్లు రిమైండర్స్ ఇచ్చాము. ఆ బిల్డింగ్‌లు కట్టే ప్రతిపాదన వుందా, లేదా ? జడ్జీలకు క్వార్టర్స్ కానీ, అక్కడ కావలసిన సిబ్బందిని కానీ, వెహికల్స్‌ను కానీ ఈ రకమైన వసతులను ఏర్పాటు చేయదలచుకొన్నారా, లేదా ?

శ్రీ సి. ఆనందరావు :—డబ్బు శాంక్షన్ చేశాము. బిల్డింగులు ఎందుకు త్వరగా కట్టడం లేదో పి.డబ్ల్యు.డి. మినిష్టరు రాంనారాయణరెడ్డి గారు కాబట్టి వారిని అడగాలి. మీ ఆవేదన తెలిసింది. అసలు ఏడవ పంచవర్ష ప్రణాళికలో 5.30 సా
హైకోర్టుకు డబ్బు యివ్వబడింది— నాలుగుకోట్ల రూపాయలు కోర్టు బిల్డింగ్సు కొరకు యివ్వబడింది—అయితే శాంక్షన్ చేసేది వారు. మీరు చెప్పిన దాని పరికారం శాంక్షను అయింది. దాని తరువాత ఫౌండేషను స్టోన్ వేయడం జరిగింది. ఫౌండేషను స్టోన్ వేసిన తరువాత పి.డబ్ల్యు.డి ఆర్. అండ్ బి. వారు బిల్డింగు వర్కు కొవర్ చేస్తారు. ఆలస్యం ఎందుకు జరుగుతుందో నేను తెలుసుకొని తొందరగా చేయించడానికి ప్రయత్నం చేస్తాను.

1987 సం. ఆంధ్ర ప్రదేశ సివిల్ న్యాయ స్థానాల (సవరణ) బిల్లు.
(1987 సం. వు. 71 నెం. ఎల్. ఎ. బిల్లు).
(ఆమోదించబడినది).

Chairman :—The question is :

"That the Andhra Pradesh Civil Courts (Amendment) Bill, 1987 be taken into consideration."

The motion was adopted and the Bill was considered.

Clause–2

Chairman :—There is an amendment.

Sri A. Dharma Rao :—Sir, I beg to move :

"In Clause 2 for the words "rupees twenty five thousand" substitute the words "rupees fifty thousand"'

Chairman :—Amendment moved.

Sri C. Ananda Rao :—I request you to take it as official amendment.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :— లక్ష రూపాయలు వుంచే యిబ్బంది ఏమిటి ? అప్పుడు మీరు చెప్పిన దాని ప్రకారము మనీ వ్యాల్యూ పడిపోయిన సందర్భములో . . . . . .

శ్రీ సి. ఆనంద రావు :— అమెండుమెంటు ఒప్పుకున్నాము.

Chairman :—The question is :

"In Clause 2 for the words "rupees twenty five thousand" substitute the words "rupees fifty thousand".

The amendment was carried.

Chairman :—The question is :

"That Clause 2 as amended do stand part of the Bill".

(Pause)

The motion was adopted and Clause 2 as amended was added to the Bill.

Clauses-3 to 5

Chairman :—There are no amendments to Clauses 3 to 5.

The question is :

"That Clauses 3 to 5 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 3 to 5 were added to the Bill.

CLAUSE 6

Chairman :—For Clause 6 there is an official amendment.

Sri C. Ananda Rao :—Sir, I beg to move:

For Clause 6 substitute the following :—

"Amendment of Section. 24

6. In section 24 of the principal Act,—

(a) in clause (i) for the words "two thousand and five hundred rupees" the words "ten thousand rupees" shall be substituted;

(b) in cluase (ii) for the words "one thousand rupees", the words "four thousand rupees" shall be substituted".

Chairman:—Amendment moved.

The question is :

For Clause 6 substitute the following:—

"Amendment of Section 24

6. In Section 24 of the prinicipal Act,—

(a) in clause (i) for the words "two thousand and five hundred rupees", the words "ten thousand rupees" shall be substituted;

(b) in clause (ii) for the words "one thousand rupees", the words "four thousand rupees" shall be substituted".

(Pause)

The amendment was carried.

Chairman :—The question is:

"That clause 6 as amended do stand part of the Bill".

(Pause)

The motion was adopted and Clause 6 as amended was added to the Bill.

Clause 1

Chairman :—For Clause 1 there is an official amendment.

1987 సం. ఆంధ్ర ప్రదేశ్ సివిల్ న్యాయ సాధనాల (సవరణ) బిల్లు.
(1987 సం. వు. 71 సెం. ఎల్.ఎ. బిల్లు.)
(ఆమోదింపబడినది).

Sri C. Ananda Rao:—Sir, I beg to move.

"In Clause 1 for "1987" substitute "1989".

Chairmain:— Amendment moved:—

The Question is:

"In Clause 1 for "1987" substitute "1989".

The amendment was carred.

Chairman:—The Question is :

"That clause 1, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 1, as amended was added to the Bill.

ENACTING FORMULA

Chairman:—There is an official amendment.

Sri C. Ananda Rao:—Sir, I beg to move :

" In the Enacting Formula for "Thirty eighth year" substitute " Fortieth year"

Chairman:— Amendment moved.

The question is :

"In the Enacting Formula for "Thirty eighth year" substitute "Fortieth year".

(Pause)

The amendment was carried.

Chairman:—The question is :

"That the Enacting Formula, as amended, do stand part of the Bill".

(Pause)

The motion was adopted and the Enacting Formula, as amended, was added to the Bill.

Long Title

Chairman:—There are no amendments to Long Title.

The question is :

" That the Long Title do stand part of the Bill".

(Pause)

The motion was adopted and the Long Title was added to the Bill.

1987 సం. ఆంధ్ర ప్రదేశ్ సివిల్ న్యాయ స్థానాముల (సవరణ) బిల్లు.
(1987 సం. 71 నెం. ఎక్. ఎ. బిల్లు)
(ఆమోదింపబడినది).

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—అధ్యక్షా, ఈ సందర్భములో ఒక మాట బిల్లు సంబంధం కాదు. అయితే యిది న్యాయ వ్యవహారాలకు సంబంధమే. నల్లగొండ జిల్లా దామన్నపేటలో మున్సిఫ్ కోర్టు నాలు గెదు మాసాలుగా నడవడం లేదు. ప్రభుత్వ దృష్టికి వచ్చిందో లేదో, కోర్టు నడవడం లేదు. జనం చాలా యిబ్బంది పడుతున్నారు. ఆ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? దాని గురించి ప్రభుత్వం ఏమైనా చర్య తీసుకుంటుందా?

శ్రీ సి. ఆనందరావు:—మున్సిఫ్ మేజిస్ట్రేటు పోస్టింగ్ లేక జరుగుత లేదా, కారణం చెప్పలేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— మున్సిఫ్ మేజిస్ట్రేటు అక్కడ వున్నాడు. ఆయన ఏవో కొన్ని యిబ్బందులు పెడుతున్నాడు, అయితే పరిస్థితి బాగా లేదు. లాయర్సు అందరు కూడా సమ్మె చేస్తున్నారు నాలుగు మాసాలుగా....

శ్రీ సి. ఆనందరావు:—హైకోర్టు దృష్టికి తీసుకు పస్తాను.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:—హైకోర్టు దృష్టికి తీసుకు వచ్చారు, అన్ని జరిగాయి. ఎందుకు అది ఆగిపోయిందో కొంత న్యాయ శాఖ ఏమైనా జోక్యం కల్పించుకుంటుందా? దానికో అవకాశం వుందో లేదో దయచేసి పరిశీలించండి

శ్రీ సి. ఆనందరావు:—పరిశీలిస్తాము.

శ్రీ ఎ. ధర్మారావు: అధ్యక్షా, బిల్లు పరిశీలము ప్రోస్పెక్టివ్‌గా కనబడుతున్నది. అయినా యిది ప్రోస్పెక్టివా, రెట్రో స్పెక్టివా? ఇది పెండింగ్ వాటికి అప్లయి అవుతుందా, లేదా? ఒక్కొక్కసారి లిటిగేషను సాగుతూ వుంటుంది. కొత్తగా యిన్‌స్టిట్యూట్ చేసే వారికి మాత్రమే యీ అమెండుమెంటు అప్లయి అవుతుంది పరిస్థితం పెండింగ్‌లో వున్న వాటికి యిది అప్లయి కాదని మినిస్టరు గారు క్లారిఫై చేస్తే యిజీగా వుంటుంది.

శ్రీ సి. ఆనందరావు — అది అవసరం లేదు. ఎందుకంటే యిదివరకే సివిల్ కోర్టుస్ అమెండుమెంటు తరువాత హైకోర్టు పుల్ బెంచి డిసిషను కూడ అయింది. Pecuniary jurisdiction as on the date of the institution ఎంత వుంటుందో దానినిబట్టే డిస్పోజల్—అదే కాదు. అపీలు రిజర్డర్ అపీలు కూడ ఆ రేటును బట్టి వుంటుంది. వెస్టెడ్ రైట్. అందుకని బాధ అక్కర్లేదు. ఇంతవరకు డిసిషన్సు వున్నవి.

Sri A. Dharma Rao:—Law is established in that respect.

Sri C. Ananda Rao:—Already Law is established.

1988 సం. ఆంధ్ర ప్రదేశ సహకార సంఘముల (సవరణ) బిల్లు.
(1989 సం.వు 19 నెం. ఎల్ ఎ. బిల్లు).
(ఆమోదింపబడినది).

Sri C. Ananda Rao:—Sir, I beg to move:

"That the Andhra Pradesh Civil Courts (Amendment) Bill, 1987 be passed".

Chairman:—Motion moved. The question is :

"That the Andhra Pradesh Civil Courts (Amendment) Bill, 1987 be passed".

The motion was adopted and the Bill was passed.

1988 సంవత్సరపు ఆంధ్రప్రదేశ సహకార సంఘముల (సవరణ) బిల్లు

(1989 సంవత్సరపు 19 నెం. ఎల్.ఎ. బిల్లు)

Sri G. Surya Rao:—Sir, I beg to move :

"That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1989, be taken into consideration".

Chairman:—Motion moved.

శ్రీ ఎ. ధర్మారావు:—అధ్యక్షా, కోఆపరేటివ్ సొసైటీస్ యాక్టును ఇప్పుడు ప్రపోజ్ చేసిన బిల్లు మూడు సంవత్సరాల నుండి అయిదు సంవత్సరాలకు టర్మ్ పొడిగించడానికి వుద్దేశించబడింది—ఫర్ ఆల్ కోఆపరేటివ్ ఇనిస్టిట్యూషన్స్, ఎలక్టెడ్ బాడీస్‌కు—దీనిని గత ప్రభుత్వం వర్కింగ్ చేసి యీ ప్రభుత్వం వచ్చేనాటికి ఆ ప్రపోజల్ పెండింగ్‌లో వుంటే దానిని యాక్సెప్టు చేయము అని త్రోసిపుచ్చే అప్పుడున్న బాడీస్‌ను మూడు సంవత్సరాలతో రద్దు చేసి చాలా కాలము స్పెషల్ ఆఫీసర్సును అట్టి పెట్టారు. తరువాత ఎలక్షన్సు పెట్టబోయే ముందు యీ కోఆపరేటివ్ యాక్టుకు కొన్ని మేజర్ అమెండుమెంట్సు తీసుకువచ్చినప్పుడు సెలక్టు కమిటీని వేస్తే, ఆ సెలక్టు కమిటీలో స్వర్గీయ అమరనాథరెడ్డిగారు నేను కూడ మెంబర్సుగా వున్నాము. రామకృష్ణుడుగారు మంత్రిగా వుండి ప్రిసైడ్ చేసి కండక్టు చేశారు. అప్పుడు అయిదు సంవత్సరాలు చేయడానికి పర్స్వేడ్ చేశాము. ఎలక్షన్సు పెట్టబోయే ముందు మేజరు అమెండుమెంట్సు వెడుతున్నారు గాబట్టి మూడు సంవత్సరాలు పెట్టుదాం — ఎక్కువ శ్రమతో కూడుకున్నదని చెప్పి—అయిదు సంవత్సరాలు చేయమంటే అప్పట్లో యీ ప్రభుత్వం ఒప్పుకోలేదు. చర్చకు వచ్చిన తరువాత ఆలోచిస్తాము అని అన్నారు. ఎమెండ్‌మెంట్ పెట్టేప్పుడు ఆలోచించకుండా తరువాత ఆలోచించడం ఏమిటి? — అంటే బాట వేశారు. ఇటువంటి ఎమెండ్‌మెంట్ ఎప్పుడు చర్చకు ముందు ఉండాలి గాని తరువాత కాదు, వారి టరమ్ మూడేళ్లో, అయిదేళ్లో ముందే చెప్పాలి. అది అయ్యే

5-40 గం.
సాయత్రం.

1988 సం. ఆంధ్ర ప్రదేశ్ సహకార సంఘముల (సవరణ) బిల్లు.
(1989 సం.వు. 19 నెం. ఎల్.ఎ. బిల్లు).
(ఆమోదింపబడినది).

వరకు వారిని ఉంచాలి. అప్పుడు మేము అయిదేళ్లంచే ఒప్పుకోలేదు. మూడేళ్లే అన్నారు. వారికి ఎక్కువ స్థానాలు వచ్చాయి కాబట్టి అయిదేళ్లకు ఎమెండ్ మెంట్ తో ముందుకు వచ్చారు – అది ఫేయిర్ కాదు. వారికి మూడేళ్ల టరమ్ అయిపోనివ్వండి, వచ్చే ఎన్నికలకు అయిదేళ్లు పెట్టుకోండి, లేకపోతే ఆన్ డ్యూ ఎడ్వాంటేజి తీసుకుని పెట్టుకున్నట్లు అవుతుంది. అప్పుడు మేము చేసిన ప్రతిపాదన ఒప్పుకోలేదు, మెజారిటీ స్థానాలు వచ్చాయి కాబట్టి ఇప్పుడు అయిదేళ్ళుగా పెంచుతున్నారు. విత్ రిగార్డ్ టు ఫ్యూచర్ అనండి –ఎగ్జిస్టింగ్ వాటికి కాదని చెప్పమనండి మాకు అభ్యంతరం లేదు.

శ్రీ కె. ప్రభాకరరావు:—మూడు సంవత్సరాల నుంచి అయిదు సంవత్సరాలకు పెంచవలసిన అవసరం ఏమి వచ్చింది మంత్రిని చెప్పమనండి.

చైర్మన్:—ప్రజా సంస్థలు అన్నింటికి అయిదేళ్ళు ఉన్నాయని పెట్టి ఉంటారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—అధ్యక్షా, ఈ ఎన్నికలకు డైరక్టుగా జరిగాయి, ఇన్ డైరక్టు ఎన్నికలు కాదు. అయిదేళ్ళు ఉండడంలో తప్పులేదు. కానీ రెండవ సవరణ సింగిల్ మెజారిటీ పోయి 2/3 మెజారిటీ అనేది అవసరం లేదనిపిస్తున్నది. మేనేజిమెంట్ను దింపే అవకాశం లేదు. ఎవరికోసం పెట్టారు? వైస్ ప్రెసిడెంట్ను దింపడానికి అది ఇప్పుడు ఆరవ వేలు క్రింద ఉంది – ప్రెసిడెంట్ ఎప్పుడు పోతాడా అని చూస్తూ ఉంటాడు. దీని కోసం ఎమెండ్ మెంట్ ఎందుకు తెస్తున్నారో తెలియడం లేదు. ఈ సొసైటీల ఫంక్షనింగ్ జాగ్రత్తగా ఉండేట్లు చూడండి. ఈ అసెంబ్లీలోనే చాలాసార్లు సెంట్రల్ బ్యాంకులు పనిచేస్తున్న తీరు, సొసైటీలు పనిచేస్తున్న తీరు, వాటిలో జరుగుతున్న అవకతవకలు, అవినీతి ఇక్కడ ఎన్నోసార్లు ప్రశ్నల ద్వారా దృష్టికి తేవడం జరిగింది. వాటికి ప్రభుత్వం ఇస్తున్న జవాబులు చూస్తుంటే హాస్యాస్పదకరంగా ఉంటున్నాయి–మేము వాస్తవాము, ఫలానా తీసుకుంటున్నారు అని ఉంటుంది. ఎక్కడైతే మిస్ అప్రాప్రియేషన్ జరిగిందో తక్షణం వాడి అస్తులు జప్తు చేసే ఎమెండ్ మెంట్ ఎందుకు తీసుకురారు? ఆ మిస్ అప్రాప్రియేషన్ అరికట్టే విధంగా చూడాలి. క్రెడిట్ సొసైటీలు రైతాంగం కోసం పెడుతున్నారు. రైతాంగానికి వారికి ఉన్న రాజకీయ అభిప్రాయాలతో నిమిత్తం లేకుండా అందరికి సమానంగా ఇచ్చే విధంగా చూడాలి. తద్భిన్నంగా నడిచే వారిపై చర్య తీసుకోవాలి. ఏ ప్రభుత్వం అయినా ఏ పార్టీకి సంబంధించిన రైతులనైనా అందర్ని ఒకే పద్ధతిలో ట్రీట్ చేయాలి. చాలాచోట్ల ఇలా జరగడం లేదు–రాజకీయంగా డిస్క్రిమినేట్ చేయడం జరుగుతున్నది. అలాంటిది జరగకుండా చూడవలసిన అవసరం ఉంది. సొసైటీలలో బ్యాంకులలోకూడా అట్లా జరుగుతున్నది. సింగిల్ విండో చేసినందువల్ల వచ్చిన ప్రయోజనం ఏమీ నాకు

1988 సం. ఆంధ్ర ప్రదేశ్ సహకార సంఘముల (సవరణ) బిల్లు.
(1989 సం.పు 19 నెం. ఎల్.ఎ.బిల్లు)
(ఆమోదింపబడినది).

కనిపించడం లేదు. అన్ని అప్పులు ఒకేచోట ఇస్తారని చెప్పారు. కానీ అలా ఏమీ జరగడం లేదు. దీనిసూపర్ వైజర్ దానికి ఉన్నాడు వ్యవస్థ పరిపాలన జరుగుతున్నది. మీడియమ్ టర్మ్ లోన్స్ లాంగ్ టర్మ్ లోన్స్ చాలా తక్కువ ఇస్తున్నారు-రైతులకు సరిపోయేట్లు లేవు. ఇప్పటికి సహకార రుణాలు తగినంతగా లభించడం లేదు. వరదలు వచ్చిన పాపంతాలో వెంటనే రీషెడ్యూల్ చేసి, కొత్త అప్పులు ఇచ్చే పద్ధతి రావాలన్నారు-ఎక్కడ కేశారు? కృష్ణాలో చేశారు, పశ్చిమ గోదావరిలో చేశారు, ఇంక ఎక్కడ చేశారు చెప్పండి? వెంటనే రీషెడ్యూల్స్ చేయకపోతే ఈలోగా పంటకాలం అయిపోతుంది. వారికి రుణాలు తీర్చాలంటే సమస్య అవుతుంది. ఖరీఫ్ లోన్ ఇస్తే, మే నెలలో అప్పు పెడితే, జూన్, జూలై నెలలలో ఎరువులు కొనుక్కొని నాట్లు వేసుకోవాడు. ఇప్పుడు డబ్బులు ఇవ్వమంటే ఫ్రీ కంపోనెంట్ తీసుకోమంటారు. వారికి అవసరమైన ఎరువులు వారి దగ్గిర ఉండవు. ఈ పద్ధతులు అన్నీ కూడా మార్చవలసిన అవసరం ఉంది. అవి అన్నీ మార్చకుండా సింగిల్ విండో పెట్టామంటే రైతులకు ఉపయోగం కానీ పరిస్థితి ఉంది. కర్షక పరిషత్తు ద్వారా అయిదున్నర శాతం వడ్డీ రాయితీ ఇప్పిస్తామని ఉదయం చెప్పారు. కర్షక పరిషత్తుకు స్టాఫ్ లేరు, ఒక అధికారిని పెడితే, పర్సన్ ఇన్‌చార్జి ఏమి చేస్తాడు, ఆయన ద్వారా అందరికీ ఇస్తామంటే సాధ్యం కాదు. ఏ పద్ధతి ఆలోచిస్తారో ఆలోచించి త్వరలో వారికి అందేట్లు చూడాలి-త్వరలో పరిష్కరించేట్లు చూడాలని కోరుతున్నాను. ఈ బిల్లును బలపరుస్తున్నాను-కొద్ది మారిస్తే బాగుంటుంది.

శ్రీ సి. విఠల్ రెడ్డి:-జిల్లా సహకార మార్కెటింగ్ సంఘాల నిధుల దుర్వినియోగం విషయం నియమించిన శాసన సభా సంఘం సూచనల మేరకు మూడు సంవత్సరాల నుంచి అయిదు సంవత్సరాలకు పొడిగించమని రికమండ్ చేశారని పొడిగిస్తున్నామని చెప్పారు. నేను కూడా ఆ సభా సంఘంలో సభ్యుడిని. సుమారు 450 పేజీల రిపోర్టు వారిసారు. దానిలో నిర్మాణాత్మకమైన సూచనలు కూడా చేశారు. ఆ నిర్మాణాత్మకమైన సూచనలు పక్కకు పెట్టి ఈ ఒక్కటి మాత్రం తీసుకున్నారు-మూడు సంవత్సరాల నుంచి అయిదు సంవత్సరాలకు పెంచే విషయం మాత్రం తీసుకున్నారు

5-50 గం. పాయంత్రం

ఈ ఒక సూచన తీసుకున్నారు. ఇది గవర్నమెంటుకు సులభం అయిందని భావించి తీసుకోవడం జరిగింది. దీనిని మేము సూత్రప్రాయంగా వ్యతిరేకించడం లేదు. సొసైటీలు పరిస్థితి చూసినా, గతంలో కూడా చూసినా జిల్లా మార్కెటింగ్ సొసైటీలు, ఆహరణ, దుర్వినియోగం రూ. 22 కోట్లకు పెరిగింది. దీనిని రాబట్టడానికి సూచనలు చేశాము. రెండు సంవత్సరములు అయింది. ఇంతవరకు చర్యలు లేవు. చట్టంలో యివ్వాల్సిన అధికారం ఉంది. అనితిని నిర్మూలించడానికి, దుర్వినియోగం

1988 సం. ఆంధ్ర ప్రదేశ్ సహకార సంఘముల (సవరణ) బిల్లు.
(1989 సం.వు. 19 నెం. ఎల్.ఎ. బిల్లు).
(ఆమోదింపబడినది).

అరికట్టడానికి, అవినీతికి పాల్పడిన వారిని శిక్షించవలసిన అవసరం యెంతో ఉంది. ఇంతవరకు ప్రభుత్వం ఆ మార్గంలోకి ప్రవేశించలేదు. ఎవరయితే యీ సింగిల్ విండో పద్ధతిని ప్రవేశపెట్టినారో వారు యిది వ్యవసాయ రంగానికి ప్రధానం అయిందని చెప్పినారు. కోఆపరేటివ్ మినిష్టరుగారు యీ చట్టం పాస్ అయ్యే ప్పుడు చెప్పినారు కాని యీ సింగిల్ విండో వచ్చిన తర్వాత వ్యవసాయ శాఖ వారి యే కార్యక్రమం లేదు. ఆ అధికారులకు యే పని చేయాలో తెలియడం లేదు. సింగిల్ విండో, రైతులకు విత్తనాలు సప్లయి చేసే బాధ్యత కూడా అప్పగించినారు. కాని రైతులకు విత్తనాలు సప్లయి చేస్తున్నారా? సహకార సంఘాలు సప్లయి చేయడం లేదు. అదే విధంగా పరపతి గురించి చూస్తే పరపతిని యే సొసైటీలు కార్యక్రమం నిర్వహిస్తున్నవో అర్థం కావడం లేదు. పరపతి గురించి చూస్తే అధికంగా సొసైటీలు దివాళా తీసినాయి. లోన్ యివ్వడంలేదు. రైతులకు పరపతి యివ్వడం లేదు అన్ని సహకార సంఘాలు, భూమి అభివృద్ధి బ్యాంకులు కలిసి ఒక బృహత్తర కార్యక్రమం భారతదేశంలో బ్రహ్మాండంగా యేర్పాటు చేయబోతున్నామని, యిది ఆదర్శప్రాయంగా మార్గదర్శకంగా ఉంటుందని అసెంబ్లీలో పెద్ద ఉపన్యాసం యిచ్చి చట్టాన్ని పెడితే అప్పుడు మా పార్టీ వైపు నుంచి దీనిని బలపరచినాము. చివరకు బృహత్తర కార్యక్రమం పోయి 1, 2 తప్ప మొత్తం సొసైటీలన్నీ దివాళా తీసినాయి. పరపతి లేదు. ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవు సొసైటీలకు రైతులకు అప్పు యిచ్చే పరిస్థితి లేదు. ఈ సింగిల్ విండో నిర్మాణం జరిగినప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో సభ్యత్వం 1 కోటి 50 లక్షలకు పెరిగింది. కాని కొత్త సభ్యులకు యెక్కడయినా అప్పు యిచ్చినారా? మీరు యింతమంది సభ్యులను యెందుకు చూపించినారు. అర్హత ఉన్న అర్హత లేని సభ్యుల సంఖ్య 1 కోటి 50 లక్షలకు పైరిగింది. మీరు యీ క్రొత్త సభ్యులకు యీ పరపతి యిచ్చినారు. ఈ అవినీతి పోతుందని అనుకున్నాము. ఈ సొసైటీలు అన్యాక్రాంతానికి కూడా లోను అయినాయి. తరువాత అపహరణ కూడా జరుగుతోంది. ప్రతి రోజూ అసెంబ్లీలో యీ సొసైటీల కార్యక్రమం చూస్తే అవినీతికి సంబంధించి విషయాలు వస్తున్నాయి. దీనికి మంత్రిగారు సమాధానం చెబుతూ అలసిపోతున్నారు. ఎంతో అవినీతి జరుగుతోంది. దీనికి హౌస్ కమిటీ వేసినప్పుడు యీ అవినీతిని నిర్మూలించడానికి యెన్నో నిర్మాణాత్మకమైన సూచనలు చేసినాము. ఎక్కడయితే అపహరణ జరిగిందో దానికి స్పెషల్ కోర్టులు వేయాలని, విచారణ చేయించాలని చెప్పినాము. ఇంకా 10 రికమండేషన్స్ చేసినాము. ఆ 10లో ఒకటి మాత్రం వచ్చింది. మిగతా 9 రికమండేషన్స్ యెప్పుడు చేస్తారో మంత్రిగారు చెప్పాలి. నేను మంత్రిగారిని అడిగితే నిన్న ఒకటి పరిశీలనకు పెట్టినాము అది 15వ తారీఖున వస్తుందో అంటున్నారు. కాని మేము 10 చూపించినాము ఆ 10 లో యిది ఉన్నదో లేదో తెలియడం లేదు. ఆ బిల్లు వచ్చిన తర్వాత చూస్తాము.

1988 సం. ఆంధ్ర ప్రదేశ్ సహకార సంఘముల (సవరణ) బిల్లు.
(1989 సం. 19 వ ఎల్. ఎ. బిల్లు)
(ఆమోదింపబడినది).

ఈనాడు అవినీతి, దుర్వినియోగం అరికట్టడానికి, డబ్బు రాబట్టడానికి కఠినమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. దీనికి మంత్రిగారు యే విధంగా సమాధానం చెబుతారు ? ఆదేవిధంగా యీ పరపతి, బృహత్తర కార్యక్రమం గ్రామీణ ప్రాంతంలో యీ పరపతి వేద రైతులకు ఉత్పత్తి పెంచడానికి చాలా అవసరం. కాని యీ సింగిల్ విండో వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతంలో యెవరికీ లభించడం లేదు. ఇంకొక విషయం యేమిటంటే పక్షపాతం, దీనితో పాటు బంధుప్రీతి పెరిగిపోతోంది. ఇదంతా లేకుండా చేయాలంటే దీనికి ఒక సక్రమమైన చట్టం చేసి అపహరించిన వారిపైన స్పెషల్ కోర్టులు వేసి వారిని శిక్షిస్తేతప్ప యీ అవినీతి అరికట్టబడదు. అదేవిధంగా మన హౌసు కమిటీ రిపోర్టు తయారు చేసినాము. అందులో రూ. 22 కోట్లు రాబట్టడానికి, అవినీతి ద్వారా అపహరించిన రూపాయలు రాబట్టడానికి ఖచ్చితమైన చర్యలు తీసుకోవడానికి చట్టంలో మీరు మార్పు తీసుకొని రావాలని అన్నాము. ఈనాడు రూ. 22 కోట్లు మాత్రమే కాదు, రూ. 50 కోట్లు, 60 కోట్లు అపహరణ జరిగింది. దీనికి చట్టబద్ధమైన చర్యలు, కఠినమైన చర్యలు తీసుకోవాలని, యీ 5 సంవత్సరముల గడువును మా పార్టీ బలపరుస్తోంది. ఈ బిల్లు తెచ్చినందుకు సంతోషిస్తున్నాము. అదే విధంగా 2/3 మెజారిటీ అంటే ప్రత్యక్ష యెన్నిక ద్వారా యెన్నికయినవారు మేనేజ్‌మెంటు. ఇక్కడ మేనేజ్‌మెంటు అని పెట్టినారు. మేనేజ్‌మెంటుకు 2/3 అని వుంది. మేనేజ్‌మెంటు సుస్థిరంగా ఉండేట్లుగా పని చేయటానికి అవిశ్వాస తీర్మానం నెగ్గుటకు, మేనేజ్‌మెంటు మొత్తం సభ్యులలో మూడింట రెండు వంతులు సభ్యులు ఉండాలని ఉదహరిస్తూ 34వ సెక్షన్ ఎ, సబ్ సెక్షన్ 2, విశ్లేషము సవరించాలని ప్రతిపాదించబడింది. ఇది మేనేజ్‌మెంటుకు సంబంధించిన విషయం. కాబట్టి యిది అధ్యక్షుడు కాదు. ఇందులో ఉపాధ్యక్షులు అని లేదు. మేనేజ్‌మెంటు అని ఉంది. మేనేజ్‌మెంటు అంటే ఉపాధ్యక్షుడిగా భావిస్తారు ఏమో, దీనిని మంత్రిగారు స్పష్టంగా క్లియర్ చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. శ్రీరాములు :— ఈ కోఆపరేటివ్ బిల్లులో తీసుకువచ్చిన యీ 3 సంవత్సరముల నుంచి 5 సంవత్సరములకు పెంచిన విషయం కాని, తర్వాత యీ మూడింట రెండు వంతులు మెజారిటీ రావాలని అంటే అది వైస్ ప్రెసిడెంటు రిమూవల్‌కు పనికి వస్తుంది ప్రెసిడెంటు డైరెక్టు ఎలక్షన్ కాబట్టి యీ రెండు క్లాజ్‌లు మన ముందు యేవైతే ఉంచబడినాయో దానిని బలపరుస్తున్నాము. ఈ సందర్భంగా రెండు విషయాలు ప్రభుత్వం ముందుకు తీసుకుని రావలసి ఉంది. ఈనాడు కోఆపరేటివ్ సెక్టార్ అంటే యిదివరకు డి.సి.ఎం. ఎస్.లు, ఎల్.ఎమ్.బి. లు యివన్నీ తీసివేసి సింగిల్ విండో పద్ధతి క్రొత్తవిధానాన్ని భారతదేశంలో యీ ప్రభుత్వం ప్రవేశపెట్టి రైతులను ఆదుకోవాలనివున్నారు.

1988 సం. ఆంధ్ర ప్రదేశ్ సహకార
సంఘముల (సవరణ) బిల్లు.
(1989 సం వు. 19 వ సం. ఎల్.ఎ. బిల్లు)
(ఆమోదింపబడినది).

రైతులకు సరియైన పద్ధతిలో ఆదుకుని వారికి అధిక వనర్లు కల్పించడం లేదని మనవి చేస్తున్నాను గ్రామాలలో ఈ సొసైటీలలో ఉన్నటువంటి సభ్యులకు ఎక్కడా లోన్సు దొరకడం లేదు. పీరు యిదివరలో రైతులు కాని వారిని, పొలము లేని వారిని నాన్ ఫార్మర్స్‌ను సింగిల్ విండో సిస్టములో మెంబర్సుగా చేర్చుకున్నారు. మీరు ఎన్నికల కొరకు చేర్చుకున్నారో, ఎట్లాగు చేర్చుకున్నారో తెలియదు. ఒక సొసైటీలో యిదివరలో 200 మంది ఉంటే 1000 మంది, 1200 మందిరాకా సభ్యులను చేర్చుకోవడం జరిగింది. వారికి లోన్సు యిస్తామని ఆశ పెట్టారు. యతిరాజారావుగారు సహకారమంత్రిగా ఉన్నప్పుడు అసెంబ్లీలో ఈ నాన్ ఫార్మర్సుకు లోన్సు యిస్తారా అని అడిగినప్పుడు ఈ సింగిల్ విండో సిస్టములో నాన్ ఫార్మరు మెంబర్సుకు బ్యాంకుల ద్వారా వారికి అప్పులు యిచ్చి సహకరించే పద్ధతి ప్రభుత్వానికి ఉందని యతిరాజారావుగారు అప్పుడు చెప్పడం జరిగింది. కాని యింతవరకు ఈ సింగిల్ విండో సిస్టము ద్వారా నాన్ ఫార్మర్సుకు ఏమీ ఉపయోగం జరుగలేదు. ఏమీ అప్పులు దొరకలేదు. అప్పుడు యతిరాజారావుగారు ప్రతి జిల్లాకు కోటి రూపాయలు వీరి గురించి కేటాయించామన్నారు. యిది క్రొత్త ప్రక్రియ ప్రారంభించుతున్నారు, మంచి ఉద్దేశ్యముతో చెప్పారు అని అనుకున్నాము కాని ఉన్న రైతాంగానికి, రైతులుకాని మెంబర్సుకు లోను సౌకర్యాలు లేకపోవడం అనేది జరిగిందనే విషయం ఈ ప్రభుత్వం గుర్తించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. చట్టంలో బినామీ అప్పులు వారి గురించి ఏర్పాటు చేశామన్నారు. వైశాన్ కమిటీ రిపోర్టు మేరకు—అయిదు సంవత్సరాలు పొడిగించారు. బినామీ అప్పులు, దొంగ సంతకాలు చేసి లక్ష రూపాయిలు కాజేసిన వారు ఉన్నారు. శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డిగారు చెప్పినట్లుగా 22లో ట్లరూపాయలు ఆకాయిలు ఉన్నాయి బినామీ పేర్లతో లక్షలరూపాయలు కాజేసిన వారి దగ్గర నుంచి మీరు ఏమీ వసూలు చేయలేదు. వారికి సెక్షను 51 ప్రకారం నోటీసు యిచ్చి ఏదో కారవాయి చేస్తున్నారు తప్ప ఏమీ చర్యలు తీసుకోలేదు వారిమీద అని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఆది ఏ 1000 రూపాయలో, 2000 రూపాయలో, 3000 రూపాయలో అప్పు ఉంటే వారి దగ్గర నుంచి పోలీసులు సహాయంతో వారిని బెదిరించి అప్పులు వసూలు చేస్తున్నారు. ద్వారబంధాలు తలుపులు బాకీకింద పీకి తీసుకుపోతున్నారు. వరంగల్లు జిల్లాలో వానియోజకవర్గంలో సాయంపేటలో ఆ విధంగా జరిగాయి. రాయపర్తి గ్రామంలో కిషన్‌రావు అనే రైతును కొట్టి, అతని భార్యా పిల్లలను చితక కొట్టి బాకీ వసూలు చేసుకుని వెళ్ళారు పోలీసులు సహాయంతో. నేను ఈ విషయాన్ని ప్లానింగు బోర్డులో చెబితే కమిటీని వేశారు. ఆ కమిటీ ఇప్పటివరకు ఏమీ చర్య తీసుకోలేదు. 1000 రూపాయలు బాకీ ఉంటే జప్తులు చేసి పోలీసుల సహాయంతో వసూలు చేస్తున్నారు. కరీంగరు జిల్లాలో సత్యనారాయణ అనే రైతు బాకీ ఉంటే అతను తన దగ్గర మిర్చి, టొబాకోరు ఉన్నాయి అప్పు క్రింద అవి తీసుకోండి అంటే-

1988 సం. ఆంధ్ర ప్రదేశ్ సహకార సంఘముల (సవరణ) బిల్లు.
(1989 సం పు. 19 సెం. ఎల్.ఎ. బిల్లు)
(ఆమోదింపబడినది).

అవి తీసుకుని పోయిన తరువాత ఆయన ఊరి పెట్టుకని చూపోయిన సంఘటన జరిగింది. కో-ఆపరేటివ్ సిస్టములో ఆడికారి యంత్రాంగం స్మాల్ ఫార్మర్స్ విషయంలో రైతులు యిబ్బంది పడుతున్న విషయంలో వారు ముందుకు రావడం లేదని మనవి చేస్తున్నాను. లక్షలాది రూపాయలు తీసుకున్న వారిని ఏమీ అనరు 1000 రూపాయలు బాకీ ఉంటే పోలీసులను పెట్టి సెక్ చేసే పద్ధతిని మానుకోవలసిన అవశ్యకత ఉందని మనవి చేస్తున్నాను. రైతులకు, సంబంధించి అనేకమంది నాయకులు. రాజకీయ పక్షాల నాయకులు ప్రభుత్వము రైతే రాజు అని, రైతే వెన్నుముక అని చెబుతారు. కాని రైతును అదఃపాతాళానికి తొక్కే చేస్తున్నారు, రైతును ఆదుకునే పరిస్థితి లేకుండా పోతున్నది గత అసెంబ్లీలో చెప్పాను. పెద్ద మనుష్యులు బ్యాంకులో అయిదు లక్షల రూపాయలు అప్పు తెచ్చుకుని తరువాత దివాళా తీశామని వారు ఇన్ సాల్వెంటు పిటీషను పెడితే దిక్కు లేదు. ఇన్ సాల్వెంట్ పిటీషనుకు పొరిపోజను ఉంది. రైతును సమయానికి ఆదుకునేట్లు ఉండాలి. తలుపులు పీకి, ద్వారబంధాలు పీకి రైతును నానా రభస చేసి వారికి పొరిపెక్షను లేకుండా చేస్తున్నారు. వారికి బిల్లులో రక్షణ కల్పించాలి అని కోరుతున్నాను. రైతులు పొరిపెక్షను గురించి వ్యవసాయ శాఖామంత్రిగారు, సహకారశాఖా మంత్రిగారు కృషి చేసి పక్షంలో ప్రొవిజను తీసుకుని రావాలని కోరుతున్నాను. సహకార శాఖా మంత్రిగారు యువకులు, ఉత్సాహవంతులు, వ్యవసాయ శాఖామంత్రిగారు, వీరు కలిసి రైతు పొరిపెక్షను గురించి వచ్చే సెషనులో జి.ఓ. తీసుకుని రావాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :—అధ్యక్షా, నేను సవరణ చట్టాన్ని పూర్తిగా బలపరుస్తున్నాను. ఒక సవరణ తెచ్చారు. రైతులకు అవసరాలు తీర్చడానికి ముఖ్యమైన అవసరమైన చట్టం చేయవలసి ఉండే. ఈ విధంగా చేయడం చూస్తే ప్రభుత్వం చేసినది నూటికి నూరు పాళ్ళు పక్షపాతబుద్ధితో చేసినదనే అవకాశాలున్నాయి. అట్లాగ లేదని అనుకుంటే భ్రమ మాత్రమే. మంచిది కాబట్టి బలపరుస్తున్నాను అయ్యపురెడ్డిగారు పి.ఎ.సి. చైర్మనుగా ఉన్నప్పుడు మిన్ ఎపోరిపిరియేషను గురించి వచ్చినప్పుడు దీని గురించి ఒక సమగ్రమైన చట్టము చేయాలని సూచన చేస్తే ముఖ్యమంత్రిగారు శ్రీ ఆనందరావు గారికి ఈ కమిటీని అప్పగించారు. వారు మక్కువబడిగా రెండు మీటింగులు పెట్టారు. అందులో నేను, అయ్యపురెడ్డిగారు అందులో సభ్యులము. మమ్మల్ని పిలువ లేదు. వారు రాలేదు. 18-8-87 న సూన్ కమిటీ మార్పుకు సంబంధించి ఒక రిపోర్టు యిచ్చింది. ఆ కమిటీ రిపోర్టులో రెండు కీలకమైన సిఫారస్సులు ఉన్నాయి అవి 7వ సిఫారసు. 8వ సిఫారసు. రిజిస్ట్రారుగారికి కేసు పరిష్కారము చేసే అవకాశం

1988 సం. ఆంధ్ర ప్రదేశ్ సహకార సంఘముల (సవరణ) బిల్లు.
(1989 సం. వు 19 సెం. ఎల్. ఎ. బిల్లు)
(ఆమోదింపబడినది).

ఉండేది. యిప్పుడు కొత్తగా రిజిస్ట్రారు ఆ కేసును రిఓపెన్ చేసి ఎగ్జామిన్ చేసే అధికారం యిచ్చాము. యిదివరకు ఎటువంటికేసైనా సాధారణ కోర్టులో విచారించేవారు. యిప్పుడు అట్లా కాకుండా స్పెషల్ కోర్టులు ఏర్పాటు చేసి ఆ కేసులు త్వరితగతిని విచారించడానికి వీలు కల్పించాలని సూచించారు. ఆ రెండు సూచనలు చేశారు. ఆ రెండు సూచనలు వదలిపెట్టినందుకు వీరి బాధ్యత్వాన్ని శంకించవలసి ఉంది. కొత్త సభ్యులకు అప్పులు అర్హత పొందాలంటే ఇందులో టెక్నికల్‌గా ఒక ట్రిక్ ఉంది. వారికి 'బి' కాంపొనెంట్ క్రింద 50 రూపాయలో, 100 రూపాయలో ఎరువులు అప్పు క్రింద యిస్తే వారు అప్పుకు వచ్చే సంవత్సరము అర్హులవుతారు. ఈ పని రాష్ట్రవ్యాప్తంగా మహా అయితే చాలాకొద్ది డబ్బు మాత్రమే అవుతుంది. 6.10 సా. దయచేసి దీనిని పరిశీలన చేయండి. ఈ పద్ధతి తప్పితే నాబార్డ్ సూత్రం క్రిందకు రారు. కొత్త సభ్యులు అప్పులకు అర్హులు కారు. కేవలం ఒక్కొక్క సభ్యుడికి ఈ సంవత్సరం రు. 50 లేక రు. 100 లు ఎరువులకు ఇవ్వండి. వచ్చే సంవత్సరానికి పాత సభ్యుల క్రింద పరిగణింపబడతారు. అప్పుడు అప్పులకు అర్హులవుతారు.

వడ్డీ రాయితీల విషయంలో దత్తత తీసుకున్న బ్యాంకులకు చెల్లించవలసిన డబ్బుల గురించి మొత్తుకొని మొత్తుకొని చస్తున్నాము. ఈవాళ జి. ఒ. ఇస్యూ చేశారు ఇంత కాలానికి. సంతోషం, అభినందిస్తున్నాను. అయితే అమలు చేయడానికి ఎన్ని సంవత్సరాలు పడుతుంది? డబ్బు రిలీజ్ అయిందా? అయిన తరువాత ఏ సొసైటీకి ఇవ్వాలనేది ఎవరు నిర్ణయిస్తారు? ఎవుడు చేస్తారు? నా నియోజక వర్గములో చాలా అనేక సొసైటీల వారు బాధపడుతున్నారు. త్వరగా చర్యలు తీసుకోవలెనని మీకు మనవి చేస్తున్నాను. ఈ సూచనలతో నేను బలపరుస్తున్నాను.

శ్రీ వి. వీరభద్రరావు (కడియం) :— అధ్యక్షా, ఈ కోపరేటివ్ సొసైటీస్ అమెండ్‌మెంట్ బిల్లు ద్వారా 3 సంవత్సరాల నుండి 5 సంవత్సరములకు పిరియడ్ పొడిగించడం హర్షదాయక విషయంగా నేను భావిస్తున్నాను. దేశములోనే ఇదొక మంచి కార్యక్రమంగా నేను అనుకొంటున్నాను. దీని బైలాస్‌లో కొన్ని లోపాలు వున్న విషయం అందరికి తెలుసు. దాన్ని క్రమబద్ధం చేయడం ఎంతయినా అవసరం. బినామి పేర్లతో వలుకుబడి వుపయోగించి, 4-5 సొసైటీలలో లోను తీసుకొనే కార్యక్రమాలు ఈ రాష్ట్రములో విరివిగా జరుగుతున్నవి. దాన్ని ఎలా అదుపు చేయగలమో—అవసరం అయితే ఈ బిల్లులో పొందుపరచడం అవసరమేమోనని నేను భావిస్తున్నాను. నాన్—ఫార్మర్స్‌కు మెంబర్‌షిప్ ఇవ్వకుండా వుండవలసింది. కాని మెంబర్‌షిప్ ఇవ్వడం జరిగింది. దీనికి ఎలా చేయాలో ప్రభుత్వము ఆలోచన చేయాలి.

ప్రభుత్వ బిల్లులు :

1988 సం. ఆంధ్ర ప్రదేశ్ సహకార సంఘముల (సవరణ) బిల్లు.
(1989 సం.పు 19 నెం. ఎల్. ఎ. బిల్లు).
(ఆమోదింపబడినది)

శివ వంతు గో కాన్ఫిడెన్స్ ప్రవేశపెట్టినందుకు నా వోట్ని తెలియ జేస్తున్నాను. ఈ బిల్లును మనస్ఫూర్తిగా బలపరుస్తూ సెలవు తీసుకొంటున్నాను.

డా. ఎస్. చంద్రిమౌళి :—అధ్యక్షా, ఈ రోజు ప్రవేశపెట్టిన కోఆపరేటివ్ సొసైటీస్ బిల్లును నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. ఈవాళ ప్రవేశపెట్టిన బిల్లు, రేపు డిస్కషన్‌కు రాబోయే వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీస్ బిల్లు రెండూ సిమిలర్ కాబట్టి కాలాన్ని వ్యర్థపరచకుండా ఇది కూడా కలిపివుంచే బాగుండేది. ప్రెసిడెంట్ బిల్లు ప్రకారం రెండు అమెండ్‌మెంట్స్ తెచ్చారు. ఎన్నికైన సభ్యుల యొక్క ప్రెసిడెంటు కాల పరిమితి 3 సంవత్సరముల నుండి 5 సంవత్సరములకు పెంచారు. హర్షదాయకమైన విషయం. ప్రజాస్వామికంగా దీన్ని అందరూ సమర్థించవలసిన విషయం. అసెంబ్లీ ఎన్నికలు గాని, యింకో ఎన్నికలు గాని, ఇవన్ని చూచినప్పుడు 5 సంవత్సరాల కాలపరిమితిలో ఎవరయినా చేయగలిగింది చేయగలుగుతామేమో గాని, అయితే 5 సంవత్సరాలను మరింత పొడించితే ఏమి చేయలేము. ఈ విధంగా కాల పరిమితిని పెంచడంవల్ల కొన్ని మంచి పద్ధతులను మంచి రీతిలో ప్రవేశపెట్టిన వాళ్లమవుతాము.

రెండవ అమెండ్‌మెంట్ మెజారిటీ గురించి వుంది. సాధారణంగా సొసైటీ సభ్యులు వ్యక్తిగతంగా వస్తే, అబ్‌సొల్యూట్ మెజారిటీ అనే సూత్రంతో ఒక మెంబరే మెజారిటీ వున్నప్పుడు, ఆ మెంబరును హెరాస్ చేయాలని అనుకొన్నప్పుడు, అతను యింకో గ్రూపుకు పోయి ప్రెసిడెంటు యొక్క ఉనికికే ప్రమాదం, తీసుకొని వచ్చే అవకాశం వుంటుంది. అటువంటి గో కాన్ఫిడెన్స్ జరుగకుండా 2/3 మెజారిటీ పెట్టడం సంతోషకరం. మునిసిపాలిటీ విషయంలో అటువంటి పరిస్థితి లేనందువల్ల, ఎన్నో ఇబ్బందులకు గురిఅవడం అందరికి తెలుసు నేను చెప్పేది ఏమిటంటే, సొసైటీలకు సంబంధించిన విషయాలు వచ్చినప్పుడు, మనము ప్రయిమరీ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ సొసైటీలను మాత్రమే భావించి సభ్యులందరూ మాట్లాడారు. అగ్రికల్చరల్ కోఆపరేటివ్ సొసైటీలతోపాటు, వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీలు కూడా వున్నాయి. వీవర్స్ సొసైటీలలో మెంబరుషిప్ క్వశ్చన్ వచ్చినప్పుడు చాలా అవకతవకలు జరిగినవి మీ దృష్టికి తెస్తున్నాను. —ముఖ్యంగా ప్రయిమరీ అగ్రికల్చర్ కోఆపరేటివ్ సొసైటీస్‌లో కూడా మెంబర్‌షిప్ ఇచ్చేటప్పుడు భూములు లేనివారికి కూడా ఇవ్వడం జరిగింది. ఇది కాదు లేము. ప్రయిమరీ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీస్‌కు వస్తే, మగ్గము వున్నప్పటికీ కూడా, ఆ కుటుంబ యజమానికి మాత్రమే మెంబర్‌షిప్ ఇవ్వడం జరిగింది. తతిమ్మా వారు మగ్గాలు కలిగివున్నా లేకపోయినా, వారు చేసిన ప్రతిభ మీద ఆధారపడిన మిగతా కుటుంబ సభ్యులకు మెంబర్‌షిప్ ఇవ్వలేదు చేశారు. మగ్గము లేకున్నా వృత్తిమీద ఆధారపడి, కండెలు చుట్టడమో, అచ్చులు అతకడమో, గంజి వేయడమో, పడుగు

1988 సం. ఆంధ్ర ప్రదేశ్ సహకార సంఘముల (సవరణ) బిల్లు.
(1989 సం. పు 19 నెం. ఎల్.ఎ. బిల్లు)
(ఆమోదింపబడినది).

చేయడమో, రాట్నము త్రిప్పడమో మున్నగు పనులు చేసేడివి చాలా వుంటాయి. వీళ్ళందరికీ మెంబర్‌షిప్ చేయవలసిన అవసరం ఎంతయినా వుంది. ఇది వరకు ఈ విషయం గురించి అడిగినప్పుడు ఆ బిల్లు వచ్చినప్పుడు కన్సిడర్ చేద్దామని చెప్పారు. ఆ అమెండ్‌మెంట్ దీనిలో వస్తుందని ఆశించాము. కానీ రాకుండా నిరాశ చెందాము. ఈ సొసైటీలలో అనేక రకాలైన అవకతవకలు జరగడం అందరికీ తెలుసు. ఎన్నో లక్షల రూపాయలు దుర్వినియోగం అవుతున్నది. ఎన్నో సొసైటీల మీద 52 ఎంక్వయిరీ వేసినా అందులో తప్పు జరిగిందని తేలినా, అధికారులను బదిలీ చేయడమో లేక సొసైటీల మీద సర్‌చార్జి చేసి, అతన్ని తప్పించడమో లేక సొసైటీని సూపర్‌సీడ్ చేయడమో ఇల్లాంటివి జరుగుతున్నాయి. వీటిపై చర్యలు తీసుకోవడం లేదు. సొసైటీ సభ్యులకు రావలసిన రాయితీలు రావడం లేదు. సభ్యులకు పనులు ఇవ్వలేకపోతున్నారు. సొసైటీలు వయబిలిటీని పోగొట్టుకుంటున్నాయి. సొసైటీ సభ్యులకు విధమైన లాభాలు సమకూరడం లేదు. వారికి వృత్తులు కల్పించలేదని నా బాధ. 52 ఎంక్వయిరీ ఈ విధంగా వున్నప్పుడు, సొసైటీ యాక్ట్‌ను మార్చుకోవలసి వుంది. దీన్ని సమగ్రమైన చట్టములోకి తెచ్చి, ఎవరయితే నిజమైన దోషులో వారిని శిక్షించవలసిన అవసరం వుంది. సరియైన విచారణ చేసి, సమగ్రమైన పద్ధతిలో ముందుకు నడిపించాలి. గౌరవనీయ మంత్రిగారికి సూచన చేసేది ఏమిటంటే, ఈ రెండు అమెండ్‌మెంట్స్‌తోపాటు, చేనేత సహకార సంఘాలలో జరుగుచున్న మెంబర్‌షిప్ కుంభకోణాలకు సంబంధించి, సభ్యులందరకు మెంబర్‌షిప్ కల్పించడానికి ఇందులో అమెండ్‌మెంట్ తీసుకొని రావలెనని కోరుతున్నాను. ఏ సొసైటీలో అయితే పండ్లు దుర్వినియోగం జరుగుతుందో, దాన్ని నివారించడానికి అందులోని లూప్ హోల్స్‌ని బిగించేసి, సమగ్రమైన చట్టాన్ని తీసుకొని వచ్చే పద్ధతిలో ఈ అమెండ్‌మెంట్స్‌ను తీసుకొని రావలెనని కోరుతూ, ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జి. సూర్యారావు:—అధ్యక్షా, గౌరవ సభ్యులు అనేక సూచనలు చేస్తూ, ఇంచుమించు అందరూ ఈ బిల్లును బలపరిచినందుకు ఎంతో ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదే విధంగా సహకార వ్యవస్థలో ఎంతో అవినీతి అధికార దుర్వినియోగము జరుగుచున్నది. దాని మీద సమగ్రమైన బిల్లును తీసుకొని రావలెనని, దాన్ని వదలి పెట్టారని చాలామంది సభ్యులు సభ దృష్టికి తెచ్చారు. ముఖ్యంగా సభ్యులు ఇంచుమించు 15 లేక 14 తేదీన జరుగుతున్న మిసపాప్రిపియేషన్ కంట్రోలు చేసే బిల్లును కూడా ఈ సభలోనే ప్రవేశ పెట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా వారికి మనవి చేస్తున్నాను. ఈ బిల్లును రాజకీయ దురుద్దేశముతో ప్రవేశ పెట్టింది కాదు. ఈ 8-20 సా. సహకార వ్యవస్థలో జరిగినటువంటి వ్యవస్థలు రాజకీయాలలో ఆతీతంగా జరిగినటువంటి ఎన్నికలు, [illegible] స్వచ్ఛందమైనటువంటి కాలంలో [illegible]

ప్రభుత్వ బిల్లులు :
1988 సం. ఆంధ్ర ప్రదేశ్ సహకార సంఘముల (సవరణ) బిల్లు.
(1989 సం. పు 19 సెం.ఎల్. ఎ.బిల్లు)
(ఆమోదింపబడినది.)

కున్నటువంటి వ్యక్తులు ఈవేళ ఈ సంస్థ యాజమాన్యాన్ని స్వీకరించి ఈనాడు ఉన్నటువంటి సింగిల్ విండో విధానం ద్వారా ఈ రాష్ట్రంలో ఎంతో చక్కగా వారికి ఉన్నటువంటి బాధ్యతలను నిర్వహిస్తున్న విషయం కూడ ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. మరి లోగడ ఎంతో మంది, ఎన్నో రకాలైనటువంటి ప్రభుత్వ కమిటీలు అలాగే ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నటువంటి అనేక రకాలైనటువంటి పెద్దలు అనుభవం కలిగినటువంటి మేధావులు అందరు ఇచ్చినటువంటి ఆలోచన, సూచనల మేరకు ఈనాడు ఈ అమెండు మెంటుని తీసుకరావడం జరిగింది. ఏదైతే మూడు సంవత్సరాలు అనేటటువంటి విధానం ఈ సహకార వ్యవస్థలో ఉండేదో దానికి ఇప్పుడు ఐదు సంవత్సరాలు తీసుకురావడంలో ఏమాత్రం రాజకీయ ఉద్దేశం కాదు. మనకు ఉన్నటువంటి అనేక సంస్థలు పంచాయతీ రాజ్ వ్యవస్థలో గ్రామ పంచాయతీ అధ్యక్షులు గాని అలాగే మండల అధ్యక్షులు గాని జిల్లా పరిషత్తు అధ్యక్షులు గాని శాసన సభ్యులము మనము గాని పార్లమెంటు సభ్యులు గాని అందరికి కూడ 5 సంవత్సరాలు ఉన్నటువంటి విషయం అందరికి తెలుసు. మరి అదే ఉద్దేశంతో ఇక్కడ కూడ డైరెక్టుగా ప్రజల చేత ఎన్నుకోబడుతున్నటువంటి సహకార సంస్థల అధ్యక్షులకు కూడ 5 సంవత్సరాలు ఇవ్వాలి అనే ఆలోచన తోనే ఇది చేయడం జరిగింది తప్ప ఇందులో రాజకీయమైనటువంటి ఆలోచన గాని లేకపోతే తద్వారా ప్రభుత్వానికి ఏదో మరొక రకమైనటువంటి గౌరవ మర్యాదలు దక్కించుకోవాలన్న ఉద్దేశం కాదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అదే విధంగా లోగడ ఉన్నటువంటి సింగిల్ మెజారిటీ కాకుండా ఇప్పుడు 2/3 మెజారిటీ ప్రవేశపెడుతూ అందుకు కూడా ఇక్కడ ఉన్నటువంటి ఆ సంస్థలు గాని లేకపోతే ఆ యాజమాన్యంగాని సమర్థవంతంగా చక్కగా వారికి కావలసినటువంటి విధాన నిర్ణయాలు గాని లేకపోతే ఆ సంస్థలు పనిచేయడానికి కావలసినటువంటి ఆలోచనలు గాని చేపట్టడానికి అలాగే ఎప్పుడైనా ఏదైనా అవినీతి జరిగినప్పుడు అక్కడ ఉన్నటువంటి యాజమాన్యాన్ని తప్పించడానికి గాని పూర్తి మెజారిటీ ఉండాలి అనే లక్ష్యముతోటి ఈ 2/3 మెజారిటీని ప్రవేశ పెట్టడం జరిగింది. దీనిని మీరంతా మంచి మనస్సుతో మీరందరూ వా పట్ల ముఖ్యంగా ఈ బిల్లు పట్ల చూపించినటువంటి అమూల్యమైనటువంటి సలహాలు అన్ని కూడ దృష్టిలో పెట్టుకుని ఇంకా చాల విషయాలు ఈ సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. తదనుగుణంగానే రాబోవు బిల్లులో పరిపూర్ణమైనటువంటి ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక చక్కటి పాత్రను నిర్వహిస్తున్నది ఈ సహకార వ్యవస్థ అనే ఒక చక్కటి గౌరవాన్ని ఈ సంస్థల వారికి తీసుకురావడానికి తప్పకుండా ఆ బిల్లు కూడ దోహదపడుతుంది అన్న విషయాన్ని మీ ద్వారా మనవి చేస్తూ మరి ఈ బిల్లుని సభ కూడ ఏకగ్రీవంగా ఆమోదించాలని మీ ద్వారా కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

1988 నం. ఆంధ్ర ప్రదేశ్ సహకార సంఘముల (సవరణ) బిల్లు.
(1989 నం. పు 19 నెం. ఎల్.ఎ. బిల్లు)
(ఆమోదింపబడినది).

శ్రీ వి. శ్రీరాములు :—అధ్యక్షా, గతములో ఇదే కోఆపరేటివ్ ఏక్టు క్రింద చేనేత సహకార సంఘాలు చేనేత కార్మికులలో మగ్గము ఉన్న వారికే ఓటు అన్నారు. ఇంటిలో 18 ఏళ్ళు ఉన్నవారికి ఓటు లేదు అన్నారు. కుటుంబములో ఐదుగురు ఉండి బిడ్డలు కొడుకులు వాళ్ళందరు ఉన్నప్పుడు 18 సంవత్సరాలు వచ్చిన వారికి ఓటు హక్కు ఇవ్వని కారణంగా అవి అన్ కాన్‌స్టిట్యూషనల్ అని కాన్‌స్టిట్యూషనుకి ఎగెనెస్టు అని చెప్పినాను. అన్ని పార్టీలవారము వ్యతిరేకించినాము. బాయ్‌కాట్ చేసినాము. దీని మీద అమెండుమెంటు తీసుకువస్తామని అప్పుడు అన్నారు మంత్రిగారు. కోఆపరేటివ్ ఏక్టు క్రిందనే ఆ రోజు ఎమెండుమెంటు తెచ్చారు. అది కాన్‌స్టిట్యూషన్‌కి వ్యతిరేకంగా చేసిన ఏక్టు. దానిని మళ్ళీ మీరు సవరించేదానికి ఎమైనా ఆలోచన చేస్తారా? ఆ వృత్తిలో ఉన్న వారికి అందరికి ఓటు హక్కు ఇచ్చే దానికి కోఆపరేటివ్ ఏక్టులో మళ్ళీ మీరు సవరణ తీసుకువస్తారా?

శ్రీ జి. సూర్యారావు :—లోగడ ఈ చేనేత సహకార సంఘాలలో ఉన్నటువంటి అనేకమంది అనుభవం కలిగినటువంటి పెద్దలు అలాగే రాజకీయంలో ఉన్నటువంటి వివిధ పార్టీ నాయకులు ఎంతో మంది ఆ వ్యవస్థలో బోగస్ సభ్యత్వాలు ఉంటున్నాయి. ఆ వృత్తికి వారికి సంబంధం లేకపోయినా కేవలం ఆ కులంలో వారు ఉన్న మూలంగా ఆ సంఘాల ఆధిపత్యాన్ని వారు చేచిక్కించుకుని తద్వారా వారు అధికారాన్ని చెలాయిస్తున్నారు అనేటటువంటి కొన్ని ఫిర్యాదులు ప్రభుత్వానికి వచ్చిన మీదట ఆనాడు ఆ బిల్లుని ప్రవేశపెట్టడం జరిగింది. దానిని సభ అంతా కూడ ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. దరిమిలా నేను ఈ రాష్ట్రం అనేక ప్రాంతాలలో ఈ చేనేత సహకార కార్యకర్తలలో పాల్గొన్నప్పుడు అనేకమంది సభ్యులు మరి ఇది మాకు ఆమోదయోగ్యంగా లేదు మరల దీనిని తిరిగి పరిశీలించి రాష్ట్ర ముఖ్యమంత్రిగారితో కూడ మాట్లాడి అవసరమైతే మరల బిల్లుని ఎమెండు చేసి మా అందరికి కూడ కుటుంబంలో ఎంతమందిమి ఉన్నామో అంతమందికి కూడ ఓటు హక్కు కల్పించాలని విన్నపాలు మాకు రావడం జరిగింది. తప్పకుండా ముఖ్యమంత్రిగారితో కూడా మాట్లాడి పరిశీలిస్తామని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :—మేనేజిమెంటుకి వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానం ఉంది కదా. మేనేజిమెంటు అంటే మొత్తం బాడీయా, అధ్యక్షా, వైస్ ప్రెసిడెంటా? మేనేజిమెంటు మొత్తం బాడీ. 2/3 అవిశ్వాస తీర్మానం కావాలి. అయితే మేనేజిమెంటు సభ్యులే మేనేజిమెంటుకి వ్యతిరేకంగా తీసుకువస్తారా? నాకు అర్థము కావడం లేదు.

1988 సం. ఆంధ్ర ప్రదేశ్ సహకార సంఘముల (సవరణ) బిల్లు.
(1989 సం. వు 19వ సం. ఎల్.ఎ. బిల్లు)
(ఆమోదింపబడినది).

శ్రీ జి. సూర్యారావు :—ఇప్పుడు సింగిల్ విండో అధ్యక్షులుగా ఉన్న వారికి ఇది వర్తించదు. అక్కడ ఉన్నటువంటి వైస్ ప్రెసిడెంటు, అలాగే జిల్లా లెవెలులో ఉన్నటువంటి....

చైర్మన్ :—మీకు తెలుసు. అడగాలని అడుగుతున్నారు.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :—మేనేజిమెంటు అంటే క్లియరుగా ఉండాలి కదా.

శ్రీ జి. సూర్యారావు :—ఇప్పుడు సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులు ఉన్నారు. అలాగే స్టేటు ఎపెక్సు బ్యాంకు అధ్యక్షులు ఉన్నారు. జిల్లాలో డి.సి.ఎం.ఎస్. లు గాని వీరందరి మీద నో కాన్‌ఫిడెన్సు మోషన్ మూవ్ చేయడానికి ఈ బిల్లు ద్వారా వీలవుతుంది.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :—ఎక్కడైతే సింగిల్ విండో సొసైటీ ఉందో అక్కడ వైస్ ప్రెసిడెంటు ఉంటాడు కదా. అక్కడ ఈ నో కాన్‌ఫిడెన్స్ మోషన్ ఎట్లా అప్లయి చేస్తారు?

శ్రీ జి. సూర్యారావు :—ఆ వైస్ ప్రెసిడెంటు మీదనే అది అప్లయి అవుతుంది. డైరెక్టుగా ఎన్నుకోబడినటువంటి ఏ అధ్యక్షుడుకి కూడ ఇది వర్తించదు.

చైర్మన్ :—సింగల్ విండో వాటికి వైస్ ప్రెసిడెంటు. ఇతర ఇన్‌స్టిట్యూషన్సుకి మేనేజిమెంటు.

శ్రీ ఎ. ధర్మారావు :—అధ్యక్షా, మంత్రిగారు రిప్లయి చెబుతూ ఇంచుమించు ఏకగ్రీవంగా ఒప్పుకున్నారు. ఎమెండుమెంటుకి అన్నారు. ఇందులో ప్రధాన ఎమెండుమెంటు మూడేళ్ళ నుంచి ఐదేళ్ళు చేసే దానికి మా పార్టీ అపోజు చేస్తున్నది. మెయిన్ అపోజిషన్ అపోజు చేసూ ఉండగా అందరు ఒప్పుకున్నారు అనడం న్యాయం కాదు. ఎలక్షను ముందు మేము పెట్టమన్నాము అప్పుడు పెట్టలేదు. యిప్పుడు కూడా యిక ముందు జరిగే ఎలక్షనుకి అని పెట్టండి సపోర్టు చేస్తాము. ఐదేళ్ళు చేస్తే వాళ్ళకు ఫెసిలిటీ ఉంటుంది అన్న తెలివితేటలు ఇప్పుడు వచ్చాయా? అప్పుడు ఏమైనాయి. రెండవ్యక్తానికి సంబంధించి అది మైనర్ ఎమెండుమెంటు. మేము సపోర్టు చేస్తున్నాము, మొదటిదానికి పోస్పెక్టివ్ ఎఫెక్టు పెట్టండి. ముందు జరగబోయే ఎలక్షన్సుకి అని అనండి. మాకు అభ్యంతరంలేదు.

1988 సం. ఆంధ్ర ప్రదేశ్ సహకార సంఘముల (సవరణ) బిల్లు.
(1989 సం. వు 19 సెం. ఎల్.ఎ. బిల్లు)
(ఆమోదింపబడినది).

Chairrman :—The Question is that—

"Andhra Pradesh Cooperative Societies (Amendment) Bill, 1989 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES

Clauses 2, 3, Cl. 1 Enacting Formula and Long Title.

Chairman:—There are no amendments to Clauses 2, 3, and Cl. 1 Enacting Formula and Long Title.

The Question is that:—

"That clauses 2,3, and Clause 1 Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2, 3, and Clause 1 Enacting Formula and Long Title were added to the Bill.

Sri G. Surya Rao :—Sir, I beg to move that :

"The Andhra Pradesh Cooperative Societies (Amendment) Bill, 1989 be passed."

Chairman:—Motion moved. The Question is that:

"The Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1989 be passed.

(Pause)

The motion was adopted and the Bill was passed.

Chairman:—Now the House is adjourned till 8-30 a.m. to-mrrow.

(The House the adjourned at 6-29 p.m. to meet again at 8-30 a.m. on Wednesday, the 13th September, 1989.)

——: (ooo) :——